# సంస్కృతం

## డిగ్రీ రెండవ సంవత్సరము

### రచయితలు

1. డా॥ దీవి నరసింహదీక్షిత్
రీడర్, సంస్కృత విభాగము
హిందూ కళాశాల
గుంటూరు

2. డా॥ మఱ్ఱివాడ శివరామ్
రీడర్, సంస్కృత విభాగము
హిందూ కళాశాల
గుంటూరు

2. డా॥ కె.వి.ఎల్.ఎన్. అప్పలాచార్యులు
సంస్కృతోపన్యాసకులు
జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి కళాశాల
గుంటూరు

### సంపాదకులు

ఆచార్య జి.వై. ప్రభావతీదేవి
తెలుగు మరియు ప్రాచ్యభాషా విభాగము
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

### సహాయ సంపాదకులు

డా॥ దీవి నరసింహదీక్షిత్
రీడర్, సంస్కృత విభాగము
హిందూ కళాశాల, గుంటూరు.

### డైరెక్టర్

**ఆచార్య యం.వి. రామ్‌కుమార్ రత్నం**
యం.ఎ., పి.హెచ్.డి.

**దూరవిద్యా కేంద్రము**
**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం**
**నాగార్జున నగర్ - గుంటూరు జిల్లా**

## II YEAR B.A./B.Com./B.Sc./B.B.M COMMON CORE SYLLABUS

**I. DRAMA :** 1. PRATHIMA GRUHAM - ACT - III

2. Bharatha Sanskrutah Mulam

**II. UPANISHAD :** 3. UPANISHADADESHA

**III. PROSE :** 4. Sukanasopadesaha

5. Bhojasya Saraswathi Sushama

**IV. HISTORY OF LITERATURE:**

1. PANINI
2. KAUTILYA
3. BHARTHAMUNI
4. BHARAVI
5. MAGHA
6. SRI HARSHA
7. BHAVABHUTHI
8. SANKARACHARYA
9. DANDI
10. JAGANNATHA PANDITARAJAH

**V. ALANKARAS:**

1. UPAMA
2. ANANVAYA
3. UTPREKSHA
4. DEEPAKAM
5. APRASTUTA PRASANSA
6. DRUSHTANTA
7. ARTHANTARANYASA
8. VIRODHABHASA
9. ULLEKHA
10. VYAJASTUTI

**VI. GRAMMAR:**

i) HALANTHA SABDAS: JALAMUCH, VACH, MARUT, BHAGAVAT, BHAVAT, PACHAT, RAJAN, GUNIN, NAMAN, VIDWAS, MANAS.

SARVANAMASABDAS: ASMAD, YUSHMAD, IDAM, TAD, YAD, KIM, ETAD.

ii) PARTICIPLES: KTVA, LYAP, TUMUN, KTA, KTAVAT, SATRU, SANACH, TAVYA.

**VII. TRANSLATION :** TEXTUAL

## పాఠ్యభాగ సూచిక

### ఖండం - 1 (రూపక విభాగం)


| | | |
|---|---|---|
| పాఠం - 1 | ప్రతిమాగృహమ్ | భాసమహాకవిః |
| పాఠం - 2 | ప్రతిమాగృహమ్ | భాసమహాకవిః |
| పాఠం - 3 | భారత సంస్కృతేః మూలమ్ | పుల్లెల శ్రీరామచంద్రుడు |
| పాఠం - 4 | భారత సంస్కృతేః మూలమ్ | పుల్లెల శ్రీరామచంద్రుడు |


### ఖండం - 2 (ఉపనిషద్భాగం)


| | | |
|---|---|---|
| పాఠం - 5 | ఉపనిషదాదేశః | (దకార కథా) |
| పాఠం - 6 | శిష్యానుశాసనమ్ | |


### ఖండం - 3 (గద్య భాగం)


| | | |
|---|---|---|
| పాఠం - 7 | శుకనాసోపదేశః | బాణభట్టః |
| పాఠం - 8 | భోజస్య సారస్వతీ సుషమా | బల్లాలః |


### ఖండం - 4 (సాహిత్య చరిత్ర)


| | |
|---|---|
| పాఠం - 9 | మహాకవి - శాస్త్రకారుల చరిత్ర |


### ఖండం - 5 (అలంకార విభాగం)


| | |
|---|---|
| పాఠం - 10 | అర్థాలంకారాః |


### ఖండం - 6 (వ్యాకరణం)


| | |
|---|---|
| పాఠం - 11 | హలన్త శబ్దాః |
| పాఠం - 12 | కృత్ ప్రత్యయాన్తాని |

**MODEL QUESTION PAPER**

**B.A./B.Com./B.Sc./B.B.M. SECOND YEAR**

**PART - I (II) - SANSKRIT**

**Paper - II** **Drama, Upanishad, Prose, History of Literature, Alankaras, Grammar and Translation.**

**Time: 3 Hours** **Max Marks: 100**

This paper may be answered in Sanskrit or Telugu or English. While answering in Sanskrit, Devanagari script should be used.

**I. Answer any TWO.** **2x15=30 M**

द्वयोः उत्तरं लिखत ।

1. प्रतिमानाटके तृतीयाङ्के समुपवर्णितस्य प्ररतिमागृहस्य प्राधान्यं प्रतिपादयत ।
2. भारतदेशस्यौज्ज्वल्यं भवतां पाठ्यक्रमानुसारं विशदयत ।
3. कलिङ्गान् जेतुम् अशोकस्य विचारः कथम् आसीत् ?
4. संस्कृतनाटक कारेषु भासमहाकवेः स्थानम् उपपादयत ।

**II.** बृहदारण्यकोपनिषदि वर्णितानुसारं दकारत्रयस्य वैशिष्ट्यं विचारयत । **10 M**

(or) अथवा

शुकनासोसोदेशे वर्णितं लक्ष्मीचाञ्चल्यं विशदयत ।

**III. त्रीणि वाक्यानि ससन्दर्भं व्याख्यात ।**

1. हस्त स्पर्शो हि मातृणामजलस्य जलाञ्जलिः ।
2. साधारणोऽयं दोषः स्वार्थपरता नाम सर्वदेशीयानाम् ।
3. दैववशेन परिगृहीता विक्लब भवन्ति राजानः ।
4. न हि सर्वे भवादृशाः ।
5. सञ्चितार्थो विनश्यति ।
6. स्वाध्यायान्मा प्रमदः ।

**IV. भाषान्तरे परिवर्तयत ।** **5 M**

गुरुपदेशश्च नाम पुरुषाणाम् अखिलमलप्रक्षालनंक्षममजलं स्नानम् , अनुपजात पलितादिवैरूप्यमजरं वृध्दत्वम् असुवर्ण विरचन मग्राम्यं कर्णाभरणम् विशेषेण तु राज्ञाम् । विरला हि तेषाम् तु राज्ञाम् ।

अथवा

राजा प्राह कुतूहलात् - ''विद्वन् ! याचस्व कोशाधिका रिणम् । लक्षं दास्यति मद्वचसा'' । ततो विद्वान् काष्ठं भूमौ निक्षिप्य कोशाधिकारिणं गत्वा प्राह - ''महाराजेन प्रेषितोऽहम् । लक्षं मे दीयताम्।''

**V. द्वौ अधिकृत्य लघुटिप्पणीं (Short Notes) लिखत ।** **2 x 5 = 10 M**

1. कौटिल्यः 2. दण्डी 3. माघः 4. पाणिनिः

**VI. द्वौ अलङ्कारौ लक्षणोदहरणाभ्यां व्याख्यात ।** **2 x 5 = 10 M**

1. दीपकम् 2. अर्थान्तरन्यासः 3. उपमा 4. विरोधाभासः

**VII. (क) द्वयोः शब्दयोः सम्पूर्णरूपाणि लिखत ।** **2 x 5 = 10 M**

1. मरुत् 2. राजन् 3. मनस् 4. इदम् (पुं.)

**(ख ) अधोलिखितवाक्येषु रेखाङ्कितपदानि प्रत्यभिजानीत!** **5 x 2 = 10 M**

1. पलायमानं वराहं <u>दृष्ट्वा</u>
2. स्वार्थं <u>मन्यमना</u> अनुभवन्ति
3. किमत्र मया <u>वक्तव्यम्</u>
4. कथं कथमार्योऽपि वनं <u>गतः</u>
5. सः <u>हसन्</u> आह

-----------

अन्वास्यमानश्चिरजीविदोषैः

कृतघ्नभावेन विडम्ब्यमानः ।

अहं हि तस्मिन् नृपतौ विपन्ने

जीवामि शून्यस्य रथस्य सूतः ॥१५॥

సుమంత్రుడు - కుమారా అవును నేను సుమంత్రుడనే.

चिरजीविदोषैः చాలా కాలము జీవించుటచే కలిగిన దోషములతో, अन्वास्यमानः కూడుకొనియుండి, कृतघ्नभावेन కృతఘ్నతచే, विडम्ब्यमानः సిగ్గుపడుచూ, तस्मिन् नृपतौ विपन्ने మహారాజు మరణించినప్పటికీ, शून्यस्य रथस्य శూన్యమైన రథమునకు, सूतः సారథి వలె, अहं जीवामि నేను జీవించుచున్నాను.

చిరకాలము జీవించుటచే దోషములతో కూడుకొని యుండి కృతఘ్నత వలన సిగ్గు పొందుచున్న నేను మహారాజు మరణించిన తరువాత కూడా శూన్యమైన రథమునకు సారథివలె జీవించియే యున్నాను. ॥15॥

भरतः - हा तात । तात अभिवादनक्रमं उपदेष्टुमिच्छामि मातृणाम् ।

భరతుడు - అయ్యో! పూజ్యుడా నమస్కరించుటకు తగిన విధముగా తల్లుల వరుసను తెలియజేయుము.

सुमन्त्रः - बाढम् । इयं तत्र भवतो रामस्य जननी देवी कौसल्या ।

సుమంత్రుడు - మంచిది, ఈమె పూజ్యుడైన రాముని తల్లి కౌసల్యాదేవి.

भरतः - अम्ब अनपराध्दोऽहमभिवादये ।

భరతుడు - తల్లీ అపరాధము చేయని భరతుడు మీకు నమస్కరించుచున్నాడు.

कौसल्या - जात, निस्सन्तापो भव ।

కౌసల్యా - కుమారా, దుఃఖములేని వాడవు అగుము.

भरतः - (आत्मगतं) आकृष्ट इवास्म्यनेन । (प्रकाशं) अनुगृहीतोऽस्मि । ततः ततः ।

భరతుడు - (తనలో) ఈ మాటలతో పట్టుకొనబడితిని (పైకి) అనుగ్రహింపబడితిని, తరువాత,

सुमन्त्रः - इयं तत्र भवतो लक्ष्मणश्च जननी देवी सुमित्रा ।

సుమంత్రుడు - ఈమె పూజ్యుడైన లక్ష్మణుని తల్లి సుమిత్రాదేవి.

भरतः - लक्ष्मणेनाभिसन्धितोऽहमभिवादये ।

భరతుడు - లక్ష్మణునిచే మోసగింపబడిన భరతుడు మీకు నమస్కరించుచున్నాడు.

सुमित्र - जात, यशोभागी भव ।

సుమిత్ర - కుమారా, కీర్తిగలవాడవు అగుము.

भरतः - अम्ब, इदं प्रयतिष्ये । अनुगृहीतोऽस्मि । ततः ततः ।

భరతుడు - అమ్మా దీనికై ప్రయత్నించెదను. అనుగ్రహింపబడితిని, తరువాత, తరువాత.

सुमन्त्रः - इयं ते जननी ।

సుమంత్రుడు - ఈమె నీ తల్లి.

भरतः - (सरोषमुत्थाय) आः पापे ,

मम मातुश्च मातुश्च मध्यस्था त्वं न शोभसे ।

गङ्गायमुनयोर्मध्ये कुनदीव प्रवेशिता ।।१६।।

భరతుడు - (కోపముతో పైకిలేచి) ఓ పాపిష్ఠురాలా,

गङ्गायमुनयोर्मध्ये గంగా యమునల మధ్యలోనికి प्रवेशिता ప్రవేశించిన कुनदी చెడ్డనది इव వలె मम నా मातुः च తల్లియైన కౌసల్య యొక్క मातुः च తల్లియైన సుమిత్ర యొక్క मध्यस्था మధ్యలో నిలిచిన, त्वम् నీవు (కైకేయి) न शोभसे ప్రకాశింపవు.

ఈ ఇద్దరు తల్లుల మధ్యలో నీవు ప్రకాశింపవు. గంగా, యమునల మధ్యలోనికి ఒక చెడ్డ నది వలె నీవు ప్రవేశించినావు. ॥16॥

कैकेयी - जात, किं मया कृतम् ?

కైకేయి - కుమారా నేను ఏమి చేసితిని?

भरतः - किं कृतमिति वदसि ?

वयमयशसा चीरेणार्यो नृपो गृहमृत्युना

प्रततरुदितैः कृत्स्नायोध्या मृगैः सह लक्ष्मणः ।

दयिततनयाः शोकेनाम्बाः स्नुषाध्वपरिश्रमैः

धिगिति वचसा चोग्रेणात्मा त्वया ननु योजिताः ।।१७।।

భరతుడు - ఏమి చేసితివని ప్రశ్నించుచున్నావా.

वयम् మేము (నేను), अयशसा అపకీర్తితో आर्यः పూజ్యుడైన రాముడు, चीरेण నారవస్త్రములతో, नृपः మహారాజైన దశరథుడు गृहमृत्युना గృహమరణముతో कृत्स्ना మొత్తము अयोध्या అయోధ్యా నగరము प्रततरुदितैः ఎడతెగని దుఃఖముతో, लक्ष्मणः లక్ష్మణుడు मृगैः सह మృగములతో, दयिततनयाः పుత్రులయందు ప్రేమ కలిగిన, अम्बाः తల్లులు,

शोकेन శోకముతో अध्वपरिश्रमैः అరణ్యమందు సంచరించుట వలన కలుగు అలసటతో स्नुषा సీత (కోడలు) उग्रेण विधि इति वचसा పరుషములైన ఛీ అనెడి మాటలతో आत्मा నీవు त्वया నీచేతనే योजिताः కలుపబడినారు కదా.

మాకు అపకీర్తిని కలిగించావు. పూజ్యుడైన రామునకు నారవస్త్రములను, మహారాజైన దశరథునకు గృహమరణమును, అయోధ్య నగరమునకంతటికీ ఎడతెగని దుఃఖమును, లక్ష్మణునకు మృగములను, పుత్రులయందు ప్రేమ కలిగిన తల్లులకు శోకమును, సీతకు అరణ్యావాసమునందు కలుగు అలసటను కలిగించావు. చివరకు నీకు నీవే పరుషములైన మాటలతో ఛీ అని కూడా అనిపించుకున్నావు కదా! ॥17॥

कौसल्या - जात, सर्वसमुदाचारमध्यस्थः किं न वन्दसे मातरम् ?

కౌసల్య - అన్ని ఆచార పద్ధతులను తెలిసిన నీవు నీ తల్లికెందుకు నమస్కరించుట లేదు?

भरतः - मातरमिति? अम्ब त्वमेव मे माता । अम्ब, अभिवादये ।

భరతుడు - తల్లియా? అమ్మా నీవే నా తల్లివి. తల్లీ నీకు నా నమస్కారము.

कौसल्या - न हि न हि । इयं ते जननी ।

కౌసల్య - లేదు లేదు ఈమె యే నీ తల్లి.

भरतः - आसीत् पुरा । न त्विदानीम् । पश्यतु भवती

त्यक्त्वा स्नेहं शीलसंक्रान्तदोषैः

पुत्रास्तावन्नन्वपुत्राः क्रियन्ते ।

लोकेऽपूर्वं स्थापयाम्येष धर्मं

भर्तृद्रोहादस्तु माताप्यमाता ॥१८)

భరతుడు - పూర్వము కావచ్చును, కానీ ఇప్పుడు కాదు. అమ్మా చూడుము.

स्नेहम् అనురాగము, त्यक्त्वा వదిలిపెట్టి शीलसङ्क्रान्तदोषैः నడవడిక యందు కలిగిన దోషములతో, पुत्राः अपुत्राः क्रियन्ते కుమారులను కూడా కుమారులుగా చూడకున్నారు, लोके ఈ లోకంలో, अपूर्वं धर्मम् కొత్త న్యాయాన్ని, स्थापयामि స్థాపిస్తాను. भर्तृद्रोहात् భర్తకు ద్రోహం చేసినచో माता अमाता अस्तु తల్లి కూడా తల్లి కాదు.

నడవడిక యందు దోషములను పొంది, ప్రేమను వదిలిపెట్టి కుమారులను కూడా కుమారులుగా చూడకున్నారు. కాబట్టి ఈ లోకంలో ఒక కొత్త ధర్మాన్ని స్థాపిస్తాను. భర్తకు ద్రోహం చేసిన తల్లి కూడా తల్లి కాదు. ॥18॥

कैकेयी - जात, महाराजस्य सत्यवचनं रक्षन्त्या मया तथोक्तम् ।

కైకేయి - కుమార, మహారాజు యొక్క సత్యవ్రతాన్ని రక్షించాలనే కోరికతో ఆ విధంగా పలికితిని.

भरतः - किमिति किमिति?

భరతుడు - ఏమని, ఏమని?

कैकेयी - पुत्रको मे राजा भवत्विति ।

కైకేయి - నా కుమారుడు రాజు కావలయును అని పలికితిని.

भरतः - अथ स इदानीमार्योऽपि भवत्याः कः

पितुर्मे नौरसः पुत्रे न क्रमेणाभिषिच्यते ।

दयिता भ्रातरो न स्युःप्रकृतीनां न रोचते ।।१९।।

భరతుడు - అయినచో పూజ్యుడైన రాముడు నీకు ఏమగును?

मे पितुः నా తండ్రికి, औरसः గర్భమునందు జన్మించిన पुत्रः కుమారుడు न కాదా क्रमेण క్రమమును అనుసరించి, పెద్దవాడు अभिषिच्यते అభిషేకింపబడును, भ्रातरः సోదరులు दयिताः ప్రియమైన వారు, न కాదా प्रकृतीनाम् ప్రజలకు, సేవకులకు रोचते न అతనిని ఇష్టపడుట లేదా?

రాముడు నా తండ్రికి జన్మించలేదా? క్రమమును అనుసరించి అతడు అభిషేకింపబడుటకు తగనివాడా? సోదరుల యందు ప్రేమ లేనివాడా? ప్రజలు అతనిని ఇష్టపడుటలేదా? ॥19॥

कैकेयी - जात, शुल्कलुब्धा ननु प्रष्टव्या ।

కైకేయి - శుల్కము నందు కోరిక గలవారిని కదా నీవు ప్రశ్నింపవలసినది.

भरतः वल्कलैर्हृतराज्यश्रीः पदातिः सह भार्यया ।

वनवासं त्वयाज्ञाप्तः शुल्केऽप्येतदुदाहृतम् ।।२०।।

భరతుడు -

वल्कलैः నార వస్త్రములతో हृतराज्यश्रीः రాజ్యలక్ష్మి అపహరింపబడినది. पदातिः కాలినడకన, भार्यया सह భార్యతో సహా वनवासं అరణ్యవాసము त्वया आज्ञप्तः ఆజ్ఞాపింపబడింది. शुल्के अपि శుల్కములో एतत् अपि ఇది కూడా उदाहृतम् చెప్పబడినదా?

నార వస్త్రములతో రాజ్యలక్ష్మిని అపహరించావు, భార్యతో సహా అరణ్యవాసమునకు కాలినడకన వెళ్ళమని నీవు ఆజ్ఞాపించావు. శుల్కములో ఇది కూడా చెప్పబడిందా? ॥20॥

कैकेयी - जात, देशकाले निवेदयामि ।

కైకేయి - కుమారా సరియైన సమయంలో, సరియైన చోట నీకు వివరింపగలను.

भरतः -

अयशसि यदि लोभः कीर्तयित्वा किमस्मान्

किमुनृपफलतर्पः किं नरेन्द्रो न दद्यात्

अथ तु नृपतिमातेत्येष शब्दस्तवेष्टो

वदतु भवति सत्यं किं तवार्यो न पुत्रः ।।२१।।

భరతుడు -

अयशासि అపకీర్తి యందు यदि ఒకవేళ लोभः దురాశ ఉన్నచో, अस्मान् మమ్ములను (నన్ను) कीर्तयित्वा किम् ఎందు కీర్తించినావు? किमुनृपफलतर्पः రాజ్యఫలము నందు కోరిక కలిగినచో, नरेन्द्रः మహారాజు न दद्यात किं ఈయకుండునా? अथ तु అది కానిచో नृपतिमाता రాజమాత इति అను एषः शब्दः ఈ శబ్దము तव నీకు इष्टः ఇష్టమైనచో भवती నీవు सत्यं वदतु నిజమును తెలియజేయుము, आर्यः పూజ్యుడైన రాముడు तव నీ पुत्रः न కుమారుడు కాదా?

నీకు అపకీర్తి యందు కోరిక ఉన్నచో, నా పేరును ఎందుకు కీర్తించినావు? ఒకవేళ రాజ్యఫలమునందే నీకు ఆసక్తి ఉన్నచో మహారాజు నీకు రాజ్యమును ఈయకుండునా? అది కానిచో నీకు రాజమాత అను శబ్దము ఇష్టమైనచో రాముడు నీ కుమారుడు కాదా? నిజమును తెలియజేయుము. ॥21॥

कष्टं कृतं भवत्या

त्वया राज्यैषिण्या नृपतिरसुभिर्नैव गणितः

सुतं ज्येष्ठं च त्वं व्रज वनमिति प्रेषितवती ।

न शीर्णं यद् दृष्ट्वा जनकतनयां वल्कलवती -

महो धात्रा सृष्टं भवति हृदयं वज्रकठिनम् ।।२२।।

నీవు చాలా కఠినముగా ప్రవర్తించినావు.

राज्य - ऐषिण्या రాజ్యము నందు ఆశ కలిగినటువంటి, त्वया నీచే नृपतिः మహారాజు असुभिः ప్రాణములతో, न गणितः లెక్కింపలేదు, ज्येष्ठं सुतं च, పెద్ద కుమారుడైన రాముని కూడా वनं व्रज అరణ్యములకు వెళ్ళుము इति అని प्रेषितवती పంపినావు. वल्कलवतीं నార వస్త్రములను ధరించిన जनकतनयां సీతను दृष्ट्वा చూసినప్పటికీ, शीर्णं यत् నీ హృదయం ముక్కలు కాలేదు. अहो ఓహో धात्रा బ్రహ్మదేవునిచే भवति हृदयं నీ హృదయం वज्रकठिनं వజ్రము వలె కఠినముగా सृष्टं సృష్టించబడినది.

రాజ్యము నందు ఆశ కలిగిన నీవు మహారాజు ప్రాణములనే లెక్కింపలేదు. జ్యేష్ఠ కుమారుణ్ణి అరణ్యములకు వెళ్ళమని పంపించినావు. జనకుని కుమార్తెయైన సీతాదేవి నార వస్త్రములను ధరించినప్పుడైనా నీ హృదయము పగిలిపోలేదు. ఆ బ్రహ్మ దేవుడు నీ హృదయాన్ని వజ్రము వలె కఠినముగా చేసినాడు. ॥22॥

सुमन्त्रः - कुमार, एतौ वसिष्ठवामदेवौ सह प्रकृतिभिरभिषेकं पुरस्कृत्य भवन्तं प्रत्युद्गतौ विज्ञापयतः

गोपहीना यथा गावो विलयं यान्त्यपालिताः ।

एवं नृपतिहीना हि विलयं यान्ति वै प्रजाः ।।२३।।

సుమంత్రుడు - కుమారా వశిష్ఠుడు, వాసుదేవుడు సేవకులతో వచ్చి మీకు రాజ్యాభిషేకము చేయదలచి నీకు విన్నవించుచున్నారు.

यथा ఏ విధంగా गोपहीनाः గోపాలకుడు లేని गावः గోవులు अपालिताः రక్షణ లేక विलयम् నాశనము, यान्ति పొందునో एवं అదే విధంగా नृपतिहीना రాజు లేని प्रजाः ప్రజలు లేక రాజ్యము वै నిశ్చయముగా विलयं यान्ति हि నాశనం కాగలదు.

రక్షించే గోపాలకుడు లేనప్పుడు గోవులన్ని ఏ విధంగా నాశనం అవుతాయో, అదే విధంగా రాజు లేని రాజ్యము కూడా నాశనం కాగలదు. ॥23॥

भरतः - अनुगच्छन्तु मां प्रकृतयः ।

భరతుడు - సేవకులు నన్ను అనుసరించెదరు గాక.

सुमन्त्रः - अभिषेकं विसृज्य क्व भवान् यास्यति ?

సుమంత్రుడు - అభిషేకమును వదిలి మీరెక్కడకు వెళ్ళుచున్నారు?

भरतः - अभिषेकमिति ? इहात्र भवत्यै प्रदीयताम् ।

భరతుడు - అభిషేకమా? అది ~~ఈ~~మెకు చేయబడునుగాక!

सुमन्त्रः क्व भवान् यास्यति ?

సుమంత్రుడు - మీరెక్కడకు వెళ్ళుచున్నారు?

भरतः -

तत्र यास्यामि यत्रासौ वर्तते लक्ष्मणप्रियः ।
नायोध्यां तं विनायोध्या सायोध्या यत्र राघवः ॥२४॥

భరతుడు

लक्ष्मणप्रियः లక్ష్మణునికి ఇష్టమైనవాడు (రాముడు) यत्र ఎక్కడైతే वर्तते ఉన్నాడో तत्र అక్కడకు यास्यामि వెళ్ళుచున్నాను. तं विना రాముడు లేకుండగా अयोध्या అయోధ్య न अयोध्या అయోధ్య కాదు. यत्र ఎక్కడ राघवः రాముడు ఎక్కడ ఉంటాడో सा अयोध्या అదే అయోధ్య.

ఎక్కడైతే లక్ష్మణ ప్రియుడైన రాముడున్నాడో అక్కడకు వెళ్ళుచున్నాను. రాముడు లేని అయోధ్య అయోధ్య కాదు. ఎక్కడ రాముడు ఉంటాడో అదే అయోధ్య. ॥24॥

(निष्क्रान्ताः सर्वे)

(అందరూ నిష్క్రమింతురు)

తృతీయాంకము సమాప్తము

**పాఠ్యభాగ రచయిత**

**డా॥ మల్రివాడ శివరామ్**

ఖండం - 1 (రూపక విభాగం)

# प्रतिमागृहम्
# तृतीयोऽङ्कः

- भासमहाकविः

## 1.2.1 ప్రశ్నలు - సమాధానాలు:

1. **संस्कृत नाटककारेषु भाकमहाकवेः स्थानमुपपादयत ।**

**సంస్కృత నాటక సాహిత్యంలో భాసుని స్థానాన్ని గురించి వివరించండి.**

సంస్కృత సాహిత్యంలో అమూల్యమైన నాటకాలెన్నో ఉన్నాయి. వానిలో ప్రతిమా నాటకం ఒకటి. దీనిని రచించినది భాసుడు. భాసుడు అతి ప్రాచీన నాటకకారుడు. కాళిదాసు, పాణిని, భరతుడు మొదలైన వారికన్నా ప్రాచీనుడని చరిత్రకారులు సోదాహరణంగా నిరూపించారు. చరిత్రకారులు ఈ భాసుడు క్రీ.శ. 2-4 శతాబ్దాల మధ్య కాలంలో జీవించి యుండవచ్చునని నిర్ధారించిరి. సంస్కృత కవుల కాల నిర్ణయం చేయడం అసాధ్యమైన పని.

భాసుడు మరణించినా తన నాటకాలతో జీవించియే యున్నాడని దండి ప్రశంసించాడు. ఈ ప్రాచీనమైన నాటకాలు 20వ శతాబ్దంలో మాత్రమే ముద్రణకు నోచుకున్నాయి. కేరళ రాష్ట్రానికి చెందిన మహామహోపాధ్యాయ శ్రీ టి. గణపతి శాస్త్రి గారు 1906వ సం॥లో భాసుని 13 నాటకాలను భాసనాటకచక్రమ్ అనే పేరుతో ముద్రించారు. వీటిలో ఎక్కడా కూడా కవి తన గురించి గాని, తన పేరు గురించి గాని చెప్పుకోలేదు. కాని ఎంతో పరిశోధన చేసి శ్రీ టి. గణపతి శాస్త్రి గారు ఇవన్నీ కూడా భాస విరచితములేనని సోదాహరణంగా నిరూపించారు.

భాసుడు రామాయణ భారత భాగవతాలలోని ఏదైనా ఒక సంఘటనను ఆధారంగా చేసుకొని తన కల్పనాచాతుర్యంతో దానికి ఒక కొత్తదనాన్ని జోడించి నాటక రచన చేసాడు. అందువలననే ఈ 13 నాటకాలు ఇతివృత్తంలోని భేదాలను ఆధారంగా చేసుకొని 5 భాగాలుగా విభజింపబడ్డాయి.

1. రామాయణాన్ని ఆధారంగా చేసుకొని రచింపబడిన రూపకాలు 2

    1. ప్రతిమా నాటకం, 2. అభిషేక నాటకం

2. మహాభారతాన్ని ఆధారంగా చేసుకొని రచింపబడిన రూపకాలు 6

    1. మధ్యమవ్యాయోగం 2. పంచరాత్రం 3. దూతఘటోత్కచం
    4. కర్ణభారం 5. దూతవాక్యం 6. ఊరుభంగం

3. భాగవతాన్ని ఆధారంగా చేసుకొని రచింపబడిన రూపకం 1

    1. బాల చరితం

4. బృహత్కథామంజరిని ఆధారంగా చేసుకొని రచింపబడిన రూపకాలు 3

 1. ప్రతిజ్ఞాయౌగంధరాయణం 2. అవిమారకం 3. స్వప్న వాసవదత్తమ్

5. స్వతంత్రమైన ఇతి వృత్తం కలది 1

 1. చారుదత్తమ్

భాసుని రచనలన్నీ కూడా ఒక ప్రత్యేకమైన శైలిని కలిగియుండి, రంగస్థలముపై ప్రదర్శనకు అనువుగా ఉంటాయి. అనవసరమైన వర్ణనలు, సుదీర్ఘ సంభాషణలు భాసుని రచనలో కనిపించవు. సామాన్య జనులు మాట్లాడుకునే భాషనే కవి ప్రయోగించాడు. భాసుని రచనలు నాటి సంస్కృత నాటక సాహిత్య వికాసాన్ని సూచిస్తున్నాయి.

భాసుని రచనలలో స్వప్నవాసవదత్తమ్ తరువాత గొప్ప ప్రాచుర్యం పొందిన నాటకం ప్రతిమా నాటకమ్. ఇది భాసుని కల్పనా చాతుర్యాన్ని తెలియజేస్తుంది. రామాయణంలోని అయోధ్యా, అరణ్య కాండలలోని కథను ఆధారంగా చేసుకొని ఈ నాటకం రచింపబడింది. కిష్కింధ, సుందర, యుద్ధ కాండలలోని అంశాలు స్పృశించబడినా ప్రాధాన్యత మాత్రం రెండు కాండలకే ఈయబడింది. రాముని పట్టాభిషేక భంగముతో ప్రారంభమైన ఈ నాటకము మరల పట్టాభిషేకంతోనే పూర్తి అవుతుంది.

## 2. प्रतिमानाटके तृतीयाङ्के समुपवर्णितस्य प्रातिमागृहस्य प्राधान्यं विशदयत ।

## పరిచయము:

ప్రతిమా గృహమ్ అనే ఈ పాఠ్యభాగం భాసుడు రచించిన ప్రతిమానాటకమ్ లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది. సంస్కృతసాహిత్యంలో భాసుడు ప్రాచీన నాటకకారుడు.

ప్రతిమా నాటకమ్ రామాయణ కథలోని దశరథుని మరణమను ఒక సంఘటనను ఆధారంగా చేసికొని రచింపబడింది. రాముని పట్టాభిషేక భంగముతో ప్రారంభమైన ఈ నాటకము మరల పట్టాభిషేకంతోనే పూర్తి అవుతుంది. ప్రతిమా గృహం అనే సంఘటనను కల్పించిన భాసుని కల్పనా చాతుర్యము ప్రశంసనీయమైనది.

## ప్రతిమా గృహము యొక్క ప్రాధాన్యము:

దశరథుని మరణ వార్తను భరతునికి తెలియజేయడానికి కవి కల్పించిన సంఘటనే ఈ ప్రతిమా గృహమ్. ప్రతిమా గృహాన్ని భరతుడు అయోధ్యా నగరానికి వస్తూ సందర్శిస్తాడు. అక్కడ ఇక్ష్వాకు వంశపు రాజుల శిల్పాలు ప్రతిష్ఠింపబడ్డాయి. కేవలము మరణించినవారి శిల్పాలను మాత్రమే అక్కడ ప్రతిష్ఠిస్తారు, కానీ అక్కడ భరతుడు దశరథుని ప్రతిమను చూస్తాడు. దానితో తండ్రి మరణించిన విషయం భరతునికి తెలుస్తుంది. అదే సమయంలో దేవకులికుడు దశరథునిమరణానికి, రాముని అరణ్యవాసానికి కూడా కైకేయియే కారణమని తెలియజేస్తాడు. వెంటనే భరతుడు అక్కడకు వచ్చిన తన తల్లియైన కైకేయిని అనేక విధాలుగా దూషిస్తాడు.

ఇది పూర్తిగా భాసుని కల్పనా చమత్కృతి. దీనిని ఆధారంగా చేసుకొనియే కవి ఈ నాటకానికి ప్రతిమా నాటకమ్ అనే పేరు పెట్టాడు. ఇక్కడే దశరథుడు మరణించిన విషయం భరతునికి తెలుస్తుంది. ఇది చాలా ముఖ్యమైన సన్నివేశం. ఇది

రామాయణంలో లేని సన్నివేశం, కవి కల్పన. ఈ సన్నివేశం వలన భరతుని పితృభక్తి, సోదర ప్రేమ, ధర్మాచరణ పరాయణత స్పష్టంగా కనిపిస్తాయి. భరతుని పాత్రకు ఎంతో వన్నె తెస్తాయి. భరతుడు తన తల్లిని నిందించే సమయంలో కూడా మాటలలో కాఠిన్యం, కోపం ఉన్నప్పటికీ అతని మానసిక స్థితిని చక్కగా ఈ సన్నివేశం విశదీకరిస్తుంది.

## ప్రతిమాగృహమ్:

దశరథుని ప్రతిమను ఉంచిన ప్రతిమాగృహానికి మహారాణులు వస్తున్నారని తెలుసుకొని, ఆ ప్రతిమా గృహాన్నంతటినీ రంగులతోను, తోరణాలతోను, చక్కగా అలంకరిస్తారు. మెత్తటి ఇసుకను అంతటా వెదజల్లుతారు.

ఈలోగా దశరథుని అనారోగ్య వార్తను విన్న భరతుడు అయోధ్యా నగరానికి తిరిగి వస్తూ ఉంటాడు. తండ్రి అనారోగ్యం గురించి రథసారథిని ప్రశ్నిస్తాడు. అప్పుడు సారథి కూడా వ్యాధిని గురించి వైద్యులు చెప్పలేకపోయారని, దైవమే మహారాజుకు దిక్కు కాగలడని తెలియజేస్తాడు. రథ వేగాన్ని చూచి భరతుడు ఆశ్చర్యపోతాడు. దశరథుని మరణం గురించి తెలిసిన రథసారథి విచారించును. "తండ్రి మరణము, తల్లి యొక్క ధనము నందలి ఆశ, సోదరుని అరణ్య గమనము అను ఈ మూడు దుఃఖాలను భరతుడికి ఎవరు తెలియచేస్తారో?'' గదా అని బాధపడతాడు. त्रीन् दोषान् कोऽभिधास्यति ।

ఈ లోగ భరతుడు అయోధ్యా నగరి సరిహద్దులలోకి ప్రవేశిస్తాడు. అప్పుడు ఒక ప్రతీహారి ప్రవేశించి, నగరములోనికి ప్రవేశించడానికి ఇది సరియైన మహూర్తము కాదని తెలియజేస్తాడు. వెంటనే గుర్రాలకు విశ్రాంతిని కలిగించమని రథసారథిని ఆజ్ఞాపించి, సమీపములోనున్న ప్రతిమాగృహములోనికి భరతుడు ప్రవేశిస్తాడు.

చక్కగా అలంకరింపబడిన ప్రతిమాగృహాన్ని చూసి, అది ఎవరి దేవాలయమో, ఆనాడేదైనా ఉత్సవం జరుగుతున్నదో తెలుసుకోవాలని కుతూహలపడతాడు. తరువాత ప్రతిమాగృహమ్‌లోనికి ప్రవేశించి, శిల్పకళాచాతుర్యానికి ముగ్ధుడౌతాడు. ఆ ప్రతిమలను గుర్తించలేక అవి దేవతలవని నిశ్చయించుకొని వాటికి నమస్కరించబోతాడు. అప్పుడు దేవకులికుడు ప్రవేశించి ఇవి క్షత్రియుల శిల్పాలు కాబట్టి నమస్కరించవద్దని పలుకుతాడు. क्षत्रियाह्यत्र भवन्तः इक्ष्वाकवः ఆ శిల్పాలు ఇక్ష్వాకు వంశీయులవని తెలుసుకున్న భరతుడు ఎంతగానో సంతోషిస్తాడు. ఇక్ష్వాకువంశపు రాజులు "దేవదానవుల యుద్ధంలో దేవతల పక్షాన నిలబడి యుద్ధం చేసిన మహావీరులు, భూమినంతటినీ జయించిన పరాక్రమవంతులు, మృత్యువు కూడా వారి అనుమతి పొందిన తరువాతనే వారి వద్దకు చేరేది'' అని ఇక్ష్వాకు వంశపు రాజులను ప్రశంసిస్తాడు భరతుడు.

తరువాత దేవకులికుడు ఆ ప్రతిమలలోని రాజులను ఒక్కొక్కరి గురించి భరతునకు వివరిస్తాడు. "ఇతడు దిలీపుడు, ఇతడు రఘువు, ఇతడు అజుడు'' అని దేవకులికుడు వర్ణిస్తూ ఉంటే భరతుడు వారికందరకూ వినయంతో నమస్కరిస్తాడు. अयं दिलीपः । अयं रघुः । अयं अजः । తరువాత దశరథుని ప్రతిమను చూసి కంగారుపడతాడు'' బ్రతికియున్నవారి ప్రతిమలను కూడా ఇక్కడ ప్రతిష్ఠిస్తారా'' అని దేవకులికుని భరతుడు ప్రశ్నిస్తాడు. అప్పుడు దేవకులికుడు కేవలము మరణించిన వారి ప్రతిమలే ప్రతిష్ఠింపబడతాయి'' అని తన రాజ్యాన్ని, జీవితాన్ని కూడా స్త్రీ శుల్కానికై త్యాగం చేసిన ఈ దశరథ ప్రతిమ గురించి ఎందుకు అడగడం లేదని ప్రశ్నిస్తాడు. इमां दशरथस्य त्वं प्रतिमां किं न पृच्छसे । ఆ మాటలు విని భరతుడు మూర్ఛపోతాడు.

దేవకులికుడు అతనిని భరతుడని తెలుసుకుంటాడు. వెంటనే భరతునికి రాముడు సీతాలక్ష్మణులతో కలసి అరణ్యానికి వెళ్ళినాడని తెలియజేస్తాడు. భరతుడు జరిగినది అర్థం చేసుకుంటాడు. రామునికి రాజ్యాభిషేకం జరుగబోతూ ఉండగా, కైకేయి

స్త్రీ శుల్కంగా తన కుమారుడైన భరతుణ్ణి రాజును చేయమని, రాముని అరణ్యావాసములకు పంపించమని దశరథుని కోరింది. దానిని విని దశరథుడు మరణించాడు. ఇక మిగిలిన ప్రజలనిందలను తానే భరించాలి కదా అనుకుంటాడు.

ఈలోగా భర్తను కోల్పోయిన మహారాణులు అక్కడకు చేరుకుంటారు. దేవకులికుని మాటలతో ప్రతిమా గృహంలో మూర్ఛపోయిన భరతుని వద్దకు వెళతారు. మూర్ఛనుండి తేరుకున్న భరతుడు రాముని తల్లియైన కౌసల్యకు, లక్ష్మణుని తల్లియైన సుమిత్రకు నమస్కరిస్తాడు. కైకేయిని చూడగానే భరతుడు కోపంతో గంగాయమునల మధ్యలో ఒక చెడ్డనది ప్రవహించినట్లు ఆ తల్లులిరువురి మధ్యలో నిలుచుటకు నీవు తగవని నిందిస్తాడు. गङ्गायमुनयोर्मध्ये कुनदीव प्रवेशिता।

తనకు అపకీర్తిని, రామునికి అరణ్యావాసాన్ని, దశరథునికి మరణాన్ని కలిగించడమే కాకుండా చివరకు తాను కూడా అపనిందల పాలయినానని దూషిస్తాడు. ఆమె తన తల్లే కాదని ఆమెకు నమస్కరించనని పలుకుతాడు. తన తల్లి కౌసల్యయేనని తేల్చిచెపుతాడు. "భర్త మాటలను అతిక్రమించే వాళ్ళు తల్లులు కాదనే" ధర్మాన్ని కూడా తెలియచేస్తాడు. भर्तृद्रोहादस्तु माताप्यमाता। "రాముడు కూడా నీ కుమారుడే కదా అని కూడా భరతుడు తన తల్లియైన కైకేయితో పలుకుతాడు. నార వస్త్రాలను ధరించిన సీతను చూసినప్పుడైనా నీ హృదయం బద్దలు కాలేదా? అని దుఃఖిస్తాడు. अहो धात्रा सृष्टं भवति हृदयं वज्रकठिनम् ।

ఆ సమయంలో సుమంత్రుడు భరతునికి రాజ్యాభిషేకం చేయడానికి వసిష్ఠుడు వామదేవుడు మంత్రులతో సహా వచ్చారని తెలియజేస్తాడు. "రక్షించే గోపాలకుడు లేనప్పుడు గోవులన్ని ఏ విధంగా నాశనం అవుతాయో, అదే విధంగా రాజులేని రాజ్యము కూడా నాశనం కాగలదు" అని కూడా వివరిస్తాడు. కాని భరతుడు తాను రాముడున్న చోటికి వెళుతున్నానని, రాముడు లేని అయోధ్య అయోధ్యయే కాదని, ఎక్కడ రాముడు ఉంటాడో అదే అయోధ్య" అనియు తెలియజేసి అరణ్యానికి వెళ్ళిపోతాడు. नायोध्या तं विनायोध्या सायोध्या यत्र राघवः ।

ఈ విధంగా ప్రతిమా గృహానికి ఒక ప్రాధాన్యతను కలిగించాడు భాసుడు. ఈ కథ అంతా కూడా ప్రతిమా గృహమ్‌లోనే జరుగుతుంది.

3. **प्रस्तुत पाठ्यभागमाधृत्य भरतपात्रस्य मनो विश्लेषणं कुरुत ।**

ప్రస్తుత పాఠ్యభాగాన్ని ఆధారంగా చేసుకొని భరతుని పాత్రను చిత్రీకరింపుము.

**పరిచయము:**

ప్రతిమాగృహమ్ అనే ఈ పాఠ్యభాగం భాసుడు రచించిన ప్రతిమానాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది. సంస్కృతసాహిత్యంలో భాసుడు ప్రాచీన నాటకకారుడు.

ప్రతిమా నాటకమ్ రామాయణ కథలోని దశరథుని మరణమును ఒక సంఘటనను ఆధారంగా చేసికొని రచింపబడింది. రాముని పట్టాభిషేక భంగముతో ప్రారంభమైన ఈ నాటకము మరల పట్టాభిషేకంతోనే పూర్తి అవుతుంది. ప్రతిమా గృహం అనే సంఘటనను కల్పించిన భాసుని కల్పనా చాతుర్యము ప్రశంసనీయమైనది.

## భరతుని పాత్రచిత్రణ:

ప్రతిమా నాటకానికి నాయకుడు రాముడు. కాని ఈ తృతీయాంకానికి మాత్రం నాయకుడు భరతుడు. ఈ అంకంలో భరతుని సంపూర్ణమైన వ్యక్తిత్వాన్ని చూడవచ్చు. ప్రతిమాగృహమ్ కేవలం ఇక్ష్వాకు వంశపు రాజుల ప్రతిమలను ప్రదర్శించడమే కాదు, భరతుని పాత్రను చక్కగా వ్యక్తీకరిస్తుంది.

## భరతుని పితృభక్తి:

తృతీయాంక ప్రారంభంలోనే భరతుని తండ్రి పై నున్న ప్రేమ గురించి తెలుస్తుంది. తండ్రి అనారోగ్య వార్తను విని తల్లడిల్లిపోతాడు. నా తండ్రికి కలిగిన వ్యాధి ఏమిటి? వైద్యులేమన్నారు? అని రథసారథిని మాటిమాటికి ప్రశ్నిస్తాడు. पितुर्मे को व्याधिः किमाहुस्तं वैद्याः ।

ఇంటికి వెళ్ళిన తరువాత తాను పాదాలకు నమస్కరించగానే తన తండ్రి తనను దగ్గరకు తీసుకొని కౌగిలించుకుంటాడని, ఊహించుకొని మురిసిపోతాడు. తన పూర్వీకులైన ఇక్ష్వాకు వంశపు రాజులైన దిలీపుడు, రఘువు, అజుడు మొదలైన రాజులను ఎంతగానో ప్రశంసిస్తాడు. వారు దేవదానవుల యుద్ధ సమయంలో దేవతల పక్షాన నిలబడి యుద్ధం చేసేవారని ప్రశంసిస్తాడు.

## భరతుని మాతృభక్తి:

భరతుడు తల్లి యందు అపారమైన భక్తి కలవాడు. కౌసల్య, సుమిత్రలను కూడా తన తల్లికన్నా ఎక్కువగా అభిమానించేవాడు. కాని తన తల్లియైన కైకేయి చేసిన పనికి చాలా దుఃఖించాడు. ఆమెను తన తల్లే కాదన్నాడు. రాముని తల్లియైన కౌసల్యకు మొదటగా నమస్కారం చేస్తాడు. తరువాత లక్ష్మణుని తల్లియైన సుమిత్రకు నమస్కరిస్తాడు. భరతుని సత్ప్రవర్తన, భరతుడు ధర్మమార్గాన్ని అనుసరించేవాడు, దానికి వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించినా సహించడు. చివరకు తల్లియైనా సరే అధర్మమార్గంలో ఉంటే నిందిస్తాడు. అందుకే తనకు అపకీర్తిని, రామునికి అరణ్యవాసాన్ని, దశరథుని మరణానికి కారణమైన కైకేయిని తన తల్లే కాదంటాడు. తన తల్లుల మధ్య నిలిచియున్న కైకేయిని చూడగానే భరతుడు కోపంతో గంగా, యమునల మధ్యలో ఒక చెడ్డనది ప్రవహించినట్లు ఆ తల్లులిరువురి మధ్యలో నిలుచుటకు తగవని నిందిస్తాడు. गङ्गायमुनयोर्मध्ये कुनदीव प्रवेशिता । తనకు అపకీర్తిని, రామునికి అరణ్యవాసాన్ని, దశరథునికి మరణాన్ని కలిగించడమే కాకుండా, చివరకు తనకు తాను ఛీ అనే నిందా శబ్దాన్ని కూడా కలిగించుకున్నదని దూషిస్తాడు. ఆమె తన తల్లే కాదని ఆమెకు నమస్కరించనని పలుకుతాడు. తన తల్లి కౌసల్యయేనని తేల్చి చెపుతాడు. "భర్త మాటలను అతిక్రమించే వాళ్ళు తల్లులే కాదు" అని కూడా పలుకుతాడు. भर्तृद्रोहादस्तु मातापमाता।

## భరతుని సోదరప్రేమ:

భరతుడు సోదరుల యందు చాలా ప్రేమ కలవాడు. అందువలననే అయోధ్యా నగరానికి వస్తూ అతని వేషభాషలను చూచి లక్ష్మణుడు పరిహసిస్తున్నట్లు ఊహించుకొని మురిసిపోతాడు. రాముడు అరణ్యవాసానికి వెళ్ళాడని తెలియగానే కైకేయిని నిందిస్తాడు. రాజమాత అని పిలిపించుకోవాలనుకుంటే రాముడు కూడా నీ కుమారుడే కదా అని కూడా భరతుడు తన తల్లియైన కైకేయితో పలుకుతాడు. నార వస్త్రాలను ధరించిన సీతను చూసినప్పుడైనా నీ హృదయం బద్దలు కాలేదా? అని దుఃఖిస్తాడు. अहो धात्रा सृष्टं भवति हृदयं वज्रकठिनम् । చివరకు భరతుడు తాను రాముడున్న చోటికి వెళుతున్నాననియు,

రాముడులేని అయోధ్య అయోధ్యయే కాదనియు, ఎక్కడ రాముడు ఉంటాడో అదే అయోధ్య అనియు తెలియజేసి అరణ్యానికి వెళ్ళిపోతాడు. नायोध्या तं विनायोध्या सायोध्या यत्र राघवः ।

**భరతుని పరిశీలనాశక్తి:**

భరతుడు ప్రకృతిని చక్కగా పరిశీలిస్తాడు. తృతీయాంక ప్రారంభంలో వేగంగా వెడుతున్న రథాన్ని చూసి ఆశ్చర్యపోతాడు. చెట్లు చిన్నవైపోయి పరుగెడుతున్నట్లుగా, భూమి ఉప్పొంగుతున్న నదీ ప్రవాహంలా, రథచక్రాల మధ్యలో ప్రవేశిస్తున్నదని, రథానికున్న కమ్ములు స్థిరంగా ఉన్నట్లుగా ఉన్నాయని పలుకుతాడు. అదేవిధంగా చక్కగా అలంకరింపబడిన ప్రతిమాగృహాన్ని చూసి అది ఎవరి దేవాలయమో, ఆనాడేదైనా ఉత్సవం జరుగుతన్నదో తెలుసుకోవాలని కుతూహలపడతాడు. తరువాత ప్రతిమా గృహములోనికి ప్రవేశించి శిల్పకళాచాతుర్యానికి ముగ్ధుడౌతాడు.

**భరతుడు పెద్దలయందు భక్తి గలవాడు:**

భరతుడు ప్రతిమాగృహములో ఇక్ష్వాకు వంశపు రాజుల శిల్పాలను చూసి, వాటి శిల్ప కళాచాతుర్యానికి ముగ్ధుడౌతాడు. తరువాత అవి అయోధ్యానగర చక్రవర్తులైన ఇక్ష్వాకువంశపు రాజులవని తెలుసుకొని వాటికి నమస్కరిస్తాడు, దేవదానవుల యుద్ధంలో దేవతల పక్షాన నిలబడి యుద్ధం చేసిన మహావీరులు, భూమినంతటినీ జయించిన పరాక్రమవంతులు, మృత్యువు కూడా వారి అనుమతి పొందిన తరువాతనే వారి వద్దకు చేరేది అని ఇక్ష్వాకు వంశపు రాజులను ప్రశంసిస్తాడు. సుమంత్రుని కూడా ఆర్యా! అని సంబోధించి ఎంతగానో గౌరవిస్తాడు. ఈ విధంగా భరతుడు ఈ తృతీయాంకంలో రూపుదాల్చిన ధర్మమూర్తిలా, కల్లాకపటం తెలియని వానిలా కనిపిస్తాడు.

4. **प्रतिमानाटकस्य तृतीयाङ्कगतानां स्त्रीपात्रणां स्वभावं लिखत ।**

**పరిచయము:**

ప్రతిమాగృహం అనే ఈ పాఠ్యభాగం భాసుడు రచించిన ప్రతిమానాటకంలోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది. సంస్కృత సాహిత్యములో భాసుడు ప్రాచీన నాటకకారుడు.

ప్రతిమా నాటకం రామాయణ కథలోని దశరథుని మరణమను ఒక సంఘటనను ఆధారంగా చేసికొని రచింపబడినది. రాముని పట్టాభిషేక భంగముతో ప్రారంభమైన ఈ నాటకము, మరల రాముని పట్టాభిషేకంతోనే పూర్తి అవుతుంది. ప్రతిమాగృహమ్ అనే సంఘటనను కల్పించిన భాసుని కల్పనా చాతుర్యము ప్రశంసనీయమైనది.

**ప్రతిమా నాటకంలోని తృతీయాంకమునందున్న స్త్రీ పాత్రలు:**

ప్రతిమానాటకంలోని తృతీయాంకములో కేవలం మూడే స్త్రీ పాత్రలు కనిపిస్తాయి. అవి కౌసల్య, కైకేయి, సుమిత్ర. వీరు భర్తను కోల్పోయిన మహారాణులు. వీరిలో సుమిత్ర పాత్రకు అంత ప్రాధాన్యత లేదు. ఈమె లక్ష్మణుని తల్లి. భరతుడు నమస్కరించినప్పుడు కేవలం ఆశీస్సులను అందజేయడం వరకే ఆ పాత్ర పరిమితమౌతుంది. ఆమె ఆశీర్వచనంలో కూడా దశరథుని మరణానికిగాని, తన కుమారుడైన లక్ష్మణుని వన గమనానికి కాని భరతుని ప్రమేయం లేదనే భావనను ధ్వనింపజేస్తుంది. ఆ విధంగా ఆమె ఔన్నత్యాన్ని కవి ప్రదర్శిస్తాడు.

## కౌసల్య పాత్ర చిత్రణ:

కౌసల్యను దయాగుణం గల దానిగా భాసుడు వర్ణిస్తాడు. భరతుడు కౌసల్యకు నమస్కరిస్తూ అపరాధం చేయని భరతుడు నమస్కరిస్తున్నాడని పలుకుతాడు. అప్పుడు కౌసల్య కూడా (जात निस्सन्तापो भव) నాయనా దుఃఖం లేనివాడవు కాగలవు అని ఆశీర్వదిస్తుంది. అన్ని దుఃఖాలకు తన తల్లే కారణమని నిశ్చయించుకున్న భరతుడు కైకేయికి నమస్కరించడు. అప్పుడు కూడా కౌసల్య ధర్మాలనన్నింటిని తెలిసిన నీవు నీ తల్లికి ఎందుకు నమస్కరించటం లేదని ప్రశ్నిస్తుంది. కైకేయి తన తల్లే కాదని నిందించినప్పుడు కూడా కౌసల్య భరతుని వారిస్తుంది. కైకేయియే నీ తల్లి అని సమాధానపరుస్తుంది. ఇది ఆమె వ్యక్తిత్వంలోని గొప్పదనాన్ని ప్రతిబింబిస్తుంది. ఈమె పాత్ర చిన్నదే అయినప్పటికీ ఎంతో చక్కగా కవి ప్రదర్శించాడు.

## కైకేయి పాత్ర చిత్రణ:

దీనిలో కైకేయిని ఒక దురాశాపరురాలిగా, చేసిన పనికి దుఃఖించే ఒక దీనురాలిగా కవి చిత్రీకరించాడు. అన్ని దుఃఖాలకు కారణమని నిశ్చయించుకున్న భరతుడు కైకేయికి నమస్కరించడు. ఆమెను భరతుడు గంగాయమునల మధ్యలో ప్రవహించే ఒక చెడ్డనదితో పోల్చుతాడు. गङ्गायमुनयोर्मध्ये कुनदीव प्रवेशिता । ఆమె కౌసల్యాసుమిత్రల మధ్యలో నిలుచుటకు తగదని నిందిస్తాడు. భరతుడు తన తల్లిని ఎన్నో విధాలుగా నిందిస్తాడు. శుల్కం కోసం భర్త మరణాన్ని కూడా లెక్కచేయని క్రూరురాలంటాడు. రాముని వనవాసానికి పంపిన నిర్దయురాలు, సుకుమారియైన సీత అరణ్యానికి వెళుతున్నప్పుడైనా ఆమె హృదయం చలించలేదు, అందువలననే భరతుడు ఆమెను నిందిస్తూ ఆ బ్రహ్మదేవుడు నీ హృదయాన్ని వజ్రంలా కఠినంగా సృష్టించి ఉంటాడు అని పలుకుతాడు. अहो धात्रा सृष्टं भवति हृदयं वज्रकठिनम् । ఆమె ప్రవర్తన వలన సేవకులు కూడా ఆమెను దూషిస్తారు. ఈ విధంగా కైకేయి పాత్ర చిత్రీకరింపబడింది.

## 5. प्रतिमागृहे देवकुलिकिविहितं इक्ष्वाकुराजप्रतिमावर्णनं कुरुत ।

## పరిచయము:

ప్రతిమాగృహమ్ అనే ఈ పాఠ్యభగం భాసుడు రచించిన ప్రతిమానాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది. సంస్కృత సాహిత్యములో భాసుడు ప్రాచీన నాటకకారుడు.

ప్రతిమా నాటకమ్ రామాయణ కథలోని దశరథుని మరణమను ఒక సంఘటనను ఆధారంగా చేసికొని రచింపబడినది. రాముని పట్టాభిషేక భంగముతో ప్రారంభమైన ఈ నాటకము, మరల రాముని పట్టాభిషేకంతోనే పూర్తి అవుతుంది. ప్రతిమాగృహమ్ అనే సంఘటనను కల్పించిన భాసుని కల్పనా చాతుర్యము ప్రశంసనీయమైనది.

## ప్రతిమాగృహమ్:

దశరథుని ప్రతిమను ఉంచిన ప్రతిమాగృహానికి మహారాణులు వస్తున్నారని తెలుసుకొని, ఆ ప్రతిమాగృహాన్నంతటినీ రంగులతోను, తోరణాలతోను చక్కగా అలంకరిస్తారు. మెత్తటి ఇసుకను అంతటా వెదజల్లుతారు.

ఈలోగా దశరథుని అనారోగ్య వార్తను విన్న భరతుడు అయోధ్యా నగరానికి తిరిగి వస్తూ ఉంటాడు. తండ్రి అనారోగ్యం గురించి బాధపడుతున్న భరతుడు అయోధ్యా నగర సరిహద్దులలోకి ప్రవేశిస్తాడు. అప్పుడు ఒక ప్రతీహారి ప్రవేశించి, నగరములోనికి

ప్రవేశించడానికి ఇది సరియైన మహూర్తము కాదని తెలియజేస్తాడు. వెంటనే గుర్రాలకు విశ్రాంతిని కలిగించమని రథసారథిని ఆజ్ఞాపించి సమీపములోనున్న ప్రతిమాగృహమ్‌లోనికి భరతుడు ప్రవేశిస్తాడు.

చక్కగా అలంకరింపబడిన ప్రతిమాగృహాన్ని చూసి అది ఎవరి దేవాలయమో, ఆనాడేదైనా ఉత్సవం జరుగుతున్నదో తెలుసుకోవాలని కుతూహలపడతాడు. తరువాత ప్రతిమాగృహమ్‌లోనికి ప్రవేశించి, శిల్పకళాచాతుర్యానికి ముగ్ధుడౌతాడు. ఆ ప్రతిమలను గుర్తించలేక అవి దేవతలవని నిశ్చయించుకొని వాటికి నమస్కరించబోతాడు. అప్పుడు దేవకులికుడు ప్రవేశించి ఇవి క్షత్రియుల శిల్పాలు కాబట్టి నమస్కరించవద్దని పలుకుతాడు. क्षत्रियाह्यत्र भवन्तः इक्ष्वाकवः ఆ శిల్పాలు ఇక్ష్వాకు వంశీయులవని తెలుసుకున్న భరతుడు ఎంతగానో సంతోషిస్తాడు. ఇక్ష్వాకువంశపు రాజులు "దేవదానవుల యుద్ధంలో దేవతల పక్షాన నిలబడి యుద్ధం చేసిన మహావీరులు, భూమినంతటినీ జయించిన పరాక్రమవంతులు, మృత్యువు కూడా వారి అనుమతి పొందిన తరువాతనే వారి వద్దకు చేరేది'' అని ఇక్ష్వాకు వశంపు రాజులను ప్రశంసిస్తాడు భరతుడు.

## దిలీపుడు, రఘువు, అజుడు:

తరువాత దేవకులికుడు ఆ ప్రతిమలలోని రాజులను ఒక్కొక్కరి గురించి భరతునకు వివరిస్తాడు. "ఇతడు దిలీపుడు, ధర్మమూర్తి, విశ్వజిద్యాగాన్ని చేసి అమూల్యమైన వస్తువులనన్నింటినీ దానం చేసిన మహనీయమూర్తి అని వర్ణిస్తాడు. ज्वलितधर्म प्रदीपो दिलीपः । భరతుడు కూడా ధర్మబద్ధుడైన దిలీపునికి నమస్కరిస్తాడు. తరువాత రెండవ ప్రతిమను చూపించి ఇతడు రఘువు, ఇతడు నిద్రలేచినప్పుడు, నిద్రపోయే ముందు వేలకొలది బ్రాహ్మణుల ఆశీర్వచనాలను స్వీకరించిన మహనీయుడు అని వర్ణిస్తాడు. नमोस्तु ब्राह्मणजन वेदिताय బ్రాహ్మణ జనుల ఆశీర్వచనాలను పొందిన వీరికి నా నమస్కారాలని భరతుడు నమస్కరిస్తాడు.

తరువాత మూడవ ప్రతిమను చూపిస్తూ ఇతడు అజుడు, ప్రియురాలి మరణం తరువాత రాజ్యభారాన్ని వదలి ఆవభృతస్నానములచే పవిత్రతను పొందిన ప్రశాంత చిత్తుడని వర్ణిస్తాడు. భరతుడు వినయంతో నమస్కరిస్తాడు. తరువాత దశరథుని ప్రతిమను చూసి కంగారుపడతాడు. "బ్రతికియున్నవారి ప్రతిమలను కూడా ఇక్కడ ప్రతిష్ఠిస్తారా'' అని దేవకులికుని భరతుడు ప్రశ్నిస్తాడు. అప్పుడు దేవకులికుడు కేవలము మరణించిన వారి ప్రతిమలే ప్రతిష్ఠింపబడతాయి'' అని తన రాజ్యాన్ని, జీవితాన్ని కూడా స్త్రీ శుల్కానికై త్యాగం చేసిన ఈ దశరథ ప్రతిమ గురించి ఎందుకు అడగడం లేదని ప్రశ్నిస్తాడు. इमां दशरथस्य त्वं प्रतिमां किं न पृच्छसे । ఆ మాటలు విని భరతుడు మూర్ఛపోతాడు. తరువాత ప్రతిమా గృహాన్ని కౌసల్య, కైకేయి, సుమిత్ర ప్రవేశిస్తారు.

## ప్రతిమాగృహమ్ యొక్క ప్రాధాన్యము:

దశరథుని మరణవార్తను భరతునికి తెలియజేయడానికి కవి కల్పించిన సంఘటనే ఈ ప్రతిమాగృహమ్. ప్రతిమాగృహాన్ని భరతుడు అయోధ్యా నగరానికి వస్తూ సందర్శిస్తాడు. అక్కడ ఇక్ష్వాకు వంశపు రాజుల శిల్పాలు ప్రతిష్ఠింపబడ్డాయి. కేవలము మరణించినవారి శిల్పాలను మాత్రమే అక్కడ ప్రతిష్ఠిస్తారు. కాని అక్కడ భరతుడు దశరథుని ప్రతిమను చూస్తాడు, దానితో తండ్రి మరణించిన విషయం భరతునికి తెలుస్తుంది.

## 6. प्रतिमानाटकस्य तृतीयाङ्कस्य कथासारं निर्दिशत ।

### పరిచయము:

ప్రతిమాగృహమ్ అనే ఈ పాఠ్యభగం భాసుడు రచించిన ప్రతిమానాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది. సంస్కృత సాహిత్యములో భాసుడు ప్రాచీన నాటకకారుడు.

ప్రతిమా నాటకమ్ రామాయణ కథలోని దశరథుని మరణమను ఒక సంఘటనను ఆధారంగా చేసికొని రచింపబడినది. రాముని పట్టాభిషేక భంగముతో ప్రారంభమైన ఈ నాటకము, మరల రాముని పట్టాభిషేకంతోనే పూర్తి అవుతుంది. ప్రతిమాగృహమ్ అనే సంఘటనను కల్పించిన భాసుని కల్పనా చాతుర్యము ప్రశంసనీయమైనది.

### భరతుడు అయోధ్యా నగరమునకు మరలివచ్చుట:

దశరథుని అనారోగ్య వార్తను విన్న భరతుడు అయోధ్యా నగరానికి తిరిగి వస్తూ ఉంటాడు. తండ్రి అనారోగ్యం గురించి రథసారథిని ప్రశ్నిస్తాడు. అప్పుడు సారథి వ్యాధిని గురించి వైద్యులు చెప్పలేకపోయినారని, దైవమే మహారాజునకు దిక్కు కాగలదని తెలియజేస్తాడు. రథ వేగమును చూచి భరతుడు ఆశ్చర్యపోవును. తరువాత ఇంటికి వెళ్ళగానే తాను తండ్రి కాళ్ళమీద పడి నమస్కరించినట్లు, తండ్రి తనను ప్రేమతో పైకి లేపి కౌగిలించుకొనినట్లు, తల్లులు ఆనంద భాష్పములతో అతని శిరస్సును తడిపినట్లు, సేవకులు తనను చూచి తండ్రి వలెయున్నాడని, ఒడ్డు పొడుగు పెరిగినాడని స్తుతించినట్లు, అతని వేషభాషలను చూచి లక్ష్మణుడు పరిహసించుచున్నట్లు ఊహించుకొని మురిసిపోవును. రథ వేగాన్ని చూసి భరతుడు ఆశ్చర్యపోతాడు. దశరథుని మరణం గురించి తెలిసిన రథసారథి విచారిస్తాడు. "తండ్రి మరణము, తల్లియొక్క ధనమునందలి ఆశ, సోదరుని అరణ్య గమనము అను ఈ మూడు దుఃఖాలను భరతుడికి ఎవరు తెలియచేస్తారో?" గదా అని బాధపడతాడు. त्रीन् दोषान् कोऽभिधास्यति ।

### భరతుడు ప్రతిమాగృహమ్‌లోనికి ప్రవేశించుట:

ఈ లోగ భరతుడు అయోధ్యా నగరి సరిహద్దులలోకి ప్రవేశిస్తాడు. అప్పుడు ఒక ప్రతీహారి ప్రవేశించి, నగరములోనికి ప్రవేశించడానికి ఇది సరియైన మహూర్తము కాదని తెలియజేస్తాడు. వెంటనే గుర్రాలకు విశ్రాంతిని కలిగించమని రథసారథిని ఆజ్ఞాపించి, సమీపములోనున్న ప్రతిమాగృహములోనికి భరతుడు ప్రవేశిస్తాడు. చక్కగా అలంకరింపబడిన ప్రతిమాగృహాన్ని చూసి, అది ఎవరి దేవాలయమో, ఆనాడేదైనా ఉత్సవం జరుగుతున్నదో తెలుసుకోవాలని కుతూహలపడతాడు. తరువాత ప్రతిమాగృహమ్‌లోనికి ప్రవేశించి, శిల్పకళాచాతుర్యానికి ముగ్ధుడౌతాడు. ఆ ప్రతిమలను గుర్తించలేక అవి దేవతలవని నిశ్చయించుకొని వాటికి నమస్కరించబోతాడు. అప్పుడు దేవకులికుడు ప్రవేశించి ఇవి క్షత్రియుల శిల్పాలు కాబట్టి నమస్కరించవద్దని పలుకుతాడు. क्षत्रियाह्यत्र भवन्तः इक्ष्वाकवः ఆ శిల్పాలు ఇక్ష్వాకు వంశీయులవని తెలుసుకున్న భరతుడు ఎంతగానో సంతోషిస్తాడు. ఇక్ష్వాకువంశపు రాజులు "దేవదానవుల యుద్ధంలో దేవతల పక్షాన నిలబడి యుద్ధం చేసిన మహావీరులు, భూమినంతటినీ జయించిన పరాక్రమవంతులు, మృత్యువు కూడా వారి అనుమతి పొందిన తరువాతనే వారి వద్దకు చేరేది" అని ఇక్ష్వాకు వంశపు రాజులను ప్రశంసిస్తాడు భరతుడు. తరువాత దేవకులికుడు ఆ ప్రతిమలలోని రాజులను ఒక్కొక్కరి గురించి భరతునకు వివరిస్తాడు. "ఇతడు దిలీపుడు, ఇతడు రఘువు, ఇతడు అజుడు" అని దేవకులికుడు వర్ణిస్తూ ఉంటే భరతుడు వారికందరకూ వినయంతో నమస్కరిస్తాడు. अयं दिलीपः । अयं रघुः । अयं अजः । తరువాత దశరథుని ప్రతిమను చూసి కంగారుపడతాడు" బ్రతికియున్నవారి ప్రతిమలను కూడా ఇక్కడ ప్రతిష్ఠిస్తారా" అని దేవకులికుని

భరతుడు ప్రశ్నిస్తాడు. అప్పుడు దేవకులికుడు కేవలము మరణించిన వారి ప్రతిమలే ప్రతిష్ఠింపబడతాయి" అని తన రాజ్యాన్ని, జీవితాన్ని కూడా స్త్రీ శుల్కానికై త్యాగం చేసిన ఈ దశరథ ప్రతిమ గురించి ఎందుకు అడగడం లేదని ప్రశ్నిస్తాడు. इमां दशरथस्य त्वं प्रतिमां किं न पृच्छसे । ఆ మాటలు విని భరతుడు మూర్ఛపోతాడు. మరల తెలివి వచ్చిన తరువాత తాను ఊహించినట్లే తండ్రి మరణ వార్తను విన్నానని, హృదయమా ధైర్యము కోల్పోవద్దని పలుకుతాడు. తరువాత నీచమైన శుల్క శబ్దము తన శరీరాన్ని తాకితే తనను తాను పవిత్రం చేసుకుంటానని భరతుడు పలుకుతాడు.

## దేవకులికుడు భరతునికి కైకేయి కోరికలను తెలియజేయుట:

దేవకులికుడు అతనిని భరతుడని తెలుసుకుంటాడు. వెంటనే భరతునికి రాముడు సీతాలక్ష్మణులతో కలసి అరణ్యానికి వెళ్ళినాడని తెలియజేస్తాడు. దానితో భరతుడు మరల మూర్ఛపోతాడు. మూర్ఛ నుండి తేరుకున్న తరువాత భరతుడు జరిగినది అర్థం చేసుకుంటాడు. రామునికి రాజ్యాభిషేకం జరుగబోతూ ఉండగా, కైకేయి స్త్రీ శుల్కంగా తన కుమారుడైన భరతుణ్ణి రాజును చేయమని, రాముని అరణ్యవాసములకు పంపించమని దశరథుని కోరింది. దానిని విని దశరథుడు మరణించాడు. ఇక మిగిలిన ప్రజలనిందలను తానే భరించాలి కదా అనుకుంటాడు.

## భరతుడు తల్లులకు నమస్కరించుట:

ఈలోగా భర్తను కోల్పోయిన మహారాణులు అక్కడకు చేరుకుంటారు. దేవకులికుని మాటలతో ప్రతిమా గృహంలో మూర్ఛపోయిన భరతుని వద్దకు వెళతారు. మూర్ఛ నుండి తేరుకున్న భరతుడు తాను నమస్కరించుటకు తగిన విధంగా తన తల్లుల వరుసక్రమాన్ని వివరించమని సుమంత్రుణ్ణి కోరతాడు. సుమంత్రుని మాటలననుసరించి తానేమీ అపరాధాన్ని చేయలేదని పలుకుతూ రాముని తల్లియైన కౌసల్యకు, మొదటగా నమస్కారం చేస్తాడు. తరువాత లక్ష్మణుని తల్లియైన సుమిత్రకు నమస్కరిస్తాడు.

## భరతుడు కైకేయిని దూషించుట:

కైకేయిని చూపించగానే భరతుడు కోపంతో గంగాయమునల మధ్యలో ఒక చెడ్డనది ప్రవహించినట్లు ఆ తల్లులిరువురి మధ్యలో నిలుచుటకు తగవని నిందిస్తాడు. गङ्गायमुनयोर्मध्ये कुनदीव प्रवेशिता । తనకు అపకీర్తిని, రామునికి అరణ్యవాసాన్ని, దశరథునికి మరణాన్ని కలిగించడమే కాకుండా చివరకు తాను కూడా అపనిందల పాలయినానని దూషిస్తాడు. ఆమె తన తల్లే కాదని ఆమెకు నమస్కరించనని పలుకుతాడు. తన తల్లి కౌసల్యయేనని తేల్చిచెపుతాడు. "భర్త మాటలను అతిక్రమించే వాళ్ళు తల్లులే కాదనే" ధర్మాన్ని కూడా పలుకుతాడు. भर्तृद्रोहादस्तु मातास्यमाता। "రాముడు దశరథునికి జన్మించిన వాడుకాదా? ప్రజలు ఆ రాముని ఇష్టపడుట లేదా?" అని భరతుడు కైకేయిని ప్రశ్నిస్తాడు. అంతేకాక రాముని అరణ్యవాసం కూడా స్త్రీ శుల్కంలో ఉందా? అని కూడా ప్రశ్నిస్తాడు. రాజ్యమే కోరుకుంటే మహారాజే స్వయంగా ఇచ్చేవాడు కదా లేదా రాజమాత అని పిలిపించుకోవాలనుకుంటే రాముడు కూడా నీ కుమారుడే కదా అని భరతుడు తన తల్లియైన కైకేయిని ప్రశ్నిస్తాడు. నార వస్త్రాలను ధరించిన సీతను చూసినప్పుడైనా నీ హృదయం బద్దలు కాలేదా? అని దుఃఖిస్తాడు. अहो धात्रा सृष्टं भवति हृदयं वज्रकठिनम् ।

## భరతుడు రాముడున్న చోటికి బయలుదేరుట:

ఆ సమయంలో సుమంత్రుడు భరతునికి రాజ్యాభిషేకం చేయడానికి వసిష్ఠుడు వాసుదేవుడు మంత్రులతో సహా వచ్చారని తెలియజేస్తాడు. "రక్షించే గోపాలకుడు లేనప్పుడు గోవులన్ని ఏ విధంగా నాశనం అవుతాయో, అదే విధంగా రాజులేని

రాజ్యము కూడా నాశనం కాగలదు" అని కూడా వివరిస్తాడు. కాని భరతుడు తాను రాముడున్న చోటికి వెళుతున్నానని, రాముడు లేని అయోధ్య అయోధ్యయే కాదని, ఎక్కడ రాముడు ఉంటాడో అదే అయోధ్య" అనియు తెలియజేసి అరణ్యానికి వెళ్ళిపోతాడు. नायोध्या तं विनायोध्या सायोध्या यत्र राघवः ।

## 1.2.2 సందర్భ వాక్యాలు:

## सन्दर्भवाक्यानि:

1. स्फुरति हृदयं वाहय रथम् ।

**పరిచయము:** ఈ వాక్యము ప్రతిమాగృహమ్ అనెడి పాఠ్యభాగములోనిది. ఈ పాఠ్య భాగము భాస మహాకవిచే రచింపబడిన ప్రతిమా నాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది.

**సందర్భము:** భరతుడు తన తండ్రియైన దశరథుని ఆరోగ్య పరిస్థితిని గురించి సూతుని ప్రశ్నించుచున్న సందర్భములోనిది.

**భావము:** నా హృదయం తొట్రుపడుతున్నది, రథాన్ని వేగముగా పోనిమ్ము.

**వివరణ:** మేనమామ ఇంటిలో నివసిస్తున్న భరతునికి తన తండ్రియైన దశరథుని అనారోగ్య వార్త తెలుస్తుంది. వెంటనే తన రాజ్యానికి బయలుదేరుతాడు. మార్గమధ్యంలో తండ్రి ఆరోగ్యం గురించి కంగారుపడుతూ సూతుని రథాన్ని వేగంగా పోనిమ్మని పలుకుతాడు.

2. दशरथपुत्रो भरतोऽस्मि न कैकेय्याः ।

**పరిచయము:** ఈ వాక్యము ప్రతిమాగృహమ్ అనెడి పాఠ్యభాగములోనిది. ఈ పాఠ్య భాగము భాస మహాకవిచే రచింపబడిన ప్రతిమా నాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది.

**సందర్భము:** ప్రతిమాగృహమ్‌లో భరతుడు దేవకులికునితో ఈ విధంగా పలుకుతాడు.

**భావము:** నేను దశరథ కుమారుడైన భరతుడినేకాని, కైకేయి కుమారుణ్ణి కాను.

**వివరణ:** దశరథుని మరణానికి, రాముని వనవసానికి తన తల్లియైన కైకేయియే కారణమని భరతుడు తెలుసుకుంటాడు. తన తల్లి చేసిన పనికి దుఃఖిస్తాడు. అదే సమయంలో ప్రతిమాగృహమ్‌లోని దేవకులికుడు భరతుడు పలికిన ఆర్యా! అనే పదాన్ని విని అతడు ఇక్ష్వాకు వంశానికి చెందిన భరతునిగా అనుమానిస్తాడు. మీరు కైకేయి పుత్రులైన భరతులా? అని ప్రశ్నిస్తాడు. ఆ సందర్భంలో భరతుడు తాను దశరథ కుమారుడినే కాని, కైకేయి కుమారుణ్ణి కాను అని సమాధానమిస్తాడు.

3. पपिपासार्तोऽनुधावामि क्षीणतोयां नदीमिव ।

**పరిచయము:** ఈ వాక్యము ప్రతిమాగృహమ్ అనెడి పాఠ్యభాగములోనిది. ఈ పాఠ్య భాగము భాస మహాకవిచే రచింపబడిన ప్రతిమా నాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది.

**సందర్భము:** దేవకులికునిచే ఓదార్చబడుతున్న భరతుడు దేవకులికునితో ఈ విధంగా పలుకుతాడు.

**భావము:** దాహముతో బాధపడుతున్న వాడు ఎండిపోయిన నది వద్దకు పరుగెడుతున్నట్లుగా పరుగెడుతున్నాను.

**వివరణ:** దశరథుడు మరణించి, రాముడు అరణ్యావాసానికి వెళ్ళిపోవడంతో అయోధ్యా నగరం అరణ్యం వలె మారిందని భరతుడు దుఃఖిస్తాడు. ఆ విధంగా ఉన్న అయోధ్యానగరానికి దాహముతో బాధపడుతున్న వాడు నీరు లేక ఎండిపోయిన నది వద్దకు పరుగెడుతున్నట్లుగా పరుగెడుతున్నాను అని భరతుడు చింతిస్తాడు.

4. हस्तस्पर्शो हि मातृणामजलस्य जलाञ्जलिः ।

**పరిచయము:** ఈ వాక్యము ప్రతిమాగృహమ్ అనెడి పాఠ్యభాగములోనిది. ఈ పాఠ్య భాగము భాస మహాకవిచే రచింపబడిన ప్రతిమా నాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది.

**సందర్భము:** దేవకులికుడు మూర్ఛపోయిన భరతుని గురించి, మహారాణులకు వివరించే సందర్భంలోనిది.

**భావము:** తల్లుల యొక్క చేతిస్పర్శ, నీరు లేని వానికి నీటిని ఇవ్వడంతో సమానమైనది.

**వివరణ:** దశరథుని మరణానికి తన తల్లియైన కైకేయియే కారణమని భరతుడు తెలుసుకుంటాడు. తన తల్లితోపాటు తనను కూడా ప్రజలు నిందిస్తారు కదా అని దుఃఖిస్తాడు. ఆ భరింపలేని దుఃఖముతో భరతుడు మూర్ఛపోతాడు. అదే సమయంలో ప్రతిమాగృహమ్‌లోకి భరతుని తల్లులైన కౌసల్య, కైకేయి, సుమిత్ర ప్రవేశిస్తూ ఉంటారు. వారిని చూసి దేవకులికుడు తల్లుల యొక్క చేతిస్పర్శ, నీరులేని వానికి నీటిని ఇవ్వడంతో సమానమైనది కదా, కాబట్టి మీ కుమారుణ్ణి ఓదార్చండి అని పలుకుతాడు.

5. ..........नृपतौविपन्ने जीवामि शून्यस्य रथस्य सूतः ।

**పరిచయము:** ఈ వాక్యము ప్రతిమాగృహమ్ అనెడి పాఠ్యభాగములోనిది. ఈ పాఠ్య భాగము భాస మహాకవిచే రచింపబడిన ప్రతిమానాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది.

**సందర్భము:** సుమంత్రుడు భరతునికి తనను గురించి తెలియజేసుకొనే సందర్భంలోనిది.

**భావము:** శూన్యమైన రథానికి సారథిలా, మహారాజు మరణించినప్పటికీ జీవించియే ఉన్నాను.

**వివరణ:** భరతుడు సుమంత్రుని వేషభాషలను చూసి గుర్తిస్తాడు. మీరు సుమంత్రులు కదా అని కూడా ప్రశ్నిస్తాడు. ఆ మాటలను విని సుమంత్రుడు తాను సుమంత్రుడనేనని, మహారాజైన దశరథుని మరణం తరువాత కూడా శూన్యమైన రథానికి సారథిలా, జీవించేయున్నాని దుఃఖముతో పలుకుతాడు.

6. गङ्गायमुनयोर्मध्ये कुनदीव प्रवेशिता ।

**పరిచయము:** ఈ వాక్యము ప్రతిమాగృహమ్ అనెడి పాఠ్యభాగములోనిది. ఈ పాఠ్య భాగము భాస మహాకవిచే రచింపబడిన ప్రతిమా నాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది.

**సందర్భము:** భరతుడు తన తల్లియైన కైకేయిని నిందిస్తూ పలికిన పలుకులివి.

**భావము:** గంగా యమునల మధ్యలోనికి ఒక చెడ్డనది వలె నీవు ప్రవేశించినావు.

**వివరణ:** భరతుడు తన తల్లులు ముగ్గురిని చూస్తాడు. కౌసల్యా, సుమిత్రల మధ్యనున్న కైకేయిని చూస్తాడు. తన దుఃఖములన్నిటికి ఆమె కారణమని నిశ్చయించుకొని ఆమెను దూషిస్తూ ఈ విధంగా పలుకుతాడు. ఈ ఇద్దరు తల్లుల మధ్యలో నీవు ప్రకాశింపవు. గంగాయమునల మధ్యలోనికి ఒక చెడ్డనది వలె నీవు ప్రవేశించినావు అని దూషిస్తాడు.

7. भर्तृद्रोहादस्तु माताप्यमाता ।

**పరిచయము:** ఈ వాక్యము ప్రతిమాగృహమ్ అనెడి పాఠ్యభాగములోనిది. ఈ పాఠ్య భాగము భాస మహాకవిచే రచింపబడిన ప్రతిమానాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది.

**సందర్భము:** భరతుడు తన తల్లియైన కైకేయిని దూషిస్తూ పలికిన పలుకులివి.

**భావము:** భర్తకు ద్రోహం చేసిన స్త్రీ తల్లియైనా ఆమె తల్లికానే కాదు.

**వివరణ:** భరతుడు తన తల్లి చేసిన పనికి చాలా దుఃఖిస్తాడు. ఇకపై ఏ స్త్రీ కూడా ఈ విధంగా ప్రవర్తించకూడదని దానికై ఒక కొత్త ధర్మాన్ని స్థాపిస్తానని పలుకుతాడు. కొందరు స్త్రీలు ప్రేమను వదిలిపెట్టి కుమారులను కూడా కుమారులుగా చూడకున్నారు. కాబట్టి ఈ లోకంలో ఒక కొత్త ధర్మాన్ని స్థాపిస్తాను. భర్తకు ద్రోహం చేసిన భార్య కూడా తల్లి కాదు.

8. अहो धात्रा सृष्टं भवति हृदयं वज्रकठिनम् ।

**పరిచయము:** ఈ వాక్యము ప్రతిమాగృహమ్ అనెడి పాఠ్యభాగములోనిది. ఈ పాఠ్యభాగము భాసమహాకవిచే రచింపబడిన ప్రతిమా నాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది.

**సందర్భము:** భరతుడు తన తల్లియైన కైకేయిని దూషిస్తూ పలికిన పలుకులివి.

**భావము:** ఓహో! బ్రహ్మదేవుడు నీ హృదయాన్ని వజ్రంలా కఠినంగా సృష్టించాడు కదా.

**వివరణ:** రాజ్యము నందు ఆశ కలిగిన కైకేయి మహారాజు ప్రాణములనే లెక్కింపలేదు. జ్యేష్ఠ కుమారుడైన రాముణ్ణి అరణ్యములకు వెళ్ళమని పంపించింది. జనకుని కుమార్తెయైన సీతాదేవి నార వస్త్రములను ధరించినప్పుడైనా ఆమె హృదయము పగిలిపోలేదు. ఆ బ్రహ్మదేవుడు ఆమె హృదయాన్ని వజ్రమువలె కఠినముగా చేసినాడు అని భరతుడు తన తల్లియైన కైకేయిని నిందిస్తాడు.

9. एवं नृपतिहीना हि विलयं यान्ति वै प्रजाः ।

**పరిచయము:** ఈ వాక్యము ప్రతిమాగృహమ్ అనెడి పాఠ్యభాగములోనిది. ఈ పాఠ్య భాగము భాస మహాకవిచే రచింపబడిన ప్రతిమా నాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది.

**సందర్భము:** సుమంత్రుడు రాజ్యాభిషేకానికి అంగీకరించమని భరతునితో పలుకు సందర్భములోనిది.

**భావము:** అదే విధముగా రాజులేని రాజ్యము కూడా నాశనం కాగలదు కదా.

**వివరణ:** సుమంత్రుడు రాజ్యాభిషేకానికి అంగీకరించమని భరతునితో పలుకుతాడు. వశిష్ఠుడు, వామదేవుడు కూడా రక్షించే గోపాలకుడు లేనప్పుడు గోవులన్ని ఏ విధంగా నాశనం అవుతాయో అదే విధంగా రాజు లేని రాజ్యము కూడా నాశనం కాగలదు అని నీకు విన్నవిస్తున్నాను.

10. नायोध्या तं विनायोध्या सायोध्या यत्र राघवः ।

**పరిచయము:** ఈ వాక్యము ప్రతిమాగృహమ్ అనెడి పాఠ్యభాగములోనిది. ఈ పాఠ్య భాగము భాస మహాకవిచే రచింపబడిన ప్రతిమా నాటకమ్‌లోని తృతీయాంకము నుండి గ్రహింపబడినది.

**సందర్భము:** భరతుడు రాజ్యాభిషేకము వద్దని సుమంత్రునికి తెలియజేయు సందర్భములోనిది.

**భావము:** రాముడులేని అయోధ్య అయోధ్యయే కాదు, ఎక్కడ రాముడు ఉంటాడో అదే అయోధ్య.

**వివరణ:** భరతుడు రాజ్యాభిషేకాన్ని తిరస్కరించి వెళ్ళడానికి బయలుదేరతాడు. అప్పుడు సుమంత్రుడు ఎక్కడకు వెళుతున్నావని ప్రశ్నించగా, ఎక్కడైతే లక్ష్మణ ప్రియుడైన రాముడున్నాడో, అక్కడకు వెళ్ళుచున్నాను అని రాముడులేని అయోధ్య అయోధ్యయే కాదు, ఎక్కడ రాముడు ఉంటాడో అదే అయోధ్య అని బదులిస్తాడు.

### 1.2.3 వ్యాకరణం - ప్రత్యయాలు:

## अधो निर्दिष्टवाक्येषु रेखाङ्कितपदानि प्रत्यभिजानीत ।

1. भवतु **<u>प्रविश्य</u>** ज्ञास्ये ।

    समा - प्रविश्य - प्र + विश् + ल्यप्

2. कामं दैवतमित्येव **<u>नमयितुं</u>** शिरः ।

    समा - नमयितुं - नमय + तुमुन्

3. अथ च उपोपविश्य **<u>प्रवेष्टव्यानि</u>** नगरणीति सत्समुदाचारः ।

    समा - प्रवेष्टव्यानि - प्र + विश् + तव्य (नपुं . प्र. विभक्ति बहु वचनं)

4. तात, अभिवादनक्रमम् **<u>उपदेष्टु</u>** मिच्छामि मातृणाम् ।

समा - उपदेष्टुम् - उपदिश् - तुमुन्

5. भोः कष्टं यदय **<u>मविज्ञाय</u>** महाराजविनाशमुदर्के निक्कलामाशां **<u>परिवहन</u>** अयोध्यां प्रवेक्ष्यति कुमारः ।

समा - अविज्ञाय - न + वि + ज्ञ + ल्यप्

परिवहन् - परि + वह् + शतृच्

6. कथं कथमार्योऽपि वनं **<u>गतः</u>** ।

समा - गतः - गम् + क्त

7. श्रूयताम् । तत्र भवता राज्ञाऽ**<u>भिषिच्चमाने</u>** तत्र भवति रामे भवतो जनन्यां अभिहितं किल ।

समा - अभिषिच्चमाने - अभि + सिच् + शानच्

8. **उपरत** स्तत्र भवान् दशरथः ।

समा - उपरतः - उप + रम् + क्तः

9. जात शुल्कलुब्धा ननु **<u>प्रष्टव्या</u>** ।

समा - प्रष्टव्या - पृच्छ् + तव्य

10. अयशसि यदि लोभः **<u>कीर्तयित्वा</u>** किमस्समान् ।

समा - कीर्तयित्वा - कीर्तय + क्त्वा

11. न शीर्णं यद् दृष्ट्वा जनकतनयां वल्कलवतीम् ।

समा - **<u>दृष्ट्वा</u>** - दृशिर् + क्त्वा

12. अहो धात्रा **<u>सृष्टं</u>** भवति हृदयं वज्रकठिनम् ।

समा - सृष्टं - सृज् + क्त

పాఠ్యభాగ రచయిత

డా॥ మర్రివాడ శివరామ్

ఖండం - 1 (రూపక విభాగం)

# भारतसंस्कृतेः मूलम्

## (భారతసంస్కృతేః మూలమ్)

- आचार्य पुल्लेल श्रीरामचन्द्रुडु

### 1.3.0 లక్ష్యము:

"భారత సంస్కృతేః మూలమ్" అను పాఠ్యభాగమును చదువుట వలన కలుగు ప్రయోజనములు:

1) ఆధునిక సంస్కృత నాటక రచనా రీతి తెలుస్తుంది.

2) స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశంలో జరిగిన కొన్ని రాజకీయపరిణామాల చారిత్రకనేపథ్యం తెలుస్తుంది.

3) దేశభక్తి, దేశసమైక్య భావం విద్యార్థుల మనస్సులలో నిలుస్తాయి.

4) దేశనాయకుల త్యాగనిరతి, సహనశక్తి, రాజనీతిజ్ఞత ఈ పాఠ్యభాగం ద్వారా విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయి.

5) అవసరమైనప్పుడు దేశరక్షణ కోసం, ప్రజాహితం కోసం హింసను కూడా సాధనంగా స్వీకరించవచ్చునని నిరూపించబడినది.

6) ఎంత విభిన్నత ఉన్నా భారతదేశం అఖండమైనది అను సందేశాన్ని ఈ పాఠ్యభాగం ద్వారా విద్యార్థులు తెలుసుకుంటారు.

### 1.3.1 కవిపరిచయము:

ప్రస్తుత పాఠ్యభాగం "సుసంహత భారతమ్" అను రూపకం నుండి స్వీకరింపబడింది. ఈ రూపకాన్ని రచించినవారు "మహామహోపాధ్యాయ" బిరుదాంకితులు ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు గారు. ఈయన 23-10-1927న తూర్పు గోదావరి జిల్లాలో 'ఇందుపురం' గ్రామంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు సత్యవతి, సత్యనారాయణ శాస్త్రి అను దంపతులు. రచయిత మద్రాసు నగరంలోని సంస్కృత కళాశాలలో విద్యాభ్యాసం గావించి 'వేదాంత శిరోమణి' అను పరీక్షలో సర్వప్రథమంగా ఉత్తీర్ణులయ్యారు. ఆ తర్వాత ఉన్నత విద్యాభ్యాసం గావించి ప్రామాణిక పరిశోధనలో రాణించారు. 1960వ సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సంస్కృత విభాగంలో ఆచార్య పదవిని అలంకరించారు.

ఆంధ్రదేశంలోనే కాక యావద్భారతదేశంలో ఎన్నదగిన కొద్దిమంది మహావిద్వాంసులలో ఒకరైన శ్రీరామచంద్రుడు గారు వ్యాకరణం - వేదాంతం - సాహిత్యం మొదలైన శాస్త్రాలలో దాదాపు 150 గ్రంథాలను రచించారు. అనేక పురస్కారాలను, బిరుదుల్ని పొందారు. భారత రాష్ట్రపతి పురస్కారం అందుకున్నారు. ఈయన గొప్పకవిగా, విమర్శకులుగా, శాస్త్రపండితునిగా ఉత్తమోత్తమ అధ్యాపకులుగా ఎందరికో స్ఫూర్తినిచ్చిన విశిష్టవ్యక్తి.

### 1.3.2 పాఠ్యభాగ సందర్భము:

ప్రస్తుత పాఠ్యభాగము "సుసంహత భారతమ్" అను రూపకం నుండి గ్రహింపబడింది. రచయిత ఈ రూపకాన్ని 1962లో రచించారు. ఇందులో 6 అంకాలున్నవి. ఆరవ అంకం నుండి గ్రహింపబడిన ప్రస్తుత పాఠ్యాంశం సమస్త భారతదేశం ఒక్కటే అన్న ఐక్యవాదం ప్రతిబింబించే సన్నివేశాల సమాహారం. అనేక రాష్ట్రాలు, విభిన్న జాతులు, భిన్న భాషలు ఈ దేశంలో ఉన్నాయి. వానికి విరోధం కల్పిస్తే దృఢమైన అఖండమైన భారతదేశం ముక్కలు ముక్కలౌతుందనే విన్స్టన్ చర్చిల్ వాదాన్ని సమర్థించే స్వార్థపరులైన వ్యక్తులు కొందరు అందుకు బాగా ప్రయత్నించారు. కాని గాంధీ, నెహ్రూ, పటేల్ వంటి నాయకులు భారతదేశానికి సరైన మార్గదర్శనం చేసి ఉద్యమాల ద్వారా జనుల్ని ముందుకు నడిపించారు. భారతదేశం ఎల్లప్పుడూ సుసంహతంగానే అంటే సమైక్యంగానే సుదృఢంగానే ఉంటుందని నిరూపించారు.

### 1.3.3 పాఠ్యభాగ సారాంశము:

సమీపదేశం నుండి ఒక శరణార్థి తన కుటుంబంతో భారతదేశం వస్తాడు. ఇక్కడి గృహస్థునొకనిని ఆశ్రయం కోరతాడు. ఆ గృహస్థుడు కూడ వానిని లోపలకు సాదరంగా ఆహ్వానించి ఆతిథ్యమిస్తాడు. అది చూచి శరణార్థి ఆశ్చర్యపడి భారతీయుల అతిథి మర్యాద అపూర్వం అని ప్రశంసిస్తాడు. గృహస్థుడు అతనితో వినయంగా - "స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశం అన్ని విధాల అభివృద్ధి సాధించిందని, అందులకై అహర్నిశలు పరిశ్రమించిన గాంధీ, పటేల్, నెహ్రూ వంటి నేతల ప్రయత్నం ప్రశంసించదగిందిని అంటాడు. ఇంతలో భారతదేశ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డి, గృహనిర్మాణ శాఖామంత్రి బెజవాడ గోపాలరెడ్డి ఒక చోట సమావేశమై పాకిస్థాన్ దేశం నుండి వచ్చిన శరణార్థులకు దండకారణ్య ప్రాంతంలో ఇళ్ళు కట్టించి ఇవ్వాలని నిర్ణయిస్తారు.

దేశంలో కొందరు కపటనాయకులు "మాప్రాంతం, మాభాష, మాకులం" అంటూ ప్రజల్లో భేదభావం సృష్టిస్తున్నారని, దాన్ని తొలగించడానికి మనం శతవిధాల ప్రయిత్నంచాలని విచారిస్తారు. విదేశీయులు ఇప్పటి వరకు కొంకణ ప్రాంతం విడచి వెళ్ళుటలేదని దానికై నాలుగురకాల ఉపాయాలలో చివరిదైన దండోపాయమే అనుసరించదగిందని అనుకుంటారు. కాని ఆ విషయంలో ప్రధానమంత్రి నెహ్రూ కొంచెం బాధపడ్డారు. కాని బాధపడవలసిన అవసరం లేదని చెప్పడానికి సంజీవరెడ్డి ఆ సందర్భానికి అనుగుణమైన నాటకం ఒకటి ప్రదర్శింపజేస్తాడు.

ఆ నాటకంలో బౌద్ధ ధర్మానుయాయి అయిన అశోక చక్రవర్తి దుష్టుడైన కళింగరాజును జయించుటకు దండోపాయమే శరణ్యమని నిశ్చయించుకుంటాడు. రాజు ఆజ్ఞను అనుసరించి అశోకుని సేనాధిపతి కళింగరాజును బాధిస్తాడు. అశోకుడు హింసను కోరుకోకపోయినప్పటికి "ముల్లును ముల్లుతోనే తీయాలి" అన్న నీతితో ప్రజల రక్షణకై ఒక్కొక్కసారి దండోపాయం ప్రయోగించాలి అని భావించాడు.

### 1.3.4 అర్థ - తాత్పర్యాలు:

(ततः प्रविशति मार्गश्रान्तः सकुटुम्बः पान्थः)

श्रान्तः = అలసిపోయినవాడు, पान्थः = బాటసారి

(ప్రయాణించుటచే అలసిపోయిన బాటసారి కుటుంబంతో ప్రవేశిస్తాడు)

पान्थः - (किञ्चिद् गृहमुपसृत्य) अयमहं भोः दूराहवपरिश्रान्तः सकुटुम्बः कान्दिशीकः । अनुगृह्णातु यः कश्चिद् दयालुः अश्रयदानेन ।

उपसृत्य = సమీపించి, कान्दिशीकः = బాటసారి

బాటసారి:- (ఒకానొక ఇంటిని సమీపించి) అయ్యా నేను దూరప్రయాణం వలన అలసిపోయిన బాటసారిని. కుటుంబం కలవాడిని. దయకలవారెవరైనా నాకు ఆశ్రయమిచ్చి అనుగ్రహించండి.

गृहस्थः (बहिरागत्य) अये । अध्वपरिश्रान्ताः अतिथयः (सादरम्) आर्य ! श्रान्ताः स्थः सर्वे नितराम्। आगम्यताम् गृह्यताम् यथाशक्ति क्रियमाणोऽस्माकं अतिथिसत्कारः ।

अध्वा = మార్గము, नितराम् = మిక్కిలి, क्रियमाणः = చేయబడునది.

గృహస్థుడు:- (బయటకు వచ్చి) అరె! ప్రయాణంచేత అలసిపోయినారు బాటసారులు. (ఆదరంతో) అయ్యా! మీరందరూ బాగా అలసిపోయినారె! రండి శక్తికొలది మేమిచ్చే అతిథి సత్కారం స్వీకరించండి.

पान्थः - (सहर्षम् निःश्वस्य) अहो! कियन्ति वर्षाणि व्यतीतानि एतादृशान्यमृत रसनिस्यन्दीनि वचनानि श्रुतवतामस्माकम्

निः श्वस्य = నిట్టూర్చి, कियन्ति = ఎన్ని, वि + अतीतानि = గడిచిపోయెనో, एदादृशानि = ఇటువంటి

బాటసారి: - (సంతోషంతో నిట్టూర్చి) ఆహా! అమృతమొలికే ఇటువంటి మాటలు విని మాకు ఎన్ని సంవత్సరాలు గడచిపోయాయో!

(सर्वे अन्तः प्रविशन्ति)

(అందరూ లోపలకు ప్రవేశిస్తారు)

गृहस्थः - आर्य ! किमिदमप्याश्चर्यस्थानम् । अतिथिदेवाः खलु भारतीयाः ।

గృహస్థుడు - అయ్యా! ఇది కూడా ఆశ్చర్యకారణమా! భారతీయులు అతిథుల్ని దేవతలుగా భావిస్తారు కదా!

पान्थः - (विचिन्त्य) स्वस्थानान्निष्कासिता वयम् अनयैवाशया अत्रगताः । परन्तु यत्र तत्र गम्यते स्म तत्र अर्धचन्द्र एव लब्धोऽस्माभिः । यतो निर्धनाः किल निर्धना एव । कथं वा ते साहाय्यं कर्तुं शक्नुवन्ति ।

निष्कासिताः = గెంటివేయబడిన వారు, परन्तु = కాని, लब्धः = పొందబడినది.

బాటసారి: - (ఆలోచించి) స్వస్థలం నుండి గెంటివేయబడిన మేము ఈ ఆశతోనే ఇక్కడకు వచ్చాం, కాని మేము ఎక్కడకువెళితే అక్కడ అర్ధచంద్రుడే కనిపించాడు. దరిద్రులు దరిద్రులే కదా! వారు సహాయం ఎలా చేయగలరు?

धनिनः पुनः -

वित्तं व्ययन्ति बहुधाऽखिल भोगसिध्द्यै
तृप्यन्ति नैव गणयन्ति च सद्व्ययं तम् ।
दीयेत याचकजनाय च पैसमात्रं
शोचन्ति तद् व्यथितमेव वृथेति सर्वे ॥

ధనికులు మాత్రం -

శ్లో॥ తమభోగాల కోసం ఎంతధనమైనా ఖర్చుచేస్తారు. కాని వాళ్ళకు దానితో తృప్తి కలుగుట లేదు. కాని వారు ఆ ఖర్చును సద్వినియోగం చేసినట్లే భావిస్తారు. ఎప్పుడైనా వారు ఒక్కపైసా యాచకునికి ఇస్తే అది వ్యర్థమైపోయినట్లు వ్యథతో కుమిలిపోతారు.

गृहस्थः - साधारणोऽयं दोषः स्वार्थपरता नाम सर्वदेशीयानाम् । तन्निवारणायैव चानिशं प्रयत्यते अस्मत्प्रधानामात्येन नेहरूणा अन्यैश्च देशनायकैः । अपि च कति वा न सन्त्यद्याप्यस्माकं देशे ये परार्थमेव स्वार्थं मन्यमाना अनुभवन्ति ततः एव महान्तमानन्दम्।

प्रयत्यते = ప్రయత్నించబడుచున్నది, कति = ఎందరు, मन्यमानाः = తలంచుచున్నవారై.

గృహస్థుడు:- అన్ని దేశాల్లోను జనులకు స్వార్థపరత్వం అనేది సాధారణమైన దోషం. దానిని నివారించుటకే మా ప్రధానమంత్రి నెహ్రూ మొదలైన దేశనాయకులు రాత్రింబవళ్ళు ప్రయత్నిస్తున్నారు. పరోపకారమే తమ ప్రయోజనంగా భావిస్తూ గొప్ప ఆనందాన్ని పొందేవారు ఇప్పటికీ మా దేశంలో ఎందరు లేరు?

पान्थः - ननु भवादृशा एवात्रोदाहरणम् ।

బాటసారి- ఇక్కడ మీ వంటివారే ఉదాహరణ.

गृहस्थः - आस्तां यावदयमर्थवादः । अथ निष्कासिता इत्युक्तम् को वा भवतां देशः ? कुतो वा निष्कासिता ।

अर्थवादः = పొగడ్త , कुतः = ఎందువలన

గృహస్థుడు - సరే పొగడ్తలిక చాలు. గెంటివేయబడినారన్నారు కదా! మీది ఏ దేశం? ఎందుకు బహిష్కరించారు మిమ్మల్ని?

पान्थः - (निः श्वस्य) पाकिस्तानदेशादा गच्छामो वयं मादृशाश्चानेके । महम्मदीयभिन्नत्वम् एवास्माकाम् निष्कासनहेतुः ।

బాటసారి:- (నిట్టూర్చి) మేము, మా వంటివారు చాలా మంది పాకిస్థాన్ దేశం నుండి వస్తున్నాం. మేము మహమ్మదీయులం కాకపోవుటయే బహిష్కరణకు కారణం.

गृहस्थः - अहो। देशविभागात् चतुर्दश वर्षसमनन्तरमेपि इयमवस्था तत्रत्यानां महम्मर्दयेतराणाम्।

గృహస్థుడు:- ఆహా! దేశవిభజన జరిగి పదునాలుగు సంవత్సరాల తర్వాత కూడా అక్కడ నివసించే మహమ్మదీయేతరులకు ఇటువంటి అవస్థ కలుగుతుందా?

पान्थः - किं वा असम्भावनीयं तस्मिन् देशे यद्राज्यस्य इस्लामराज्यमित्येव नाम।

బాటసారి: - అక్కడ రాజ్యాన్ని ఇస్లాంరాజ్యంగా పిలుస్తుంటే ఇక ఆదేశంలో జరగకూడనిదేముంది?

गृहस्थः - आमुष्मिकार्थचिन्तायै

मतानां किल सम्भवः।

कथमैहिकराज्येषु

मतभेदस्य पालनम्॥

अत एवास्मत्प्रभवः भारते सर्वेषां मतानां सममेव प्रधान्यं दिशन्ति। न च अत्रास्ति वैयक्तिकानां भेदानां राजकार्येष्वनुप्रवेशः।

శ్లో॥ आमुष्मिक + अर्थचिन्तायै = పరలోక ప్రయోజనమును గూర్చి విచారించుటకు,

ऐहिकराज्येषु = లౌకిక రాజ్యములలో..

తా॥ పరలోక విషయవిచారణ కోసం మతాలు ఆవిర్భవించాయి. కాని లౌకికమైన రాజ్యపాలనలో మతభేదం కల్పించుట ఎందుకు?

అందువల్లనే మా పరిపాలకులు భారతదేశంలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యం ఇస్తారు. రాజ్య కార్యములలో వ్యక్తిగత భేదభావాలకు అవకాశం ఉండదు.

पान्थः - अत एव किल सुखिनः सर्वेऽपि यूयम्।

బాటసారి- అందుకే కదా మీరందరు సుఖంగా ఉన్నారు?

गृहस्यः - कोऽत्र सन्देहः ? महती किल समृध्दिः सम्पादिता अस्मद्देशीयैरेषु चतुर्दशवर्षेषु। पश्यतु भवान्।

श्लो. - कृताधिका भूमिरदेवमातृका वाणिज्ययन्त्रादि कृतं समृध्दम्।

विस्तारिता कीर्तिरशेषदेशेष्वानन्दभूमिर्भरतावनिर्नः॥

గృహస్థుడు - ఈ విషయములో సందేహమేముంది? ఈ పదునాలుగేండ్లలో మా దేశంవారు గొప్ప అభివృద్ధి సంపాదించారు. చూడు -

శ్లో॥ నదీమాతృకలైన పంటభూముల్లో వ్యవసాయంతో అధికఫలం సాధిస్తున్నాం. వాణిజ్య పరిశ్రమరంగాలు అభివృద్ధి చెందాయి. మా దేశం కీర్తి ప్రపంచ దేశాల్లో వ్యాపించింది. మా భారతభూమి ఆనందసీమ.

पान्थः - किं वाऽस्य देशस्य असुलभं नाम यत्र विश्वविख्या ताः जवहरलालप्रभृतयः कर्णधाराः।

कर्णधारः = ఓడనడుపువాడు (మార్గదర్శి)

బాటసారి: - విశ్వవిఖ్యాతులైన జవహర్‌లాల్ నెహ్రూ వంటి కర్ణధారులు ఉండగా ఈ దేశానికి దుర్లభమైనది ఏముంటుంది?

गृहस्थः - सत्यमिदम् । परन्तु प्रायो भवान् न जानाति कियान्वा श्रमोऽनुभूयते चास्माकं नायकैः ईदृगुन्नतिलाभाय। पश्यतु

గృహస్థుడు - ఇది సత్యం. కాని ఇంత ఉన్నతిని సాధించుటకు మా నాయకులు ఎంత శ్రమపడ్డారో నీకు తెలియదు కదా! చూడు

श्लो. - हिन्दूमुस्लिम भेदभञ्जनविधौ त्यक्ता तनुर्गान्धिना  
आतोऽनेकविभिन्न राज्य कलहानुन्मूल्य तान् वल्लभः ।  
भाषा प्रान्त विभेद जांश्च कलहान्निर्वापयन्तो भृशं  
नेतारोऽद्य हि नेहरुराष्ट प्रमुखाः क्लिश्यन्ति रात्रिन्दिवम् ।।

హిందూ ముస్లింముల మధ్య అంతరాన్ని రూపుమాపే ప్రయత్నంలో మహాత్మాగాంధి తన ప్రాణాలనే కోల్పోయాడు. స్వాతంత్ర్యం వచ్చే నాటికి సంస్థానాల పేర స్వతంత్రంగా ఉన్న చిన్న చిన్న రాజ్యాలు పరస్పరం కీచులాడుకుంటూ దేశంలో అశాంతి నెలకొల్పుతుంటే వల్లభాయ్ పటేల్ ఆ సంస్థానాలన్నింటినీ భారతరాజ్యంలో విలీనం చేసి స్థిరత్వం కల్పించి వెళ్ళిపోయాడు. ఇక ఇప్పుడు కూడా నెహ్రూ మొదలైన ప్రముఖ నేతలు భాషా-ప్రాంత విభేదాల్ని తొలగించుటకై రాత్రింబవళ్ళు కష్టపడుతున్నారు.

पान्थः - पश्यामि, कथं वाऽन्यथा एतादृशी वृध्दिः लब्धुं शक्या अचिरेणैव ?

బాటసారి - చూస్తున్నాను, అలాకాకపోతే ఇంత అభివృద్ధి ఇంత త్వరగా ఎలా సాధ్యపడుతుంది?

गृहस्थः - परन्तु एकमेवास्माकं विषादस्थानं यत् भारतांगस्य कोंकणानां नैवैतावत् भारते अनुप्रवेशः कृत इति ।

గృహస్థుడు - కానీ మా బాధ ఒక్కటే భారత భూభాగమైన కొంకణ ప్రాంతం ఇప్పటివరకూ మా భారతదేశంలోకి వచ్చి చేరలేదే అని.

पान्थः - कियदेतत् भारतीयानाम् ? एषां शान्तिप्रियतैव किलात्र विलम्बे हेतुः ।

బాటసారి- భారతీయులకు ఇదెంత? కానీ వీరి శాంతిప్రియత్వమే ఇక్కడి ఆలస్యానికి కారణం.

गृहस्थः - भवतु, स्नानादिकमाचरन्तु भवन्तः, आहारेण सन्नध्देन भवितव्यम् ।

గృహస్థుడు - సరే మీరు స్నానాదికాలు చేయండి, భోజనం సిద్ధమై ఉండవచ్చు.

पान्थः - अहो, अविस्मरणीयं खलु भवदीयमातिथ्यम् । न जानीमः कुत्र वेतः परमेतादृशमादरं लभेमहीति ।

బాటసారి- ఆహా, మీ ఆతిథ్యం మరచిపోలేనిది, ఇటువంటి ఆదరణ ఇంకెక్కడ లభిస్తుందో నాకు మాత్రం తెలియదు.

गृहस्थः - मा विषदतु भवान् प्रथमतो भवादृशानां साहाय्यं कर्तव्यमिति कृतनिश्चयोऽस्माकं प्रधानामात्यः । श्रूयते दण्डकारण्यमिति स्थाने अन्यत्र च भवादृशानामावासाः कल्प्यन्ते।

గృహస్థుడు: - బాధపడవద్దు, మీవంటి వారికి సహాయం చేయాలని మా ప్రధానమంత్రి నిశ్చయించారు. దండకారణ్యం అనేచోట ఇంకా వేరొక చోటనూ మీ వంటి వారికి వసతిని కల్పిస్తున్నారని వింటున్నాం.

पान्थः - शोभनः खल्वयं दिवसाः यत्रैतादृशी वार्ता श्रुयते ।

బాటసారి:- నేడు సుదినం, ఇటువంటి వార్త విన్నాం కదా!

गृहस्थः - इतः स्नानागारम् आगम्यताम् ।

గృహస్థుడు:- ఇటు స్నానశాల . . . రండి.

(सर्वे गच्छन्ति)

అందరు వెళతారు

इति विष्कम्भकः

- ఇది విష్కంభం -

విష్కంభం:- జరిగిపోయిన, జరుగనున్న కథాంశాల్ని సంక్షిప్తంగా సూచించే నాటక భాగం "విష్కంభం".

(ततः प्रविशति प्रधानामात्यो नेहरु कांग्रेसाध्यक्षः सञ्जीवरेड्डिः, गृहनिर्माणादिमन्त्री गोपालरेड्डिश्च)

(పిమ్మట ప్రధానమంత్రి నెహ్రూ, కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి, గృహనిర్మాణ మంత్రి గోపాలరెడ్డి ప్రవేశిస్తారు.)

नेहरु - मित्र गोपालरेड्डे, पाकिस्तानदेशाद् अविरतम् आगच्छद्भ्यः शरणार्थिभ्यस्तावत् प्रथमं दण्डकारण्य प्रान्ते गृहनिर्माणोद्योगः कर्तव्यः ।

నె్రహ్రూ - మిత్రమా గోపాలరెడ్డి! పాకిస్థాన్ దేశం నుండి నిరంతరం వస్తున్న శరణార్థుల కోసం దండకారణ్య ప్రాంతంలో గృహనిర్మాణం గావించే ప్రయత్నం మొదట చేయదగిన పని.

गो.रे. - आर्य, एवमिदम् , यथानिश्चितं तस्यैव प्राथम्यं दीयते ।

గోపాలరెడ్డి- ఆర్యా! అలాగే నిశ్చయించబడినట్లుగానే దానికే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి.

नेहरु - सञ्जीवरेड्डे, महान् मे प्रमोदः यद् भवान् अस्माकं कांग्रेसपक्षं सुसंघटितं कर्तुमानवरतं महान्तं यत्नं करोति ।

నె్రహ్రూ - సంజీవరెడ్డి! మీరు మన కాంగ్రెస్ పార్టీని సుసంఘటితం చేయుటకు నిరంతరం గొప్ప ప్రయత్నం చేస్తున్నందుకు నాకు చాలా సంతోషం కలుగుతోంది.

सं.रे. - को वात्र मे विशेषः ? संक्रान्त सूर्यप्रकाश एव हि चन्द्रमाः शक्नोति अन्धतमसमपाकर्तुम्।

సంజీవరెడ్డి- ఇక్కడ నా గొప్పతనమేముంది? చంద్రుడు సూర్యకాంతిని స్వీకరించి ప్రకాశించుటచేతనే చిమ్మచీకటిని తరిమికొట్ట గలుగుతున్నాడు.

गो.रे. - को वा न जानाति अद्यत्वे कांग्रेसपक्षस्य सर्वादि प्राणशक्तिः प्रधानामात्य एव निविष्टेति।

గోపాలరెడ్డి- నేడు కాంగ్రెస్ పార్టీ సమస్తశక్తి ప్రధానమంత్రి యందే ఉంచబడిందని ఎవరికి తెలియదు?

नेहरु - परन्तु इदमेव विषादस्थानं यन्महानागरिक मानिनोऽपि देशाः अद्यापि वर्षसहस्त्रात् पूर्वमिव मनोवृन्तिं प्रकटयन्तीति ।

నె్రహ్రూ - కాని మేము గొప్ప నాగరికులమని తమను తాము భావించుకునే దేశాలు కూడా ఇప్పటికిని వేయేండ్ల క్రితం నాటి మనోవృత్తిని ప్రకటిస్తున్నారనేదే బాధకు కారణం.

सं. रे. - आर्य, सर्वदाऽपि सर्वमेव जगदग्रतः कृत्वा चिन्तयतो भवतः । एतादृश्यो भेदबुध्दयः अत्यधिकदोषतया प्रतिभासन्ते । मन्ये एतावन्त इतोऽपि वा अधिका भेदाः सर्वेष्वपि देशेषु वर्तन्त एवेति ।

సంజీవరెడ్డి- ఆర్యా, ఎప్పుడూ ప్రపంచాన్ని ముందుంచుకొని ఆలోచించే మీకు ఇటువంటి భేదభావనలు గొప్ప దోషాలుగా కన్పిస్తున్నాయి. ఇంతకంటే అధికమైన భేదాలు అన్ని దేశాల్లోను ఉన్నాయని నా అభిప్రాయం.

नेहरू - कुतो वा इयत्यपि संकुचितबुध्दिः कर्तव्येत्येव मे प्रश्नः । देशक्षेमे हि व्यक्तीनां क्षेमः सम्भवति । एवं स्थिते लोकाः समस्ताः सुखिनो भवन्तु इति च किल चिन्तनीयं सर्वैः।

నె్రహ్రూ - ఇంత మాత్రం సంకుచితమైన ఆలోచన అయినా ఎందుకు చెయ్యాలి అని నా ప్రశ్న. దేశానికి క్షేమం కలిగితే అందున్న వ్యక్తులకు కూడా క్షేమం కలుగుతుంది కదా? అన్ని లోకాలు సుఖంగా ఉండుగాక అని అందరూ భావించాలి కదా?

सं.रे. - युक्तमुक्तं तत्र भवता । बहुशोऽद्यते श्रूयते परिपालना सौलभ्यार्थे कृतेषु भाषाप्रान्तेषु भाषाम्अपि किलाधिकृत्य विवादः प्रवर्तते । अस्मत्पक्षीया अपि केचिदत्र कारणं भवन्ति इति ।

సంజీవరెడ్డి- మీరు చక్కగా పలికారు. పరిపాలనా సౌలభ్యం కోసం భాషా ప్రయుక్తరాష్ట్రాల్ని ఏర్పరిచాం. కానీ అక్కడ భాష ఆధారంగా వివాదాలు చెలరేగుతున్నాయని ఇప్పుడు వినిపిస్తోంది. మన పక్షం వారే కొందరు ఇక్కడ కారణం అని కూడా తెలుస్తోంది.

नेहरु - इदमन्यदुदाहरणं यथा साध्यं विस्मृत्य साधनविषये कलहान्ते जनाः । अथवा, क्रमेण चैतादृशानां विवादानां निष्फलतां पश्यन्तोऽस्मद्देशीयाः स्वयमेव स्वार्थपरान् बोधान् परिहरिष्यन्तीति मे विश्वासः ।

నెహ్రూ - జనులు సాధించవలసింది విడచిపెట్టి సాధన విషయంలో తగవులాడుకుంటున్నారనటానికి ఇదొక ఉదాహరణ. క్రమంగా మన దేశీయులు ఇటువంటి వివాదాలు నిష్ఫలం అని తెలుసుకొని స్వయంగానే స్వార్థపరుల బోధల్ని త్రోసిపుచ్చుతారనేది నా నమ్మకం.

गो.रे. - कोऽत्र सन्देहः ? नैव हि कदाचिदपि व्यर्था भविता भवादशानां नेतृता ।

గోపాలరెడ్డి- సందేహమేముంది? మీ వంటి వారి నాయకత్వం ఎప్పుడూ వ్యర్థం కాదు.

नेहरु - (निहस्य) किमहमेक एव सर्वं करोमि? ननु भवादृशानामपि सर्वेषामविच्छिन्ना कार्यदीक्षाऽत्र कारणं यत् इयत्यपि वा समृध्दिः साधिता अस्माकं देशे ? अथ मिलितो रक्षणमन्त्री?

నెహ్రూ - (పెద్దగా నవ్వి) నేనొక్కడినే అంతా చేస్తున్నానా? మన దేశంలో ఈ మాత్రం అభివృద్ధి సాధించామంటే మీ వంటి వారందరి నిరంతర కార్యదీక్ష ఇక్కడ కారణం కాదా? సరే, రక్షణమంత్రి కలిశారా?

गो.रे. - अथ किम् । तत एव नाटकवृन्तान्तं स्मारयि तुम् अत्रागतोऽस्मि ।

గోపాలరెడ్డి- ఆఁ . . . అందుకే నాటకం గురించి గుర్తు చేయటానికి ఇక్కడికి వచ్చా.

नेहरु - अपि कोंकणविषये यथासमीहितं कृतमनेन?

నెహ్రూ - ఆయన (రక్షణ మంత్రి) కొంకణ విషయంలో మనం అనుకున్నట్లు చేశారా?

गो.रे. - अथ किम् । अनेन च समयेन कोंकणान् प्रविष्टैरेव अस्मत्सैन्यैर्भवितव्यम् ।

గోపాలరెడ్డి- ఆఁ . . . ఈ సమయానికి మన సైన్యం కొంకణ్ ప్రవేశించి ఉండవచ్చు.

नेहरु - हन्त! अनिच्छताऽपि मया दण्डोपाय उपयोक्तव्य आसीत् । (दूरभाषो नदति, श्रवणमभिनीय) (संजीव रेड्डिं प्रति) तत्रभवान् उपराष्ट्रपतिः राधाकृष्णोऽपि ममाह्वानम् उररीकृत्याद्य नाटिकां द्रष्टुम् अत्र आयाति । आगच्धतु तत्र भवान् । कञ्चिदपि वा कालं रुपकदर्शनेन मनोविश्रान्तिं लभेमहि ।

నెహ్రూ - అయ్యో! ఇష్టం లేకపోయినా నేను దండోపాయం ప్రయోగించవలసి వచ్చింది. (దూరవాణి మ్రోగుతుంది. వింటున్నట్లు నటించి) (సంజీవరెడ్డి వైపు తిరిగి) ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ పండితులు కూడా నా ఆహ్వానం అంగీకరించి నాటిక చూడటానికి ఇక్కడకు వస్తున్నారు. మీరు కూడా రండి. నాటక దర్శనంతో కొంతసేపు మనశ్శాంతిని పొందుదాం.

सं.रे. - अनिशं नैककार्यचिन्ताव्यग्रमानसानां भवादृशाम् अत्यावश्यकी एतादृशी विनोदविश्रान्तिः।

సంజీవరెడ్డి- ఎల్లప్పుడూ అనేక కార్యక్రమాల్లో తలమునకలుగా ఉండే మీ వంటి వారికి ఇటువంటి వినోదం ద్వారా విశ్రాంతి చాలా అవసరం.

नेहरु - परन्तु, प्रायः शरीरमात्रेणैव किल सन्निधीयते मया एतादृशेषु समयेषु ।

నెహ్రూ - కాని సాధారణంగా ఇట్టి సమయాల్లో నా శరీరం మాత్రమే ఇక్కడుంటుంది, మనసు మాత్రం సమస్యలపై నిలుస్తుంది.

गो.रे. - ममायं विश्वासः यद् भवानद्य सम्यक् मोदिष्यते अस्य रुपकस्य दर्शनेनेति । नन्वेतदर्थमेव मया अद्यैतस्य प्रयोग आदिष्टः ।

గోపాలరెడ్డి- నేడు మీరు ఈ రూపకం చూసి బాగా ఆనందిస్తారని నా నమ్మకం. అందుకే నేను ఈ నాటక ప్రదర్శనకు ఆదేశించాను.

नेहरु - भवतु, द्रक्ष्यामस्तावत् (यत् किञ्चित् चिन्तयन् उपविशति)

నెహ్రూ - సరే చూద్దాం. (ఏదో ఆలోచిస్తూ కూర్చుంటాడు)

(ततः प्रविशति राधाकृष्णः सर्वे अभ्युत्तिष्ठन्ति)

(పిమ్మట రాధాకృష్ణన్ ప్రవేశిస్తారు. అందరూ లేచి నిలబడతారు.)

नेहरु - इत उपविशतु भवान् ।

నెహ్రూ - ఇక్కడ కూర్చోండి.

राधाकृष्णः- (उपविश्य सवितर्कं दृष्ट्वा) किञ्चित् कार्यव्यग्र इव दृश्यते भवान् ।

రాధాకృష్ణన్ - (కూర్చుని సవిమర్శంగా చూసి) మీరు ఏదో కార్యవ్యగ్రులైనట్లు కనిపిస్తున్నారు.

नेहरु - युक्तं दृष्टं भवता। मन्ये राज्यनिर्वहण प्रवृत्तानां सर्वदाप्युद्वेगहेतव एव लभ्यन्त इति।

నెహ్రూ - మీరు బాగా కనిపెట్టారు. రాజ్యనిర్వహణలో ఉండే వారికి ఎప్పుడూ ఏదో ఒక ఉద్వేగకారణం కలుగుతుంటుందని నా అభిప్రాయం.

राधाकृष्णः- सुष्ठूक्तं भवता। अत एव किल वर्णितं कालिदासेन।

''नातिश्रमापनयनाय न च श्रमाय

राज्यं स्वदृस्तधृत दण्डमिवातपत्रम्'' इति

మీరు బాగా చెప్పారు. అందుకే మహాకవి కాళిదాసు వర్ణించారు -

"గొడుగు ఎండ, వానల వల్ల కలిగే దుఃఖం పోగొట్టి కొంత సుఖం కలిగిస్తున్నప్పటికీ గొడుగు కర్రను చేతితో పట్టుకోవటం వల్ల కలిగే శ్రమ తప్పదు కదా! అట్లే రాజ్యాధికారం కూడా రాజభోగంతోపాటు రాత్రింబవళ్ళు పరిపాలన వ్యవహారాల ఒత్తిడి వల్ల కొంత దుఃఖం కూడా కలుగజేస్తుంది."

(ఈ శ్లోకం అభిజ్ఞానశాకుంతలం అనే నాటకంలోనిది.)

भवतु, सुलभप्रतीकारा एवैते सर्वेऽप्यनर्था भवादृशानां कार्यदीक्षितानाम्। याप्ययं विपक्षीयाणां पुरोभागिता नैव साप्युद्वेगकारणम्।

यतः-

अकाव्यग्रन्थको विद्वान् अप्राप्ताधिकृतिः पुमान्।

अन्यान् विमृशतः तीव्रं नोद्विजेतात्र बुध्दिमान्॥

సరే, ఇటువంటి అనర్థాలన్నీ కార్యదీక్ష కలిగిన మీవంటి వారికి సులువుగా నివారించుకోదగ్గవి. అందరిలో తప్పులు వెదికే గుణం విపక్షీయులకు ఉంది. అది కూడా మన ఉద్వేగానికి కారణం కాదు. ఎందుకంటే

శ్లో॥ కావ్యాల్ని రచించనివాడు, అధికారం పొందనివాడు ఇతరుల్ని తీవ్రంగా విమర్శిస్తుంటారు. దానికి బుద్ధిశాలి భయపడకూడదు."

नेहरू - नैवाहमुद्विजे निन्दायाः। निन्दा निन्दार्थमेव इतीयं प्रवृत्तिस्तु मे न रोचते। अथवा, निन्दन्तु वा स्तुवन्तु वा, अस्मदीयाः सर्वेऽप्यस्मदीया एव। न ममात्र कोऽप्याग्रहः। इदमेवाश्चर्यकारणं यत् पूर्वेद्युः मैत्रीमुद्धोषयन्तः चीनीया अद्य शत्रवः संवृत्ताः, महान् किल मित्रद्रोहोऽयम्।

నెహ్రూ - నేను నిందకు భయపడటం లేదు. నింద నిందకోసమే అనే ప్రవృత్తి నాకు నచ్చదు. నిందించనీ, పొగడనీ మనవారందరూ మనవారే కదా! ఈ విషయంలో నా ఆగ్రహమేమీ లేదు. కానీ, ఇదే ఆశ్చర్యం కలిగిస్తోంది. నిన్న స్నేహభావం ప్రకటించిన చైనీయులు నేడు శత్రువులైపోయారు. ఇది గొప్ప మిత్రద్రోహం కదా!

राधाकृष्णः- कोऽत्र सन्देहः? सर्वथाऽपि ननु दुस्सहा इयं प्रवृत्तिः शान्तिप्रियाणामस्माकं भारतीयानाम् विशेषतश्च भवतः । यो हि -

श्लो. - सर्वेयं प्रकृतिर्मयाद्य विजितेत्येवं नरः कत्थतां

यावन्मानसमेष नो विजयते शान्तिः कुतोऽकुण्ठिता ।

ज्ञात्वैवं जवहर-महाशय । जगत्संग्रामघोरापदः

रक्षिष्यन्नतनोः सुधीबहुमतं तत्पञ्चशीलं नु तम् ।।

రాధాకృష్ణన్ - సందేహమేముంది? ఇటువంటి ప్రవృత్తి శాంతిప్రియులమైన మన భారతీయులకు అన్ని విధాల సహింపరానిది. అందునా మీకు అసలు నచ్చనిది.

శ్లో॥ ఈ సమస్త ప్రకృతిని నేడు నేను జయించానని మానవుడు విర్రవీగవచ్చు. కాని చెదరని మనశ్శాంతిని పొందినప్పుడే నిజమైన విజయం సాధించినట్లు! ఆ రహస్యం తెలిసే మీరు యుద్ధమనే ఘోరమైన ఆపద నుండి ప్రపంచాన్ని రక్షించదలచి పంచశీల సూత్రాన్ని నిర్మించారు. నెహ్రూ మహోదయా! అది పండితుల మన్ననలందుకొని ప్రసిద్ధి చెందింది.

गो.रे. - सर्वथा ममायं विश्वासः

आत्मोन्नत्यै यथा बुध्दस्याष्टमार्गमिदं तथा ।

पञ्चशीलं च भवतः विश्वरक्षैककारणम् ।।

मिथः सीमान्ताधिकार सम्माननम् अन्योन्य अनाक्रमणम् मिथोऽन्तर्देशीयविषयेष्वननुप्रवेशः, परस्परलाभदायिनी समताबुध्दिः, शान्त्या च आर्थिकमिथस्साहाय्येन सहवसतिश्च इत्यहो सर्वकालेष्वनन्त शान्ति सन्धानदक्षं किल भवदुपज्ञं पञ्चशीलम् ।

గోపాలరెడ్డి - అన్ని విధాల నేను నమ్ముతున్నాను.

శ్లో॥ బుద్ధ భగవానుడు బోధించిన అష్టాంగ మార్గం ఆత్మోన్నతికి ఎట్లా ఉపయోగపడుతుందో, అదే విధంగా మీరు ప్రవచించిన పంచశీల సూత్రం కూడా విశ్వరక్షణకు ఏకైక సాధనం.

1) పరస్పరం దేశాల సరిహద్దుల వరకు గల అధికారాల్ని గౌరవించటం.

2) ఒకరి భూమిని వేరొకరు ఆక్రమించకుండుట

3) ఇతర దేశాల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకుండుట

4) పరస్పరలాభదాయకమైన సమానత్వం

5) శాంతితో పరస్పరం ఆర్థిక సహాయంతో సహజీవనం - ఈ పంచశీల సూత్రం మీ బుద్ధిబలం చేత సృష్టింపబడి అందరికి అన్ని కాలాల్లో అనంతమైన శాంతిని కలిగించగల సాధనం.

सं.रे. - सत्यमाह भवान् ।

సంజీవరెడ్డి- మీరు సత్యం చెప్పారు.

नेहरू - (विहस्य) का वा तत्र मदुपज्ञता नाम ।
भारतीयसंस्कृतेः किलेदं मूलभूतम् ।

నెహ్రూ - (పెద్దగా నవ్వి) ఇందులో నా తెలివితేటలు ఏమున్నాయి? ఇది భారతీయ సంస్కృతికి మూలమైనది.

प्रतीक्षकः - (प्रविश्य) आर्य सज्जं सर्वमपि ।
तत्रभवतामाज्ञामात्रविलम्ब एव रुपकप्रयोगारम्भः ।

ప్రతీక్షకుడు - (ప్రవేశించి) అయ్యా! అంతా సిద్ధమైంది. నాటక ప్రదర్శనను ప్రారంభఇంచటానికి మీరు ఆజ్ఞాపించుటయే ఆలస్యం.

नेहरू - वयमपि तद्दर्शनोत्सुकाः । मित्र, गोपालरेड्डे अलंक्रियताव्यग्रं स्थानं भवता । भवद्विनेया वयमेतादृशविषयेषु ।

నెహ్రూ - మేము కూడ దాన్ని చూడాలని ఉవ్విళ్ళూరుతున్నాం మిత్రమా, గోపాలరెడ్డి! మీరు ముందు స్థానాన్ని అలంకరించండి. ఇటువంటి విషయాలలో మేము మిమ్మల్ని అనుసరిస్తాం.

गो.रे. - सर्वसमास्वादनीया किल साहितीसम्पत् । को वात्र मे विशेषः ? अस्तु (प्रतीक्षकमुद्दिश्य) उपक्रम्यतां रुपकप्रयोगः ।

గోపాలరెడ్డి - సాహిత్య సంపద అందరికీ ఆస్వాదింపదగినదే కదా! అక్కడ నా విశిష్టత ఏముంది? సరే ప్రతీక్షకుడి వైపు తిరిగి నాటక ప్రదర్శన ప్రారంభించు.

जवनिकापनये (తెరపడుతుంది)

**పాఠ్యభాగ రచయిత**

**డా॥ దీవి నరసింహదీక్షిత్**

పాఠం - 4

# भारतसंस्कृतेः मूलम्

## (భారతసంస్కృతేః మూలమ్)

- आचार्य पुल्लेल श्रीरामचन्द्रुडु

### 1.4.0 లక్ష్యము:

ఈ పాఠ్యభాగం చదువుట వలన కలుగు ప్రయోజనములు:

(ఎ) 'గర్భాంకం' అని పిలవబడే అంతర్నాటకం స్వరూపం తెలుస్తుంది.

(బి) సమాజహితం కోసం దుష్టుల్ని శిక్షించుటకు అవసరమైన సందర్భంలో హింసను లేదా యుద్ధాన్ని ప్రయోగించవచ్చు అని తెలుసుకోవచ్చు.

(సి) అశోకుని కళింగయుద్ధం నేపథ్యం తెలుస్తుంది.

(డి) కొంకణ ప్రాంతాన్ని తిరిగి మన దేశ భూభాగంలోకి తీసుకురావడానికి మన నాయకులు చేసిన ప్రయత్నాల్ని తెలుసుకోగలుగుతారు విద్యార్థులు.

### 1.4.1 కవి పరిచయము:

ప్రస్తుత పాఠ్యభాగము "సుసంహత భారతమ్" అను రూపకం నుండి స్వీకరింపబడింది. ఈ రూపకాన్ని రచించిన వారు "మహామహోపాధ్యాయ" బిరుదాంకితులు ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు గారు.

### 1.4.2 పాఠ్యభాగ సందర్భము:

"సుసంహత భారతమ్" ఆరు అంకములతో కూడిన రూపకం. ప్రస్తుత పాఠ్యాంశం ఆరవ అంకం నుండి గ్రహింపబడింది. దేశభక్తి కలిగి ప్రయత్నిస్తే మన భారతదేశం ఎల్లప్పుడు సుసంహతంగానే అంటే సమైక్యంగానే సుదృఢంగానే ఉంటుందని రచయిత ఈ పాఠ్యభాగం ద్వారా చాటి చెప్పారు.

### 1.4.3 పాఠ్యభాగ సారాంశము:

అంతర్నాటకంలో అశోకుని కళింగ యుద్ధ గాథ ప్రదర్శింపబడుతుంది. అశోక చక్రవర్తి దుష్టబుద్ధి అయిన కళింగరాజును శిక్షించి, ప్రజలకు సుఖశాంతులు కల్పించాలనుకుంటాడు. ప్రజల మధ్య మతవిభేదాన్ని సృష్టించి అశాంతిని నెకొల్పుతున్న కళింగరాజును దండించక తప్పదని రాజ గురువు అశోకునికి బోధిస్తాడు. అశోకుడు హింసను కోరకపోయిననూ ప్రజల్ని రక్షించటం కోసం "ముల్లును ముల్లుతోనే తీయాలి" అన్న నీతిననుసరించి యుద్ధం చేయుటకు నిశ్చయించుకుంటాడు. అశోకుని ఆజ్ఞననుసరించి సేనాధిపతి కళింగరాజును బంధించుటకు బయలుదేరతాడు.

ఈ నాటక ప్రదర్శనను తిలకించిన తర్వాత నెహ్రూ తన అభిప్రాయం మార్చుకుంటాడు. విదేశీయుల ఆక్రమణలో ఉన్న కొంకణ ప్రాంతం స్వాధీనం చేసుకోవటానికి యుద్ధం చేయక తప్పదని భావిస్తాడు. ఇంతలో సైనిక కార్యదర్శి వచ్చి విదేశీయులు కొంకణం విడిచి వెళ్ళిపోయారని తెలియజేస్తాడు. అందరూ సంతోషిస్తారు. భరతవాక్యంలో నాటకం సమాప్తమౌతుంది.

### 1.4.4 అర్థ-తాత్పర్యాలు:

#### गर्भाङ्कः (గర్భాంకం)

ఒక రూపకంలో అంతర్భాగా ప్రదర్శింపబడే వేరొక రూపక భాగాన్ని 'గర్భాంకం' అంటారు. రూపకంలోని అంకంలో అంతర్భవించి ఉండేది కాబట్టి 'గర్భాంకం' అని పేరు.

नान्दी - यस्याः परिणतेर्भेदो जगदेतच्चराचरम् ।

मानसे नः सन्निधत्तां वाक् परा सानपायिनी ।।

తాత్పర్యం - ఈ చరాచరాత్మక ప్రపంచం ఏదేవి పరిణామ భేదమై యున్నదో, పరమేశ్వరునితో విడదీయరానిదై యున్నదో అట్టి పరావాక్కు మా మనస్సులందు నిలచుగాక!

सूत्रधारः - (नान्द्यन्ते प्रविश्य) आज्ञप्तोऽसि त्रयोदश गणतन्त्रोत्सवप्रसङ्गेन भारतराजधान्यां देहल्यां सन्निहितैरार्यमित्रैः यथा मानवश्रेयः सम्बध्दया केनचन रुपकेण उपस्थातव्यमिति । अथ किं वाऽद्य रुपकं प्रयोगयोग्यं भवेत् ? (विमृशति)

సూత్రధారుడు - (నాంది తర్వాత ప్రవేశించి) పదమూడవ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారదేశ రాజధాని ఢిల్లీలో సమావేశమైన కొందరు పెద్దలు నన్ను పిలచి 'మానవ శ్రేయస్సును వర్ణించే ఒక రూపకం ప్రదర్శించమని' ఆజ్ఞాపించారు. ఇప్పుడు నేను ఏ రూపకం ప్రదర్శించాలి? (ఆలోచిస్తుంటాడు)

(नेपथ्ये) विजयतां तत्रभवान् अशोकसार्वभौमः

(తెరవెనుక) అశోక సార్వభౌముల వారికి విజయమగు గాక!

सूत्रधारः - (श्रुत्वा) अये! अशेषदिगन्तविश्रान्तयशाः भारताधीशचूडामणिः तत्र भवान् देवानां प्रियः अशोकसार्वभौमः इत एवागच्छति । न युक्तं सार्वभौमस्य मार्गे स्थातुम् ।

సూత్రధారుడు - (విని) అరె! నలుదిక్కుల వ్యాపించిన కీర్తిగల వాడు భారతదేశరాజులందరికి తలమానికమైనవాడు, దేవానాం ప్రియుడని బిరుదు పొందినవాడు అయిన అశోక సార్వభౌముడు ఇటే వస్తున్నాడు. ఇక సార్వభౌముల వారు వచ్చే మార్గంలో నిలబడుట మంచిది కాదు.

इति निष्क्रान्तः (అని నిష్క్రమిస్తాడు)

(ततः प्रविशति राजगुरुणा सद्वितीयः अशोकसार्वभौमो दूरतश्चामात्यः)

(పిమ్మట అశోకసార్వభౌముడు రాజగురువుతో కూడి ప్రవేశిస్తాడు. దూరం నుంచి మహామంత్రి వస్తుంటాడు.)

अमात्यः - (अशोकमुपसृत्य) विजयतां महाराजः ।

అమాత్యుడు - (అశోకుని సమీపించి) మహారాజునకు విజయమగుగాక!

अशोकः - आमात्यवर्य किमित्यकाले उपस्थितं भवता ? मन्ये न किमप्यत्याहितमिति ।

అశోకుడు - మంత్రి శ్రేష్ఠ! ఏమిటి అకాలంలో విచ్చేశారు? ఎట్టి ఆపదయూ లేదని అనుకుంటున్నాను.

अमात्यः - महाराज!

सत्याहिंसादि धर्माणामुपदेशेन धारिणीम् ।

त्वयि शासति का वाऽत्र शङ्काऽपि स्यादपायतः ॥

అమాత్యుడు - మహారాజ!

శ్లో॥ మీరు సత్యం, అహింస మున్నగు ధర్మాలను ఉపదేశిస్తూ భూమిని పరిపాలిస్తుండగా అపాయం కలుగుతుందన్న సందేహం ఎక్కడిది?

अशोकः - (स्मित्वा) अर्थवादः किलायम् । उच्यतां वृत्तार्थः ।

यतः

नोपदेशेन साधुत्वं सुकरं निखिले जने ।

तथाऽपि क्रियते यत्रः केषुचिद्वा भवेदिति ॥

అశోకుడు - (నవ్వి) ఇది అతిశయం కదూ! యథార్థం చెప్పు. ఎందుకంటే -

శ్లో॥ జనులందరిలోనూ ఉపదేశం ద్వారా మంచితనం సాధించలేము, అయినా ప్రయత్నం చేయాలి. కొందరిలోనైన మంచితనం కలుగుతుందేమోనని.

अमात्यः - महाराज! अस्मत्सामन्तः किल कालिङ्गः

स्वप्रजा बहुधा पीडयन् काले काले सीमान्तेषु

अस्मत्प्रजा अपि नैककष्टभाजः करोति ॥

అమాత్యుడు - మహారాజ! మన సామంతరాజు కళింగదేశాధిపతి తన ప్రజల్ని పలువిధాలుగా బాధిస్తూ అప్పుడప్పుడూ సరిహద్దు ప్రాంతాల్లో మన ప్రజల్ని కూడా అనేక కష్టాలకు గురిచేస్తున్నాడు.

अशोकः - कोऽयं विभेदः तत्प्रजा अस्मत्प्रजाश्चेति ।

पश्य

आसेतो रातुषाराद्रेराचीनात्पारसीकतः ।

एकोहि निखिलो देशो विभागाः पालनाकृते ॥

అశోకుడు - అతని ప్రజలకు, మన ప్రజలకు భేదమేముంది? చూడు -

శ్లో॥ సేతువు (రామేశ్వరం) నుండి హిమాలయం వరకు, చైనా నుండి పారశీకం వరకు ఇదంతా ఒక్కటే దేశం. ఇందలి విభాగాలు పరిపాలనా సౌలభ్యం కొరకే.

अमात्यः - एवमिदम् । इदमेव विचार्य नैकशो मया सन्दिष्टं कलिङ्गाय नैतादृशं प्रजापीडनं न्याय्यमिति। अन्ते च पञ्चषड्दिनात् पूर्वमेवं प्रेषिता मया वार्ता ।

అమాత్యుడు - ఇది నిజం నేను ఈ విధంగానే ఆలోచించి ఇలా ప్రజల్ని పీడించటం న్యాయం కాదని కళింగరాజుకు పలుమార్లు సందేశం పంపించాను. చివరకు ఐదారు దినములకు ముందుకూడ నేనొక వార్త పంపాను.

अशोकः - किमिति ?

అశోకుడు - ఏమని?

अमात्यः - वृथा विरोधं परिहर्तुकामैः क्षान्ता तवास्माभिरियं कुनीतिः

अद्यापि चेन्नानुसरेः स्वधर्मं भविष्यसि त्वं प्रभुदण्डपात्रम् ॥

అమాత్యుడు - శ్లో॥ నీతో వ్యర్థంగా శత్రుత్వం పెట్టుకోవటం ఇష్టంలేక ఇప్పటిదాక నీ దుష్టనీతిని క్షమిస్తూ వచ్చాం. నేటికీ నీవు నీ రాజధర్మాన్ని అనుష్ఠించకపోతే రాజదండనకు పాత్రుడవు కాగలవు.

अशोकः - साधु साधु । अस्मद्राजनीत्यनुसारी किल सन्देशः । अथ किं तेन प्रत्युत्तरितम् ?

అశోకుడు - బాగు బాగు, మా రాజనీతిని అనుసరించి సందేశం పంపారు. అయినచో అతను సమానాధనమిచ్చాడా?

अमात्यः - तेन सावज्ञमेवं प्रतिसन्दिष्टम् -

अहिंसाबोधनिष्णातैः शिरोमुण्डनपण्डितैः

अहो ! दण्डस्य नामाद्याप्येतैः संस्मर्यते चिरम् ॥

అమాత్యుడు - అతను అవమానకరంగా ప్రతిసందేశం పంపాడు.

శ్లో॥ అహింసను గురించి బోధించుటలో నిపుణులు, గుండు గీయించుకోవటంలో పండితులు అయిన మీరు కూడా ఆహా! దండన గురించి ఇంత కాలానికి ఇప్పుడు స్మరిస్తున్నారా?

नेहरू - (राधाकृष्णं प्रति) अहो! सर्वदाप्येवंविधैव मनुष्यप्रकृतिः ।

నెహ్రూ - (రాధాకృష్ణతో) ఆహా! మనుష్య స్వభావం ఎప్పుడైనా ఇట్టిదే.

राधाकृष्णः - कः सन्देहः ?

श्लो. पद्भ्यां गच्छतु धावताद्रथगणैर्वृक्षस्य मूलेऽथवा

प्रासादाग्रतले करोतु वसतिं भुङ्क्तां मृगान्वोदकम् ।

सर्वं पश्य वशीकरोत्ययमहो मोहाधिराजः सदा

कामाहङ्कृति मुख्यनैकसचिवः का वाऽस्ति काले भिदा ।।

రాధాకృష్ణన్ : సందేహమేల?

శ్లో॥ తొలిరోజుల్లో మానవుడు కాలినడకన ప్రయాణించి ఉండవచ్చు. తర్వాత కాలంలో రథాలనెక్కి పరుగులు తీయవచ్చు. మొదట్లో చెట్ల క్రింద, తర్వాత కాలంలో గొప్ప భవంతులల్లోనూ నివసించి యుండవచ్చు. ఆదిమకాలంలో జంతువుల్ని చంపి తినియుండవచ్చు. తర్వాత నీటిని త్రాగి బ్రతికియుండవచ్చు! ఇలా కాలం వల్ల వచ్చిన మార్పులే తప్ప అప్పటికీ ఇప్పటికీ ఏనాటికైనా మోహం అనే రాజు కామం, అహంకారం మొదలైన మంత్రులతో కూడి అందరినీ వశపరచుకుంటూనే ఉన్నాడు, ఉంటాడు.

अशोकः - (विहस्य) किमत्र चित्रं यदि मृदुता परिभवं क्रीणाति? विशोषतश्च तादृशाद्यो हि पापभीति राजभीत्यादिदूरः । पश्य -

'भीषास्मात्पवते वात' इत्यादि श्रुतिगीरपि ।

भयं हि बोधयत्येकं सेतुं लोकविधारणे ।।'

అశోకుడు - (పెద్దగా నవ్వి) మృదుత్వం అవమానాన్ని కొని తెచ్చుకుంటే అందులో ఆశ్చర్యమేముంది? విశేషంగా అటువంటివాడు పాప భయం, రాజభయం మొదలైన వాటికి దూరమైనవాడు, చూడు -

శ్లో॥ భావం - "భీషాస్మాత్ పవతే వాతః'' మొదలుగా గల వేదవాక్కు కూడా లోకపాలన విషయంలో భయపెట్టడం ఒక విధానమని బోధిస్తుంది.

राजगुरुः - (किञ्चिद्विहसति)

రాజగురువు - (చిన్నగా నవ్వును)

अशोकः - कुतो वा विहस्यते आचार्येण ?

అశోకుడు - ఆచార్యులెందుకు నవ్వుతున్నారో?

राजगुरुः - न किमपि महाराजेन तदा तदा अस्माभिः अप्रमाणतया निराकृतानि वेदवचनान्युपक्षिप्यन्ते प्रमाणतयेति ।

రాజగురువు - ఏమియూ లేదు. ప్రమాణములు కావని మాచే తిరస్కరింపబడిన వేదవాక్యాల్ని మహారాజుగారు అప్పుడప్పుడు ప్రామాణికాలుగా పేర్కొంటారు.

अशोकः - युक्तः सन्देह आचार्याणाम् । परन्तु वेदसम्बध्दत्वमात्रेण कथं वा सत्यप्रतिपादकानां वचनाना मप्रामाण्यमिति ज्ञातुमिच्छामि ।

అశోకుడు - ఆచార్యుల వారి సందేహం సమంజసమే, కాని వేదంలో చెప్పబడినంత మాత్రాన సత్యాన్ని ప్రతిపాదించే మాటలు అప్రామాణికాలు ఎలా ఔతాయో తెలుసుకోవాలనుకుంటున్నాను.

राजगुरुः - श्वदृतिनिक्षिप्तगोक्षीरपवित्रतासदृशं वेदोक्त धर्मप्रमाण्यम् ?

రాజగురువు - కుక్కతోలుతో చేయబడిన తిత్తిలో పోయబడిన ఆవుపాలు ఎంత పవిత్రమో వేదంలో చెప్పబడిన ధర్మం అంత ప్రామాణికం.

अशोकः - (विहस्य) नैवं वक्तुमर्हति भवान् ।

दृश्यतां यत्र कुत्रापि सत्यं सत्यं हि सर्वदा ।

उपमादान मात्रेण साध्यते वस्तु नान्यथा ।।

అశోకుడు - (నవ్వి) మీరిలా పలుకుట తగదు.

శ్లో॥ భావం - చూడండి. ఎప్పుడైనా, ఎక్కడైనా సత్యం సత్యమే. పోలిక చెప్పినంతమాత్రాన వస్తువు వేరొక విధంగా అయిపోతుందా? (మంత్రి వైపు తిరిగి) అయితే మీరేమి ప్రతి సందేశమిచ్చారు?

अमात्यः - महाराजस्याशयं ज्ञातुमेवात्रागतोऽस्मि ।

అమాత్యుడు - మహారాజుల ఆశయం తెలుసుకోవటానికే ఇక్కడకు వచ్చాను.

अशोकः - किं वात्र कारणमुत्पश्यति भवानस्य कालिङ्गाविनयस्य ?

అశోకుడు - కళింగరాజు అవినయానికి కారణమేమై ఉంటుందని మీరు ఊహిస్తున్నారు?

अमात्यः - प्रायः कलिङ्गः चिन्तयति अङ्गीकृतबौध्दधर्मः, अहिंसादि प्रचार निरतश्च महाराजः न कदापि युध्दसन्नध्दो भविष्यतीति । अपारा च स्यादस्यो त्प्रेक्षा - अनेन च समयेनास्माकं सैन्येन नष्टवीर्येण भवितव्यमिति ।

అమాత్యుడు - బౌద్ధ ధర్మాన్ని అంగీకరించినవాడు, అహింసాధర్మాన్ని ప్రచారం చేయటంలో నిమగ్నుడైన మహారాజు ఎప్పటికీ యుద్ధం చేయదలచడని కళింగరాజు అనుకుని ఉండవచ్చు. అహింసాబోధనల వల్ల మన సైన్యం ఇప్పటికే శక్తిహీనమైపోయిందని కూడా అతను ఊహించుకొని ఉండవచ్చు.

अशोकः - सत्यमिदम् (किचिद्विमृश्य) भवतु पूर्वमेव सन्दिष्टं खलु भवता भविष्यसि त्वं प्रभुदण्डपात्रम् इति । तदर्थञ्च क्रियतां यत्नः ।

అశోకుడు - ఇది సత్యం (కొంచెమాలోచించి) నీవు రాజ దండనకు గురి కాగలవు అని పూర్వమే సందేశం పంపారు కదా! ఇక దానికై ప్రయత్నించండి.

अमात्यः - यदाज्ञापयति महाराजः ।

అమాత్యుడు - మహారాజు ఆజ్ఞాపించినట్లు.

राजगुरुः - महाराज! किञ्चिद्वात्र वक्तुकामोस्मि

రాజగురువు - మహారాజ! ఇక్కడ కొంచెం చెప్పాలనుకుంటున్నాను.

अशोकः - आज्ञापयत्वाचार्यः

అశోకుడు - ఆచార్యులు ఆజ్ఞాపించుగాక!

राजगुरुः - बौध्दधर्मानुसारिभिरस्माभिः चिराद्विहितप्रचारां बौध्दधर्मसारभूतामहिंसामेकपद एव न परित्यक्तुमर्हति महाराजः ।

రాజగురువు - బౌద్ధధర్మం అనుసరించే మనం చాలా కాలం నుండి ప్రచారం గావిస్తున్న బౌద్ధ ధర్మసారమైన అహింసావాదాన్ని ఒక్కసారి విడచిపెట్టడం తగదు కదా!

अशोकः - (विचिन्त्य) आचार्य सत्यमुक्तं भवता अहिंसा बौध्दधर्मसारभूतेति । अथवा किमिदं बौध्दधर्मणार्मापि किलैषा साधारणी यन्मनोवाक्कायैः अहिंसा नाम । परन्तु कदाचित् अहिंसाधर्मरक्षणाय हि सापि भवति साधनतया स्वीकर्तव्या । पश्यत्वाचार्यः -

यदि कलिङ्गनृपोऽद्य न हन्यते

स हि हिनस्ति जनानखिलांश्चिरम् ।

चिरमनेकजनौघ विनाशनात्

ननु वरं सकृदेकनिबर्हणम् ॥

అశోకుడు - (బాగుగా ఆలోచించి) ఆచార్య! అహింస బౌద్ధ ధర్మ సారమని మీరు చెప్పింది సత్యమే. ఇది బౌద్ధ ధర్మానికే ప్రధానమా? అన్ని ధర్మాలకూ సాధారణమైందే కదా! కాని ఒక్కొక్కప్పుడు అహింసా ధర్మాన్ని రక్షించటం కోసం హింసను కూడా సాధనంగా స్వీకరించవలసి వస్తుంది. ఆచార్య! చూడండి -

శ్లో॥ తా॥ ఇప్పుడు కళింగరాజును ఒక్కణ్ణి చంపకపోయినట్లైతే అతడు జనులనందరినీ చంపుతూనే ఉంటాడు. ఎక్కువ కాలంపాటు అనేక జనుల వినాశనం కంటే ఒకేసారి ఒక్కణ్ణి వధించటం మేలుకదా!

राजगुरुः - परन्तु तथा चिरविहिताहिंसादिप्रचारो यदि भवानेव पृष्ठतः करोति तां महत्किलापयशो भवतः ख्यापयेयुः शत्रवः । विचिन्त्यतां कथं वा मन्येरन् भवतो धर्मप्रियतामागामिनो जनाः।

రాజగురువు - కాని మహారాజ! చాలా కాలం నుండి అహింస గురించి ప్రచారం చేస్తున్న నువ్వే దాన్ని వెనక్కి నెట్టేస్తుంటే (హింసను ప్రోత్సహించటం ద్వారా) నీ శత్రువులు నీకు గొప్ప అపకీర్తిని ప్రచారం చేస్తారు కదా! ఆలోచించుకో, భవిష్యత్తులో జనులు నీ ధర్మ ప్రియత్వాన్ని ఎలా భావిస్తారో!

अशोकः - (विहस्य) लोकक्षेमार्थमस्माभिः सकृदवलम्बितां हिंसाम् निन्देयुः हिंसैकप्रकृतयः शत्रव इत्यल्पं मे विषादकारणम् । दोषैकपक्षपातिनो हि रिपवः किमद्य मां न दूषयन्ति निर्वीर्य इति? आगामिनो जना अन्यथा मन्येरन्निति कथं वा प्रकृतो राजधर्मः प्रजापालनं परित्यक्तुं शक्यते? अथवा कलिङ्ग देशयुध्दानन्तरमेव अशोकेन अहिंसादिप्रचारः कृत इति मंस्यन्ते आगामिनः । सर्वथापि न किमपि छिद्यतेऽस्माकम्। आचार्य.! क्षन्तव्योऽयं शिष्य जनस्याविनयः ।

అశోకుడు - (పెద్దగా నవ్వి) మేము లోకక్షేమం కోసం ఒక్కసారి అవలంబించిన హింసను హింసైక స్వభావులైన శత్రువులు నిందిస్తారనేది మాకు అల్పమైన బాధనే కల్గిస్తుంది. ఎప్పుడూ దోషం మాత్రమే చూసే శత్రువులు ఇప్పుడు మాత్రం నన్ను నిర్వీర్యుడని నిందించకుండా ఉంటారా? రాబోయే తరం వారు వేరొక విధంగా భావిస్తారని ప్రస్తుత రాజధర్మమైన ప్రజాపాలనను ఎట్లు వదలిపెట్టగలం? కాకపోతే కళింగ యుద్ధం తర్వాతే అశోకుడు అహింసాధర్మం గురించి ప్రచారం చేశాడని భావితరాలవారు భావిస్తారు. అన్ని విధాల మాకేమి నష్టం లేదు. ఆచార్య! ఈ శిష్యుని అవినయాన్ని క్షమించండి.

राजगुरुः - (सबहुमानम्) कथमविनय इति? बहवस्ति किलास्माभिरभ्यसनीयं भवतः ।

రాజగురువు - (ప్రసంశా పూర్వకంగా) అవినయమేల? మేము నీనుండి నేర్చుకోవలసింది చాలా ఉంది.

अशोकः - अथवा महामात्यः किं वा मन्त्रयते ?

అశోకుడు - మహామంత్రి ఏదో ఆలోచిస్తున్నారే?

अमात्यः - महाराज! किमत्र मया वक्तव्यम् ? न खल्वन्यथा भवितुमर्हति महाराजस्य वचनम् ! यतः -

दोषो दृश्येत यः कोऽपि दोषान्वेषण तत्परैः ।

बिभिमो यदि तेभ्योऽत्र श्वासोऽपि किल दुष्करः ।।

అమాత్యుడు - మహారాజ! ఇక్కడ మేము చెప్పవలసిందేముంది? మహారాజుల వారి మాట వేరొకవిధంగా కారాదు కదా!

ఎందుకంటే -

శ్లో॥ భావం॥ తప్పులెన్నే వారికి ఏదో ఒక తప్పు కనిపిస్తూనే ఉంటుంది. వారి వల్ల భయపడితే ఈ లోకంలో బ్రతకటం కూడా కష్టమే సుమా!

अशोकः - किमन्यदस्ति यत्किञ्चित् समालोचनीयम् ?

అశోకుడు - ఇంకేమైనా ఆలోచించవలసింది ఉన్నదా?

अमात्यः - न किमप्यत्याहितम् । परन्तु ..........

అమాత్యుడు - ప్రమాదమేదీ లేదు. కాని ................

अशोकः - परन्तु ?

అశోకుడు - కాని ?

अमात्यः - केषुचित् किल प्रान्तेषु केचिद्राज्यभेदं, केचिद्वर्ण वर्गादिभेदं कतिचिच्च भाषादिभेदान् निमित्तीकृत्य प्रजास्वन्योन्य वैरमुत्पादयन्तः तासाम् अज्ञानमात्मलाभकारणं कुर्वन्ति ।

అమాత్యుడు - కొన్ని ప్రాంతాలలో కొందరు రాజ్య భేదాన్ని, కొందరు కులం వర్గం మొదలైన తేడాల్ని, మరికొందరు భాషల మధ్య భేదాల్ని కారణంగా చేసి ప్రజల్లో పరస్పరం శత్రుత్వం కల్పిస్తూ వారి అజ్ఞానాన్ని తమకు లాభకరంగా మలచుకుంటున్నారు.

अशोकः - कथं नात्याहितं नाम? आरम्भे हयुपेक्षिता एतादृशद्वेषाः कालान्तरे अशक्यमाना भवेयुः । को वात्र प्रथमस्य कारणम् ?

అశోకుడు - ప్రమాదం లేకపోవటమేల? ఇటువంటి తప్పుల్ని ప్రారంభంలో ఉపేక్షిస్తే కాలక్రమంగా పెరిగి అసాధ్యమైపోతాయి. దీనికి ప్రధాన కారణమెవడు?

अमात्यः - अयमेव कलिङ्गराजः । स किल मतमपि निमित्तीकृत्य कांश्चिन्नृपान् अङ्गीकृतबौध्दधर्मम् उत्तरदिशाभागस्थं भवन्त मभियोध्दुमुत्साहयति ।

అమాత్యుడు - ఈ కళింగరాజే! అతడు మతాన్ని ఆధారం చేసుకొని కొంతమంది రాజుల్ని బౌద్ధ ధర్మావలంబించి ఉత్తర దిగ్భాగమందున్న మీపైకి యుద్ధం చేయమని ఉసిగొల్పుతున్నాడు.

अशोकः - भवतु निश्चितमेव खलु तन्निर्मूलम् ।

(विचिन्त्य) अहो मूढता परप्रत्ययनेयबुध्दीनां जनानाम् ।

बुध्दधर्मो मतं बाहयं राज्यधर्मश्च पालनम्<br>
उभे ते मिश्रयन् लोको यतते स्वार्थलिप्सया ।।

అశోకుడు - సరే! అతన్నినిర్మూలించటం ఇక ఖాయమే కదా! (ఆలోచించి) ఆహా! స్వతంత్రబుద్ధిలేని జనుల మూర్ఖత్వం ఆశ్చర్యకరం!

శ్లో॥ భావం॥ బుద్ధుడు బోధించిన ధర్మం బహిరంగమతం. రాజ్యధర్మం పరిపాలనం, లోకం ఈ రెంటిని కలుపుతూ స్వార్థం కోసం ప్రయత్నిస్తుంది.

नेहरु - साधु, साधु ।

నెహ్రూ - బాగు, బాగు.

सं.रे. - (विहस्य) मन्ये भवानेव बोधयतीति ।

సం.రె. - (నవ్వి) తమరే బోధిస్తున్నారని భావిస్తున్నాను.

अशोकः - अमात्य, सर्वत्राप्युद्घोष्यतामस्मद्राज्ये पुनः पुनः

यत्किञ्चिद्वा मतं त्वत्तधर्मं यं कश्चिदाचरन् ।

मान्योऽस्माकं स सर्वोऽपि यावदन्यान्नबाधते ।।

అశోకుడు - అమాత్యా! మన రాజ్యంలో అంతటా మళ్ళీ మళ్ళీ చాటింపు వేయించండి.

శ్లో॥ భావం॥ ఏదో ఒక మతాన్ని ఆశ్రయించి ఆ మత ధర్మాన్ని ఆచరిస్తూ ఇతరుల్ని బాధించనంతకాలం వారందరూ మాకు గౌరవించదగినవారే!

अमात्यः - यथाज्ञापयति महाराजः ।

అమాత్యుడు - మహారాజు ఆజ్ఞాపించినట్లు .....

राजगुरुः - सोऽयं वर्णवर्गादिभेदः सर्वथा निराकृतोऽस्माकं बौध्दधर्मेण । तस्यापि च निर्मूलने प्रयतितव्यं भवता।

రాజగురువు - ఈ కులం, వర్గం మొదలైన భేదాలు మా బౌద్ధ ధర్మం చేత అన్ని విధాల తిరస్కరింపబడ్డాయి. దాన్ని పూర్తిగా తొలగించి వేయటానికి మీరు ప్రయత్నించాలి.

अशोकः - सत्यमिदम् । अतश्च एवमप्युद्घोष्यताम् ।

वर्णभेदं देशभेदं भाषा प्रन्तादिजां भिदाम् ।

स्वक्षेमायोयुञ्ज्याद्यः स भवेत् तीक्ष्णदण्डभाक् ।।

అశోకుడు - ఇది సత్యం. అందువల్ల ఇలా కూడ చాటింపు వేయించండి.

శ్లో॥ భావం - కులభేదం, దేశ భేదం, భాషా ప్రాంత భేదాల్ని తనకోసం ఉపయోగించుకునేవాడు తీవ్రంగా శిక్షకు పాత్రుడౌతాడు.

नेहरु - साधु, साधु ।

నెహ్రూ - బాగు, బాగు.

राजगुरुः - कोऽयं भाषाकृतो विरोधः अमात्यवर्णितः ?

రాజగురువు - అమాత్యుల వారు వర్ణించిన ఈ భాషా విరోధం ఎట్టిది?

अमात्यः - पालिप्रभृतयः भाषाः उपयुज्यन्ते राजकार्येषु शिलालेखनादिषु च । तद्भाषानभिज्ञाश्च केचित् प्रान्तान्तरीयाः अस्माभिः ज्ञातैव भाषा उपयोक्तव्या शिलालेखादिष्विति साग्रहं वदन्ति ।

అమాత్యుడు - పాళి మొదలైన భాషల్ని రాజకార్యాల్లో శిలాశాసనాల్లోను ఉపయోగిస్తున్నాం కదా! ఆ భాషలు తెలియని వేరే ప్రాంతం వారు "మాకు తెలిసిన భాషనే శిలాశాసనాల్లో ఉపయోగించాలి" అని ఆగ్రహంతో పలుకుతున్నారు.

अशोकः - कोऽत्र दोषः ? यस्मिन् प्रान्ते यस्या भाषायाः प्रचुरः प्रचारः सैव तत्रोपयुज्यताम् ।

అశోకుడు - ఇక్కడ తప్పేముంది? ఏ ప్రాంతంలో ఏ భాషకు ఎక్కువ ప్రచారం ఉంటుందో ఆ భాషను అక్కడ ఉపయోగించాలి.

राजगुरुः - आसेतुहिमाचलं तीर्थयात्रादिसम्बन्धैः मिलितानां भिन्नभिन्न प्रन्तीयानां जनानामेकया भाषया भवितव्यम् । सा च संस्कृतवाण्येवेति मे मतिः ।

రాజగురువు - రామేశ్వరం నుంచి హిమాలయందాక తీర్థయాత్ర మొదలైన సందర్భాల్లో కలుసుకునే వేరు వేరు ప్రాంతాల జనులకు భాష ఒక్కటే ఉండాలి. ఆ భాష సంస్కృతభాషయే తగినదని నా అభిప్రాయం.

अशोकः - कोऽत्र सन्देहः? अस्त्येव खलु सा सर्वदेशव्याप्ता सर्वसमृध्दा च।

सादेवी कमलासनाननचरी यामादितो व्याहरत् ।

या नैकाब्दसहस्रसञ्चित महा विज्ञानवारांनिधिः।

माता या च समस्त भारत भुवां भाषाङ्गनानामसौ ।

वाणी कस्य नु न प्रियाऽप्पुमतेः सा सर्वथा वर्धताम् ।।

అశోకుడు - సందేహమేముంది? ఆ భాష అన్ని దేశాలలో వ్యాపించినది, సమస్త గుణాలతో కూడినది కదా!

శ్లో॥ భావం - బ్రహ్మదేవుని ముఖసీమలో చరించే సరస్వతీదేవి ఏ భాషను మొట్టమొదట పలికిందో, ఏ భాష అనేకములైన వేల సంవత్సరాల నుండి సంపాదింపబడిన గొప్ప విజ్ఞానానికి సముద్రం వంటిదో ఏ భాష భారతదేశంలోని సమస్త భాషలకు తల్లి వంటిదో అట్టి సంస్కృత భాష మానవతాబుద్ధి గల వానికెవ్వనికి ఇష్టమైనది కాదు? ఆ సంస్కృతభాష వర్ధిల్లుగాక!

अमात्यः - गृहीता आज्ञा । आदिशतु महाराजः यदीतोऽन्यदपि यत्किञ्चित् कर्तव्यम् ।

అమాత్యుడు - ఆజ్ఞను స్వీకరించాను. ఇంకేమైనా చేయవలసింది ఉంటే మహారాజు ఆజ్ఞాపించుగాక!

अशोकः - किमन्यत् ? सर्वथा तथा प्रयतितव्यं यथा सर्वा अपि प्रजा यथालाभसन्तुष्टा विना विद्वेषं शान्तचित्ताः प्रवर्तेरन् । तल्लाभश्च तदैव सिध्द्येत् यदा पालकाः तदर्थे रात्रिन्दिवं महान्तं प्रयत्नं कुर्युः बोधनादिना स्वयञ्च अनुतिष्ठेयुः । यतो नैतादृशमिह विचित्रतरं वस्तु यथेयं मनुष्यप्रकृतिः ।

అశోకుడు - ఇంకేముంది? ప్రజలందరూ లభించినదానితో తృప్తి చెందుతూ ద్వేషం లేకుండా శాంతచిత్తులై ప్రవర్తించేటట్లు అన్ని విధాల ప్రయత్నించాలి. ఎప్పుడు పరిపాలకులు దాని కోసం రాత్రింబవళ్ళు గొప్ప ప్రయత్నం చేస్తారో, స్వయంగా తాము ఆచరిస్తారో అప్పుడే అది సిద్ధిస్తుంది. మనుష్య స్వభావం సృష్టిలో చాలా విచిత్రమైనది.

नैवाद्वितीयोऽत्र नरः सुखी स्यात्

न वा विरोधेन च सद्वितीयः ।

व्यर्थो विरोधोऽथ पुनश्च मैत्री

विचित्ररुपा प्रकृतिर्नराणाम् ।।

गम्यतां कार्यसिध्दये । वयमपि विजयवार्तश्रवणोत्सुकाः प्रतीक्षिष्यामहे ।

శ్లో॥ భావం - ఒంటరిగా ఉండే మానవుడు సుఖపడలేడు. విరోధం వలన స్నేహితులు ఉండరు. విరోధం వ్యర్థం. స్నేహమే మేలు. మానవుల స్వభావం విచిత్రమైనది.

కార్యసిద్ధికై వెళ్ళండి. మేము కూడ విజయవార్తను వినుటకు ఉత్సుకతతో ఎదురు చూస్తూ ఉంటాం.

(अमात्यो गच्छति)

(అమాత్యుడు వెళ్ళును)

राजगुरुः - औत्सुक्यमात्रमेवेदम् अवश्यम्भावीदं किल भवतो विजयः ।

రాజగురువు - ఇది కుతూహలం మాత్రమే. మీకు విజయం లభించటం తప్పనిసరి.

अशोकः - (सगौरवम्) प्रभावोऽयं भवदाशिषाम् ।

అశోకుడు - (గౌరవ భావంతో) ఇది మీ ఆశీర్వాదబలం.

भरतवाक्यम् - श्रेयः कामाश्च गुरवः कार्थदक्षाश्च मन्त्रिणः ।

देशराज्यप्रिया भृत्याः किमन्यज्ञयकारणम् ।।

భరతవాక్యం - శ్లో॥ భావం - శ్రేయస్సు కోరుకునే గురువులు, కార్యదక్షులైన మంత్రులు, దేశభక్తులైన ఉద్యోగులు ఉండగా నా విజయానికి వేరొక కారణమేముంటుంది?

समाप्तो गर्भाङ्कः

(గర్భాంకం సమాప్తం)

नेहरु - अहो! नैकविषयचिन्ताव्याकुलमानस। वयं नवीकृता अभिनयदर्शनेन ।

నెహ్రూ - ఆహా! అనేకములైన ఆలోచనలతో సతమతమౌతున్న మేము ఈ నాటకం చూసి నూతనమైన ఉత్సాహం పొందాము.

राधाकृष्णः - किमत्राश्चर्यम्? विश्वश्रेयः किल विषयोऽस्य रुपकस्य ।

రాధాకృష్ణన్ - ఇక్కడ ఆశ్చర్యమేముంది? ఈ నాటకానికి లక్ష్యం విశ్వ శ్రేయస్సే కదా!

(प्रविश्य अपटाक्षेपेण प्रतीक्षकः)

(తెరపడకుండానే ప్రతీహారి ప్రవేశించి)

प्रतीक्षकः - विजयन्तां तत्र भवन्तः। कोङ्कणप्रान्तादद्यैव दूरभाषाद्वारा समागतं वृत्तान्तं तत्र भवते प्रधानामात्याम निवेदयितुं सैनिककार्यदर्शी आगतो द्वारे प्रतीक्षते ।

ప్రతీక్షకుడు - విజయమగుగాక! ఇప్పుడే కొంకణ ప్రాంతం నుండి దూరవాణి ద్వారా (టెలిఫోన్ ద్వారా) వచ్చిన వార్తను తమకు తెలియజేయుటకు సైనిక కార్యదర్శి వచ్చి ద్వారం వద్ద నిలుచున్నారు.

नेहरु - शीघ्रं प्रवेश्यताम् ।

నెహ్రూ - వెంటనే ప్రవేశపెట్టు.

प्रतीक्षकः - तथा (इति निष्क्रम्य तेन सह प्रविशति)

ప్రతీక్షకుడు - అట్లే అని వెళ్ళి అతనితో ప్రవేశిస్తాడు.

सैनिक कार्यदर्शी - (सैनिक वन्दनं कृत्वा) प्रधानामात्य!

स्वायत्तीकृताः किल कोङ्कणा विनाऽऽयासेन ।

సైనిక కార్యదర్శి - (సైనిక వందనం చేసి) ప్రధానమంత్రి మహోదయ ! కష్టం లేకుండా కొంకణ సైనికులు స్వాధీనమయ్యారు.

सं.रे. - (सहर्षम्) किम् इयता अल्पकालेन?

సంజీవరెడ్డి - (సంతోషంతో) ఇంత త్వరగానా?

नेहरु - (सवितर्कम्) कथ्यतां यथावृत्तम् !

నెహ్రూ - (సాలోచనగా) జరిగినదంతా చెప్పండి.

सैनिक कार्यदर्शी - कोङ्कणाक्रमणाय किलादिष्टानि सैन्यानि शीघ्रमेव गन्तुं प्रवृत्तानि । ततश्च

आदौ सैनिकवाहनानि च ततो नैके च पादातिकाः
आकाशेयनवाम्बुदभ्रमकरी गर्जद्विमानावलिः।
नैका नैकवहाश्च शीघ्रमगमन्नवृत्य तान् कोङ्कणान्
त्यक्त्वा शस्त्रचयं बभूवुररयो वश्याः प्रहृष्टाः प्रजाः ।।

సైనిక కార్యదర్శి - కొంకణ ప్రాంతం ఆక్రమించటానికి ఆదేశింపబడిన సైన్యాలు వెంటనే బయలుదేరాయి. అటు తర్వాత

శ్లో॥ భావం - మొదట సైనిక వాహనాలు, వాని వెనుక పలు పదాతి దళాలు, ఆకాశంలో క్రొక్కారు మేఘులా అని భ్రమ కల్గించే విధంగా గర్జించే విమానాలు, అనేక సైనికుల్ని మోసుకువెళ్ళే నౌకలు వేగంగా వెళ్ళి కొంకణ ప్రాంతాల్ని చుట్టుముట్టాయి. శత్రువులంతా ఆయుధాలు విడిచి మనకు వశమయ్యారు. ప్రజలు సంతోషించారు.

సర్వే - दिष्ट्या वर्धते भारतजनन्यनेन विजयेन ।

అందరు - ఈ విజయంతో భారతమాత మిక్కిలి వర్ధిల్లుతున్నది.

नेहरु - सेनाध्यक्षायास्माकमानन्दाभिनन्दने निवेद्य स्वं नियोगमशून्यं कुरु ।

నెహ్రూ - సైన్యాధ్యక్షునికి మా ఆనందాన్ని అభినందన్ని తెలియజేసి తమ విధి నిర్వర్తించండి.

सैनिककार्यदर्शी - यथाज्ञापयति प्रधानामात्यः । (इति निष्क्रान्तः)

సైనిక కార్యదర్శి - ప్రధానమంత్రివర్యులు ఆజ్ఞాపించినట్లే! (అని నిష్క్రమిస్తాడు)

नेहरु - (सविमर्शम्) हन्त ! अद्य किञ्चिन्निर्वृत्तो मेऽन्तरात्मा । यतः

न सूचयत्येष जयः स्वशक्तिं

न वाऽपि राज्यं नवमद्य लब्धम् ।

अथापि मे हृष्टतरोऽन्तरात्मा

सुसंहता भारतभूः समेति ॥

నెహ్రూ - (సాలోచనగా) అరె! నేడు నా మనస్సుకు కొంచెం సంతోషం కలిగింది. ఎందుకంటే -

శ్లో॥ భావం - ఈ విజయం మన శక్తిని సూచించేది కాదు. నేడు క్రొత్తగా ఏ రాజ్యమూ రాలేదు. అయినా సమస్త భారతభూమి కలిసే ఉందని (అఖండమని) నా మనస్సు ఆనందిస్తోంది.

राधाकृष्णः - किं वाऽशक्यं भारतानां यदैते ऐकमत्येन प्रवर्तन्ते । यतः

नैवाऽवीर्या न वाऽशौर्या न वा धीशक्तिवर्जिताः ।

हेतोः कुतश्चिन्निद्रणाः प्रबुध्यन्तेद्य भारताः ॥

రాధాకృష్ణన్ - ఐకమత్యంతో ఉంటే భారతీయులకు అసాధ్యమేముంటుంది? ఎందుకంటే -

శ్లో॥ భావం - మన భారతీయులు బలహీనులు కారు. పరాక్రమం లేని వారూ కారు. బుద్ధిబలం లేనివారు అంతకంటే కాదు.నిద్రాణస్థితిలో ఉన్న మన వారు నేడు ఏ కారణం వల్లనో మేల్కొంటున్నారు.

नेहरू - साधूक्तं भवता । इयञ्च सर्वदा मे मानस परिवर्तिन्यभिलाषा ।

నెహ్రూ - మీరు లెస్సగా పలికారు. ఎల్లవేళలా నా కోరిక ఇదే! మనసుల్ని మార్చగలిగినది ఈ అభిలాష.

(भरतवाक्यम्)

स्वदेशक्षेमार्थे सकलजनताऽसौ प्रयततां

पराश्चास्मत्सीमाक्रमण कुधियो यान्तु विजिताः ।

समृध्दोऽयं देशो विविधविभवैः सञ्चितबलो

विधन्तां सर्वत्राप्यनुपहतशान्तिश्च भुवने ॥

(భరత వాక్యం)

శ్లో॥ భావం - భారతీయులందరూ దేశ క్షేమం కోసం పాటుపడుగాక! మన సరిహద్దు ప్రాంతాల్ని ఆక్రమించాలి అనుకునే శత్రువులపై విజయం లభించుగాక! అనేక విధములైన సంపదలతో, శక్తిమంతము, సుసంపన్నమూ అయిన మన దేశం ఈ ప్రపంచంలో అంతటా నిరంతర శాంతిని నెలకొల్పుగాక!

**భరతవాక్యం:-**

నాటకం చివర భరతవాక్యం ప్రయోగించాలని నాట్యశాస్త్ర నియమం. భరతుడు అంటే నటులకు అధ్యక్షుడు - సూత్రధారుడు - భరతుడు పలికే వాక్యం - భరతవాక్యం.

భరతవాక్యంలో శుభాన్ని, లోకహితాన్ని కోరుతూ పలకాలి.

राधाकृष्णः - तथाऽस्तु ।

రాధాకృష్ణన్ - అట్లే అగుగాక !

सर्वे निष्क्रान्ताः

అందరూ నిష్క్రమిస్తారు.

**1.4.5 ప్రశ్నలు - సమాధానములు:**

1) भारतदेशस्यौज्ज्वल्यं भवतां पाठ्यक्रमानुसारं विशदयत ।

(మీ పాఠ్యభాగాన్ని అనుసరించి భారతదేశము యొక్క ఉజ్జ్వలత్వమును వివరించుము)

अथवा (లేక)

श्रीरामचन्द्रकविना वर्णितानुसारं भारतस्य महत्त्वं विवृणुत ।

(శ్రీరామచంద్రుడు అను కవి వర్ణించిన విధముననుసరించి భారతదేశము యొక్క గొప్పతనాన్ని వివరించుడు.)

జ॥ **కవి పరిచయం:**

'మహామహోపాధ్యాయ' బిరుదాంచితులు ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు మహోదయులు 'सुसंहतभारतम्' అనే సంస్కృత రూపకం రచించారు. వీరు 1927వ సంవత్సరంలో తూర్పుగోదావరి జిల్లాలోని ఇందుపురం గ్రామంలో సత్యవతీ, సత్యానారాయణ దంపతులకు జన్మించారు. అనేక శాస్త్రాలలో నిష్ణాతులైన వీరు 150కి పైగా గ్రంథాల్ని రచించారు. వీరు రచించిన సుసంహిత భారతమ్ అను సంస్కృత రూపకం నుండి గ్రహింపబడిన 'भारतसंस्कृतेः मूलम्' అను పాఠ్యభాగం భారతదేశము యొక్క ఉజ్జ్వలతను, గొప్పతనాన్ని చక్కగా అభివర్ణిస్తుంది.

### భారతీయుల ఆతిథ్యం:

రూపకంలోని ఆరవ అంకంలో విష్కంభంలో ఒక భారతీయ గృహస్థునికి, శరణార్థికి మధ్య జరిగిన సంభాషణ భారతీయుల ఆతిథ్యమహిమను అభివర్ణిస్తుంది. పాకిస్థాన్ దేశం నుండి వచ్చిన ఒక శరణార్థి సకుటుంబంగా ఒక భారతీయ గృహస్థుని ఆశ్రయిస్తాడు. అతడు శరణార్థిని ఆదరంతో ఆహ్వానించి ఆతిథ్యమిస్తాడు. శరణార్థి ఆనందభరితుడౌతాడు. అప్పుడు గృహస్థుడు 'భారతీయులు అతిథుల్ని దేవుళ్ళుగా భావిస్తారు' అని అంటాడు.

अतिथिदेवाः खलु भारतीयाः ।

### భారతదేశంలో మత సామరస్యం:

భారతదేశంలో విభిన్న మతాలు ఉన్నప్పటికీ పరిపాలకులు అన్ని మతాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చారు. "ఆధ్యాత్మిక చింతన కోసమే మతాలు ఏర్పడ్డాయి. లౌకిక వ్యవహారాలలో మతాలు ఎటువంటి పాత్రనూ పోషించరాదు'' అని భారతదేశ ప్రభువులు భావించారు. అందుకే ఈ భూమి పై అందరూ సుఖంగా ఉండగలరు ఇది ఆనందభూమి.

आनन्दभूमिर्भवतावनिर्नः ।

మత సామరస్యం కోసం ఎందరో నాయకులు త్యాగాలు చేశారు. హిందూ-ముస్లిముల మధ్య భేదాన్ని తొలగించే ప్రయత్నంలోనే మహాత్మాగాంధీ ప్రాణాలు కోల్పోయాడు.

हिन्दू - मुस्लिम भेद भञ्जनविधौ त्यक्ता तनुर्गान्धिना ।

### భారతీయుల శాంతి ప్రియత్వం:

స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత కొద్దికాలంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్న భారతదేశం అనేక సందర్భాలలో తన శాంతి ప్రియత్వాన్ని చాటుకుంది. భారతదేశంలో భాగమైన కొంకణ ప్రాంతాన్ని విదేశీయులు ఆక్రమించినప్పటికీ భారతనేతలు సహనం వహించారు. ఆ సందర్భాన్ని ప్రస్తుతిస్తూ శరణార్థి భారతీయుల శాంతి ప్రియత్వ లక్షణమే ఈ ఆలస్యానికి కారణం అని పలుకుతాడు.

एषां शान्तिप्रियतैव किलात्र विलम्बे हेतुः ।

జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిపాదించి, ప్రచారం గావించిన పంచశీల సూత్రం ప్రపంచ శాంతి రక్షణకు ఏకైక కారణం అని, భారతీయుల సహజ ప్రవృత్తిని తెలియజేసే సూత్రం అని రాధాకృష్ణన్, గోపాలరెడ్డి మొదలైనవారు నాటకంలో ప్రశంసిస్తారు.

### సంస్కృత భాష అన్ని భాషలకు జనని:

గర్భాంకంలో అశోకునికి, రాజగురువుకు మధ్య జరిగిన సంభాషణ సంస్కృత భాష యొక్క మహత్త్వాన్ని చాటి చెపుతుంది. భారతదేశంలో భిన్న సంస్కృతులకు చెందిన భిన్న భాషలు మాట్లాడే జనులు ఉన్నారు. వారి మధ్య సమన్వయం కూర్చి స్నేహం చేకూర్చగల భాష ఒక్కటే. అది సంస్కృత భాష అని రాజగురువు పలుకగా, అది విని అశోకుడు ఇలా అంటాడు - "అనంతమైన విజ్ఞానానికి నిధి అయిన సంస్కృత భాష భారతీయ భాషలన్నింటికి తల్లి వంటిది.''

माता या च समस्त भारतभुवां भाषाङ्गनानामसौ ।

**ఉపసంహారం:**

ఇంత ఉజ్జ్వలమైన చరిత్ర గల భారతదేశం అనేక సంపదలు కలిగి బలం పుంజుకొని సుసంపన్నమై అంతటా శాంతిని నెలకొల్పాలని భరతవాక్యంలో నటులందరూ ఆశిస్తారు.

2. कलिङ्गान् जेतुम् अशोकस्य विचारः कथम् आसीत् ? तन्नाटकप्रदर्शनस्यात्र प्रयोजनं किम् ? विशदयत ।

अथवा (లేక)

कोङ्कणस्य विषये नेहरुमहोदयस्य विचारः कथमासीत् ? अन्तर्नाटकदर्शनेन किं कृतवान्? विचारयत।

(కొంకణ విషయంలో నెహ్రూ మహోదయుని ఆలోచనలు ఎట్లుండెను? అంతర్నాటకం చూచుటచే అతడేమి చేసెను? విచారించుము.)

జ॥ **కవి పరిచయం:**

'మహామహోపాధ్యాయ' ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు మహోదయులు రచించిన "सुसंहतभारतम्" అను సంస్కృత రూపకం నుండి గ్రహింపబడిన ''भारतसंस्कृतेः मूलम्'' అను పాఠ్యభాగం భారతదేశము యొక్క గొప్పతనాన్ని వర్ణిస్తుంది. రచయిత 1927వ సంవత్సరంలో తూర్పు గోదావరి జిల్లాలోని ఇందుపురం గ్రామంలో సత్యవతీ - సత్యనారాయణ దంపతులకు జన్మించారు. అనేక శాస్త్రాలలో నిష్ణాతులైన వీరు 150కి పైగా గ్రంథాల్ని రచించారు.

**అంతర్నాటకం - ఆవశ్యకత:**

సుసంహత భారతమ్ అను రూపకంలోని ఆరవ అంకంలో అశోకుని కళింగ యుద్ధ వృత్తాంతం వర్ణించే గర్భాంకం (అంతర్నాటకం) ప్రవేశపెట్టబడింది.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన పదునాలుగేండ్ల తర్వాత ఒకనాడు ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, గృహ నిర్మాణమంత్రి గోపాలరెడ్డి కార్యాలయంలో కూర్చుని సమాలోచనలు చేశారు. దేశంలో అంతర్భాగమైన కొంకణ ప్రాంతం విదేశీయుల ఆక్రమణలో ఉంది. వారు దాన్ని విముక్తం చేయటానికి దండోపాయమే సరైనదని భావించారు. కాని శాంతిప్రియుడైన నెహ్రూ యుద్ధం ప్రకటించటానికి ఇష్టపడలేదు. ఆయన సందేహిస్తున్న తరుణంలో గృహనిర్మాణమంత్రి రచయిత అయిన గోపాలరెడ్డి నెహ్రూ ఎదుట ఒక నాటక ప్రదర్శనను ఏర్పాటు చేయించాడు. "లోక క్షేమం కోసం కొన్ని సందర్భాలలో యుద్ధం సమంజసమే" అను అభిప్రాయాన్ని సమర్థించటం కోసం ఈ అంతర్నాటకం కల్పించబడింది.

**అంతర్నాటక వృత్తాంతం:**

అశోక చక్రవర్తి అహింసామూర్తి, బౌద్ధ ధర్మానుయాయి. ఆయనకు సామంతరాజైన కళింగదేశాధిపతి తన ప్రజల్ని, సరిహద్దు రాజ్యాల్లో నివసించే ప్రజల్ని పలువిధాలుగా పీడిస్తున్నాడు. దాన్ని నివారించి ప్రజలకు సుఖశాంతులు నెలకొల్పటం కోసం అశోకుని మంత్రి కళింగరాజుకు 'ప్రజాపీడనం న్యాయం కాదు, నీ ధర్మం నిర్వర్తించకపోతే ప్రభు దండనకు పాత్రుడవౌతావు' అని సందేశం పంపాడు. అహంకారపూరితుడైన కళింగరాజు 'అహింసను గురించి బోధించే శిరోముండన పండితులైన మీరా దండన గురించి చెప్పేది! ఆశ్చర్యంగా ఉంది!'' అని అవహేళనగా ప్రతిసందేశం పంపాడు. అది విని మంత్రి యుద్ధానికి అనుమతినిమ్మని చక్రవర్తిని కోరాడు. ఇంతలో రాజగురువు అడ్డు తగిలి బౌద్ధ ధర్మసారమైన అహింసాధర్మాన్ని విడచిపెట్టడం తగదని పలుకుతాడు.

**అశోకుని ఆలోచనలు:**

అప్పుడు అశోకుడు బాగుగా ఆలోచించి 'కొన్ని సందర్భాలలో అహింసా ధర్మ పరిరక్షణకై సాధనంగా హింసామార్గాన్ని స్వీకరించాలి' అని నిశ్చయిస్తాడు. ఇప్పుడు కళింగరాజును చంపకపోతే అతడే అందరిని చంపుతాడు. అనేక జనుల వినాశనం కంటే దానికి కారణమైన ఒకరిని చంపటంమేలు కదా!

**అంతర్నాటక ప్రయోజనం - నెహ్రూ పై ప్రభావం:**

విదేశీయులచే ఆక్రమించబడిన కొంకణ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడానికి యుద్ధం తప్ప మరొక ఉపాయం లేదు. కాని శాంతి ప్రియుడైన జవహర్‌లాల్ నెహ్రూకు ఆ మార్గం నచ్చలేదు. యుద్ధం చేయాలా? వద్దా? అని సందేహంతో ఉన్న నెహ్రూకు "కొన్ని సందర్భాలలో శాంతి స్థాపనకు యుద్ధం చేయక తప్పదు'' అని దిశానిర్దేశం చేయడానికి ఈ అంతర్నాటక ప్రదర్శన ఎంతో ఉపయోగపడింది.

అశోకుడు కళింగరాజు పై యుద్ధానికి వెళ్ళే ముందు సందేహంతో ఊగిసలాడాడు. చివరకు జనహితం కోసం యుద్ధం తప్పదని నిశ్చయించుకున్నాడు. ఈ నాటకం తిలకించిన తర్వాత నెహ్రూ నూతనస్ఫూర్తిని పొందాడు. కార్యోన్ముఖుడయ్యాడు. అప్పుడు ఆయన పలికిన మాటలు గమనించదగ్గవి - "విచార మనస్కులమైన మేము ఈ నాటకం చూసి మళ్ళీ నూతనోత్సాహం పొందాము.''

चिन्ताव्याकुलमानसा वयं नवीकृता अभिनयदर्शनेन ।

## 1.4.6. सन्दर्भवाक्यानि (సందర్భ వాక్యములు):

1. साधारणोऽयं दोषः स्वार्थपरता नाम सर्वदेशीयानाम् ।

**పరిచయం:**

ఈ వాక్యం 'మహామహోపాధ్యాయ' పుల్లెల శ్రీరామచంద్రుడు మహోదయులు రచించిన 'సుసంహత భారతమ్' అను నాటకమునందలి ఆరవ అంకం నుండి గ్రహింపబడిన 'भारतसंस्कृतेः मूलम्' అను పాఠ్యభాగం నుండి స్వీకరింపబడింది.

**సందర్భము:**

పాకిస్థాన్ దేశం నుండి సకుటుంబంగా వచ్చిన ఒక శరణార్థి భారతదేశంలో ఒక గృహస్థుని యింట ఆశ్రయం పొందుతాడు. అప్పుడు ఆ శరణార్థి "ఎక్కడ చూసినా స్వార్థపరులే! యాచకులకు తామిచ్చే పైసా కూడా వ్యర్థమౌతుందని బాధపడేవాళ్ళు కనిపిస్తున్నారు" అని వేదనతో పలుకగా అది విని గృహస్థుడు ఇలా అన్నాడు -

**భావం:**

స్వార్థపరత్వం అనేది అన్ని దేశాల్లోని జనులకు సామాన్యమైన దోషం.

2. आमुष्मिकार्थचिन्तायै मतानां किल सम्भवः ।

**పరిచయం:**

ఈ వాక్యం 'మహామహోపాధ్యాయ' పుల్లెల శ్రీరామచంద్రుడు మహోదయులు రచించిన 'సుసంహత భారతమ్' అను నాటకమునందలి ఆరవ అంకం నుండి గ్రహింపబడిన 'भारतसंस्कृतेः मूलम्' అను పాఠ్యభాగం నుండి స్వీకరింపబడింది.

**సందర్భము:**

పాకిస్థాన్ దేశం నుండి వచ్చిన ఒక శరణార్థి భారతదేశంలో ఒక గృహస్థుని యింట ఆశ్రయం పొందుతాడు. అప్పుడు ఆ శరణార్థి పాకిస్థాన్ దేశంలో ముస్లిములు కాని వారికి ఏదైనా జరుగుతుంది. ఎందుకంటే ఆ రాజ్యం పేరే ఇస్లాం రాజ్యం కదా! అని గృహస్థునితో అంటాడు. అది విని గృహస్థుడు శరణార్థితో పలికిన వాక్యమిది.

**భావం:**

పరలోక విచారం కోసమే మతాలు ఏర్పడ్డాయి కదా!

3. चिरमनेकजनौघ विनाशनात् ननु वरं सकृदेकनिबर्हणम् ।

**పరిచయం:**

ఈ వాక్యం 'మహామహోపాధ్యాయ' పుల్లెల శ్రీరామచంద్రుడు మహోదయులు రచించిన 'సుసంహత భారతమ్' అను నాటకమునందలి ఆరవ అంకం నుండి గ్రహింపబడిన 'भारतसंस्कृतेः मूलम्' అను పాఠ్యభాగం నుండి స్వీకరింపబడింది.

**సందర్భము:**

గర్భాంకంలో రాజగురువు పలికిన మాటల తర్వాత అశోకచక్రవర్తి "అహింసాధర్మాన్ని రక్షించడానికి హింసామార్గం స్వీకరించదగింది" అని పలికిన సందర్భంలోనిది ఈ వాక్యం.

**భావం:**

ఎక్కువ కాలం అనేక జనుల నాశనం కంటే దానికి కారణమైన వానిని ఒకేసారి చంపుట మేలు కదా!

4. लोकाः समस्ताः सुखिनो भवन्तु इति किल चिन्तनीयं सर्वैः ।

**పరిచయం:**

ఈ వాక్యం 'మహామహోపాధ్యాయ' పుల్లెల శ్రీరామచంద్రుడు మహోదయులు రచించిన 'సుసంహత భారతమ్' అను నాటకమునందలి ఆరవ అంకం నుండి గ్రహింపబడిన 'भारतसंस्कृतेः मूलम्' అను పాఠ్యభాగం నుండి స్వీకరింపబడింది.

**సందర్భము:**

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి నెహ్రూతో "ప్రాంత - మత - కుల - భాషా భేదాలు అన్ని దేశాలలో ఉన్నాయని" పలుకగా అది విని ప్రధానమంత్రి నెహ్రూ అది సంకుచిత బుద్ధి అని దేశ క్షేమం వల్లనే వ్యక్తికి గల క్షేమం కూడా కలుగుతుందని చెప్పిన సందర్భంలోనిది ఈ వాక్యం.

**భావం:**

అన్ని లోకాలు సుఖంగా ఉండుగాక అని అందరూ భావించాలి.

5. अद्यापि चेन्नानुसरेः स्वधर्मं भविष्यसि त्वं प्रभुदण्डपात्रम् ।

**పరిచయం:**

ఈ వాక్యం 'మహామహోపాధ్యాయ' పుల్లెల శ్రీరామచంద్రుడు మహోదయులు రచించిన 'సుసంహత భారతమ్' అను నాటకమునందలి ఆరవ అంకం నుండి గ్రహింపబడిన 'भारतसंस्कृतेः मूलम्' అను పాఠ్యభాగం నుండి స్వీకరింపబడింది.

**సందర్భము:**

నాటకంలో అంతర్భాగమైన గర్భాంకంలో అమాత్యుడు కళింగరాజుకు తాను పంపిన సందేశాన్ని ఆశోక చక్రవర్తికి వివరిస్తూ వ్యర్థమైన విరోధాన్ని పరిహరించగోరి మేము ఇంతవరకు నీ కుటిల నీతిని క్షమించాము అని పలికిన సందర్భంలోనిది ఈ వాక్యము.

**భావం:**

నీవు నేటికిని నీ ధర్మాన్ని ఆచరించకపోతే ప్రభు దండనకు పాత్రుడవు కాగలవు.

6. आरम्भे हयुपेक्षिता एतादृशाः दोषाः कालान्तरे अशक्य मानाः भवेयुः ।

**పరిచయం:**

ఈ వాక్యం 'మహామహోపాధ్యాయ' పుల్లెల శ్రీరామచంద్రుడు మహోదయులు రచించిన 'సుసంహత భారతమ్' అను నాటకమునందలి ఆరవ అంకం నుండి గ్రహింపబడిన 'भारतसंस्कृतेः मूलम्' అను పాఠ్యభాగం నుండి స్వీకరింపబడింది.

**సందర్భము:**

గర్భాంకంలో అమాత్యుడు ఆనాటి సామాజిక పరిస్థితుల్ని అశోక చక్రవర్తికి వివరిస్తూ కొందరు ప్రాంత - వర్గ - భాషా భేదాల్ని సృష్టించి ప్రజలలో పరస్పర ద్వేషాన్ని రగిల్చి స్వలాభం కోసం దాన్ని ఉపయోగించుకుంటున్నారు అని పలుకగా అది విని అశోకుడు సమాధానమిచ్చిన సందర్భంలోనిది ఈ వాక్యం.

**భావం:**

ప్రారంభంలో ఇటువంటి దోషాల్ని ఉపేక్షిస్తే అవి తర్వాత కాలంలో అసాధ్యాలుగా మారతాయి.

7. विश्वश्रेयः किल विषयोऽस्य रुपकस्य ।

**పరిచయం:**

ఈ వాక్యం 'మహామహోపాధ్యాయ' పుల్లెల శ్రీరామచంద్రుడు మహోదయులు రచించిన 'సుసంహత భారతమ్' అను నాటకమునందలి ఆరవ అంకం నుండి గ్రహింపబడిన 'भारतसंस्कृतेः मूलम्' అను పాఠ్యభాగం నుండి స్వీకరింపబడింది.

**సందర్భము:**

గర్భాంకం చూచిన తర్వాత నెహ్రూ "ఆహా! ఈ నాటకం తిలకించటం వలన మా మనస్సులోని కలత తొలగి మళ్ళీ నూతనత్వం వచ్చినట్లుంది" అని పలుకగా అది విని ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ నెహ్రూతో పలికిన వాక్యమిది.

**భావం:**

ఈ రూపకం ప్రతిపాదించే అంశం విశ్వశ్రేయస్సు కదా!

8. स्वदेशक्षेमार्थं सकलजनताऽसौ प्रयतताम् ।

**పరిచయం:**

ఈ వాక్యం 'మహామహోపాధ్యాయ' పుల్లెల శ్రీరామచంద్రుడు మహోదయులు రచించిన 'సుసంహత భారతమ్' అను నాటకమునందలి ఆరవ అంకం నుండి గ్రహింపబడిన 'भारतसंस्कृतेः मूलम्' అను పాఠ్యభాగం నుండి స్వీకరింపబడింది.

**సందర్భము:**

సుసంహత భారతమ్ అను నాటకం చివర భరతవాక్య సందర్భంలో పలికిన వాక్యమిది.

**భావం:**

జనులందరు తమ దేశం యొక్క క్షేమం కోసం ప్రయత్నించుగాక !

**పాఠ్యభాగ రచయిత**

**డా॥ దీవి నరసింహదీక్షిత్**

# उपनिषदादेश:
# दकारकथा

## 2.5.1 పాఠ్యభాగ పరిచయము:

వేదసాహిత్యంలో ఉపనిషత్తులు ఒక భాగం. ఇవి మానవునకు సన్మార్గాన్ని బోధించటమే కాకుండా పరలోకమునందాశక్తిని కలిగిస్తుంది. ఇవి ఇహలోకమునందున్న కోరికలను నాశనం చేసి మంచి మార్గం వైపు నడిపిస్తాయి. ఈ ఉపనిషద్విభాగంలో దకార కథ, శిక్షానుశాసనమ్ అని రెండు పాఠాలున్నాయి. మొదటిది బృహదారణ్యకోపనిషత్ నుండి స్వీకరింపబడగా, రెండవ పాఠం తైత్తరీయోపనిషత్‌లోని శిక్షావల్లి నుండి గ్రహింపబడింది.

## 2.5.2 లక్ష్యాలు:

1. ఇవి సన్మార్గాన్ని బోధిస్తాయి.
2. వేదసాహిత్యం పై అవగాహన కలుగుతుంది.
3. మనుష్యులు అలవరచుకోవలసిన ధర్మాలు తెలుస్తాయి.
4. నాటి కాలంలో గురుశిష్యుల మధ్య ఉన్న సంబంధాలు తెలుస్తాయి.
5. దానం యొక్క ప్రాధాన్యం తెలుస్తుంది.
6. భౌతిక విషయాలపై ఆసక్తి తగ్గి సత్యమేదో తెలుసుకోవడంపై ఆసక్తి కలుగుతుంది.

## 2.5.3 ఉపనిషత్తుల పరిచయము:

వేదాలే ధర్మానికి మూలం. వేదాధ్యయనం చేసి దానినాచరించేవారి మార్గానుసరణ కూడా ధర్మాచరణమే. అన్ని ధర్మములకు మూలమైన వేదవాఙ్మయమునందు కర్మకాండము, జ్ఞానకాండము అని రెండు భాగాలున్నాయి. కర్మకాండలో అభ్యుదయాన్ని, అన్ని శ్రేయస్సులను కలిగించే జ్యోతిష్టోమాది కర్మలగురించి వివరింపబడినవి. జ్ఞానకాండలో మోక్షసాధనకు అవసరమైన మార్గాలు తెలియజేయబడ్డాయి. ఈ కర్మ, జ్ఞాన కాండలే పూర్వ కాండము, ఉత్తర కాండము అని కూడా పిలువబడుతుంటాయి. జ్ఞాన కాండాన్నే ఉపనిషత్కాండ అని కూడా వ్యవహరిస్తారు. ఉపనిషత్ శబ్దానికి అజ్ఞానాన్ని నాశం చేసి ఆత్మజ్ఞానాన్ని కలిగించేది అని అర్థము. వేదముల చివరి భాగాలు కాబట్టి వీటిని వేదాంతములు అని కూడా పిలుస్తారు.

## 2.5.4 ఉపనిషత్ శబ్ద నిర్వచనం:

ఈ ఉపనిషత్ అను పదము మొదటగా తైత్తరీయోపనిషత్ లోని శిక్షావల్లిలో अथातः संहितायां उपनिषदं व्याख्यास्यामः అని ఉన్నది. అనగా వేదమునందున్న ఉపనిషత్తులను వ్యాఖ్యానిద్దాము అని దీనికి అర్థము. ఈ పదం స్మృతులలో, సూత్రాలలో,

పురాణాలలో, కావ్యనాటకాలలో వేలకొలదిగా ప్రయోగింపబడింది. దానికి తత్త్వము, సారము, తాత్పర్యము, రహస్యము అనే వివిధములైన అర్థాలు సందర్భానుసారంగా చెప్పబడ్డాయి. వాచస్పత్యకోశంలో ఉపనిషత్ శబ్దము స్త్రీ లింగ శబ్దము. బ్రహ్మవిద్యను బోధించే వేదముల చివరిభాగాలు కాబట్టి వీటికే వేదాంతాలని, ఉపనిషత్తులని చెప్పబడ్డాయి. సద్ అనే ధాతువుకు విశరణగత్యవసాదనే (బద్ధలగుట, గమనము, నాశనము) అనే అర్థంలో ఉప ప్రాతిపదికగా ఉన్నప్పుడు క్విప్ ప్రత్యయం చేరుతుంది. అప్పుడు ఉపనిషత్ శబ్దమేర్పడుతుంది. అజ్ఞానాన్ని నాశనం చేసి బ్రహ్మతత్త్వాన్ని బోధించే విద్యయని దీని భావము. దీని విషయం - బ్రహ్మజ్ఞానం. దీని ప్రయోజనం - మోక్షం. ప్రతిపాదించుట మరియు ప్రతిపాదింపబడుట దీనికి సంబంధం. సాధకుడు మాత్రమే దీనిని పఠించడానికి అర్హుడు.

## 2.5.5 ఉపనిషత్తుల సంఖ్య:

ఉపనిషత్తుల సంఖ్యా విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. 108 ఉపనిషత్తులలో 10 మాత్రమే ముఖ్యమైనవిగా చెప్పబడుతున్నాయి. ఈ పది ఉపనిషత్తులకే శంకరాచార్యుల వారు వ్యాఖ్యానం వ్రాసారు. వీటిని దశోపనిషత్తులు అంటారు. అవి:

ईशकेनकठप्रश्नमुण्डमाण्डूक्यतित्तिरिः ।

ऐतरेयं च छान्दोग्यं बृहदारण्यमेव च ॥

1. ईशावास्योपनिषत्
2. केनोपनिषत्
3. कठोपनिषत्
4. प्रश्नोपनिषत्
5. मुण्डकोपनिषत्
6. माण्डूक्योपनिषत्
7. तैत्तरीयोपनिषत्
8. ऐतरीयोपनिषत्
9. छान्दोग्योपनिषत्
10. बृहदारण्यकोपनिषत्

## 2.5.6 ఉపనిషత్తులలో చెప్పబడిన విషయము:

పరమేశ్వరుడు సత్యజ్ఞానానంద స్వరూపుడు. అతడు ఒక్కడే. ఆ పరమేశ్వరుని తెలుసుకోవడమే జ్ఞానం. ఆ పరమేశ్వరుని లీలావిలాసమే చరాచర సృష్టి. ప్రకృతి మాయాశక్తి, అనాద్యవిద్య మొదలైన పదాలతో నిరూపింపబడిన శక్తే ఈ జగత్తు అనే రూపంలో ప్రకాశిస్తూ ఉంది. ఈ జీవుడు అజ్ఞానం వలన భౌతికమైన విషయాలలో మునిగిపోతున్నాడు. ఆ శక్తి గురించి తెలుసుకున్నప్పుడు సంసారమనే బంధనం నుండి విముక్తుడౌతాడు. ఇదే విషయాన్ని వివిధ ప్రకారాలుగా ఉపనిషత్తులు వర్ణిస్తున్నాయి.

## 2.5.7 పాఠ్యభాగ సారాంశము:

### దకార కథ:

ప్రజాపతికి ముగ్గురు సంతానం. వారు దేవతలు, మనుష్యులు, రాక్షసులు. వారు బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ ప్రజాపతికి శిష్యరికం చేస్తూ సేవ చేస్తున్నారు. వేదాలను అభ్యసించిన తరువాత దేవతలు ప్రజాపతి వద్దకు వెళ్ళి తమకేదైనా ఉపదేశమిమ్మని అడిగారు. అప్పుడు వారికి ప్రజాపతి “ద'' అనే అక్షరం ఉపదేశించాడు. మీకు అర్థం అయిందా అని ప్రశ్నించాడు. వారు మాకు అర్థం అయింది. మమ్మల్ని నిగ్రహం కలిగి ఉండమని బోధించారు అని బదులిచ్చారు. అప్పుడు ప్రజాపతి అవును మీరు సరిగా అర్థం చేసుకున్నారు అని పలికాడు.

తరువాత మానవులు ప్రజాపతి వద్దకు వెళ్ళి తమకేదైనా ఉపదేశమిమ్మని అడిగారు. అప్పుడు వారికి ప్రజాపతి "ద" అనే అక్షరం ఉపదేశించాడు. మీకు అర్థం అయిందా అని ప్రశ్నించాడు. వారు మాకు అర్థం అయింది మమ్మల్ని ద అనగా దానం చేసే స్వభావం కలిగి ఉండమని బోధించారు అని బదులిచ్చారు. అప్పుడు ప్రజాపతి అవును మీరు సరిగా అర్థం చేసుకున్నారు అని పలికాడు.

తరువాత రాక్షసులు ప్రజాపతి వద్దకు వెళ్ళి తమకేదైనా ఉపదేశమిమ్మని అడిగారు. అప్పుడు వారికి ప్రజాపతి "ద" అనే అక్షరం ఉపదేశించాడు. మీకు అర్థం అయిందా అని ప్రశ్నించాడు. వారు మాకు అర్థం అయింది మమ్మల్ని ద అనగా దయ కలిగి ఉండమని బోధించారు అని బదులిచ్చారు. అప్పుడు ప్రజాపతి అవును మీరు సరిగా అర్థం చేసుకున్నారు అని పలికాడు.

ఈ ఉపదేశం పూర్తి కాగానే ఆకాశం నుండి ఉరుము వంటి ధ్వని ద, ద, ద ఇంద్రియ నిగ్రహం కలిగియుండండి, దానగుణం కలిగియుండండి, దయా గుణము కలిగి ఉండాలని భావము.

## 2.5.8 పాఠ్యభాగ వివరణ:

दाम्यत - दत्त - दयध्वम् - बृहदारण्यकोपनिषत् 5 - 1 - 3 ब्राह्मणानि बृहदारण्यकस्य पञ्चमेऽध्याये द्वितीयब्राह्मणात्मकतया कथेयमस्ति -

**దకార కథ -** ఇంద్రియ నిగ్రహము, దానము, దయ.

బృహదారణ్యకోపనిషత్తులో 5-1-3 అనే భాగంలో ఈ కథ వర్ణింపబడింది.

**कथा सारांशः**

देवाः मनुष्याः असुराश्चेति प्रजापतेः पुत्रास्त्रिविधाः - ते सर्वे कञ्चित्कालं प्रजापतेः समीपे शुश्रूषां चक्रुः। ते कालान्तरे पितरमूचुः देवाः तं - पितृपादाः - किमप्युपदेशमनुगृह्णन्तु । एवं मनुष्याः -

| | | |
|---|---|---|
| जनक | - | अस्माकं कः उपदेशः ? |
| असुराः | - | पितृचरणाः - अस्माकमपि किमुपदेशं दत्त |
| प्रजापतिः | - | एवम् उपदिष्टवान् - एकेन दकाररुपेण प्रबोधयामास । |

దేవతలు, మనుష్యులు, రాక్షసులని ప్రజాపతికి (బ్రహ్మదేవునికి) మూడు విధాలైన సంతానం ఉంది. వారందరూ కూడా ప్రజాపతికి ఎంతో సేవ చేసారు. తరువాత దేవతలు, మనుష్యులు, రాక్షసులు అందరూ కలసి తమకేదైనా ఉపదేశమిమ్మని ప్రజాపతిని అడిగారు. వారందరికీ ఆయన ఇచ్చిన ఉపదేశం "ద" అనే అక్షరం ఒకటే .

त्रयाः प्राजपत्याः प्रजापतौ पितरि ब्रह्मचर्यमूषुः - देवा, मनुष्या, असुराः उषित्वा ब्रह्मचर्यं देवा ऊचुः, ब्रवीतु नो भवानिति, तेभ्यो हैतदक्षरमुवाच द इति व्यज्ञासिष्टा इति व्यज्ञासिष्मेति होचुः, दाम्यतेति न आत्थेति, ओमिति होवाच, व्यज्ञासिष्टेति ॥ 1 ॥

**అనువాదము:**

ప్రజాపతికి ముగ్గురు సంతానం. వారు దేవతలు, మనుష్యులు, రాక్షసులు. వారు బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ ప్రజాపతికి శిష్యరికం చేస్తూ సేవ చేస్తున్నారు. వేదాలను అభ్యసించిన తరువాత దేవతలు ప్రజాపతి వద్దకు వెళ్ళి తమకేదైనా ఉపదేశమిమ్మని అడిగారు. అప్పుడు వారికి ప్రజాపతి "ద" అనే అక్షరం ఉపదేశించాడు. మీకు అర్థం అయిందా? అని ప్రశ్నించాడు. వారు మాకు అర్థం అయింది. మమ్మల్ని నిగ్రహం కలిగి ఉండమని బోధించారు అని బదులిచ్చారు. అప్పుడు ప్రజాపతి అవును మీరు సరిగా అర్థం చేసుకున్నారు అని పలికాడు.

अथ हैनं मनुष्या ऊचुः , ब्रवीतु नो भवानिति, तेभ्यो हैतदेवाक्षरमुवाच द इति , व्यज्ञासिष्टा इति , व्यज्ञासिष्मेति होचुः , दत्तेति न आत्थेति, ओमिति होवाच, व्यज्ञासिष्टेति ॥ 2 ॥

**అనువాదము:**

తరువాత మానవులు ప్రజాపతి వద్దకు వెళ్ళి తమకేదైనా ఉపదేశమిమ్మని అడిగారు. అప్పుడు వారికి ప్రజాపతి "ద" అనే అక్షరం ఉపదేశించాడు. మీకు అర్థం అయిందా? అని ప్రశ్నించాడు. వారు మాకు అర్థం అయింది. మమ్మల్ని ద అనగా దత్త దానం చేసే స్వభావం కలిగి ఉండమని బోధించారు అని బదులిచ్చారు. అప్పుడు ప్రజాపతి అవును మీరు సరిగా అర్థం చేసుకున్నారు అని పలికాడు.

अथ हैनमसुरा ऊचुः, ब्रवीतु नो भवानिति तेभ्यो हेतदेवाक्षरमुवाच द इति, व्यज्ञासिष्टा इति, व्यज्ञासिष्मेति होचुः दयध्वमिति न आत्थेति, ओमिति होवाच, व्यज्ञासिष्टेति ।

**అనువాదము:**

తరువాత రాక్షసులు ప్రజాపతి వద్దకు వెళ్ళి తమకేదైనా ఉపదేశమిమ్మని అడిగారు. అప్పుడు వారికి ప్రజాపతి "ద" అనే అక్షరం ఉపదేశించాడు. మీకు అర్థం అయిందా? అని ప్రశ్నించాడు. వారు మాకు అర్థం అయింది. మమ్మల్ని "ద" అనగా దయధ్వం - దయ కలిగి ఉండమని బోధించారు అని బదులిచ్చారు. అప్పుడు ప్రజాపతి అవును మీరు సరిగా అర్థం చేసుకున్నారు అని పలికాడు.

तदेतदेवैषा दैवी वागनुवदति स्तनयित्नुर्द द द इति - दाम्यत दत्त दयध्वमिति , तदेतत्रयं शिक्षेत् - दमं दानं दयामिति इति द्वितीयं ब्राह्मणम् ॥ 3 ॥

**అనువాదము:**

ఈ ఉపదేశం పూర్తి కాగానే ఆకాశం నుండి ఉరుము వంటి ధ్వని ద, ద, ద ఇంద్రియ నిగ్రహం కలిగియుండండి, దాన గుణం కలిగి యుండండి, దయ కలిగి ఉండండి అని ప్రతిధ్వనించింది. కావున ప్రతి ఒక్కరు ఇంద్రియ నిగ్రహము, దాన గుణము, దయా గుణము కలిగి ఉండాలని భావము.

अत्रायं भावः

जिज्ञासोः साधकस्य दमः (इन्द्रियनिग्रहः) दानम् , दया च एतत् त्रयमत्यन्तमावश्यकम् । एतदेव दकारत्रयम् ।

मनुष्याः लोभप्रधानाः अतः दत्त इति उपदेशः तथा हिंसापराः क्रूरा असुराः - अतः दयावन्तः भवत

देवाः अदान्ताः - अतः दान्ता भवत इति उपदेशः ।

एवं दमदानदयाः गुणरत्नानि इति सर्वधर्मसारो भवति इति ज्ञातव्यम् ॥

## సారాంశము:

సాధకునకు ఇంద్రియ నిగ్రహం, దాన గుణం, దయ అనే మూడు గుణాలు కలిగి ఉండాలి. దీనినే దకార త్రయం అంటారు. మనుష్యులు దురాశాపరులు, అందువలన వారు దానగుణం కలిగి ఉండాలి, రాక్షసులు క్రూర స్వభావులు అందువలన వారు దయాగుణం కలిగి ఉండాలి. ఇక దేవతలలో నిగ్రహం లేనివారు ఉంటారు, అందువలన వారికి ఇంద్రియ నిగ్రహం బోధింపబడింది. ఈ మూడు గుణాలు సర్వ ధర్మ సారాలని గ్రహించవలయును.

## 2.5.9 వ్యాసరూప ప్రశ్నలు:

1. दकारकथां विवृणुत ।
2. उपनिषत्सु प्रतिपादितंनैतिकजीवनं यथाग्रन्थं परिशीलयत ।

## పరిచయము:

అన్ని ధర్మములసారమే వేదము. దీనిలో కర్మ కాండము, జ్ఞాన కాండము అని రెండు భాగాలున్నాయి. ఈ ఉపనిషత్తులు జ్ఞానకాండానికి చెందినవి. ఇవి సచ్చిదానంద స్వరూపుడైన పరమేశ్వరుని తెలియజేస్తాయి.

ఈ దకార కథ బృహదారణ్యకోపనిషత్తులోని పంచమాధ్యాయంలోని రెండవ బ్రాహ్మణము.

## దకార కథ:

ప్రజాపతికి ముగ్గురు సంతానం. వారు దేవతలు, మనుష్యులు, రాక్షసులు. వారు బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ ప్రజాపతికి శిష్యరికం చేస్తూ సేవ చేస్తున్నారు.

देवाः मनुष्याः असुराः उषित्वा ब्रह्मचर्यं देवा ऊचुः ।

వేదాలను అభ్యసించిన తరువాత దేవతలు ప్రజాపతి వద్దకు వెళ్ళి తమకేదైనా ఉపదేశమిమ్మని అడిగారు. అప్పుడు వారికి ప్రజాపతి "ద" అనే అక్షరం ఉపదేశించాడు. మీకు అర్థం అయిందా అని ప్రశ్నించాడు. వారు మాకు అర్థం అయింది. द - दाम्यत మమ్మల్ని నిగ్రహం కలిగి ఉండమని బోధించారు అని బదులిచ్చారు. అప్పుడు ప్రజాపతి అవును మీరు సరిగా అర్థం చేసుకున్నారు అని పలికాడు.

తరువాత మానవులు ప్రజాపతి వద్దకు వెళ్ళి తమకేదైనా ఉపదేశమిమ్మని అడిగారు. అప్పుడు వారికి ప్రజాపతి "ద" అనే అక్షరం ఉపదేశించాడు. మీకు అర్థం అయిందా అని ప్రశ్నించాడు. వారు మాకు అర్థం అయింది. మమ్మల్ని ద అనగా द - त्त దానం చేసే స్వభావం కలిగి ఉండమని బోధించారు అని బదులిచ్చారు. అప్పుడు ప్రజాపతి అవును మీరు సరిగా అర్థం చేసుకున్నారు అని పలికాడు.

తరువాత రాక్షసులు ప్రజాపతి వద్దకు వెళ్ళి తమకేదైనా ఉపదేశమిమ్మని అడిగారు. అప్పుడు వారికి ప్రజాపతి "द" అనే అక్షరం ఉపదేశించాడు. మీకు అర్థం అయిందా అని ప్రశ్నించాడు. వారు మాకు అర్థం అయింది. మమ్మల్ని ద అనగా द - दयध्वं దయ కలిగి ఉండమని బోధించారు అని బదులిచ్చారు. అప్పుడు ప్రజాపతి అవును మీరు సరిగా అర్థం చేసుకున్నారు అని పలికాడు.

ఈ ఉపదేశం పూర్తి కాగానే ఆకాశం నుండి ఉరుము వంటి ధ్వని ద, ద, ద ఇంద్రియ నిగ్రహం కలిగియుండండి, దానగుణం కలిగియుండండి, దయ కలిగి ఉండండి అని ప్రతిధ్వనించింది.

द द द दाम्यत दत्त दयध्वमिति

కావున ప్రతి ఒక్కరు ఇంద్రియ నిగ్రహము, దాన గుణము, దయా గుణము కలిగి ఉండాలని భావము.

## సారాంశము:

సాధకునకు ఇంద్రియ నిగ్రహం, దాన గుణము, దయా గుణము అనే మూడు గుణాలు కలిగి ఉండాలి. దీనినే దకార త్రయం అంటారు. మనుష్యులు దురాశాపరులు అందువలన వారు దానగుణం కలిగి ఉండాలి, రాక్షసులు క్రూరస్వభావులు అందువలన వారు దయాగుణం కలిగి ఉండాలి, దేవతలు నిగ్రహం లేనివారు అందువలన వారికి ఇంద్రియ నిగ్రహం బోధింపబడింది. ఈ మూడు గుణాలు సర్వధర్మ సారాలని గ్రహించవలయును.

## 2.5.10 सन्दर्भवाक्यानिः

1. द, द, द दाम्यत दत्त दयध्वमिति ।

**పరిచయము:**

ఈ వాక్యము బృహదారణ్యకోపనిషత్తు నుండి గ్రహింపబడిన దకారకథ అనెడి పాఠ్యభాగంలోనిది.

**సందర్భము:**

ప్రజాపతి ఉపదేశం విన్న తరువాత ఆకాశం నుండి మేఘం గంభీరమైన గొంతుతో ఈ మాటలను పలికింది.

**భావము:**

ద, ద, ద ఇంద్రియనిగ్రహము, దానము, దయ కలిగి యుండండి.

**వివరణ:**

దేవతలు మనుష్యులు రాక్షసులని ప్రజాపతికి మూడు విధాలైన సంతానం ఉంది. దేవతలు, మనుష్యులు, రాక్షసులు అందరూ కలసి తమకేదైనా ఉపదేశమిమ్మని ప్రజాపతిని అడిగారు. వారందరికీ ఆయన ఇచ్చిన ఉపదేశం "द" అనే అక్షరం ఒకటే. ద అనగా ఇంద్రియనిగ్రహము, దానము, దయ అని వారికి బోధించాడు. ప్రజాపతి ఉపదేశం విన్న తరువాత ఆకాశం నుండి మేఘం గంభీరమైన గొంతుతో ద, ద, ద, ఇంద్రియ నిగ్రహం, దానము, దయ కలిగియుండండి అనే మాటలను పలికింది.

2. दमं दानं दयामिति ।

**పరిచయము:**

ఈ వాక్యము బృహదారణ్యకోపనిషత్తు నుండి గ్రహింపబడిన దకారకథ అనెడి పాఠ్యభాగంలోనిది.

**సందర్భము:**

ప్రజాపతి ఉపదేశం విన్న తరువాత ఆకాశం నుండి మేఘం గంభీరమైన గొంతుతో ఈ మాటలను పలికింది.

**భావము:**

ఇంద్రియనిగ్రహము, దానము, దయ కలిగియుండండి.

**వివరణ:**

దేవతలు మనుష్యులు, రాక్షసులని ప్రజాపతికి మూడు విధాలైన సంతానం ఉంది. దేవతలు మనుష్యులు, రాక్షసులు అందరూ కలసి తమకేదైనా ఉపదేశమిమ్మని ప్రజాపతిని అడిగారు. వారందరికీ ఆయన ఇచ్చిన ఉపదేశం "ద" అనే అక్షరం ఒకటే. ద అనగా ఇంద్రియ నిగ్రహము, దానము, దయ అని వారికి బోధించాడు. ప్రజాపతి ఉపదేశం విన్న తరువాత ఆకాశం నుండి మేఘం గంభీరమైన గొంతుతో ద, ద, ద ఇంద్రియ నిగ్రహము, దానము, దయ కలిగియుండండి అనే మాటలను పలికింది.

## 2.5.11 వ్యాకరణము - ప్రత్యయాలు:

1. उषित्वा ब्रह्मचर्यं देवा ऊचुः ।

   समा - उषित्वा - वस् + क्त्वा

   పాఠంలో ఈయబడిన మిగిలిన ఉదాహరణలు మీ పాఠ్యప్రణాళికకు చెందినవి కావు.

**పాఠ్యభాగ రచయిత**

**డా॥ మర్రివాడ శివరామ్**

ఖండం - 2 (ఉపనిషద్భాగము)

# उपनिषदादेशः शिक्षानुशासनम्

## ఉపనిషదాదేశః - శిక్షానుశాసనమ్

### 2.6.1 పరిచయం:

अयं पाठ्यांशः कृष्णयजुर्वेदीया तैत्तिरीयारण्यकान्तर्गता तैत्तिरीयोपनिषदि शिक्षाध्यायात् गृहीतः । एकादशानुवाके कर्तव्यतोपदेशः कृतः । पुरुषसंस्कारार्थम् उपदेशः उक्तः । वेदाध्ययनानन्तरं के के विषयाः आचरणीयाः इति गुरुमुखात् शिष्येण ज्ञातव्याः । अत्र शिष्याय गुरुः नियमान् ब्रवीति -

వేదసాహిత్యంలో ఉపనిషత్తులు ఒక భాగం. ఇవి మానవునకు సన్మార్గాన్ని బోధించడమే కాకుండా పరలోకమునందాసక్తిని కలిగిస్తుంది. ఇవి ఇహలోకమునందున్న కోరికలను నాశనం చేసి మంచి మార్గం వైపు నడిపిస్తాయి. ఈ పాఠ్యభాగము కృష్ణయజుర్వేదీయమునకు చెందిన తైత్తిరీయారణ్యకమునందున్న తైత్తరీయోపనిషత్‌లోని శిక్షాధ్యాయి నుండి గ్రహింపబడినది. వేదాధ్యయనము తరువాత ఏఏ విషయములను ఆచరించవలెనో గురుముఖము నుండి శిష్యుడు తెలుసుకొనవలయును. దీనిలో గురువు శిష్యునకు నియమములను బోధిస్తున్నాడు.

### 2.6.2 లక్ష్యాలు:

1. ఇవి సన్మార్గాన్ని బోధిస్తాయి.
2. వేదసాహిత్యం పై అవగాహన కలుగుతుంది.
3. మనుష్యులు అలవరచుకోవలసిన ధర్మాలు తెలుస్తాయి.
4. నాటికాలంలో గురుశిష్యుల మధ్య ఉన్న సంబంధాలు తెలుస్తాయి.
5. దానం యొక్క ప్రాధాన్యం తెలుస్తుంది.
6. లౌకిక విషయాలపై ఆసక్తి తగ్గి సత్యమేదో తెలుసుకోవడంపై ఆసక్తి కలుగుతుంది.
7. నీతి మార్గం వైపు నడిపిస్తాయి.

### 2.6.3 ఉపనిషత్తుల పరిచయము:

వేదాలే ధర్మానికి మూలం. వేదాధ్యయనం చేసి, దానినాచరించేవారి మార్గానుసరణం కూడా ధర్మాచరణమే.

అన్ని ధర్మములకు మూలమైన వేదవాఙ్మయమునందు కర్మ కాండము, జ్ఞాన కాండము అని రెండు భాగాలున్నాయి. కర్మ కాండలో అభ్యుదయాన్ని, అన్ని శ్రేయస్సులను కలిగించే జ్యోతిష్టోమాది కర్మల గురించి వివరింపబడినవి. జ్ఞాన కాండలో

మోక్షసాధనకు అవసరమైన మార్గాలు తెలియజేయబడ్డాయి. ఈ కర్మజ్ఞాన కాండలే పూర్వకాండము, ఉత్తరకాండము అని కూడా పిలువబడుతుంటాయి. జ్ఞాన కాండాన్నే ఉపనిషత్కాండ అని కూడా వ్యవహరిస్తారు. ఉపనిషత్ శబ్దానికి అజ్ఞానాన్ని నాశనం చేసి ఆత్మ జ్ఞానాన్ని కలిగించేది అని అర్థము. వేదముల చివరి భాగాలు కాబట్టి వీటిని వేదాంతములు అని కూడా పిలుస్తారు.

### 2.6.4 ఉపనిషత్ శబ్దనిర్వచనం:

ఈ ఉపనిషత్ అను పదము మొదటగా తైత్తరీయోపనిషత్‌లోని శిక్షావల్లిలో अथातः संहितायां उपनिषदं व्याख्यास्यामः అని ఉన్నది. అనగా వేదమునందున్న ఉపనిషత్తులను వ్యాఖ్యానిద్దాము అని దీనికి అర్థము. ఈ పదం స్మృతులలో, సూత్రాలలో, పురాణాలలో, కావ్య నాటకాలలో వేలకొలదిగా ప్రయోగింపబడింది. దానికి తత్త్వము, సారము, తాత్పర్యము, రహస్యము అనే వివిధములైన అర్థాలు సందర్భానుసారంగా చెప్పబడ్డాయి. వాచస్పత్య కోశంలో ఉపనిషత్ శబ్దము స్త్రీ లింగ శబ్దము.

బ్రహ్మ విద్యను బోధించే వేదముల చివరి భాగాలు కాబట్టి వీటికే వేదాంతాలని, ఉపనిషత్తులని చెప్పబడ్డాయి. సద్ అనే ధాతువుకు విశరణగత్య వసాదనే (బద్దలగుట, గమనము, నాశనము) అనే అర్థంలో ఉపప్రాతిపదికగా ఉన్నప్పుడు క్విప్ ప్రత్యయం చేరుతుంది. అప్పుడు ఉపనిషత్ శబ్దమేర్పడుతుంది. అజ్ఞానాన్ని నాశనం చేసి బ్రహ్మతత్త్వాన్ని బోధించే విద్యయని దీని భావము. దీని విషయం - బ్రహ్మజ్ఞానం. దీని ప్రయోజనం - మోక్షం. ప్రతిపాదించుట మరియు ప్రతిపాదింపబడుట దీని సంబంధం. సాధకుడు మాత్రమే దీనిని పఠించడానికి అర్హుడు.

### 2.6.5 ఉపనిషత్తుల సంఖ్య:

ఉపనిషత్తుల సంఖ్య విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. 108 ఉపనిషత్తులలో 10 మాత్రమే ముఖ్యమైనవిగా చెప్పబడుతున్నాయి. ఈ పది ఉపనిషత్తులకే శంకరాచార్యులవారు వ్యాఖ్యానం వ్రాసారు. వీటిని దశోపనిషత్తులు అంటారు. అవి

ईशकेनकठप्रश्नमुण्डमाण्डूक्यतित्तिरिः ।
ऐतरेयं च छान्दोग्यं बृहदारण्यमेव च ॥

1. ईशावास्योपनिषत्
2. केनोपनिषत्
3. कठोपनिषत्
4. प्रश्नोपनिषत्
5. मुण्डकोपनिषत्
6. माण्डूक्योपनिषत्
7. तैत्तरीयोपनिषत्
8. ऐतरीयोपनिषत्
9. छान्दोग्योपनिषत्
10. बृहदारण्यकोपनिषत्

### 2.6.6 ఉపనిషత్తులలో చెప్పబడిన విషయము:

పరమేశ్వరుడు సత్యజ్ఞానానంద స్వరూపుడు. అతడు ఒక్కడే. ఆ పరమేశ్వరుని తెలుసుకోవడమే జ్ఞానం. ఆ పరమేశ్వరుని లీలావిలాసమే చరాచర సృష్టి. ప్రకృతి మాయాశక్తి, అనాద్యవిద్య మొదలైన పదాలతో నిరూపింపబడిన శక్తే ఈ జగత్తు అనే రూపంలో ప్రకాశిస్తూ ఉంది. ఈ జీవుడు అజ్ఞానం వలన భౌతికమైన విషయాలలో మునిగిపోతున్నాడు. ఆ శక్తి గురించి తెలుసుకున్నప్పుడు సంసారమనే బంధనం నుండి విముక్తుడౌతాడు. ఇదే విషయాన్ని వివిధ ప్రకారాలుగా ఉపనిషత్తులు వర్ణిస్తున్నాయి.

## 2.6.7 పాఠ్యభాగ సారాంశము:

గురువు తన శిష్యునకు వేదాన్నంతటినీ సమగ్రముగా బోధించి తరువాత దాని అర్థమును సంగ్రహముగా వివరిస్తున్నాడు. ఇవి పురుషుని మనస్సును సంస్కరిస్తాయి. ఈ పనులచే సంస్కరింపబడిన హృదయము గలవాడు, ఆత్మజ్ఞానమును వెంటనే పొందగలుగును కావున జ్ఞానమును పొందదలచినవాడు ఈ కర్మలను తప్పక ఆచరింపవలయునని శాసించుచున్నాడు. సత్యమును పలుకుము, ధర్మమును ఆచరింపుము, విద్యాధ్యయనమును నిర్లక్ష్యము చేయకుము. ఇంతకాలము నీకు విద్యను నేర్పిన గురువు సంతోషమునకై ధనమును సమర్పించి, సంతానమునకు విచ్ఛిత్తి కలుగకుండా వంశానికి ప్రవర్తింపుము. అనగా గురువునకు ధనమును సమర్పించిన తరువాత, అతని అనుజ్ఞతో వివాహమును చేసికొని గృహస్థ ధర్మమును పాటింపుము. సత్యమును నిర్లక్ష్యము చేయకుము. అనగా పొరపాటుగానైనా అసత్యమును పలుకరాదు, నీకు నిర్దేశింపబడిన ధర్మమును నిర్లక్ష్యము చేయకుము.

నీ ఆరోగ్యమును నిర్లక్ష్యము చేయకూడదు. భూతి అనగా సంపద. అట్టి సంపాదనకు అవసరమైన పనులను అనగా లౌకిక కర్మలను తప్పక ఆచరింపవలయును అని భావము. స్వాధ్యాయము అనగా తాను చదువుట, ప్రవచనము అనగా శిష్యులకు బోధించుట. ఈ రెండు పనులను నిర్లక్ష్యము చేయకూడదని గురువు ఆదేశించుచున్నాడు. దేవకార్యములు అనగా యజ్ఞయాగాదులను చేయుట పితృకార్యములనగా మరణించిన తరువాత చేయు శ్రాద్ధాది కర్మలు. ఈ రెండింటిని నియమముగా చేయవలయును.

తల్లిని దైవము వలె పూజింపుము. తండ్రిని దైవము వలె పూజింపుము. గురువును దైవము వలె పూజింపుము. అతిథిని దైవము వలె పూజింపుము. తల్లిదండ్రులను, గురువును, అతిథిని దైవము వలె భావించి, పూజింపుము. అనగా వీరు ప్రత్యక్ష దైవములని భావము.

ఏవైతే ఇతరులచే నిందింపబడవో వాటిని మాత్రమే నీవు ఆచరింపవలయును. నింద్యములైన పనులను ఆచరింపరాదు. ఒక వేళ గురువు కాని, పెద్దలు కాని, పొరపాటున నింద్యములైన పనులను ఆచరించినప్పటికీ నీవు మాత్రము ఆచరింపవద్దు. మేము ఆచరించు పనులలో ఏవైతే మంచి పనులో వాటిని మాత్రమే నీవు ఆచరించుము. మిగిలిన పనులను ఆచరించవద్దు. మన కంటే గొప్పవారైన బ్రాహ్మణులు వచ్చినచో వారికి ఆసనమును సమర్పించి గౌరవించవలయును. శ్రద్ధతో దానము చేయవలయును. అశ్రద్ధతో దానము చేయరాదు, తనకున్న సంపదలకనుగుణముగా దానము చేయవలయును, సిగ్గుతో దానము చేయవలయును, వినయముతో దానము చేయవలయును, భయముతో దానము చేయవలెను.

తరువాత నీకు పని యందు కానీ, నడవడిక యందు కానీ సందేహము కలిగినచో ఆ పనులను ఆచరించుచున్న, సూక్ష్మ దృష్టి కలిగిన, క్రూర స్వభావము లేనివారైన బ్రాహ్మణులాచరించుచున్న విధముగానే నీవును ఆచరింపుము. అదే విధముగా నీకు అతిథి సేవ యందు సందేహము కలిగినచో ఆ కర్మలనాచరించుచున్న సూక్ష్మ దృష్టి కలిగిన, క్రూర స్వభావము లేనివారైన బ్రాహ్మణులు ఆచరించు విధముగానే నీవును ఆచరింపుము. ఇది ఆదేశము. ఇది ఉపదేశము. ఇది వేదముల యొక్క రహస్యము. ఇది దైవ వాక్యము. నీవు దీనిని ఉపాసించవలయును. ఇది సేవించుటకు తగినటువంటిది.

## 2.6.8 అనువాదములు:

वेदमनूच्याऽऽचार्योऽन्तेवासिनमनुशास्ति ।

గురువు తన శిష్యునకు వేదమునంతయు సమగ్రముగా బోధించి తరువాత దాని అర్థమును సంగ్రహముగా వివరిస్తున్నాడు. ఇవి పురుషుని మనస్సును సంస్కరించును. ఈ పనులచే సంస్కరింపబడిన హృదయము గలవాడు, ఆత్మ జ్ఞానమును వెంటనే

పొందగలుగును. కావున జ్ఞానమును పొందదలచినవాడు ఈ కర్మలను తప్పక ఆచరింపవలయునని శాసించుచున్నాడు.

(आचार्यः - గురువు, ఉపాధ్యాయుడు, अन्तेवासिन् - శిష్యుడు, अनुशास्ति - శాసించుచున్నాడు, ఉపదేశించుచున్నాడు.)

सत्यं वद । धर्मं चर । स्वाध्यायान्मा प्रमदः ।

సత్యమును పలుకుము, ధర్మమును ఆచరింపుము, వేదాన్ని అభ్యసించడం నుండి ప్రమాదమును పొందకుము. అనగా పఠించిన వేదమును మరచిపోకూడదని భావము.

(स्वाध्यायः - అధ్యయనము, చదువుట. मा प्रमदः - ప్రమాదమును పొందకుము, నిర్లక్ష్యము చేయకుము.)

आचार्याय प्रियं धनमाहृत्य प्रजातन्तुं मा व्यवच्छेत्सीः ।

ఇంతకాలము నీకు విద్యను నేర్పిన గురువు సంతోషమునకై ధనమును సమర్పించి, సంతానమునకు అనగా నీ వంశానికి విచ్ఛిత్తి కలుగకుండా ప్రవర్తింపుము. అనగా గురువునకు ధనమును సమర్పించిన తరువాత అతని ఆనుజ్ఞతో వివాహమును చేసికొని గృహస్థ ధర్మమును పాటింపుము.

(आहृत्य - సమర్పించి, తీసికొనివచ్చి, मा व्यवच्छेत्सीः - విచ్ఛిత్తి కలుగనీయకుము)

सत्यान्न प्रमदितव्यम् । धर्मान्न प्रमदितव्यम्

कुशलान्न प्रमदितव्यम् । भूत्यै न प्रमदितव्यम् ।

सत्यात् + न - सत्यान्न, धर्मात् + न - धर्मान्न कुशलात् + न - कुशलान्न

సత్యమును నిర్లక్ష్యము చేయకుము అనగా పొరపాటుగానైనా అసత్యమును పలుకరాదు. అసత్యమును పలుకువాడు సమూలముగా నాశనమగునని వేదములు చెప్పుచున్నవి. योऽनृतं वदति समूलो वा एष परिशुष्यति । ధర్మమును నిర్లక్ష్యము చేయకుము. అనగా నీకు నిర్దేశింపబడిన పనులను తప్పక ఆచరింపవలయును అని భావము. నీ ఆరోగ్యమును నిర్లక్ష్యము చేయకుము. ఏ ధర్మాన్ని అయినా ఆచరించడానికి శరీరమే మొట్టమొదటి సాధనము, భూతి అనగా సంపద అట్టి సంపాదనకు అవసరమైన పనులను అనగా లౌకికకర్మలను తప్పక ఆచరింపవలయును అని భావము.

स्वाध्यायप्रवचनाभ्यां न प्रमदितव्यम् । देवपितृकार्याभ्यां न प्रमदितव्यम् ।

స్వాధ్యాయము అనగా తాను చదువుట, ప్రవచనము అనగా శిష్యులకు బోధించుట ఈ రెండు పనులను నిర్లక్ష్యము చేయకూడదని గురువు ఆదేశించుచున్నాడు. దేవకార్యములు అనగా యజ్ఞయాగాదులను చేయుట, పితృకార్యములనగా మరణించిన తరువాత చేయు శ్రాద్ధాది కర్మలు. ఈ రెండింటిని నియమముగా చేయవలయును.

मातृदेवो भव । पितृदेवो भव । आचार्यदेवो भव । अतिथि देवो भव ।

తల్లిని దైవము వలె పూజింపుము, తండ్రిని దైవము వలె పూజింపుము, గురువును దైవము వలె పూజింపము, అతిథిని దైవము వలె పూజింపుము. తల్లిదండ్రులను, గురువును, అతిథిని దైవము వలె భావించి, పూజింపుము. అనగా వీరు ప్రత్యక్ష దైవములని భావము.

यान्यनवद्यानि कर्माणि तानि सेवितव्यानि , नो इतराणि ।

ఏవైతే నిందింపబడవో వాటిని మాత్రమే నీవు ఆచరింపవలయును, నింద్యములైన పనులను ఆచరింపరాదు. ఒకవేళ గురువు కాని పెద్దలు కాని పొరపాటున నింద్యములైన పనులను ఆచరించినప్పటికీ నీవు మాత్రము ఆచరింపరాదు.

यान्यस्माकंसुचरितानि तानि त्वयोपास्यानि नो इतराणि ।

మేము ఆచరించు పనులలో ఏవైతే మంచిపనులో, ఏవైతే తెలిసిన పనులో వాటిని మాత్రమే నీవు ఆచరించుము. మిగిలిన పనులను ఆచరించవద్దు.

ये के चास्मच्छ्रेयांसो ब्राह्मणाः । तेषां त्वयासनेन प्रश्वसितवयम् । श्रध्दया देयम् ।

अश्रध्दयाऽदेयम् । श्रिया देयम् । ह्रिया देयम् । भिया देयम् । संविदा देयम् ।

మనకంటే గొప్పవారైన బ్రాహ్మణులు వచ్చినచో వారికి ఆసనమును సమర్పించి గౌరవించవలయును, శ్రద్ధతో దానము చేయవలయును, అశ్రద్ధతో దానము చేయరాదు. తనకున్న సంపదలకనుగుణముగా దానము చేయవలయును. సిగ్గుతో దానము చేయవలయును అనగా ఇంతకు మించి దానము చేయలేకపోవుచున్నానని సిగ్గుపడవలయును. వినయముతో దానము చేయవలయును అనగా దానం చేసేవాడికి గర్వం ఉండరాదు.

अथ यदि ते कर्मविचिकित्सा वा वृत्तविचिकित्सा वा स्यात् ।

ये तत्र ब्राह्मणाः संमर्शिनः । युक्ता आयुक्ताः । अलूक्षा धर्मकामाः स्युः ।

यथा ते तत्र वर्तेरन् । तथा तत्र वर्तेथाः ।

తరువాత నీకు పని యందు కానీ, ప్రవర్తన యందు కానీ సందేహము కలిగినచో ఆ పనులను చేస్తున్న, సూక్ష్మ దృష్టి కలిగిన, క్రూర స్వభావము లేనివారైన బ్రాహ్మణులాచరించుచున్న విధముగానే నీవును ఆచరింపుము.

अथाभ्याख्यातेषु । ये तत्र ब्राह्मणाः संमर्शिनः । युक्ता आयुक्ताः ।

अलूक्षा धर्मकामाः स्युः । यथा ते तेषु वर्तेरन् । तथा तेषु वर्तेथाः ।

అదే విధముగా నీకు అతిథి సేవ యందు సందేహము కలిగినచో, ఆ కర్మలనాచరించుచున్న సూక్ష్మ దృష్టి కలిగిన, క్రూర స్వభావము లేనివారైన బ్రాహ్మణులాచరించుచున్న విధముగానే నీవును ఆచరింపుము.

एष आदेशः । एष उपदेशः । एषा वेदोपनिषत् । एतदनुशासनम् । एवमुपासितव्यम् । एवं चैतदुपास्यम्।

ఇది ఆదేశము, ఇది ఉపదేశము, ఇది వేదముల యొక్క రహస్యము, ఇది దైవ వాక్యము, నీవు దీనిని ఉపాసించవలయును. ఇది సేవించుటకు తగినటువంటిది.

सारांशः - गुरुकुलात् धर्मज्ञानं विना शिष्यः न समावर्तितव्यः । बुद्ध्वा कर्माणि चाऽऽरभेत इति स्मृत्यानुसारं शिष्याय आचार्यः अनुशास्ति । यथा प्रमाणं वक्तव्यम् । विस्मृत्याप्यनृतं न वक्तव्यम् । अनुष्ठातव्यः एव धर्मः । नियमेन कर्तव्यः । मातापिताऽतिथयः देवतादवश्यं संसेव्याः । निषिद्धकर्मविषये रतिं मा कुरु इति।

यत्र कर्मनुष्ठाने संशयः भवति तत्र पण्डितैः सह विचार्य वर्तनीयः भवति । एषः विधिः अयं वेदसारः । सर्वम् उक्तप्रकारेण कर्तव्यम् ।

**సారాంశము:**

ధర్మమును బోధింపకుండా గురువు శిష్యుని గృహమునకు పంపరాదు. తెలుసుకొనియే పనులను ఆచరింపవలయును అను స్మృతివాక్యమును అనుసరించి గురువు శిష్యునికి ఈ ఉపదేశమును చేయుచున్నాడు. ప్రమాణమును అనుసరించి బోధింపవలయును. మరచినప్పుడైనా అసత్యమును పలుకరాదు. ధర్మమును నియమముతో ఆచరింపవలయును. తల్లిదండ్రులను, అతిథిని, దేవతలను తప్పక సేవింపవలయును. నిషేధింపబడిన విషయములయందు కోరికను కలిగియుండకుము. ఏదైనా కర్మాచరణ యందు సందేహము కలిగినచో ఆ కర్మలనాచరించుచున్న పండితులనాశ్రయించి వారు చెప్పిన విధముగా ప్రవర్తింపుము. ఇది ఆదేశము. ఇది ఉపదేశము. ఇది వేదముల యొక్క రహస్యము.

## 2.6.9 వ్యాసరూప ప్రశ్నలు:

**निबन्धप्रश्नाः**

1. **शिक्षाध्याये एकादशानुवाकस्य प्रयोजनं लिखत ।**
2. **गुरुःशिष्याय किमनुशास्ति ।**
3. **प्रस्तुतपाठयांशस्य प्रयोजनं अद्यतनकाले किं विशदयत ।**

**పరిచయము:**

ఈ ప్రస్తుత పాఠ్యభాగమైన శిక్షానుశాసనము తైత్తరీయోపనిషత్తులోని శిక్షావల్లి నుండి గ్రహింపబడినది. ఈ ఉపనిషత్తు కృష్ణయజుర్వేదానికి చెందిన తైత్తరీయారణ్యకమునకు చెందినది. తైత్తరీయోపనిషత్తులోని శిక్షావల్లిలోని 11వ అనువాకము, దీని యందు మానవుడు ఆచరింపవలసిన విధులు వివరింపబడినవి. మనుష్యుని సంస్కరించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. వేదాధ్యయనము తరువాత ఏ ఏ విషయములను ఆచరించవలెనో గురువు శిష్యునకు బోధిస్తున్నాడు.

**గురువు చేసిన ఉపదేశములు:**

గురువు తన శిష్యునకు వేదాన్నంతటినీ సమగ్రముగా బోధించి తరువాత దాని అర్థమును సంగ్రహముగా వివరిస్తున్నాడు. ఇవి పురుషుని మనస్సును సంస్కరిస్తాయి. ఈ పనులచే సంస్కరింపబడిన హృదయము గలవాడు, ఆత్మ జ్ఞానమును వెంటనే పొందగలుగును. కావునజ్ఞానమును పొందదలచినవాడు ఈ కర్మలను తప్పక ఆచరింపవలయునని శాసించుచున్నాడు. సత్యమును పలుకుము, ధర్మమును ఆచరింపుము. सत्यं वद । धर्मं चर । स्वाध्यायान्मा प्रमदः ।

వేదాధ్యయనము నుండి ప్రమాదమును పొందకుము. అనగా పఠించిన వేదమును మరచిపోగూడదని భావము. ఇంతకాలము నీకు విద్యను నేర్పిన గురువు సంతోషమునకై ధనమును సమర్పించి, సంతానమునకు విచ్ఛిత్తి కలుగకుండా

అనగా వంశానికి ప్రమాదము ఏర్పడకుండా ప్రవర్తింపుము. అనగా గురువునకు ధనమును సమర్పించిన తరువాత అతని అనుజ్ఞతో వివాహమును చేసికొని గృహస్థ ధర్మమును పాటింపుము. సత్యమును నిర్లక్ష్యము చేయకుము, అనగా పొరపాటుగానైనా అసత్యమును పలుకరాదు, ధర్మమును నిర్లక్ష్యము చేయకుము. सत्यान्न प्रमदितव्यम् । धर्मान्न प्रमदितव्यम् ।

అనగా నీకు నిర్దేశింపబడిన పనులను తప్పక ఆచరించాలి అని భావము. నీ ఆరోగ్యమును నిర్లక్ష్యము చేయకూడదు. భూతి అనగా సంపద. అట్టి సంపాదనకు అవసరమైన పనులను అనగా లౌకికకర్మలను తప్పక ఆచరింపవలయును అని భావము. స్వాధ్యాయము అనగా తాను చదువుట. ప్రవచనము అనగా శిష్యులకు బోధించుట. ఈ రెండు పనులను నిర్లక్ష్యము చేయకూడదని గురువు ఆదేశించుచున్నాడు. దేవకార్యములు అనగా యజ్ఞయాగాదులను చేయుట. పితృకార్యములనగా మరణించిన తరువాత చేయు శ్రాద్ధాది కర్మలు. ఈ రెండింటిని నియమముగా చేయవలయును.

स्वाध्यायप्रवचनाभ्यां न प्रमदितव्यम् । देवपितृकार्याभ्यां न प्रमदितव्यम् ।

తల్లిని దైవము వలె పూజింపుము, తండ్రిని దైవము వలె పూజింపుము, గురువును దైవము వలె పూజింపుము, అతిథిని దైవము వలె పూజింపుము. తల్లిదండ్రులను, గురువును, అతిథిని దైవము వలె భావించి, పూజింపుము. అనగా వీరు ప్రత్యక్ష దైవములని భావము.

मातृदेवो भव । पितृदेवो भव । आचार्यदेवो भव । अतिथि देवो भव ।

ఏవైతే నిందింపబడవో వాటిని మాత్రమే నీవు ఆచరింపవలయును, నింద్యములైన పనులను ఆచరింపరాదు. ఒకవేళ గురువు కాని పెద్దలు కాని పొరపాటున నింద్యములైన పనులను ఆచరించినప్పటికీ నీవు మాత్రము ఆచరింపరాదు. మేము ఆచరించు పనులలో ఏవైతే మంచిపనులో, ఏవైతే తెలిసిన పనులో వాటిని మాత్రమే నీవు ఆచరించుము. మిగిలిన పనులను ఆచరించవద్దు.

బ్రాహ్మణులు వచ్చినచో వారికి ఆసనమును సమర్పించి గౌరవించవలయును, శ్రద్ధతో దానము చేయవలయును, అశ్రద్ధతో దానము చేయరాదు. తనకున్న సంపదలకనుగుణముగా దానము చేయవలయును. సిగ్గుతో దానము చేయవలయును అనగా ఇంతకు మించి దానము చేయలేకపోవుచున్నానని సిగ్గుపడవలయును. వినయముతో దానము చేయవలయును, భయముతో దానము చేయవలెను. పరలోకమునందు సంభవించు నరకలోకపు శిక్షల గురించి భయపడవలెను.

श्रध्दया देयम् । अश्रध्दयाऽदेयम् । श्रिया देयम् । ह्रिया देयम् । भिया देयम् । संविदा देयम् ।

నీకు పని యందు కానీ, నడవడిక యందు కానీ సందేహము కలిగినచో ఆ పనులను చేస్తున్న, సూక్ష్మ దృష్టి కలిగిన, క్రూర స్వభావము లేనివారైన బ్రాహ్మణులాచరించుచున్న విధముగానే నీవును ఆచరింపుము. అదే విధముగా నీకు అతిథి సేవ యందు సందేహము కలిగినచో, ఆ కర్మలనాచరించుచున్న సూక్ష్మ దృష్టి కలిగిన, క్రూర స్వభావము లేనివారైన బ్రాహ్మణులాచరించుచున్న విధముగానే నీవును ఆచరింపుము. ఇది ఆదేశము, ఇది ఉపదేశము, ఇది వేదముల యొక్క రహస్యము, ఇది దైవ వాక్యము, నీవు దీనిని ఉపాసించవలయును. ఇది సేవించుటకు తగినటువంటిది.

एष आदेशः । एष उपदेशः । एषा वेदोपनिषत् । एतदनुशासनम् । एवमुपासितव्यम् । एवं चैतदुपास्यम् ।

## 2.6.10 सन्दर्भवाक्यानिः

1. सत्यंवद ।

**పరిచయము:**

ఈ వాక్యము కృష్ణయజుర్వేదానికి చెందిన తైత్తరీయోపనిషత్ లోని శిక్షావల్లి నుండి గ్రహింపబడిన శిక్షానుశాసనమ్ అనెడి పాఠ్యభాగంలోనిది.

**సందర్భము:**

వేదాధ్యయనం పూర్తి చేసుకొని బ్రహ్మచర్యాశ్రమం నుండి వెళ్ళిపోతున్న విద్యార్థికి గురువు చేసే ఉపదేశం ఇది.

**భావము:**

సత్యమును పలుకుము.

**వివరణ:**

గురువు తన శిష్యునకు వేదమునంతయు సమగ్రముగా బోధించి తరువాత దాని అర్థమును సంగ్రహముగా వివరిస్తున్నాడు. సత్యమును పలుకుము, ధర్మమును ఆచరింపుము.

2. मातृदेवोभव

**పరిచయము:**

ఈ వాక్యము కృష్ణయజుర్వేదానికి చెందిన తైత్తరీయోపనిషత్ లోని శిక్షావల్లి నుండి గ్రహింపబడిన శిక్షానుశాసనమ్ అనెడి పాఠ్యభాగంలోనిది.

**సందర్భము:**

వేదాధ్యయనం పూర్తి చేసుకొని బ్రహ్మచర్యాశ్రమం నుండి వెళ్ళిపోతున్న విద్యార్థికి గురువు చేసే ఉపదేశం ఇది.

**భావము:**

తల్లిని దైవము వలె పూజింపుము.

**వివరణ:**

తల్లిని దైవము వలె పూజింపుము, తండ్రిని దైవము వలె పూజింపుము, గురువును దైవము వలె పూజింపుము, అతిథిని దైవము వలె పూజింపుము. తల్లిదండ్రులను, గురువును, అతిథిని దైవము వలె భావించి పూజింపుము అనగా వీరు ప్రత్యక్ష దైవములని భావము.

3. भिया देयम्

**పరిచయము:**

ఈ వాక్యము కృష్ణయజుర్వేదానికి చెందిన తైత్తరీయోపనిషత్ లోని శిక్షావల్లి నుండి గ్రహింపబడిన శిక్షానుశాసనమ్ అనెడి పాఠ్యభాగంలోనిది.

**సందర్భము:**

వేదాధ్యయనం పూర్తి చేసుకొని బ్రహ్మచర్యాశ్రమం నుండి వెళ్ళిపోతున్న విద్యార్థికి గురువు చేసే ఉపదేశం ఇది.

**భావము:**

భయముతో దానము చేయవలెను.

**వివరణ:**

శ్రద్ధతో దానము చేయవలయును, అశ్రద్ధతో దానము చేయరాదు. తనకున్న సంపదలకనుగుణముగా దానము చేయవలయును. భయముతో దానము చేయవలెను, పరలోకమునందు సంభవించు నరకలోకపు శిక్షల గురించి భయపడవలెను అని భావము.

4. एतदनुशासनम्

**పరిచయము:**

ఈ వాక్యము కృష్ణయజుర్వేదానికి చెందిన తైత్తరీయోపనిషత్ లోని శిక్షావల్లి నుండి గ్రహింపబడిన శిక్షానుశాసనమ్ అనెడి పాఠ్యభాగంలోనిది.

**సందర్భము:**

వేదాధ్యయనం పూర్తి చేసుకొని బ్రహ్మచర్యాశ్రమం నుండి వెళ్ళిపోతున్న విద్యార్థికి గురువు చేసే ఉపదేశం ఇది.

**భావము:**

అతి శాసనము (ఆచరింపవలసినది)

**వివరణ:**

నీకు అతిథి సేవ యందు సందేహము కలిగినచో, ఆ కర్మలనాచరించుచున్న సూక్ష్మ దృష్టి కలిగిన, క్రూర స్వభావము లేనివారైన బ్రాహ్మణులాచరించుచున్న విధముగానే నీవును ఆచరింపుము. ఇది ఆదేశము, ఇది ఉపదేశము, ఇది వేదముల యొక్క రహస్యము, ఇది దైవ వాక్యము, నీవు దీనిని ఉపాసించవలయును. ఇది సేవించుటకు తగినటువంటిది.

**2.6.11 వ్యాకరణము:**

अधोनिर्दिष्टेषु रेखाङ्कितपदानि प्रत्यभिजानीत ।

1. वेद'मनूच्याऽ'ऽचार्योऽन्तेवासिनमनुशास्ति -

   समा - अनूच्य - अनु + वच् + ल्यप्

2. सत्यान्न 'प्रमदितव्यम्' ।

   समा - प्रमदितव्यम् - प्र + मद् + तव्य

3. तानि 'सेवितव्यानि'

   समा - सेवितव्यानि - सेव + तव्य (नपुसकलिंहग बहुवचने)

4. तानि त्वया 'उपास्यानि'

5. श्रद्धया 'देयम्' ।

ఈ రెండు పాఠ్యప్రణాళికలో లేవు. ఇది విధిలో చెప్పబడే "య" ప్రత్యయము.

పాఠ్యభాగ రచయిత

డా॥ మర్రివాడ శివరామ్

పాఠం - 7

# ఖండం - 3 (గద్య భాగం)

# शुकनासोपदेश:

- बाणभट्ट:

## 3.7.0 లక్ష్యము:

ఈ పాఠ్యభాగము చదువుట వలన విద్యార్థులకు కలుగు ప్రయోజనములు.

1. సంస్కృత గద్య రచన గూర్చి తెలుస్తుంది.
2. బాణభట్టు మహాకవి యొక్క రచనా వైశిష్ట్యం తెలుస్తుంది.
3. కాదంబరీ కావ్యకథ పరిచితమౌతుంది.
4. చంద్రాపీడుని పాత్ర ద్వారా వినయాదిగుణ సంపత్తి యువకులకు ఉండవలసిన గుణాలు అని చాటి చెప్పబడింది.
5. యౌవనంలో కలిగే దోషాలేమిటో వివరించబడినవి.
6. అధికారం, సంపద కలిగిననూ యువకులెట్లుండవలెనో ఈ పాఠ్యభాగం ద్వారా తెలుసుకొనదగును.

## 3.7.1 కవి పరిచయము:

సంస్కృత గద్య కవుల్లో మహాకవి బాణభట్టు సకలకవిమూర్థన్యుడుగా ప్రసిద్ధికెక్కాడు. ఇతడు అనితర సాధారణ ప్రతిభా సంపన్నుడు. మహామేధావి ఇతడు ఉత్తర భారతదేశంలోని గయా తీరంలో శోణా నదీ తీరంలో ప్రీతికూటమనే గ్రామంలో నివసించాడు. ఇతడు ఏడవ శతాబ్దానికి చెందినవాడు. ఇతనిది వత్స గోత్రం. ఇతడు చిత్రభాను - రాజదేవి అనే దంపతులకు జన్మించాడు. ఇతని తల్లి ఇతని బాల్యంలోనే మరణించింది. అందువలన ఇతని తండ్రే తల్లి బాధ్యతను కూడా నెరవేరుస్తూ ఇతణ్ణి పెంచి పెద్ద చేశాడు. సకాలంలో యథావిధిగా తండ్రి విద్యాభ్యాస సంస్కారాన్ని కలిగించాడు. కుశాగ్రబుద్ధి అయిన ఈ బాణభట్టు వ్యాకరణాది శాస్త్రాన్ని అభ్యసిస్తూ పెరిగి పెద్దవాడయ్యాడు. ఇతని పదునాలుగేళ్ళ వయసులో దైవయోగం వలన ఇతని తండ్రి కూడా మరణించాడు. తండ్రి మరణించాక దేశసంచారం చేస్తూ ఇతడు విశేషానుభవాన్ని పొందాడు.

క్రీ॥శ॥ 606-648 ప్రాంతంలో స్థాణేశ్వర నగరాన్ని రాజధానిగా చేసుకుని పరిపాలన సాగించిన హర్షవర్ధనుని ఆస్థానాన్ని ఇతడు అలంకరించాడు. ఇతడు హర్షవర్ధనుని జీవితచరిత్రను హర్షచరితమ్ అనే కావ్యంగా రచించాడు. ఇతడు "కాదంబరి" అనే గద్య కావ్యాన్ని చండీ శతకమనే భక్తి ప్రతిపాదక గ్రంథాన్ని రచించి జగత్ప్రసిద్ధుడయ్యాడు.

## 3.7.2 కాదంబరీ నామౌచిత్యం:

కాదంబరిని ఆధారంగా చేసుకుని వ్రాయబడిన కథ కాదంబరి అని వ్యుత్పత్తి. కాదంబరి అనే పదానికి మద్యం, కలహంస వాహిని అయిన సరస్వతీ దేవి అని కూడా అర్థం. ఈ కావ్యంలోని ఒక నాయిక పేరు కాదంబరి మద్య పానాసక్తులైన వారికి ఆహారమెలా రుచించదో అలా కాందబరీ కథను ఆస్వాదించే వారికి ఆహారం రుచించదు.

"కాదంబరీ రస జ్ఞానాం ఆహారోఽపి నరోచతే" అనే ఆభాణకం కూడా లోకంలో ప్రసిద్ధిని పొందింది.

### 3.7.3 కాదంబరీ కథా వస్తువు:

కాదంబరి కథ సాహసాద్భుతాలతో కూడిన ప్రేమకథ. ఇందులో కాదంబరి - చంద్రాపీడుల, మహాశ్వేత-పుండరీకుల ప్రణయ వ్యవహారం వర్ణించబడింది. ఇందులో నాయకుల మూడు జన్మల వృత్తాంతం వివరించబడింది. చంద్రాపీడుడు పూర్వజన్మలో చంద్రుడు తరువాతి జన్మలో శూద్రకుడనే రాజు. ఇందులోని నాయికలు గంధర్వ కన్యలు. ఆశ్చర్యమేమిటంటే నాయికల ఒక జన్మకాలంలోనే నాయకులు మూడు జన్మలెత్తుతారు.

కాదంబరి-చంద్రాపీడులు, మహాశ్వేత-పుండరీకులు పరస్పరం ప్రేమించుకుంటారు. మహాశ్వేత పై గాఢమైన అనురాగాన్ని పొందిన పుండరీకుడు విరహతాపం భరించలేక మరణిస్తాడు. అతని మరణాన్ని చూసి తట్టుకోలేని మహా శ్వేత కూడా మరణించటానికి సిద్ధపడుతుంది. అప్పుడు ఆకాశవాణి "త్వరలోనే నీకు పుండరీకునితో సమాగమం అవుతుందని ఊరడిస్తుంది. ఆ నమ్మకంతో ఆమె ఆ ప్రయతాన్ని విరమిస్తుంది. ఆ తరువాత మహాశ్వేత సన్యాసినియై లౌకిక విషయాలపై ఆసక్తిని చూపకుండా పుండరీకుని రాకకై ఎదురుచూస్తూ ఆశ్రమం నిర్మించుకుని నివసిస్తూ ఉంటుంది.

ఒకనాడు వైశంపాయనుడు తన మిత్రుడైన చంద్రాపీడుణ్ణి వెతుకుతూ మహాశ్వేత ఆశ్రమానికి వస్తాడు. ఆమెను చూపి ప్రేమగా సంభాషిస్తాడు. అతడే పుండరీకుడని తెలుసుకోలేని మహాశ్వేత అతడ్ని "నువు చిలుకలాపలుకుతునావ్వవు కాబట్టి చిలుకవు కావలసినది" అని శపిస్తుంది. వైశంపాయనుడు చిలుక రూపంతో అక్కడి నుండి వెళ్ళిపోతాడు. ఆ తరువాత అక్కడికి వచ్చిన చంద్రాపీడుడు మహాశ్వేత శాపంతో తన మిత్రునకు కలిగిన దుఃస్థితిని తెలుసుకొని ఖిన్నుడై మరణిస్తాడు. అతడే మరుజన్మలో శూద్రకుడనే రాజుగా జన్మిస్తాడు. చిలుకగా మారిన వైశంపాయనుణ్ణి లక్ష్మీదేవి శూద్రక మహారాజు వద్దకు చేరుస్తుంది. అంతకుముందే జాబాలి అనే మహర్షి వలన తన పూర్వజన్మ వృత్తాంతం తెలుసుకున్న వైశంపాయనుడు చిలుకరూపంలో శూద్రకునికి తన వృత్తాంతాన్ని వివరిస్తాడు. అది విన్న శూద్రకుడు ప్రాణాలు విడిచి కాదంబరి రక్షిస్తున్న చంద్రాపీడుని శరీరంలోకి ప్రవేశిస్తాడు. చిలుక పుండరీకునిగా మారుతుంది.

ఈ విధంగా చంద్రాపీడుడు, పుండరీకులు అనే నాయకులిద్దరు, కాదంబరీ-మహాశ్వేతలనే నాయికలను కలుసుకొని వివాహం చేసుకుని సుఖంగా జీవిస్తారు.

### 3.7.4 ప్రస్తుత పాఠ్య పరిచయము:

ప్రస్తుత పాఠ్యాంశం శుకనాసోపదేశం ఆర్.వి. కృష్ణమార్యులచే సంగ్రహించబడిన కాదంబరీ సంగ్రహం అనే గ్రంథం నుండి స్వీకరించబడినది.

యౌవ రాజ్యాభిషేకానికి సన్నద్ధుడైన చంద్రాపీడుణ్ణి ఉద్దేశించి మంత్రి శుకనాసుడు చేసిన ఉపదేశమిది. ఇందులో ధనయౌవనాధికారాల ప్రభావం, లక్ష్మీ చంచల స్వభావం దాని వలన కలిగే అనర్థాలు చక్కగా వర్ణించబడ్డాయి.

### 3.7.5 భావములు:

एवं समतिक्रामत्सु , केषुचिद् दिवसेषु राजा चन्द्रापीडस्य यौवराज्याभिषेकं चिकीर्षुः प्रतीहारा नुपकरणसंभारसंग्रहार्थमादिदेश ।

ఈ విధంగా కొద్ది రోజులు గడిచిన తరువాత రాజు తారాపీడుడు చంద్రాపీడునికి యౌవ రాజ్య పట్టాభిషేకం చెయ్యాలనుకున్నాడు. వెంటనే ప్రతీహారులను తగినటు వంటి సంభారాలను సిద్ధం చేయండి అని ఆజ్ఞాపించాడు.

समुपस्थितयौवराज्याभिषेकं च तं कदाचित् दर्शनार्थमागतं आरुढविनयमपि विनीततरमिच्छन् शुकनासः सविस्तरमुवाच । ''तात! तन्द्रापीड । विदितवेदि तव्यस्य अधीतसर्वशास्त्रस्य ते नाल्पमप्युपदेष्टुमस्ति । केवलं च निसर्गत एवाभानुभेद्यम् अप्रदीपप्रभापनेयम् अतिगहनं तमो यौवनप्रभवम् ।

త్వరలో యౌవరాజ్య పట్టాభిషేకం చేసుకోబోయే చంద్రాపీడుడు శుకనాసుడ్ని దర్శిద్దామని వెళ్ళాడు. సహజంగా వినయ స్వభావుడైన చంద్రాపీడుణ్ణి మరింత వినయవంతునిగా చెయ్యాలనుకున్న శుకనాసుడు చంద్రాపీడునకు ఇలా ఉపదేశం చేశాడు. నాయనా! చంద్రాపీడ! తెలుసుకున్న నీకు నేను ఉపదేశించవలసినదేమీ లేదు. యవ్వనమనేది సహజంగానే చిమ్మచీకటి వంటిది. తెలుసుకోవలసినవన్నీ సూర్యకిరణాలుగాని, దీపకాంతులుగాని దాన్ని దూరం చేయలేవు.

अपरिणामोपशमो । दारुणो लक्ष्मीमदः । कष्टमनञ्जन वर्ति साध्यम् अपरमैश्वर्यति मिरान्धत्वं इत्यतो विस्तरेणाभिधीयते । गर्भेश्वरत्वं अभिनव यौवनत्वं अप्रतिमरूपत्वं अमानुषशक्तित्वं चेति महतीयं खल्वनर्थपरम्परा । सर्वाविनयानां एकैकमह्येषामायतनम् । किमुतसमवायः ।

ధన మదం ముసలితనంలో కూడా శాంతించదు. వేరొక విధముగా వచ్చే గ్రుడ్డితనాన్ని, ఔషదాలతో పోగొట్టవచ్చు. కాని సంపదల వలన కలిగే గ్రుడ్డితనానికి ఔషధం లేదు. కాబట్టే నీకు దానిని గూర్చి సవివరంగా చెబుతాను. పుట్టుకతో రాచరికం, క్రొత్తగా యవ్వనంలో అడుగుపెట్టటం, అసమానమైన రూపసౌందర్యం, అసాధారణశక్తి యుక్తుల్ని కలిగి ఉండటం ఇది ఒక అనర్థపరంపర. ఇందులో ఒక్కొక్కటి అనర్థాలకు మూలమే. ఇక అన్నీ కలిస్తే చెప్పాల్సినదేముంది?

यौवनारम्भेच प्रायः शास्त्रजलप्रक्षालन निर्मलापि कालुष्यमुपयाति बुध्दिः । अपहरति च वात्येव शुष्कपत्रं समुद्भूत रजोभ्रान्तिः अतिदूरात्मेच्छया । यौवनसमये पुरुषं प्रकृतिः नाशयति च दिङ्मोह इवोन्मार्ग प्रवर्तकः पुरुषमत्यासङ्गो । विषयेषु भवादृशा एव भवन्ति भाजनान्युपदेशानाम् ।

యవ్వనం అంకురించినప్పుడు శాస్త్రజలంతో కడుగబడిన బుద్ధి కాలుష్యాన్ని పొందుతుంది. పెనుగాలి ఎండుటాకును చాలా దూరం తీసుకుపోయినట్లు వయస్సులో ఉన్నప్పుడు స్వభావం పురుషుణ్ణి పడవేస్తుంది దారి తప్పిన బాటసారి మార్గం తెలియక నశించినట్లు ఇంద్రియ లోలుడైన పురుషుడు అధిక విషయాసక్తుడై నశిస్తాడు. నీలాంటివారే ఉపదేశం పొందటానికి అర్హులు.

अपगतमले हि मनसि स्फटिकमणाविव रजनि करगभस्तयो विशन्ति सुखमुपदेशगुणाः । गुरुव चनं अमलमपि सलिलमिव महदुपजनयति शूवणस्थितं श्रलमभव्यस्य । इतरस्यतु करिण इव शङ्खाभरणं आननशोभामुदयमधिकतरमुपजन यति । हरति च सकलं अतिमलिनमपि अन्धकारमिव दोषजातं प्रदोषसमय निशाकर इव गुरुपदेशः । अयमेव च अनास्वादित विषय रसस्यते काल उपदेशस्य ।

నిర్మలమైన స్ఫటిక మణిలోకి చంద్రకిరణాలు తేలికగా ప్రవేశిస్తాయి. గురూపదేశం ఎంత గొప్పదైనా అనర్హుడి చెవిలోపడితే అది చెవిపోటునే కలిగిస్తుంది. ఏనుగు చెవికి అలంకరించిన శంఖంలాగా అర్హుడి చెవిలోపడిన గురూపదేశం శోభను పెంచుతుంది. సాయం సమయంలో ఉదయించిన చంద్రుడు చీకటిని తొలగించినట్లు దుర్జన స్నేహం వలన కలిగిన దోషాన్ని గురూపదేశం హరిస్తుంది. నీవు ఇంతవరకు ఏ విషయ సుఖాన్ని ఆస్వాదించలేదు. కాబట్టే ఇదే నీకు ఉపదేశించదగిన సమయం.

कसुमशरप्रहारजर्जरिते हि हृदये जलमिव गलति उपदिष्टम् । अकारणं च भवति दुष्प्रकृतेरन्वयः श्रुतं वा विनयस्य । चन्दनप्रभवो न दहति किमनलः ? किं वा प्रशमहेतुनापि न प्रचण्डतरीभवति बडबानलो वारिणा? गुरुप देशश्च नाम पुरुषाणां अखिलमलप्रक्षालन क्षमं अजलं स्नानम् । अनुपजातपलितादि वैरूप्यमजरं वृद्धत्वम् असुवर्णविरचनमग्राम्यं कर्णाभरणम् । विशेषेणतु राज्ञाम् ।

మన్మథుని బాణాలతో చిల్లులుపడిన హృదయం నుండి ఉపదేశించినదంతా నీరులా కారిపోతుంది. దుర్జనుడికి వంశంగాని, జ్ఞానంగాని వినయాన్ని కలిగించలేవు. చల్లదనాన్ని ఇచ్చేదైనా చందన వృక్షాల నుండి పుట్టిన అగ్ని కాల్చదా! చల్లని నీళ్ళయినా బడబానలం మరింతగా మండటం లేదా! గురువుగారి ఉపదేశం అంటే అన్ని మాలిన్యాలను కడిగేసే స్నానం, వెంట్రుకలు తెల్లబడని ముసలితనపు లక్షణాలు ఏవీలేని వార్ధక్యం బంగారంతో చేయబడని అమూల్యమైన కర్ణాభరణం రాజులకిది విశేషంగా చెప్పబడింది.

विरला हि तेषामुपदेष्टारः प्रतिशब्दक इव राजवचनमनुगच्छन्ति जनो भयात् । उद्दाम दर्पश्वयथुस्थगित श्रवणविवराश्चोपदिश्यमानमपि ते न श्रुण्वन्ति । श्रुण्वन्तोऽपि च गजनिमीलि तेनावधीरयन्तः खेदयन्ति हितोपदेशदायिनो गुरुन् अहङ्कारदाहज्वरमूर्च्छान्धकारिता विह्वला हि राजप्रकृतिः ।

రాజులకు ఉపదేశించేవారు తక్కువ. రాజు పలికినదే సరైనదంటూ జనులు భయంతో సమర్థిస్తారు. వల్లమాలిన దర్పంతో దిబ్బిళ్ళుపడిన వారి చెవులలో ఏ విధమైన ఉపదేశాలు ప్రవేశించవు. ఒకవేళ ఉపదేశం వినిపించినా ఏనుగులు వలే కళ్ళు మూసుకుని చెప్పిన వారిని ధిక్కరిస్తూ బాధ పెడతారు. అహంకార తాపజ్వరంతో మూర్ఛపోయి కళ్ళు గానక మతి తప్పి ప్రవర్తించటం రాజుల స్వభావం కదా!

आलोकयतु तावत् कल्याणाभिनिवेशी लक्ष्मीवेव प्रथमम् इयं हि लक्ष्मीः क्षीरसागरात् सकान्त वक्रताम् , उच्चौश्रवसः चञ्चलतां, कालकूटानमोहन शक्तिं मदरिाया मदम् कौस्तुभमणेरति नैष्ठुर्यम् इत्येतानि सहवान्परिचयवशात् विरहविनोद चिह्नानि गृहीत्वैवोद्गता । हयेवं विधं अपरं अपरिचितमिह जगति किञ्चिदस्ति, यथेय मनार्या । लब्धापि खलु दुःखेन परिपाल्यते ।

శుభాలు కోరుకొనేవాడు ఎప్పుడూ ముందుగా లక్ష్మి సంగతి చూసుకోవాలి. పాలసముద్రం నుండి పుట్టినప్పుడే ఈ లక్ష్మి నెలవంక నుండి వంకరతనాన్ని ఉచ్చైశ్రవం నుండి చంచలత్వాన్ని, కాలకూటం నుండి తెలివిని పోగొట్టే శక్తిని, మదిర నుండి మదాన్ని, కౌస్తుభమణి నుండి కాఠిన్యాన్ని సహవాస వశంతో గుర్తుగా వీటిని అన్నింటిని తీసుకుని వెలుపలికి వచ్చింది. దీనంత చెడ్డది వేరొకటి లేదన్నది లోక విదితమే. దొరికినా దీన్ని రక్షించుకోవటం మిక్కిలి కష్టం.

दृढगुणपाशसंदाननिस्पन्दीकृतापि नश्यति । न परिचयं रक्षति, ना भिजनमीक्षते । न कुलक्रमनुवर्तते । न शीलं पश्यति, न श्रुतमाकर्णयति । न धर्म मनुरुध्यते । न त्यागमाद्रियते । न विशेषज्ञतां विचारयति ।

బలమైన తాళ్ళతో కట్టినా పోతుంది, పరిచయాన్ని లెక్కించదు. కులాన్ని చూడదు, వంశక్రమాన్ని పాటించదు, శీలాన్ని చూడదు, పాండిత్యాన్ని పరిగణించదు, ధర్మాన్ని అనుసరించదు, త్యాగాన్ని సమాదరింపదు, గొప్పదనాన్ని విచారించదు.

प्रावृडिवाचिरद्युति कारिणी । स्वल्पसत्वं उन्मन्ती करोति । सरस्वतीपरिगृहीतं ईर्ष्ययेव नालिङ्गति जनम्। गुणवन्तमपवित्रमिव न बहुमन्यते । सुजनं अनिमित्तमिव न पश्यति । अभिजातं अहिमिव लङ्घयति ।

शूरं कण्टकमिव परिहरति, दातारं दुःस्वप्नमिव न स्मरति विनीतं पातकिनमिव नोपसर्पति । मनस्विनं उन्मन्तमिवोपहसति ।

వర్షాకాలం మెఱుపులా లక్ష్మి తాను వరించిన వాడికి సంపదల వెలుగునిస్తుంది. అల్పుణ్ణి ఉన్మత్తుణ్ణి చేస్తుంది. విద్య గల వాణ్ణి అసూయతో దరిచేరనివ్వదు, గుణవంతుణ్ణి అ పవిత్రమైన వాడిలా గౌరవించదు. సజ్జనుణ్ణి దుశ్శకునమన్నట్లు చూడదు. మంచి వంశంలో పుట్టినవాణ్ణి పాముని చూసి దూకి పారిపోయినట్లు పారిపోతుంది. పరాక్రమవంతుణ్ణి ముల్లులా తీసివేస్తుంది. దాతను చెడ్డకలలా భావిస్తుంది. వినయవంతుణ్ణి పాతకుడిగా భావించి దరిచేరదు, మనసు గల వాణ్ణి పిచ్చివాడని పరిహసిస్తుంది.

एवं विधयापि चानया दुराचारया कथमपि दैववशेत परिगृहीता विक्लबा भवन्ति राजानः । सर्वाविनयाधिष्ठानतां च गच्छन्ति । तथाहि अभिषेक समय एवैषां मङ्गलकलशजलैरिव प्रक्षाल्यते दाक्षिण्यम् । अग्निकार्यधूमेनेव मलिनी भवति हृदयम् । उष्णीषपट्टबन्धे नेवाच्छाद्यते परागमनस्मरणम् । आतपत्र मण्डलेनेवापवार्यते परलोकदर्शनम् । चामर पवनैरिवपह्रियते सत्यवादिता । वेत्रदण्डैरिवोत्सार्यन्ते गुणाः ।

ఇటువంటి దురాచారురాలైన లక్ష్మి దైవవశాత్తు రాజులను చేత చిక్కించుకుని మూఢుల్ని చేసి అన్ని రకాల దురవస్థల్ని కలిగిస్తుంది. అభిషేకం చేసేటప్పుడే మంగళ కలశ జలాలతో రాజులలో దాక్షిణ్యం కొట్టుకొనిపోతుంది. అగ్ని కార్యం ద్వారా వచ్చే పొగతో హృదయం మలినమౌతుంది. తలపాగా చుట్టటంతోనే ముసలితనం వస్తుందనే జ్ఞాపకం నశిస్తుంది. రాజ లాంఛనంగా గొడుగు పట్టగానే పరలోకం కనిపించదు. వింజామరల విసురులతో సత్యవాక్కు వెళ్ళిపోతుంది. బెత్తాలు ధరించి రాజభటులు చేసే హడావుడితో గుణాలన్నీ ప్రక్కకు నెట్టివేయబడతాయి.

तथाहि । केचित् धनलवलाभावलेपविस्मृत जन्मानः विविध विषय ग्रासलालसैः पञ्चभिरप्यनेक सहस्रसंख्यैरिवेन्द्रियैरायास्यमानाः प्रकृतिचञ्चल तया लब्धप्रसरेणैकेनापि शतसहस्रतामिवोपगतेन मनसाकुलीक्रियमाणा विह्वलतामुपयान्ति ।

ఎందువల్లనంటే - కొద్ది సంపదల్ని పొందినప్పటికీ గర్వంతో తమ పుట్టుకల్ని మరచి ప్రవర్తిస్తారు. విషయలాలసులై ఇంద్రియాలు అయిదే అయినా వేలకొలది లాగుతున్నట్లుగా అటు ఇటు ఊగుతూ సమ్మోహితులై ప్రవర్తిస్తారు. స్వభావ చాపల్యంతో అవసరమైనప్పుడు మనస్సు ఒక్కటే అయినా వేలకొద్దీ మనస్సులు గల వారి లాగా అనేక విధములైన ఆలోచనలతో ఎన్నో ఆలోచనలతో సతమతమవుతూ సరైన నిర్ణయాన్ని తీసుకోలేక వ్యాకులపడుతూ ఉంటారు.

अपरे तु स्वार्थ निष्पादनपरैः धनपिशितग्रास गृध्रैः आस्थाननलिनी धूर्तबकैः द्यूतं विनोद इति मृगया श्रम इति पानं विलास इति गुरुवचनावधीरणम् अपरप्रणेयत्वमिति परिभवसहत्वं क्षमेति स्वच्छन्दता प्रभुत्वमिति देवावमानं महासत्वतेति तरलता उत्साह इति दोषानपि गुणपक्षमध्यारोपयद्भिः अन्तः स्वयमपि विहसद्भिः प्रतारणकुशलैः धूर्तैरमानुषोचिताभिः स्तुतिभिः प्रतार्यमाणाः वित्तमद मत्तचित्ताः सर्वजनस्योपहास्यतां उपयान्ति।

మరికొందరు రాజులైతే స్వార్థపరులై ధనమనే మాంసాన్ని ఆశించి అవకాశం కోసం ఎదురుచూసే గ్రద్దలవంటి వారు. పద్మాలతో నిండిన రాజ గృహమనే సరస్సులో చేరిన మోసకారి కొంగల వంటివారు. దుర్మార్గులు చెప్పే అసత్యాలను నిజాలని నమ్ముతారు. జూదం వినోదమని, వేట వ్యాయామం అని, మద్యపానం విలాసమని, పెద్దల మాటలు వినకపోవటం, పరవంచనకు లోనుకాకపోవడమని, అవమానాన్ని సహించటం ఓర్పు అని, స్వేచ్ఛగా ప్రవర్తించటం ప్రభులక్షణమని దేవతలను, అవమానించటం మహాసత్వమని, చంచలత్వం ఉత్సాహమని, అవకాశవాదులు దోషాలను గుణాలుగా చెపుతూ తమలో తాము నవ్వుకుంటూ

ఉంటారు. వంచించటంలో నిపుణులైన దుష్టులు చేసే మానవాతీత స్తుతుల వలన, ధన గర్వం వలన, తెలివి తక్కువతనం వలన, ఇదంతా నిజమని లేనిపోని దురభిమానం తెచ్చిపెట్టుకుని తాము దైవాంశ సంభూతులమని అనుకొన్న రాజులు లోకంలో నవ్వులపాలు అవుతారు.

आत्मविडम्बिनां चानुजीविना जनेन क्रियमाणां अभिनन्दन्ति, मानसा देवता ध्यारोपप्रतारणादन्तः प्रविष्टापरभ्रष्टद्वयमिवात्मबाहुयुगलं संभावयन्ति । त्वगन्तरिततृतीयलोचनं स्वललाटमाशङ्कन्ते । दर्शन प्रदानमप्यनुग्रहं गणयन्ति । दृष्टिपातमप्युपकारपक्षे स्थापयन्ति । संभाषणमपि संविभागमध्ये कुर्वन्ति । आज्ञामपि वरप्रदानं मन्यन्ते । स्पर्शमपि पावन माकलयन्ति । मिध्यामाहात्म्यगर्वनिर्भराश्च न प्रणमन्ति देवताभ्यः ।

అనుచరులు తమను ప్రశంసిస్తుంటే వారిని అభినందిస్తారు. తాము దేవతలమని అనుకోవడం వలన తమకు నాలుగు చేతులున్నట్లు భావిస్తారు. తమ నుదుట మూడవ కన్ను చర్మం చాటున దాగి ఉన్నదని అనుకుంటారు. వీరు వచ్చిన వారికి తాము దర్శనమివ్వడమే గొప్ప అనుగ్రహమనుకుంటారు. చూడటమే ఉపకారం చేయడమనుకుంటారు. మాట్లాడటమే గొప్ప బహుమానంగా భావిస్తారు. తాము ఆజ్ఞాపించడమే వరాలనివ్వడమని అనుకుంటారు. తమ స్పర్శతో ఇతరులను పావనం చేస్తున్నట్లు భావిస్తారు. వీరు దేవతలకు నమస్కరించరు.

न पूजयन्ति द्विजातीन् । न मानयन्ति मान्यान् । नाभ्युतिष्ठन्ति गुरुन् । अनर्थकायासान्तरितविषयोप भोग इत्युपहसन्ति विद्वज्ञनम् , जरावैक्लब्य प्रलपितमिति पश्यन्ति वृद्धजनोपदेशम् । आत्मप्रज्ञा परिभव इत्यसूयन्ति सचिवोपदेशाय । कुप्यन्ति हितवादिनोसर्वथा तमभिनन्दन्ति । तमालपन्ति । तं पार्श्वे कुर्वन्ति । तेन सह सुखमवतिष्ठन्ते । तस्य वचनं श्रुण्वन्ति । तत्र वर्षन्ति, योऽहर्निशमन वरतमुपरिचिताञ्जलिराधिदैवतमिव विगतान्यकर्तव्यः स्तौति । यो वा माहात्म्य मुद्भावयति ।

బ్రాహ్మణులను పూజించరు, పెద్దలను గౌరవించరు, గురువులకు లేచి ఎదురురారు, ఇంద్రియ సౌఖ్యాలనే నిజమైన సుఖాలుగా భావిస్తారు, పండితుల్ని చూసి ఎగతాళి చేస్తారు, పెద్దల ఉపదేశాన్ని ముసలితనం వలన మతిచెడిన మాటలుగా చూస్తారు. తమ తెలివితేటలను అవమానించినట్లుగా మంత్రుల మాటలను లక్ష్యపెట్టరు. హితం చెప్పేవారిని కోపగించుకుంటారు. ఎవడైతే రాత్రింబవళ్ళు నిమిషం కూడా వదలక పనులన్నీ వదిలిపెట్టి చేతులు కట్టుకుని తానే దైవమన్నట్లుగా పొగుడుతూ, తన మహిమను కీర్తిస్తూ తనముందుపడి ఉంటాడో వాణ్ణే ఎప్పుడూ అభినందిస్తారు. వారితోనే మాట్లాడతారు. వాడినే ప్రక్కన కూర్చోపెట్టుకుంటారు. వానితో గడపటమే సౌఖ్యంగా భావిస్తారు. వానిమాటే వింటారు. వానిపైనే అనుగ్రహం కురిపిస్తారు.

किं वा तेषां साम्प्रतम् येषां अतिनृशंसप्रायोपदेश निर्घृणं कौटिल्यशास्त्र प्रमाणम् । अभिचारक्रिया कूरैकप्रकृतयः पुरोधसो गुरवः परातिसंधानपरा मन्त्रिण उपदेष्टारः । सहजप्रेमार्द्र हृदयानुरक्ता भ्रातर उच्छद्याः।

వారికి పాపిష్టి దయారహితమైన ఉపాయాలను చెప్పే కౌటిల్య శాస్త్రం ప్రమాణం. చేతబడులు చేసే మంత్రగాళ్ళే వారికి పరమ గురువులు. ఇతరులను మోసగించే స్వభావం గల మంత్రులే వారికి ఉపదేశకులు. సహజంగా సోదర ప్రేమగల అన్నదమ్ములే వారికి నాశనం చేయదగినవారు.

तदेव प्रायेऽतिकुटिल कष्टचेष्टा सहस्रदारुणे राज्यतन्त्रेऽस्मिन् महामोहकारिणि च यौवने कुमार! तथा प्रयतेथाः यथा नोपहस्यसे जनैः न निन्द्यसे साधुभिः न धिक् क्रियसे गुरुभिः नोपालभ्यसे सुहृद्भिः, न शोच्यसे विद्वद्भिः यथा च न प्रहस्यस विटैः, न प्रतार्यसे कुशलैः, नावलुप्यसे सेवकवृकैः न प्रलोभ्यसे वनिताभिः,

नापह्रियते सुखेन, कामं भवान् प्रकृत्यैव धीरः । पित्रा च महता प्रयत्नेन समारोपित संस्कारः । तरलहृदयं अप्रतिबुद्धं च मदयन्ति धनानि तथापि भवद्गुणसन्तोषो मामेव मुखरीकृतवान् ।

ఇంతటి కౌటిల్యాలకు, క్రూరాలకు, అనేక కష్టాలకు, దారుణాలకు మూలభూతం రాజ్యతంత్రం. యవ్వనం ఎన్నో మోహాలకు ప్రధానకేంద్రం. నాయనా! చంద్రాపీడా! ఇతరులు నిన్ను చూచి నవ్వకుండా, సజ్జనులు సాధించకుండా, గురువులు ఛీ అని అసహ్యించుకోకుండా, మిత్రులు దెప్పిపొడవకుండా, విద్వాంసులు అయ్యో పాపం అని బాధపడకుండా, విటులు వేలెత్తి చూపకుండా, మోసగాళ్ళు మోసగించటానికి వీలుకాకుండా, తోడేళ్ళ వంటి సేవకులకు ఆహారం కాకుండా, స్త్రీ ప్రలోభానికి లొంగకుండా, సుఖాలకు మైమరచిపోకుండా నీవు ప్రవర్తించాలి. సహజంగానే నీవు ధీరుడవు. నీతండ్రి కావలసిన సంస్కారాలను నీకు కలిగించాడు. చంచల మనస్కులకి, అజ్ఞానులకి ధనం మదాన్ని కలిగిస్తుంది. నీ గుణాలను చూసి కలిగిన సంతోషమే నీకు ఈ మాటలను చెప్పిస్తోంది.

इदमेव च पुनः पुनरभिधीयसे विद्वांसमपि सचेतनमपि महासत्वमपि अभिजातमपि धीरमपि प्रयत्नवन्तमपि पुरुषं इयं दुर्विनीता खलीकरोति लक्ष्मीः इति, सर्वथा कल्याणैः, पित्रा क्रियमाण मनुभवतु भवान् यौवराज्याभिषेकमङ्गलम् । कुलक्रमागतां उद्वहपूर्वपुरुषैरूढां धुरम् । अवनमय द्विषतां शिरांसि । उन्नमय बन्धुवर्गम् । अभिषेकानन्तरं च प्रारब्ध दिग्विजयः परिभ्रमन् विजितामपि तव पित्रा सप्तद्वीपभूषणां पुनर्विजयस्व वसुन्धराम् । अयं च ते कालः प्रतापमारोपयितुम् । आरूढप्रतापो हि राजा त्रलोक्यदर्शीव सिद्धादेशो भवति इत्येतावभिधायोपशशाम ।

ఈ విషయాన్నే నీకు పదేపదే చెబుతున్నాను. ఎంత పండితుడైనా తెలివిగలవాడైనా, బలవంతుడైనా మంచి వంశంలో పుట్టిన వాడైనా, ధీరుడైనా, క్రియాశీలుడైనా సరే దుష్ట సంపదలు అతణ్ణి మూర్ఖుణ్ణి చేస్తాయి. నీవు ఇకపై నీ తండ్రి తరపున యౌవరాజ్యపట్టాభిషేకం జరిపించుకో. నీకు శుభమగుగాక వంశపారంపర్యంగా వచ్చిన రాజ్యాన్ని పాలించు శత్రువులు తలలు దించుకునేలా బంధువులు తలలు ఎత్తుకునేలా ప్రవర్తించు. అభిషేకం అయిన తరువాత నీ తండ్రి జయించినదైనా సప్తద్వీపాలతో ఉన్న ఈ భూమిని దిగ్విజయయాత్రతో తిరిగి జయించు. నీ ప్రతాపాన్ని ప్రదర్శించడానికి ఇదే తగిన సమయం. ప్రతాపాన్ని చూపే రాజుమాటే సిద్ధాదేశంలో చెలామణి అవుతుంది.

ఈ విధంగా ఉపదేశించి శుకనాసుడు విరమించాడు.

## 3.7.6 ప్రశ్నలు - సమాధానములు:

1. बाणभट्ट परिचयात्मकं निबन्धं लिखत ।

**బాణభట్ట పరిచయం:**

సంస్కృత సాహిత్య రంగంలో ప్రఖ్యాతి చెందిన గద్య కవుల్లో కవి మూర్ధన్యుడు మహాకవి బాణభట్టు. ఇతడు అసాధారణప్రతిభాసంపన్నుడు, మహామేధావి. ఇతడు ఉత్తర భారతదేశంలోని గయా ప్రాంతంలో గల శోణానదీ తీరంలో ఉన్న ప్రీతికూటమనే గ్రామంలో జన్మించాడు. 7వ శతాబ్దంలో చిత్రభాను, రాజదేవి దంపతులకు జన్మించిన ఈ బాణభట్టు శ్రీవత్స గోత్రీకుడు. దురదృష్టవశాత్తు ఇతనికి బాల్యంలోనే మాతృ వియోగం సంభవించింది. అందువల్ల తండ్రే తల్లి తండ్రీ తానై బాణుణ్ణి పెంచి పెద్దచేశాడు. సకాలంలో ఇతనికి శాస్త్రోక్త ప్రకారంగా విద్యారంభ సంస్కారాన్ని తండ్రే నిర్వహించాడు. కుశాగ్రబుద్ధి అయిన బాణభట్టు 14 సంవత్సరాల వయస్సులోనే వ్యాకరణాది శాస్త్రాల్లో మంచి

ప్రావీణ్యం సంపాదించాడు. కాని దురదృష్టం కొద్దీ అదే సమయంలో అతని తండ్రి కూడా మరణించాడు. ఆ తరువాత బాణభట్టు దేశ సంచారం చేసి విశేషానుభవాన్ని పొందాడు.

క్రీ॥శ॥606-648 ప్రాంతంలో స్థాణేశ్వరాన్ని రాజధానిగా చేసుకుని యావద్భారత దేశాన్ని పరిపాలించిన శ్రీ హర్షవర్ధనుని ఆస్థానంలో ఉన్న బాణభట్టు రాజుకు అత్యంత ప్రీతిపాత్రుడయ్యాడు. అంతేకాకుండా అతడు తనకు ఆశ్రయమిచ్చిన శ్రీహర్షవర్ధనుడి గురించి, తన గురించి हर्षचरितम् అనే కావ్యాన్ని రచించాడు. ఇతడు కాదంబరి అనే గద్య కావ్యాన్ని చండీశతకమనే భక్తి పరిపూర్ణ గ్రంథాన్ని రచించి జగత్ప్రసిద్ధుడయ్యాడు.

**कादम्बरी नामौचित्यम्:**

**कादम्बरीं अधिकृत्य कृता कथा कादम्बरीति व्युत्पत्तिः (కాదంబరీం అధికృత్య కృతా కథా కాదంబరీతి వ్యుత్పత్తి:)** కాదంబరిని గురించి చెప్పబడిన కథ కాబట్టి కాదంబరి అని వ్యుత్పత్త్యర్థము. కాదంబరి అనే పదానికి మద్యం (కలహంస పై విహరించే) సరస్వతి అనే అర్థాలు ఉన్నాయి. ఈ కావ్యంలో ఒక నాయిక పేరు కాదంబరి, మద్యాసక్తులైన మానవులకు ఇతరమైన ఆహారం రుచించదు. అదే విధముగా కాదంబరీ రసాస్వాదం చేసిన వారికి కూడా ఆహారం రుచించదు అనే భావాన్ని సమర్థించే సహృదయుల విషయంలో ''कादम्बरी रसज्ञानां आहारोऽपि न रोचते'' (కాదంబరీ రసజ్ఞానాం ఆహారోపి నరోచతే) అనే ఆ భాణకం సముచితమైనదే.

**కాదంబరీ కథా వస్తువు:**

కాదంబరి కథ సాహసాద్భుతాలతో కూడి, ప్రేమతో నిండి ఉన్నటువంటిది. ఇందులో కాదంబరి, చంద్రాపీడుల, మహాశ్వేతా, పుండరీకుల ప్రేమ వ్యవహారాన్ని కవి వర్ణించాడు. ఈ కథలో విశేషమేమంటే నాయకుల మూడు జన్మల వృత్తాంతం ఇందులో పొందుపరచబడింది. చంద్రాపీడుడు పూర్వజన్మలో చంద్రుడు, తరువాత జన్మలో శూద్రకుడుగా పుడతాడు నాయికలు మాత్రం మారరు. వారు ఒకే జన్మలో ఉన్నా నాయకులు మాత్రం మూడు జన్మలు పొందుతారు. కాదంబరి చంద్రాపీడుని విషయంలో మహాశ్వేత పుండరీకుని విషయంలో పరస్పరం గాఢంగా అనురాగాన్ని పొందుతారు. మహాశ్వేతపట్ల అనురాగాన్ని పొందిన పుండరీకుడు ఆమె విరహాన్ని తట్టుకోలేక మరణిస్తాడు. మహాశ్వేత కూడా ఆత్మహత్యకు సిద్ధపడుతుంది. అప్పుడు అశరీరవాణి ''अचिरादेव तव पुण्डरीक समागमो भविष्यति'' (అచిరాదేవ తవ పుండరీక సమాగమో భవిష్యతి) నీకు అచిరకాలంలో పుండరీక సమాగమం లభిస్తుంది అని ఆమెను ఓదారుస్తుంది. ఆ మాటలపై విశ్వాసంతో మహాశ్వేత ఆత్మహత్యా ప్రయత్నం నుండి విరమిస్తుంది. ఆ తరువాత ఆమె సన్యాసినిలా లౌకిక విషయాలపై విరక్తిని చెంది పుండరీకుని రాకకోసం ఎదురుచూస్తూ ఆశ్రమంలో నివసిస్తూ ఉంటుంది.

ఒకరోజు వైశంపాయనుడు తన మిత్రుడు చంద్రాపీడుణ్ణి వెతుకుతూ మహాశ్వేత ఆశ్రమానికి వస్తాడు. ఆమెను చూసి ప్రేమ సంభాషణం చేస్తాడు. అతడే పూర్వజన్మలో పుండరీకుడు. కాని ఆ విషయం తెలియని మహాశ్వేతకు కోపం వస్తుంది. వెంటనే ఆమె ''त्वं शुकएव भवसि'' (త్వం శుక ఏవ భవసి) నీవు చిలుకవు అవుతావు అని వైశంపాయనుణ్ణి శపిస్తుంది. ఆ శాప ప్రభావంతో చిలుకగా మారిన వైశంపాయనుడు అక్కడ నుండి వెళ్ళిపోతాడు. ఆ తరువాత అక్కడికి వచ్చిన చంద్రాపీడుడు మహాశ్వేత ద్వారా తన మిత్రుడికి కలిగిన ఆపదను తెలుసుకుని ఖిన్నుడై మరణిస్తాడు. ఆ తరువాత జన్మలో అతడే శూద్రకుడుగా పుడతాడు. లక్ష్మి శుకరూపంలో ఉన్న వైశంపాయనుణ్ణి శూద్రకుని వద్దకు తీసుకుని వస్తుంది. అంతకుముందే జాబాలి అనే మహర్షి అనుగ్రహంతో తన జన్మ వృత్తాంతం

తెలుసుకున్న వైశంపాయనుడు విషయాన్ని చిలుక రూపంలోనే శూద్రకునకు వివరిస్తాడు. ఆ విషయాన్ని విని ప్రాణాలు విడిచిన శూద్రకుడు కాదంబరి రక్షించే చంద్రాపీడుని శరీరంలోకి ప్రవేశిస్తాడు. చిలుక పుండరీకునిలా మారిపోతుంది.

(ఈ ప్రకారంగా నాయకులైన చంద్రాపీడ పుండరీకులు నాయికలైన కాదంబరీ మహాశ్వేతల్ని కలిసి వాళ్ళని వివాహమాడి వారి సాహచర్యంతో సుఖంగా జీవిస్తారు.)

2. सुकनासोपदेशे वर्णितं लक्ष्मीचाञ्चल्यं यौवराज्यदशायां जायमानान् दोषान् च विशदयत ।

(अथवा)

शुकनासोपदेशस्य सारांशं लिखत ।

**కవిపరిచయం:**

ప్రాచీన సంస్కృత మహాకవుల్లో బాణభట్టు అగ్రగణ్యుడు. ఇతడు శ్రీహర్షవర్ధనుని ఆస్థానకవి పండితుడు. పసి వయస్సులోనే అద్భుతమైన శాస్త్రపాండిత్యాన్ని పొందిన బాణభట్టు హర్షచరితం, కాదంబరి, చండీ శతకం అనే గ్రంథాల్ని సంస్కృత భాషలో అనితర సాధ్యంగా రచించారు. ఇతని కవితా ప్రాభవాన్ని అర్థం చేసుకున్న పండితులు ''बाणोच्छिष्टं जगत् सर्व'' (భాణోచ్ఛిష్టం జగత్సర్వం) అని బాణుణ్ణి కీర్తించారు. ప్రస్తుత ''शुकनासोपदेशः'' అనే పాఠ్యభాగం ఆర్.వి. కృష్ణమాచార్యులు సంగ్రహించిన "కాదంబరీ సంగ్రహః"అనే గ్రంథం నుండి స్వీకరించబడింది. ఇందులో యువరాజు కాబోయే చంద్రాపీడుడికి మంత్రి శుకనాసుడు చేసిన ఉపదేశంలో లక్ష్మీ చాంచల్యం, యువరాజుగా ఉన్న సమయంలో కలిగే దోషాలు చక్కగా వివరించబడ్డాయి.

**పూర్వకథ:**

తారాపీడుని కుమారుడు చంద్రాపీడుడు. తన కుమారునకు యౌవరాజ్య పట్టాభిషేకం చేయాలని సంకల్పించిన తారాపీడుడు చంద్రాపీడుని శుకనాసుడనే మంత్రి వద్దకు పంపుతాడు. తన వద్దకు వచ్చిన చంద్రాపీడుణ్ణి చూసిన శుకనాసుడు ''तात चन्द्रापीड विदितवेदितव्यस्य अधीतंसर्वशास्त्रस्य ते नाल्पमत्युपदेष्टव्यमस्ति'' (తాత చంద్రాపీడ విదిత వేదితస్య అధీత సర్వశాస్త్రస్యతే నాల్పమప్య పుదేష్టవ్యమస్తి)

"నాయనా! చంద్రాపీడ! సహజంగానే వినయస్వభావుడివి, అన్ని శాస్త్రాల్ని అధ్యయనం చేసిన నీకు ఉపదేశం చేయాల్సిన పనిలేదు. ఐనప్పటికీ యవ్వనం వలన కలిగే అంధకారం చాలా దట్టమైనది. దాన్ని సూర్యుడు కాని, ప్రకాశవంతమైన దీపం గాని నాశనం చేయలేవు. కాబట్టి నీ వంటి విచక్షణా జ్ఞాన సంపన్నుడు తెలుసుకోదగిన అంశాల్ని ఉపదేశిస్తాను విను" అని చంద్రాపీడునకు ఈ విధంగా ఉపదేశించాడు.

**శుకనాసోపదేశం:**

నాయనా! చంద్రాపీడా! సంపదల వలన వచ్చే భయంకరమైన గర్వం, వార్ధక్యంలో కూడా పోదు. ఆ సంపదల వల్ల వచ్చే చీకటిని ఏ కాటుకపుల్ల తొలగించలేదు.

**యౌవన దశలో అనర్థపరంపర:**

''गर्भेश्वरत्वं अभिनवयौवनत्वं अप्रतिमरुपत्वं अमानुषशक्तित्वं चेति महतीयं खल्वनर्थपरम्परा'' (గర్భేశ్వరత్యం అభినవ యౌవనత్వం, అప్రతిమ రూపత్యం, అమానుష శక్తిత్వం చేరి మహతీయం ఖల్వవర్థ పరంపరా!) పుట్టుకతోనే ఐశ్వర్యం, క్రొత్తగా వచ్చిన యవ్వనం, అద్భుతమైన రూపం, మానవాతీత శక్తులు కలిగి ఉండటం వీటిలో ఒక్కటి చాలు మానవుణ్ణి అవినయం గల వాణ్ణి చెయ్యటానికి. ఇక నాలుగు కలసి ఒకే చోట ఉంటే చెప్పేదేముంది? యవ్వన ప్రారంభంలో శాస్త్ర జలంతో కడుగబడ్డ నిర్మలమైన బుద్ధి కూడా కలుషితమై పోతుంది. విషయాసక్తుడైన వాడు మార్గం తెలీక సంచరించేవాడిలా గమ్యాన్ని పొందలేక సంచరిస్తాడు. నీవంటి ఉత్తములే ఈ ఉపదేశం వినడానికి అర్హులు. స్వచ్ఛమైన స్ఫటికంలోకి సూర్యకిరణాలు ప్రవేశించినట్లు దుర్మార్గమైన ఆలోచనలు లేని మనస్సులోకి మంచి ఉపదేశాలు ప్రవేశిస్తాయి.

**సద్గురూపదేశ ప్రభావం:**

సద్గురువు చేసే ఉపదేశాలు రాత్రివేళ చంద్ర కిరణాలు చీకట్లను పారద్రోలినట్లుగా శిష్యుల పాపాలను సర్వనాశనం చేస్తాయి. అయితే ఈ ఉపదేశాలు హృదయం మీద పడిన నీరు క్రిందకు జారినట్లు విషయభోగాలపై ఆసక్తి కలవారికి చేరవు. సద్గురూపదేశం స్నానం చేయకుండానే మాలిన్యాన్ని తొలగించే నీరులాంటిది. తెల్ల వెంట్రుకలు, ముసలితనం లేని వార్ధక్యము వంటిది. బంగారంతో చెయ్యని కర్ణాభరణం వంటిది. ఇటువంటి సద్గురూపదేశం రాజులకు అత్యంత అవసరమైనది. కాని గర్వోన్నతులైన రాజులు దీన్ని వినరు. ఒకవేళ విన్నా కన్నులు మూసుకున్న ఏనుగులా వింటారు. ఇలా వినటం వలన ప్రయోజనం శూన్యం.

**లక్ష్మీ చాంచల్యం:**

నాయనా! చంద్రాపీడ! లోకంలో అందరూ మంగళప్రదమైన వాటిలో లక్ష్మీ దేవిని ముందుగా చూస్తారు. కాని ఈ లక్ష్మి इन्दुशकलात् एकान्तवक्रताम् उच्चैः श्रवसः चञ्चलतां, कालकूटात् मोहनशक्तिं, मदिरायाः मदम् कौस्तुभमणेः अतिनैष्ठुर्यम् इत्येतानि गृहीत्वा उद्गता (ఇందు శకలాత్ ఏకాంత వక్రతాం ఉచ్చైశ్రవసః చంచలతాం కాలకూటాత్ మోహన శక్తిం మదిరాయాః మదం కౌస్తుభమణేః అతినైష్ఠుర్యం ఇత్యేతాని గృహీత్వా ఉద్గతా) క్షీర సాగరం నుండి పుట్టినప్పుడు తనలో పుట్టిన వాటిలో చంద్రరేఖ నుండి వక్రతను, ఉచ్చై శ్రవమనే గుఱ్ఱం నుండి చాంచల్యాన్ని, కాలకూట విషం నుండి మోహనశక్తిని, మదిర నుండి మదాన్ని, కౌస్తుభ మణి నుండి కాఠిన్యాన్ని తీసుకుని వచ్చింది. ఈమెను సరిగ్గా తెలుసుకున్నవాడు ఒక్కడు కూడా లేడు. ఈమెను ఎంతో కష్టపడి పొందినా రక్షించడం చాలా కష్టం. ఈమె కులాన్ని, వంశాన్ని, శీలాన్ని, పాండిత్యాన్ని, ధర్మాన్ని, త్యాగాన్ని పట్టించుకోదు. బాగా చదువుకున్న పండితుణ్ణి చూసి ఈర్ష్యపడి అతడి జోలికి వెళ్ళదు, సద్గుణవంతుణ్ణి అపవిత్రుడిలా గౌరవించదు, మంచివాణ్ణి దుర్మార్గుడిలా చూడదు, ఉత్తమ వంశంలో పుట్టిన వాణ్ణి పామును చూసినట్లు చూసి దాటుకు వెళ్ళిపోతుంది, పరాక్రమవంతుణ్ణి ముల్లులా విడుస్తుంది, దాతను దుస్స్వప్నంలా స్మరించదు, పాతకి దరిచేరనట్లు వినయవంతుడి సమీపానికి కూడా రాదు, అభిమానవంతుణ్ణి చూసి పిచ్చివాణ్ణి చూసినట్లుగా నవ్వుకుంటుంది.

**యౌవన రాజ్య దశలో కలిగే దోషాలు:**

ఇటువంటి లక్ష్మిని పొందిన రాజులు అన్ని విధాల అవినయాన్నే పొందుతారు. ఈ లక్ష్మితోనే వారిలో దోషాలు కూడా సంభవిస్తాయి. అభిషేకం సమయంలో చేసే మంగళస్నానం వల్ల వీరి హృదయంలో దాక్షిణ్యం కడిగివేయబడుతుంది.

అగ్ని కార్య సమయంలో వచ్చే ధూమం వల్ల వీరి హృదయం మలినమైపోతుంది. శిరస్సు మీద కిరీట ధారణం జరుగగానే తమకు ముసలితనం వస్తుందన్న విషయాన్నే వీరు మర్చిపోతారు. శిరస్సు పై ఉన్న గొడుగు వల్ల పరలోక దర్శనం లభించదు. వింజామరల గాలితో సత్య సంభాషణం నశిస్తుంది. సద్గుణాలన్ని వేత్రదండంతో దండించబడతాయి. ఇంకొందరుంటారు వారు దోషాల్ని గుణాలుగా భావిస్తూ ఉంటారు. వారు రక్తం త్రాగే రాబందులవంటి వారు వారు జూదాన్ని వినోదమని, వేటను వ్యాయామమని, మద్యపానాన్ని విలాసమని, ఇష్టానుసారం ప్రవర్తించడం సాహసమని, గురువుల మాటలు వినడం ఇతరులకు లోబడటం అని భావిస్తారు. అంతేకాక వీరు తమను వంచించే సేవకుల్నే అభినందిస్తారు. తామే దైవస్వరూపంగా భావించుకుంటారు. బ్రహ్మణుల్ని, దేవతల్ని, గురువుల్ని, మహాత్ముల్ని చూసి నమస్కరించరు సరికదా పరిహసిస్తారు. స్వార్థపూరిత హృదయుల మాటలే వీరు నమ్ముతారు. వీరికి కౌటిల్యుని అర్థశాస్త్రంలోని క్రూరమైన శిక్షలే ప్రమాణాలు. ఆభిచారిక కర్మల్ని చేస్తున్న క్షుద్ర ప్రవృత్తి గల వారే వీరి గురువులు, ఉత్తమమైన సోదరుల్ని వీరు నిర్దాక్షిణ్యంగా చంపుతారు.

**యవ్వనంలో ప్రవర్తించవలసిన విధానం:**

కనుక చంద్రాపీడా! అత్యంత భయంకరమైన ఈ యవ్వన దశలో నీవు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. నీవు ధీశాలివి. భోగాలకు, స్త్రీల ప్రలోభాలకు లొంగవద్దు. నీ సద్గుణాలు నన్ను ఆనందపరుస్తున్నాయి. కాని విద్వాంసుణ్ణి, వివేకిని, పరాక్రమవంతుణ్ణి, ఉత్తమ వంశంలో పుట్టిన వాణ్ణి కూడా సంపదలు దుర్మార్గుడిలా చేస్తాయి. కాబట్టి యౌవరాజ్య పట్టాభిషేకం చేసుకునే నీకు ఈ ఉపదేశం మళ్ళీ మళ్ళీ చేయవలసి వచ్చింది.

**ఉపసంహారం:**

"నాయనా! నీవు రాజ్యాభిషేకం పొందిన తరువాత నీ పరాక్రమంతో ఈ సప్తద్వీపాల్ని మరల జయించు. నీ పరాక్రమాన్ని ప్రదర్శించడానికి ఇదే సరైన సమయం" అని శుకనాసుడు చంద్రాపీడునకు ఉపదేశం చేశాడు.

## 3.7.7 సందర్భ వాక్యములు:

1. महतीयं खल्वनर्थ परम्परा ।

**కవిపరిచయం:** ఈ వాక్యం బాణభట్టు అనే మహాకవి రచించిన కాదంబరి నుండి ఆర్.వి. కృష్ణమాచార్యులు సంగ్రహించిన "కాదంబరీ సంగ్రహః" అనే గ్రంథం నుండి గ్రహించబడిన शुकनासोपदेशः అనే పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భము:** యౌవరాజ్య పట్టాభిషేకం చేసుకోబోతూ తన వద్దకు వచ్చిన చంద్రాపీడుణ్ణి చూసిన శుకనాసుడు "నాయనా! సహజంగానే వినయ స్వభావుడివి, అన్ని శాస్త్రాల్ని అధ్యయనం చేసిన నీకు ఉపదేశం చెయ్యాల్సిన పనిలేదు. అయినప్పటికీ సంపదల వలన వచ్చే గర్వం వార్థక్యంలో కూడా పోదు. ఆ సంపద వల్ల వచ్చే చీకటిని ఏకాటుక పుల్ల తొలగించలేదు. పుట్టుకతోనే ఐశ్వర్యం క్రొత్తగా వచ్చిన యవ్వనం, అద్భుతమైన సౌందర్యం, మనవాతీత శక్తులు కలిగి ఉండటం ఇవి అనర్థాన్ని చేకూర్చేవి అని చంద్రాపీడునకు ఉపదేశించే సందర్భంలో శుకనాసుడు పలికిన పలుకులివి.

**భావము:** ఈ అనర్థముల వరుస గొప్పది కదా! (ప్రమాదకరమైనదో కదా!)

2. गुणवन्तमपवित्रमिव न बहुमन्यते ।

**కవిపరిచయం:** ఈ వాక్యం బాణభట్టు అనే మహాకవి రచించిన కాదంబరి నుండి ఆర్.వి. కృష్ణమాచార్యులు సంగ్రహించిన "కాదంబరీ సంగ్రహః" అనే గ్రంథం నుండి గ్రహించబడిన शुकनासोपदेशः అనే పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భము:** యౌవరాజ్య పట్టాభిషేకం చేసుకోబోతూ తన వద్దకు వచ్చిన చంద్రాపీడుణ్ణి చూసిన శుకనాసుడు నాయనా! చంద్రాపీడా! లక్ష్మి తన తోబుట్టువులలో ఉన్న అన్ని అవలక్షణాల్ని అలవరుచుకొని పుట్టింది. ఈమెను సరిగ్గా తెలుసుకున్నవాడు ఒక్కడూ కూడా లేడు. ఈమెను ఎంతో కష్టపడి పొందినా రక్షించటం కష్టం. ఈమె కులాన్ని, వంశాన్ని, శీలాన్ని, పాండిత్యాన్ని, ధర్మాన్ని, త్యాగాన్ని పట్టించుకోదు. పండితుణ్ణి చూసి ఈర్ష్యపడి అతడి జోలికి పోదు అని చంద్రాపీడునకు లక్ష్మి లక్షణాల్ని వివరించిన సందర్భంలో శుకనాసుడు పలికిన పలుకులివి.

**భావము:** ఈ లక్ష్మి గుణవంతుణ్ణి అపవిత్రుడిలా గౌరవించదు.

3. दैववशेन परिहीता विक्लबा भवन्ति राजानः

**కవిపరిచయం:** ఈ వాక్యం బాణభట్టు అనే మహాకవి రచించిన కాదంబరి నుండి ఆర్.వి. కృష్ణమాచార్యులు సంగ్రహించిన "కాదంబరీ సంగ్రహః" అనే గ్రంథం నుండి గ్రహించబడిన शुकनासोपदेशः అనే పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భము:** యౌవరాజ్య పట్టాభిషేకం చేసుకోబోతూ తన వద్దకు వచ్చిన చంద్రాపీడుణ్ణి చూసిన శుకనాసుడు "నాయనా! చంద్రాపీడా! లక్ష్మీదేవి సద్గుణవంతుణ్ణి అపవిత్రుడిలా గ్రహించదు. పరాక్రమవంతుణ్ణి ముల్లులా విడుస్తుంది. దాతను దుస్వప్నంలా స్మరించదు, పాతకి దరిచేరనట్లు వినయవంతుడి సమీపానికి కూడా రాదు" అని లక్ష్మీదేవి అవలక్షణాల్ని, ఆమె చంచల స్వభావాన్ని చంద్రాపీడునకు వివరించిన సందర్భంలో శుకనాసుడు పలికిన పలుకులివి.

**భావము:** దైవవశంతో లక్ష్మీ దేవితో కూడిన రాజులు దైన్యాన్ని పొంది ఏమీ చేయలేని అసహాయ స్థితిలో ఉంటారు.

4. आत्मविडम्बनां चानुजीविना जनेन क्रियमाणां अभिनन्दन्ति ।

**కవిపరిచయం:** ఈ వాక్యం బాణభట్టు అనే మహాకవి రచించిన కాదంబరి నుండి ఆర్.వి. కృష్ణమాచార్యులు సంగ్రహించిన "కాదంబరీ సంగ్రహః" అనే గ్రంథం నుండి గ్రహించబడిన शुकनासोपदेशः అనే పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భము:** యౌవరాజ్య పట్టాభిషేకం చేసుకోబోతూ తన వద్దకు వచ్చిన చంద్రాపీడుణ్ణి చూసిన శుకనాసుడు అతడికి లక్ష్మి చంచల స్వభావాన్ని వివరించి "నాయనా! లక్ష్మీ కటాక్షాన్ని పొంది అహంకారంతో విర్రవీగే కొందరు రక్తం త్రాగే రాబందుల వంటి వారు. వారు జూదాన్ని వినోదమని, వేటను వ్యాయామమని, మద్యపానాన్ని విలాసమని, ఇష్టానుసారం ప్రవర్తించటాన్ని సాహసమని, గురువుల మాటలు వినటం ఇతరులకు

లోబడటం అని భావిస్తారు అని లక్ష్మీ కటాక్షంతో (యౌవరాజ్య పట్టాభిషేకంతో) దుర్మదాంధులైన రాజులను గురించి చంద్రాపీడునకు వివరించిన సందర్భంలో శుకనాసుడు పలికిన పలుకులివి.

**భావము:** లక్ష్మీ కటాక్షంతో ఏర్పడ్డ అహంకారం గల రాజులు తమను మోసగించే సేవకుల్ని అభినందిస్తూ ఉంటారు.

5. जरावैक्लब्य प्रलपितमिति पश्यन्ति वृद्धजनोपदेशम् ।

**కవిపరిచయం:** ఈ వాక్యం బాణభట్టు అనే మహాకవి రచించిన కాదంబరి నుండి ఆర్.వి. కృష్ణమాచార్యులు సంగ్రహించిన "కాదంబరీ సంగ్రహః" అనే గ్రంథం నుండి గ్రహించబడిన शुकनासोपदेशः అనే పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భము:** యౌవరాజ్య పట్టాభిషేకం చేసుకోబోతూ తన వద్దకు వచ్చిన చంద్రాపీడుణ్ణి చూసిన శుకనాసుడు అతడికి లక్ష్మీ చంచల స్వభావాన్ని వివరించి, "నాయనా! లక్ష్మీ కటాక్షం పొంది, అహంకారంతో విర్రవీగే కొందరు తమను మోసగించే సేవకుల్ని అభినందిస్తూ ఉంటారు. వారు దేవతల్ని, గురువుల్ని, పెద్దల్ని పూజించరు. గురువులను చూసి లేచి నిలబడరు. విషయ భోగములందు లగ్నముకాని విద్వాంసులను పనికిరాని పనులపట్ల ఆసక్తితో ఉన్నారని ఎగతాళి చేస్తారు అని లక్ష్మీ కటాక్షంతో దుర్మదాంధులైన రాజుల ప్రవర్తనను వివరించే సందర్భంలో శుకనాసుడు పలికిన పలుకులివి.

**భావము:** పెద్దల ఉపదేశాన్ని ముసలితనంలో దైన్యం వల్ల వచ్చిన ప్రేలాపనగా భావిస్తారు.

6. सप्तद्वीप विभूषणां पुनर्विजयस्व वसुन्धराम् ।

**కవిపరిచయం:** ఈ వాక్యం బాణభట్టు అనే మహాకవి రచించిన కాదంబరి నుండి ఆర్.వి. కృష్ణమాచార్యులు సంగ్రహించిన "కాదంబరీ సంగ్రహః" అనే గ్రంథం నుండి గ్రహించబడిన शुकनासोपदेशः అనే పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భము:** యౌవరాజ్య పట్టాభిషేకం చేసుకోబోతూ తన వద్దకు వచ్చిన చంద్రాపీడునకు లక్ష్మీ చాంచల్యాన్ని, ఆ ఐశ్వర్య మదంతో విర్రవీగే వారి ప్రవర్తనా సరళిని వివరించిన శుకనాసుడు "నాయనా! చంద్రాపీడా! అత్యంత భయంకరమైన ఈ యవ్వన దశలో నీవు చాలా జాగ్రత్తగా ప్రవర్తించాలి. నీవు ధీశాలివి, భోగాలకు, స్త్రీల ప్రలోభాలకు లొంగవద్దు. నీ సద్గుణాలు నన్ను ఆనందపరుస్తున్నాయి. కానీ విద్వాంసుణ్ణి, వివేకినీ, పరాక్రమవంతుణ్ణి, ఉత్తమ వంశంలో పుట్టిన వాణ్ణి కూడా సంపదలు దుర్మార్గుణ్ణి చేస్తాయి. కాబట్టే యౌవరాజ్య పట్టాభిషేకం చేసుకునే నీకు ఈ ఉపదేశం మళ్ళీ మళ్ళీ చేయవలసి వచ్చింది అని చంద్రాపీడునకు యవ్వనంలో ప్రవర్తించవలసిన విధానాన్ని వివరించిన సందర్భంలో శుకనాసుడు పలికిన పలుకులివి.

**భావము:** నాయనా! నీవు రాజ్యాభిషేకం పొందిన తరువాత నీ పరాక్రమంతో ఈ సప్త ద్వీపాలతో అలంకరించబడిన ఈ భూమిని మళ్ళీ జయించు.

**పాఠ్యభాగ రచయిత**

**డా॥ కె.వి.ఎల్.ఎన్. అప్పలాచార్యులు**

# भोजस्य सारस्वती सुषमा

**- बल्लाल:**

## 3.8.0 లక్ష్యము:

ప్రస్తుత పాఠ్యభాగం చదువుట వలన కలిగే ప్రయోజనాలు:

1. గొప్ప ప్రతిభాశాలి అయిన భోజమహారాజు యొక్క జీవిత విశేషాలు కొన్ని తెలుస్తాయి.
2. భోజుని సాహిత్య పోషణ గూర్చి తెలుసుకోవచ్చు.
3. భోజుని కాలంలో సంస్కృతసాహిత్యం జనులకు ఎంతో సన్నిహితంగా ఉందని తెలుస్తుంది.
4. సంస్కృత సాహిత్యంలోని చమత్కారం ఎంత ఆస్వాదనీయంగా ఉంటుందో తెలుస్తుంది.
5. భోజుని సహృదయగుణం ఆదర్శప్రాయం అని చాటి చెప్పబడింది.

## 3.8.1 కవి పరిచయం:

శ్రీబల్లాల మహాకవి రచించిన భోజప్రబంధం అనే గ్రంథం సంస్కృత సాహిత్య ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని అలంకరించింది. భోజ ప్రబంధం అనే పేరు వినగానే ఇందులో భోజమహారాజు గురించి వ్రాయబడింది అన్న అంశం తేలికగా అర్థం అవుతుంది. ఎంతోమంది సంస్కృత మహాకవులకు వలెనే బల్లాలకవి కాలం విషయంలో కూడా ఒక నిర్ణయం చేయలేకపోతున్నారు. దానికి కారణం కవి ఎక్కడా తన గ్రంథంలో తన జీవిత చరిత్ర విశేషాలను చెప్పలేదు. కాని గ్రంథ పద్ధతిని, గ్రంథంలో వర్ణించబడిన విషయాల్ని బాగా పరిశీలించిన చరిత్రకారులు ఇతని కాలం 15, 16 శతాబ్దాల మధ్యకాలం కావచ్చునని అభిప్రాయపడ్డారు.

## 3.8.2 భోజ ప్రబంధం:

ఈ ప్రబంధంతో ధారానగరాధీశుడు, మహారాజాధిరాజు, భోజదేవుడనే వేరొకపేరు కలవాడు అయిన భోజ మహారాజు రాజ్యప్రాప్తి, అతని పాండిత్యం, కవితాప్రియత, కవివాత్సల్యం, దానశీలత మొదలైన అంశాలు వర్ణించబడ్డాయి. ఈ గ్రంథం రెండు భాగాలుగా విభజించబడింది. మొదటి భాగంలో భోజుని రాజ్యప్రాప్తి, రెండవ భాగంలో భోజుని కవితాప్రియత, దాన స్వభావం మొదలైన గుణాలు వర్ణించబడ్డాయి.

ఈ భోజుడు పారమార వంశంలో పుట్టిన సింధు రాజుకు వృద్ధాప్య వయస్సులో జన్మించాడు. తన కుమారుని బాల్యాన్ని, తన వార్థక్యాన్ని చూసిన సింధు రాజు మంత్రుల అంగీకారంతో తన తమ్ముడైన ముంజుడికి రాజ్యభారంతోపాటుగా భోజుని బాధ్యతను కూడా అప్పగించాడు. ఒక జ్యోతిశ్శాస్త్ర పండితుని ద్వారా "భోజుడు 55 సంవత్సరాల ఏడునెలలు మూడురోజులు గౌడ దేశంతో కూడిన దక్షిణాపథాన్ని పరిపాలిస్తాడు" అని తెలుసుకున్న ముంజుడు భోజుణ్ణి చంపటానికి ఎన్నోసార్లు ప్రయత్నం చేశాడు.

అతని ప్రయత్నాలన్నీ విఫలం అయ్యాయి. చివరికి మనసు మార్చుకున్న ముంజుడు, భోజునకు సింహాసనాన్ని అప్పగించి తన రాణులతో కలిసి తపోవనానికి వెళ్ళాడు.

భోజుడు రాజ్యాన్ని పొందిన తరువాత అతడు క్రీ.శ. 1018 నుండి 1063 వరకు రాజ్యపాలన చేశారని చారిత్రకుల అభిప్రాయం. రాజకవి అయిన భోజుడు జ్యోతిష్యం, వేదాంతం, శిల్పం, వ్యాకరణం, వైద్యం, ధర్మశాస్త్రం, వాణిజ్యం మొదలైన శాస్త్రాలతోపాటు అలంకారశాస్త్రంలో కూడా విశేషమైన ప్రతిభ గలవాడనటానికి ఇతడు రచించిన సరస్వతీ కంఠాభరణమ్, శృంగార ప్రకాశం అనే గ్రంథాలు నిదర్శనాలు. భోజుడు రచించిన "రామాయణ చంపూః" అనే కావ్యం చంపూ కావ్యాలలోనే విశిష్ట స్థానాన్ని పొందింది. స్వయంగా భోజుడు కవి మాత్రమే కాదు, అతడు కవిప్రియుడు, కవితాప్రియుడు, కవి పోషకుడు. ఈ విషయాలను నిరూపించటానికి లోకంలో ఎన్నో కథలు ఉన్నాయి.

ధన్వంతరి క్షపణకామరసింహశంకు

వేతాలభట్ట నిజకర్పర కాలిదాసాః ।

ఖ్యాతో వరాహమిహిరో నృపతేస్సభాయాం

రత్నానివై వరరుచిర్నవ విక్రమస్య ॥

ప్రసిద్ధమైన ఈ శ్లోకంలో భోజుని ఆస్థానంలో ధన్వంతరి మొదలుగా నవరత్నాలవంటి తొమ్మండుగురు ఉండేవారని తెలుస్తోంది. కాని చరిత్రకారులు దీనిని అంగీకరించటం లేదు. దానికి కారణం ధన్వంతరి మొదలైన కవుల కాలం వేరు, భోజుని కాలం వేరు. వీరంతా భోజుని కంటే ఎంతో ప్రాచీనులు. వివిధ కాలాలకు చెందినవారు భోజుని కవితా ప్రియత్వాన్ని, దాననిరతిని చూసిన జనులు అనేక కథలను కల్పించి ఉండవచ్చని చెప్పవచ్చు.

ఈ విధంగా లోకం భోజుని విషయంలో ప్రచారంలో ఉన్న కథలన్నింటిని ఒక చోటికి చేర్చి బల్లాలుడనే మహాకవి పాఠకులకు ఆనందాన్ని కలిగించే రీతిలో భోజప్రబంధాన్ని రచించాడు. అందువల్లనే భోజప్రబంధంలో చారిత్రక ప్రమాణాలకన్నా మనోహరమైన కల్పనలకే ఎక్కువ ప్రాధాన్యం కనిపిస్తుంది.

చంపూ కావ్యమైన ఈ భోజ ప్రబంధంలో కాళిదాసు, మాఘుడు, సుబంధువు మొదలైన మహాకవుల గ్రంథాల నుండి, నీతిని భోధించే పంచతంత్రం అనే గ్రంథం నుండి గ్రహించబడిన 328 శ్లోకాలను సన్నివేశానుగుణంగా కథలో కవి పొందుపరిచాడు. ఇవి పాఠకులను ఎంతో ఆనందపరవశుల్ని చేస్తాయి. బల్లాలుని రచనా విధానం హృద్యం సహజ సుందరం.

## 3.8.3 ప్రస్తుత పాఠ్యభాగం:

ప్రస్తుత పాఠ్యభాగంలో స్వీకరించబడిన భోజ కథల ద్వారా పూర్వ కవులందరూ మన ముందు నిలుస్తారు. ఇందులో సమస్యాపూరణం, వర్ణన, ఉక్తి, ప్రత్యుక్తి ప్రశ్నోత్తర మాలిక మొదలైన ప్రక్రియలలో లభించే విభిన్న కథలు స్వీకరించబడ్డాయి. ఈ కథాంశాలలో కవితా ప్రియుడైన భోజుడు సత్కవులను ప్రశంసిస్తూ వారికి లక్షలకొద్దీ ధనాన్ని దానం చేస్తాడు. అంతేకాక భోజుడు తన ఔదార్యాన్ని కూడా ప్రకటిస్తాడు. ఈ పాఠ్యభాగంలో అనేక ప్రాంతాలతోపాటు కాళిదాసు, మయూరకవి మొదలగు పాత్రలు కూడా తమ కవిత్వ శోభను ప్రదర్శిస్తారు.

ఈ విధమైన భోజ ప్రబంధం నుండి స్వీకరించబడిన ప్రస్తుత పాఠ్యభాగం కవిత్వ రచన చేయాలి అని అనుకునే విద్యార్థులకు ప్రేరణను స్ఫూర్తిని కలిగిస్తుంది అని భావించి భోజుని కావ్యరచనకు సానబట్టే ఎన్నో ఉదాహరణలు ఇక్కడ ఇవ్వబడ్డాయి.

### 3.8.4 భావములు:

ततः प्रविशति पत्नीसहितः कोऽपि विलोचनो विद्वान् स्वस्ति इत्युक्त्वा प्राह ।

తరువాత గ్రుడ్డివాడైన ఒక విద్వాంసుడు భార్యతో కలిసి సభను ప్రవేశించి రాజును గురించి 'స్వస్తి' అని పలికి ఇలా అన్నాడు.

निजानपि गजान् भोजं ददानं प्रेक्ष्य पार्वती ।

गजेन्द्रवदनं पुत्रं रक्षत्यद्य पुनः पुनः ॥

తన ఏనుగులను దానం చేస్తున్న భోజ మహారాజును చూసి పార్వతి గజముఖుడైన తన కుమారుడు వినాయకుణ్ణి మాటిమాటికి రక్షించుకుంటోంది.

ततो राजा सप्त गजान् तस्मै ददौ

అప్పుడు భోజ మహారాజు ఆ అంధకవికి 7 ఏనుగులను దానం చేశాడు.

ततो राजा विद्वत्कुटुम्बं पुरतः स्थितं वीक्ष्य ब्राह्मणं प्राह ।

తరువాత భోజ మహారాజు తన ముందు నిలిచిన పండిత కుటుంబాన్ని చూసి బ్రాహ్మణునితో ఇలా అన్నాడు.

क्रियासिद्धिः सत्वे भवति महतां नोपकरणे ।

గొప్పవారి కార్యసిద్ధి తమ ప్రభావంలోనే ఉంటుంది గాని సాధనములందు కాదు.

वृद्धद्विजः प्राह ।

ముసలి బ్రాహ్మణుడు ఇలా పలికాడు.

घटो जन्मस्थानं मृगपरिजनो भूर्जवसनो
वने वासः कन्दादिकमशनमेवं विधगुणः ।
अगस्त्यः पाथोधिं यदकृतकराम्भोजकुहरे
क्रियासिद्धिः सत्वे भवति महतां नोपकरणे ॥

అగస్త్యునకు పుట్టుక స్థానం కుండ. మృగములు అతని పరివారం, భుజపత్రివస్త్రం, అడవిలో నివాసం కంద మూలఫలాలు ఆహారం ఇటువంటి గుణములు కలవాడైనా అగస్త్యుడు సముద్రాన్ని తన అరచేతిలోనే ఇముడ్చుకున్నాడు. మహాత్ములకు కార్యసిద్ధి తమ ప్రభావమునందే ఉంటుంది గాని సాధనాలలో కాదు.

ततो राजा बहुमूल्यानपि षोडशमणीन् तस्मै ददौ ।

తరువాత రాజు ఆ వృద్ధ బ్రాహ్మణునకు 16 మణులను కానుకగా ఇచ్చాడు.

ततः तत्पत्नीं प्राह । अम्ब त्वमपि पठ ।

తరువాత భోజ మహారాజు ఆ వృద్ధ బ్రాహ్మణుని భార్యతో అన్నాడు, అమ్మా నీవు కూడా చదువు.

देवी प्राह

బ్రాహ్మణుని భార్య పలికింది.

रथस्यैकं चक्रं भुजगयमिताः सप्त तुरगाः
निरालम्बो मार्गः चरणविकलः सारथिरपि ।
रविर्यात्येवान्तं प्रतिदिनमपारस्य नभसः
क्रियासिद्धिः सत्वे भवति महतां नोपकरणे ॥

సూర్యుని రథానికి ఒక్కటే చక్రం. ఏడుగుఱ్ఱాలు పాములచే కట్టబడి ఉంటాయి. వెళ్ళే మార్గం ఆధారం లేనిది. రథసారథి పాదాలు లేనివాడు. అయినప్పటికి ప్రతిదినం సూర్యుడు ప్రతిరోజు అపారమైన ఆకాశం చివరిదాకా వెళుతూనే ఉన్నాడు. కాబట్టి మహాత్ముల కార్యసిద్ధి వారి ప్రభావంపైనే ఉంటుంది కాని వారి సాధనముల పై కాదు.

राजा तुष्टः सप्तदशगजान् सप्तरथांश्च तस्यै ददौ ततो विप्रसुतं प्राह ।

రాజు సంతోషించినవాడై ఆమెకు 17 ఏనుగులను, ఏడు రథాలను ఇచ్చాడు. పిమ్మట బ్రాహ్మణ కుమారునితో పలికాడు బ్రాహ్మణ కుమారా! నీవు కూడా చదువు.

विप्रसुतः प्राह

బ్రాహ్మణ కుమారుడు పలికాడు.

विजेतव्या लङ्का चरणतरणीयो जलनिधिः
विपक्षः पौलस्त्यो रणभुवि सहायाश्च कपयः ।
पदातिर्मर्त्योऽसौ सकलमवधीद्राक्षसकुलं
क्रियासिद्धिः सत्वे भवति महतां नोपकरणे ॥

జయింపవలసినది లంకా పట్టణం. సముద్రం కాలినడకతో దాటవలసి ఉన్నది. శత్రువు బలవంతుడైన రావణుడు, యుద్ధభూమిలో తనకు సహాయం చేసేది కోతులు, తానేమో పాదచారి అయిన మానవమాత్రుడు అయినప్పటికీ రాముడు రాక్షస కులాన్ని సంహరించాడు. మహాత్ములకు కార్యసిద్ధి తమ ప్రభావం వల్లనే కలుగుతుంది కాని సాధనాల వలన కాదు.

तुष्टो राजा विप्रसुताय अष्टादशगजेन्द्रान् प्रादात् । ततः सुकुमारमनोज्ञ निखिलाङ्गावयवालङ्कृतां श्रुङ्गार रसोपजातमूर्तिमिव चम्पकलतामिव लावण्यगात्र यष्टिं विप्रस्नुषां वीक्ष्य ''नूनं भारत्याः कापि लीलाकृतिरियम्'' इति चेतसि नमस्कृत्य राजा प्राह । मातः त्वमप्याशिषं वद ।

రాజు సంతోషించినవాడై బ్రాహ్మణ కుమారునికి 18 ఏనుగులను ఇచ్చాడు. తరువాత రాజు సుకుమారము, మనోహరము, నిర్మలము అయిన దేహం కలిగినది, స్వరూపం ధరించిన శృంగార రసంవలే ప్రకాశించేది, సంపెంగ తీగవలె లావణ్యం కలిగినది అయిన బ్రాహ్మణునికోడల్ని చూసి ఈమె నిశ్చయంగా సరస్వతీదేవి అవతారమని భావించి మనస్సులోనే ఆమెకు నమస్కరించి “తల్లీ! నీవు కూడా నన్ను ఆశీర్వదించు” అని పలికాడు.

विप्रस्नुषा - देव श्रुणु ।

బ్రాహ్మణుని కోడలు - ప్రభూ! విను

धनुःषौष्पं मौर्वी मधुकरमयी चञ्चलादृशां
दृशां कोणो बाणः सुहृदपि जडात्मा हिमकरः ।
स्वयं चैकोऽनङ्गः सकलभुक्नं व्याकुलयति
क्रियासिद्धिः सत्वे भवति महतां नोपकरणे ॥

మన్మథుని విల్లు పువ్వులు, అల్లెత్రాడు తుమ్మెదల వరుస. చంచల నేత్రములు గల స్త్రీల చూపులకొన బాణం, మిత్రుడు జడస్వరూపుడు అయిన చంద్రుడు, తానేమో శరీరం లేనివాడు. అయినప్పటికీ మన్మథుడు సమస్త ప్రపంచాన్ని కలవరపరుస్తున్నాడు. మహాత్ముల కార్యసిద్ధి తమ ప్రభావం వల్లనే కలుగుతుంది కాని సాధనాల వలన కాదు.

चमत्कृतो राजा लीलादेवीभूषणानि सर्वाण्यादाय तस्यै ददौ । अनर्घ्यां श्च सुवर्णमौक्तिक वैडूर्यप्रवालांश्च प्रददौ ।

రాజు చమత్కృతుడై తన భార్య లీలాదేవి ఆభరణాలన్నీ ఆ బ్రాహ్మణుని కోడలికి ఇచ్చాడు. వెలలేని బంగారం, ముత్యాలు, వైఢూర్యాలు, పగడాలను కూడా ఇచ్చాడు.

ततः कदाचित् सीमन्तनामा कविः प्राह ।

తరువాత ఒకనాడు సీమంతుడనే పేరుగల కవి ఇట్లా పలికాడు.

पन्थाः संहर दीर्धतां त्यज निजं तेजः कठोरं रवे
श्रीमन्विन्ध्यगिरे प्रसीद सदयं सद्यः समीपेभव ।
इ त्थं दूरपलायन श्रमवतीं दृष्ट्वा । निजप्रेयसीं
श्रीमन्भोज तव द्विषः प्रतिदिनं जल्पन्ति मूर्च्छन्तिच ॥

"ఓ మార్గమా! దూరం తగ్గించు. ఓ సూర్యుడా! నీ తీక్షణమైన తేజస్సును విడిచిపెట్టు. శ్రీమంతుడా! వింధ్య పర్వతమా! నన్ను అనుగ్రహించు. దయతో ఇప్పుడు నా సమీపంలో ఉండు" అని దూరంగా పరుగెత్తటం వలన శ్రమ చెందిన తన ప్రేయసిని చూచి ఓ భోజ మహారాజా! నీ శత్రువులు ప్రతిదినం మొరపెట్టుకుంటున్నారు మూర్ఛిల్లుతున్నారు.

तस्मिन्नेव क्षणे कश्चित्सुवर्णकारः प्रान्तेषु पद्मरागमणिमण्डितं सुवर्णभाजनमादाय राज्ञः पुरो मुमोच । ततो राजा सीमन्तकविं प्राह । सुकवे इदं भाजनं कामपि श्रियं दर्शयति ? ततः कविराह ।

ఆ క్షణంలోనే ఒకానొక సువర్ణకారుడు ప్రక్కలందు పద్మరాగమణులను పొదిగిన బంగారు కుండనొకటి తెచ్చి రాజు ఎదుట ఉంచాడు. తరువాత రాజు సీమంత కవితో ఇలా అన్నాడు. "ఓ మంచికవీ! ~~ఈ~~ కుండ ఏమికాంతి వెదజల్లుతోంది" అప్పుడు కవి ఇలా అన్నాడు.

धारेश त्वत्प्रतापेन पराभूतस्त्विषां पतिः ।

सुवर्णपात्रव्याजेन देव त्वामेव सेवते ॥

ధారా నగరమును పరిపాలించే ఓ భోజ మహారాజా! నీ ప్రతాపము వలన తిరస్కరించబడిన సూర్యుడు బంగారు పాత్రనెపంతో మళ్ళీ నిన్నే సేవిస్తున్నాడు.

ततस्तुष्टो राजा तदेव पात्रं मुक्ताफलैरापूर्य प्रादात् ।

పిమ్మట రాజు సంతోషించినవాడై ఆ పాత్రనే ముత్యాలతో నింపి సీమంతకవికి ఇచ్చాడు.

कदाचिद्राजा मृगयारसिको पुरः पलायमानं वराहं दृष्ट्वा स्वयमेकाकितया दूरं वनान्तं आसादितवान्। तत्र कश्चन द्विजवरमवलोक्य इत्थं प्राह ।

ఒకనాడు రాజు వేటలో ఆనందిస్తూ తన ముందు పరుగెత్తే పందిని వెంటాడుతూ ఒంటరిగా చాలా దూరం ప్రయాణించి అడవిలో చివరకు చేరుకున్నాడు. అక్కడ రాజు ఒక బ్రాహ్మణ శ్రేష్ఠుని చూసి ఇలా అన్నాడు.

राजा - द्विज! कुत्रगच्छसि ।

రాజు - ఓ బ్రాహ్మణా! ఎక్కడకు వెళుతున్నావు?

द्विजः - धारानगरम्

ద్విజుడు - ధారానగరం

राजा - किमर्थं ?

రాజు - ఎందుకు?

द्विजः - भोजं द्रष्टुं द्रविणेच्छया स पण्डिताय दत्ते अहमपि मूर्खं न याचे ।

ద్విజుడు - ధనాన్ని పొందాలని భోజుణ్ణి చూడటానికి వెళుతున్నాను. ఆయన పండితునకు ధనాన్ని ఇస్తాడు, నేను మూర్ఖుణ్ణి యాచించను.

भोजः - विप्र ! तर्हि त्वं विद्वान् कविर्वा ?

భోజుడు - ఓ బ్రాహ్మణా! నీవు పండితుడివా? కవివా?

द्विजः - महाभाग कविरहम् ।

ద్విజుడు - మహాభాగ నేను కవిని.

भोजः - तर्हि किमपि पठ ।

భోజుడు - అయితే ఏమైనా చదువు!

द्विजः - भोजो विना मत्पदसरणिं न कोऽपि जानाति ।

ద్విజుడు - భోజుడు తప్ప వేరొకడు ఎవ్వడూ కూడా నా కవితా మార్గమును తెలుసుకోలేడు.

भोजः - ममाप्यमरवाणीपरिज्ञानमस्ति । राजा च मयि स्निह्यति । त्वद्गुणं च श्रावयिष्यामि । किमपि कलाकौशलं दर्शय ।

భోజుడు - నాకు కూడ సంస్కృత భాషా పరిజ్ఞానం ఉంది. రాజు నాపై స్నేహభావం కలవాడు, నీ గుణం గురించి ఆయనకు వినిపిస్తాను. ఏదో ఒక నైపుణ్యం చూపించు.

द्विजः - किं वर्णयामि ?

ద్విజుడు - ఏమి వర్ణించను?

राजाः - कलमानेतान्वर्णय ।

రాజు - ఈ వరి పైరును వర్ణించు

द्विजः -

ద్విజుడు -

कलमाः पाकविनम्रा मूलतलाघ्रातसुरभिकल्हाराः ।

पवनाकम्पितशिरसः प्रायः कुर्वन्ति परिमलश्लाघाम् ॥

పంటకు వచ్చి కొంచెం వంగిన ఈ వరిపైరులు తమ మూలభాగంలో ఉన్న కలువల సువాసనను ఆఘ్రాణిస్తున్నట్లు ఉన్నవై, గాలిచే తలలూపుతున్నవై తరచుగా పరిమళాన్ని కొనియాడుతున్నట్లు ఉన్నాయి.

राजा तस्मै सर्वाभरणान्युत्तार्य ददौ, अनन्तरं अग्रे गच्छतः राजा अत्यन्तमार्तः कस्यचित्सरो वरस्य तीरे निबिडच्छायस्य जम्बूवृक्षस्य मूलमुपाविशत् । तत्र शयाने राज्ञि जम्बोरुपरि बहुभिः कपिभिर्जम्बूफलानि सर्वाण्यपि चालितानि । तानि सशब्दं पतितानि पश्यन्घटिकामात्रं स्थित्वा श्रमं परिहृत्य उत्थाय तुरङ्गमवरुह्य गतः । ततः सभायां राजा पूर्वानुभूत कपिचालित फलपतनरवमनुकुर्वन् समस्यामाह। गुलुगुग्गुलु गुग्गुलु । तत आह कालिदासः

రాజు అతనికి తన ఆభరణాలన్నీ తీసి ఇచ్చాడు. తరువాత రాజు ముందుకు వెళుతూ ఎంతో అలిసిపోయి ఒక సరస్సు ఒడ్డున దట్టమైన నీడ గల ఒక నేరేడు చెట్టు నీడలో కూర్చున్నాడు. అక్కడ రాజు పరుండగా నేరేడు చెట్టుపై ఉన్న ఎన్నో కోతులు నేరేడు పండ్లను కదల్చాయి. శబ్దం చేస్తూ పడిన ఆ నేరేడు పండ్లను చూస్తూ ఘడియకాలం ఉండి శ్రమను పోగొట్టుకున్న రాజు అక్కడి నుండి లేచి గుఱ్ఱమెక్కి వెళ్ళిపోయాడు. ఆ తరువాత సభలో రాజు తాను ముందురోజు కోతులు కదల్చగా పండ్లు పడటం చూసిన దానిని అనుకరిస్తూ సమస్యను చెప్పాడు. 'గులు గుగ్గులు గుగ్గులు' అని పిమ్మట కాళిదాసు సమస్యను పూరించాడు.

जम्बूफलानि पक्वानि पतन्ति विमले जले ।

कपिकम्पितशाखाभ्यो गुलुगुग्गुलु गुग्गुलु ॥

నేరేడు పండ్లు బాగా పండాయి. వాటిని కోతులు కదిలిస్తూ ఉంటే కొమ్మల నుండి స్వచ్ఛమైన నీటిలో గులుగుగ్గులు గుగ్గులు అనే శబ్దం చేస్తూ పడుతున్నాయి.

राजा तुष्टः आह । सुकवे ! अदृष्टमपि परहृदयं कथं जानासि? साक्षाच्छारदासि इति मुहुर्मुहुः पादयोः पतति स्म ।

రాజు సంతోషించినవాడై ఇలా పలికాడు. "సుకవీ! చూడకపోయినా ఇతరుల హృదయాన్ని ఎలా తెలుసుకున్నావు? నావు సాక్షాత్తుగా సరస్వతీ దేవి స్వరూపానివి'' అని మాటి మాటికి కాళిదాసు పాదాలపై పడ్డాడు.

ततः कदाचिद्राजा क्रीडितोद्यानं प्रस्थितो मध्ये मार्गे स्थितां मलिनांसुवसनां तीक्ष्णकर तपन कर विदग्ध मुखारविन्दां लोचनाभ्यां आलोक्य पप्रच्छ का त्वं पुत्रि इति । सा कन्या श्री भोजभूपालं मुखश्रिया विदित्वा तुष्टा प्राह ।

ఆ తరువాత ఒకనాడు భోజ మహారాజు క్రీడోద్యానానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో మలినవస్త్రం ధరించింది, దుర్భరమైన ఎండ వేడిమి వల్ల వాడిన ముఖపద్మం కలది అయిన ఒక సుందరిని చూచి ఇలా అడిగాడు "అమ్మాయీ! నీవెవరవు? ఆమె అతని ముఖకాంతితో అతడు భోజ మహారాజు అని తెలుసుకుని సంతోషించి ఇలా పలికింది.

नरेन्द्र! लुब्धकवधूः

రాజా! నేను బోయపిల్లను.

हर्षसम्भृतो राजा तस्याः पटुप्रबन्धानुबन्धेनाह ।

సంతోషించినరాజు ఆ బోయపిల్లకు పద్య రచనతో ఉన్న అనుబంధాన్ని తెలుసుకుని ఇలా అన్నాడు.

हस्ते किमेतत् ?

చేతిలో ఏమున్నది?

सा चाह । पलम्

ఆమె అన్నది, మాంసము.

सचाह , ''क्षामं किं''

ఆ రాజు ఇలా అన్నాడు, "కొంచెంగా ఉన్నదేమి"?

सा चाह सहजं ब्रवीमि नृपते यद्यादरात् श्रूयते ।

ఆమె అన్నది నీవు ఆదరంతో వింటే నిజం చెబుతాను.

गायन्ति त्वदरिप्रियाश्रुतटिनीतीरेषु सिद्धाङ्गना

गीतान्धा न तृणं चरन्ति हरिणास्ते नामिषं दुर्बलं ॥

ఓ మహారాజా! నీ శత్రువుల భార్యల కన్నీటి కాలువల ఒడ్డులందు సిద్ధరమణులు పాడుతున్నారు. ఆ పాటలను వింటూ లేళ్ళు కన్నులు కానరాక గడ్డి మేయటానికి కదలటం లేదు. అందువల్లనే మాంసం చిక్కింది.

राजा तस्यै प्रत्यक्षरं लक्षं प्रादात् ।

రాజు ఆమెకు అక్షరానికి లక్ష చొప్పున ఇచ్చాడు.

कदाचिद्राजा मृगयारसिकपराधीनो हयमारुह्यय प्रतस्थे ।

ఒకనాడు రాజు వేట పై మిక్కిలి ఆసక్తి కలవాడై గుఱ్ఱాన్ని ఎక్కి బయలుదేరాడు.

ततो नदीं समुत्तीर्णं शिरस्यारोपितेन्धनम् ।

वेषेण ब्राह्मणं ज्ञात्वा राजा पप्रच्छ सत्वरम् ॥

అటు తరువాత భోజ మహారాజు కట్టెల మోపును నెత్తిన పెట్టుకుని వెళ్ళే వ్యక్తిని వేషం బట్టి బ్రాహ్మణుడుగా (గుర్తించి) తెలుసుకుని ఇలా అడిగాడు.

राजाः - कियन्मानं जलेविप्र ?

రాజు - ఓ బ్రాహ్మణా! నీరు ఎంత పరిమితి కలది? (లోతెంత)

स आह । जानुदध्नं नराधिप ।

ఆ బ్రాహ్మణుడు పలికాడు రాజా! మోకాలిలోతు

चमत्कृतो राजाह । इदृशी किमवस्थाते ?

చమత్కారి అయిన రాజు ఇలా అన్నాడు. నీకు ఇటువంటి అవస్థ ఏమిటి?

स आह न हि सर्वे भवादृशाः

ఆ బ్రాహ్మణుడు అన్నాడు, అందరూ నీలా ఉండరు.

राजा प्राह कुतूहलात् । विद्वन् याचस्व कोशाधिकारिणम् । लक्षं दास्यति मद्वचसा । ततो विद्वान् काष्टं भूमौ निक्षिप्य कोशाधिकारिणं गत्वा प्राह । महाराजेन प्रेषितोऽहम् । लक्षं मे दीयताम् । ततः सः हसन्नाह, विप्र भवन्मूर्तिः लक्षं नार्हति । ततो विषादी राजानमेत्याह । सपुनर्हसति देव नार्पयति । राजा कुतूहलादाह । लक्षद्वयं प्रार्थय । दास्यति ।

రాజు కుతూహలంతో ఇలా అన్నాడు. "ఓ విద్వాంసుడా కోశాధికారిని అడుగు, నా మాటగా లక్ష ధనాన్ని ఇస్తాడు. తరువాత ఆ విద్వాంసుడు కట్టెల మోపును నేలమీద పెట్టి కోశాధికారి వద్దకు వెళ్ళి అడిగాడు. నన్ను మహారాజు పంపించాడు నాకు లక్ష ఇవ్వు. "అతడు నవ్వుతూ ఇలా అన్నాడు "ఓ బ్రాహ్మణా! నీ ఆకారం లక్ష ద్రవ్యాన్ని పొందదగినది కాదు". అందువలన చింతిస్తూ ఆ బ్రాహ్మణుడు రాజు వద్దకు వెళ్ళి ఇలా అన్నాడు. "మహారాజా! అతడు నవ్వుతున్నాడే కాని ద్రవ్యాన్ని ఇవ్వటం లేదు. రాజు కుతూహలం వలన అడిగాడు రెండులక్షలు అడుగు ఇస్తాడు."

पुनरागत्य विप्रः लक्षद्वयं देयमिति राज्ञा उकतम् । इत्याह । सपुनर्हसति विप्रः पुनरपि भोजं प्राप्याह। स पापिष्ठो मां हसति नार्पयति । ततः कौतूहली लीलानिधिः महीं शासन् श्री भोज राजः प्राह । ''विप्र! लक्षत्रयं याचस्व स दास्यति'' । सपुनरेत्य प्राह । राजा मे लक्षत्रयं दापयति । स पुनः हसति । ततः क्रुद्धो विप्रः पुनरुपेत्याह । देव ! स नार्पयत्येव ।

राजन् कनकधाराभिस्त्वयि सर्वत्र वर्षति ।

अभाग्यच्छत्रसंच्छन्ने मयि नायान्ति बिन्दवः ।।

ఆ బ్రాహ్మణుడు మళ్ళీ కోశాధికారి వద్దకు వచ్చి మహారాజు రెండు లక్షలు ఇమ్మన్నాడు అని కోశాధికారితో అంటే అతడు మళ్ళీ నవ్వాడు. ఆ బ్రాహ్మణుడు భోజుని వద్దకు వెళ్ళి ఇలా అన్నాడు. "ఆ పాపిష్ఠివాడు నన్ను చూసినవ్వుచున్నాడే కాని ద్రవ్యం ఇవ్వటం లేదు. పిమ్మట వినోదాలకు నిధియైన భూమిని పరిపాలిస్తున్న ఆ భోజమహారాజు వేడుకతో ఇలా పలికాడు "ఓ బ్రాహ్మణా! మూడు లక్షలు అడుగు అతడు తప్పక ఇస్తాడు. పండితుడు మళ్ళీ వచ్చి అడిగాడు రాజు నాకు మూడు లక్షలు ఇవ్వమన్నాడు. అతడు మళ్ళీ నవ్వాడు. అందుకు కోపించిన ఆ బ్రహ్మణుడు మళ్ళీ రాజు వద్దకు వచ్చి ఇలా అన్నాడు, ప్రభూ! అతడు ఇవ్వటం లేదు. ఓరాజా! దేశంలో అంతటా నీవు బంగారు వర్షం కురిపిస్తున్నా దురదృష్టమనే గొడుగును ధరించిన నాపై మాత్రం ఒక్క బిందువు కూడా పడటం లేదు.

ततो राजा प्राह ।

తరువాత రాజు పలికాడు.

क्रोधं मा कुरु मद्वाक्यात् गत्वा कोशाधिकारिणम् लक्षत्रयं गजेन्द्राश्च दश ग्राह्यास्त्वया द्विज ।।

ఓ బ్రాహ్మణా! కోపగించకు, నీవు కోశాధికారి వద్దకు వెళ్ళి నా మాటగా చెప్పి మూడు లక్షల రూపాయిలను, పది ఏనుగులను తీసుకో.

ततस्त्वङ्गरक्षकं प्रेषयति । ततः कोशाधिकारी धर्मपत्रे लिखति ।

తరువాత రాజు తన అంగరక్షకుణ్ణి బ్రాహ్మణుని వెంట పంపిచాడు. అప్పుడు కోశాధికారి ధర్మ పత్రం పై ఇలా వ్రాశాడు.

लक्ष लक्षं पुनर्लक्षं मत्ताश्च दश दन्तिनः ।

दत्ता भोजेन तुष्टेन जानुदघ्न प्रभाषणात् ॥

జాను దఘ్నం అన్న పదాన్ని పలకటం వలన సంతోషించిన భోజ మహారాజు బ్రాహ్మణునకు మూడు లక్షలరూపాయలను మదించిన 10 గజాలను ఇచ్చాడు.

ततः सिंहासनमलङ्कुर्वाणे श्री भोजनृपतौ द्वारपाल आगत्य प्राह । राजन् । कोऽपि शुकदेवनामाकविः दारिद्रयविडम्बितो द्वारिवर्तते । राजा बाणं प्राह । पण्डितवर ! सुकवे ! तत्त्वं विजानासि । बाणः देव शुकदेवपरिज्ञान सामर्थ्याभिज्ञः कालिदास एव नान्यः । राजा ॥ सुकवे ! सखे कालिदास । किं विजा नासि शुकदेवकविम् इत्याह ।

తరువాత ఒకనాడు భోజమహారాజు సింహాసనం అలంకరించి ఉండగా ద్వారపాలకుడు వచ్చి ఇలా చెప్పాడు. భోజ మహారాజా! దారిద్ర్యంతో బాధపడుతున్న శుక దేవుడనే పేరుగల కవి మీ దర్శనం కోసం ద్వారం వద్ద వేచి ఉన్నాడు. రాజు బాణుడు అనే కవితో ఇలా అన్నాడు. పండిత శ్రేష్ఠా! సుకవీ! నీవు అతనిని ఎఱుగుదువా? బాణుడు ప్రభూ! శుకదేవుని పరిజ్ఞానం, సామర్థ్యం బాగా తెలిసినవాడు కాళిదాసు మాత్రమే వేరొకడు లేడు. రాజు సుకవీ! మిత్రమా! కాళిదాసా! శుకదేవుడను కవిని నీ వెఱుగుదువా? అని అడిగాడు.

कालिदासः - देव

కాళిదాసు - ప్రభూ!

सुकविद्वितयं जाने निखिलेऽपि महीतले ।

भवभूतिः शुकश्चायं न वाल्मीकि स्त्रितयोऽनयोः ॥

మహారాజా! ఈ సమస్త భూమండలంపై సుకవుల్ని ఇద్దరిని నేనెఱుగుదును. భవభూతి మరియు శుకుడు ఇక తరువాత మూడవ కవి వాల్మీకి.

ततः विद्वद्बृन्दवन्दिता सीता प्राह ।

తరువాత పండితులు స్తుతించే సీత అనే విద్వాంసురాలు ఇలా పలికింది.

काकाः किं किं न कुर्वन्ति क्रोङ्कारं यत्र तत्र वा ।

शुक एव परं वक्ति नृपहस्तोपलालित ः ॥

కాకులు ఎక్కడ పడితే అక్కడ క్రోంకార ధ్వని చేయకుండా ఉంటాయి? కాని చిలుక మాత్రం రాజు తన చేతితో బుజ్జగిస్తూ ఉంటే పలుకుతుంది.

ततो मयूरः प्राह ।

పిమ్మట మయూరుడనే కవి ఇలా పలికాడు.

अपृष्टस्तु नरः किञ्चित् यो ब्रूते रजसंसदि ।

न केवलमसम्मानं लभते च विडम्बनाम् ।।

రాజసభలో ఎవడు అడగకపోయినా బదులు పలుకుతాడో అతడు అగౌరవాన్ని మాత్రమే కాదు, అవహేళనను కూడా పొందుతాడు.

देव ! तथाप्युच्यते ।

మహారాజా! అయినప్పటికీ చెబుతున్నాను.

कासभा किं कविज्ञानं रसिकाः कवयश्च के ।

भोज किं नाम ते दानं शुकस्तुष्यति येन सः ।।

ఓ భోజమహారాజా! శుకదేవుడు తృప్తిని పొందకపోయినట్లైతే అది సభ కాదు. అది కవి జ్ఞానం కాదు. వారు రసజ్ఞులైన కవులు కారు. నీదానం దానమే కాదు.

तधापि भवनद्वारमागतः शुकदेवः सभायां आनेतव्य एव । तदा राजा विचारयति । शुकदेव सामर्थ्यं श्रुत्वा हर्षविषादयोः पात्रमासीत् । महाकविरवलोकित इति हर्षः अस्मै सकृवि कोटि मुकुटमणये किं नाम देयमिति च विषादः । भवतु ।।द्वारपाल ! प्रवेशय तत आयान्तं शुकदेवं द्दष्दवा राजा सिंहासनादुदतिष्ठत् । सर्वे पण्डितास्तं शुकदेवं प्रणम्य सविनयमुपवेशयन्ति । स च राजा तं सिहासने उपवेश्य स्वयं तदाज्ञयोपविष्टः । ततः शुक देवः प्राह देव । धारानाथ श्रीविक्रमनरेन्द्रस्य या दानलक्ष्मी स्त्वामेव सेवते । देव ! मलवेन्द्र एव धन्यः नान्ये भूभुजःयस्य ते कालिदासा दयो महाकवयः सूत्रबद्धाः पक्षिणः इव निवसन्ति । ततः पठति ।

అయినప్పటికీ సభా ద్వారం వద్దకు వచ్చిన శుకదేవుని సభలోకి ప్రవేశపెట్టవలసిందే. అప్పుడు రాజు ఆలోచనలో పడ్డాడు. శుకదేవుని సామర్థ్యాన్ని విని ఆనంద విషాదాలకు లోనయ్యాడు. మహాకవిని చూస్తున్నాను అని ఆనందం. అనేక సత్కవులకు తలమానికమైన శుకదేవునకు ఏమివ్వాలా! అని విషాదం. సరే కానిమ్మని "ద్వారపాలకా! ప్రవేశపెట్టు" అని ఆజ్ఞాపించాడు. అప్పుడు సభలోకి వస్తున్న శుకదేవుణ్ణి చూసి రాజు సింహాసనంలో నుంచి లేచి నిలబడ్డాడు. పండితులందరు శు క దేవునికి నమస్కరించి సవినయంగా అతనిని కూర్చుండబెట్టారు. రాజు అతణ్ణి సింహాసనంలో కూర్చుండబెట్టి తాను కూడా కూర్చున్నాడు. అప్పుడు శుకుడిలా అన్నాడు. ప్రభూ ! ధారానగరాధీశా! విక్రమార్క మహారాజు దాతృత్వ సంపద నిన్నే వరిస్తున్నది. మాళవదేశాధిపతి మిగిలిన రాజుల కంటే నీవే ధన్యుడవు. ఎందుకంటే కాళిదాసు మొదలైన కవులు అందరూ దారానికి కట్టబడిన పక్షుల్లా నీ ఆస్థానంలోనే ఉన్నారు. తరువాత అతడు ఇలా శ్లోకం చదివాడు.

प्रतापभीत्या भोजस्य तपनो मित्रतामगात् ।

और्वो बाडवतां धत्ते तडित्क्षणिकतां गता ।।

భోజుని ప్రతాపానికి భయపడి సూర్యుడు మిత్రుడయ్యాడు. బడబాగ్ని బడబాత్వం పొందింది. మెఱుపుతీగ క్షణికత్వాన్ని వహించింది.

राजा - तिष्ठ सुकवे । नापरः श्लोकः पठनीयः ।

రాజు - సుకవీ! ఉండు వేరొక శ్లోకం చదవద్దు.

सुवर्णकळशं प्रादात् दिव्यमाणिक्यसम्भृतम् ।

भोजः शुकाय सन्तुष्टो दन्तिनश्च चतुः शतम् ॥

భోజుడు శుకునిపట్ల సంతోషాన్ని పొందినవాడై దివ్య మాణిక్యాలతో నిండిన బంగారు కలశాన్ని నాలుగు వందల ఏనుగులను ఇచ్చాడు.

इति पुण्यपत्रे लिखित्वा सर्वं दत्वा कोशाधिकारी शुकं प्रस्थापयामास । राजा स्वदेशं प्रति गतं शुकं ज्ञात्वा तुतोष ।

అని దానపత్రం పై వ్రాసి కోశాధికారి అదంతా ఇచ్చి శుకదేవుణ్ణి పంపించాడు. శుకుడు తన దేశానికి వెళ్ళిపోయాడని తెలుసుకుని భోజుడు సంతోషించాడు.

कदाचिद्राजानं निरन्तरं दीयमानमालोक्य मुख्यामात्यो वक्तुमशक्तो राज्ञः शयनभवनभित्तौ व्यक्तान्यक्षरणि लिखितवान् ।

నిరంతరం దానాలు చేస్తున్న భోజమహారాజును చూసి ప్రధానమంత్రి ఒకనాడు రాజుకు ఏమీ చెప్పలేక ఆయన శయనమందిరం గోడపై స్పష్టమైన అక్షరాలతో ఇలా వ్రాశాడు.

आपदर्थे धनं रक्षेत् ।

ఆపదలో అవసరమౌతుందని ధనాన్ని రక్షించుకోవాలి.

राजा शयनादुत्थितो गच्छन् भित्तो तान्यक्षराणि वीक्ष्य स्वयं द्वितीयचरणं लिलेख ।

రాజు పానుపు పై నుండి లేచి వెళుతూ గోడపై ఉన్న అక్షరాలను చూసి స్వయంగా రెండవపాదం వ్రాశాడు.

श्रीमतामापदः कुतः ?

శ్రీమంతులకు ఆపదలు ఎక్కడివి?

अपरेद्युः अमात्यो द्वितीयं चरणं लिखितं दृष्ट्वा स्वयं तृतीयं लिलेख ।

మరునాడు మంత్రి రాజు వ్రాసిన రెండవ పాదాన్ని చూసి స్వయంగా మూడవ పాదం వ్రాశాడు.

सा चेदपगता लक्ष्मीः

ఆ సంపద తొలగిపోతే

परेद्युः राजा चतुर्थं चरणंलिखति ।

మరునాడు రాజు నాల్గవ పాదాన్ని వ్రాశాడు.

सञ्चितार्थो विनश्यति

కూడబెట్టిన ధనం నశించిపోతుంది.

ततो मुख्यामात्यो राज्ञः पादयोः पतति देव क्षन्तव्योयमपराधः ।

తరువాత ప్రధానమంత్రి రాజుపాదాలపై పడి ప్రభూ! నాఈ అపరాధాన్ని క్షమించండి అని వేడుకుంటాడు.

एवं भोजः भोगैः त्यागैश्च राज्यमापालयत् ।

ఈ విధంగా భోజుడు భోగాలతో త్యాగాలతోను రాజ్యాన్ని పరిపాలించాడు.

### 3.8.5 ప్రశ్నలు - సమాధానములు:

1. भोजः कथं सुकवीन सम्मानितवान् ? (अथवा)

भोजस्य सारस्वती सुषमा इति पाठस्य सारांशं लिखत । (अथवा)

भोजस्य औदार्यं निरूपयत ।

జ॥ **కవిపరిచయము:**

ప్రాచీన సంస్కృత మహాకవులలో శ్రీ బల్లాల మహాకవి సుప్రసిద్ధుడు. ఇతడు ధారా నగరాన్ని పరిపాలించిన భోజ మహారాజు చరిత్రను రచించాడు. ఆ గ్రంథం సంస్కృత వాఙ్మయంలో విశిష్ఠ స్థానాన్ని అలంకరించింది. ఆ గ్రంథం నుండి भोजस्य सास्वती सुषमा అనే కథ పాఠ్యభాగంగా స్వీకరించబడింది. ఇందులో భోజమహారాజు ఔదార్యాన్ని భోజునకు కవులపైన, కవిత్వం పైన గల అభిమానాన్ని కవి రమణీయంగా వివరించాడు.

**భోజుడు బ్రాహ్మణ కుటుంబాన్ని సత్కరించుట:**

పూర్వం భోజమహారాజు ధారానగరాన్ని పరిపాలించే రోజుల్లో ఒక అంధకవి తన కుటుంబంతో భోజమహారాజు ఆస్థానానికి వస్తాడు. అతడు అతని కుటుంబం, మంచి పాండిత్యాన్ని కాకుండా చక్కని కవిత్వం కూడా చెప్పగలదని గ్రహించిన భోజుడు ''क्रियासिध्दिः सत्वे भवति महतां नोपकरणे'' మహాత్ములైన వారికి తమ శక్తితోనే క్రియాసిద్ధి కలుగుతుంది కాని సాధనాల వలన కాదు అనే సమస్య ఇస్తాడు.

దాన్ని బ్రాహ్మణుడు అగస్త్యపర్యాయంగా పూరిస్తాడు. బ్రాహ్మణుని భార్య సూరుణ్ణి ఆధారంగా చేసుకుని పూరిస్తుంది. బ్రాహ్మణ కుమారుడు రామచంద్రుని పర్యాయంగా పూరిస్తాడు. బ్రాహ్మణుని కోడలు మన్మథుని పర్యాయంగా సమస్యను పూరిస్తుంది. వారి అద్భుత ప్రతిభా పాటవాలకి కవితా వైదుష్యానికి పరమానంద భరితుడైన భోజుడు వారికందరికి అమూల్యమైన మణుల్ని రథాల్ని గజాల్ని ఇచ్చి సత్కరించాడు.

**భోజుడు సీమంత కవిని సన్మానించుట:**

ఒక రోజు సీమంతుడనే మహాకవి భోజమహారాజును ప్రశంసిస్తూ అతని శత్రువులు ఎలా దుఃఖిస్తున్నారో వర్ణిస్తూ ఉండగా ఒక స్వర్ణకారుడు పద్మాలంకృతమైన కుండను తెచ్చి భోజుని ముందు ఉంచాడు. దాన్ని చూసిన ధీమంతుడు

धारेश त्वत्प्रतापेन पराभूतस्त्विषां पतिः ।

सुवर्ण पात्र व्याजेन देव त्वामेव सेवते ।।

ఓ మహారాజా! నీ పరాక్రమానికి ఓడిపోయిన సూర్యుడు మళ్ళీ బంగారు పాత్ర నెపంతో మళ్ళీ మిమ్మల్ని సేవిస్తున్నాడు అని భోజుణ్ణి ప్రస్తుతించాడు. అందుకు సంతోషించిన భోజుడు ఆ బంగారు కుండ నిండా ముత్యాల్ని నింపి సీమంతుణ్ణి సత్కరించాడు.

**భోజుడు బ్రాహ్మణున్ని సన్మానించుట:**

ఒకనాడు భోజమహారాజు వేటకు వెళ్ళి అరణ్యంలో ఒక పేద బ్రాహ్మణుణ్ణి చూశాడు. అతడు మహాకవి అని అర్థం చేసుకున్న భోజుడు వరి కంకులను చూపించి కవిత్వం చెప్పమని బ్రాహ్మణుణ్ణి కోరితే అతడిలా అన్నాడు, "మహారాజా! బాగా పండి, వంగిన వరికంకులు తమ మొదళ్ళలోని పద్మాల సుగంధాన్ని ఆఘ్రాణించాయి. గాలి వలన అటుఇటు కదులుతున్న ఈ వరికంకులు పద్మాల సుగంధాన్ని ప్రశంసిస్తున్నట్లుగా ఉన్నాయి. అతని కవితా ప్రాభవానికి ముగ్ధుడైన భోజమహారాజు అతనికి తన ఆభరణాలను అన్నీ దానం చేశాడు.

गुलुगुग्गुलु गग्गुलुः తరువాత భోజమహారాజు అరణ్యంలో తనకు కన్పించిన దృశ్యాల్ని गलुगुगुग्गुलु गग्गुलु అనే సమస్యగా ఇచ్చాడు వెంటనే కాళిదాసు ఇలా పూరించాడు.

जम्बूफलानि पक्वानि पतन्ति विमले जले ।

कपि कम्पित शखाभ्यो गुलगुग्गुलु गुग्गुलु ।।

నేరేడు చెట్టు మీద ఉన్న కోతులు కొమ్మను కదిలించేటప్పటికి ఆ పళ్ళని "గులుగుగ్గులు గుగ్గులు" అనే శబ్దం చేస్తూ స్వచ్ఛమైన నీటిలో పడుతున్నాయి.

ఆపూరణకు పరమానందాన్ని పొందిన భోజుడు తాను చూడని దృశ్యాన్ని కవితాదృష్టితో చూసి అద్భుతంగా సమస్యను పూరించిన కాళిదాసమహాకవికి నిండు సభలో పాదాభివందనం చేశాడు.

**భోజరాజు బోయ కాంతను సన్మానించుట:**

ఒకరోజు భోజమహారాజు క్రీడోద్యానవనానికి వెళుతున్నాడు. అతనికి మార్గమధ్యంలో మలిన వస్త్రాలతో వాడిన ముఖంతో ఒక స్త్రీ కనిపించింది. వెంటనే భోజుడు ఆమెను చూసి "పుత్రీ! నీవెవరు"? అని ఆమెను ప్రశ్నిస్తే ఆమె మహారాజా! నేను బోయకాంతను అని సమాధానం చెప్పింది. నీ చేతిలో ఏమున్నది? అని తిరిగి భోజుడు ఆమెను ప్రశ్నిస్తే "మాంసం" అని ఆమె సమాధానం చెప్పింది. మాంసం మరీ తక్కువదా ఉన్నదే కారణం ఏమిటి? అని భోజుడు మళ్ళీ ఆమెను ప్రశ్నిస్తే ఆమె ఇలా భోజుణ్ణి కీర్తిస్తూ చెప్పింది -

गायन्ति त्वदरिप्रियाश्रुतटिनी तीरेषु सिद्धाङ्गना ।

गीतान्धा नतृणं चरन्ति हरिणास्तेनामिषं दुर्बलम् ।।

ఓ భోజ మహారాజా! సిద్ధాంగనలు నీ శత్రుభార్యల కథల్ని నదీతీరంలో అశ్రునయనాలతో పాడుతున్నారు. ఆ పాటలు విని ఎంతో బాధపడ్డ లేళ్ళు గడ్డిని తినటం లేదు. అందువలన మాంసం తక్కువైంది ఆమె పాండిత్యానికి పరమానందభరితుడైన భోజుడు అక్షరలక్షలతో ఆమెను సన్మానించాడు.

**భోజమహారాజు బీద బ్రాహ్మణుణ్ణి సన్మానించుట:**

ఒకరోజు భోజమహారాజు గుఱ్ఱాన్నెక్కి వేటకు బయలుదేరాడు. మార్గమధ్యంలో అతనికి కట్టెలమోపును నెత్తిన పెట్టుకుని నదిని దాటే వ్యక్తి తారసపడ్డాడు. అతణ్ణి బ్రాహ్మణుడిగా గ్రహించిన భోజుడు ఓ బ్రాహ్మణా! నీరు ఎంతలోతున్నది? అని ప్రశ్నిస్తే అతడు "మోకాలిలోతు" అని సమాధానం చెప్పాడు. దాన్ని విన్న భోజుడు మహాత్మా! అందరూ నీవంటి వారు కాదు అని భోజునితో అన్నాడు. ఆ మాటలు విన్న భోజుడు అతణ్ణి కోశాధికారి దగ్గరకు వెళ్ళి లక్ష తీసుకోమన్నాడు. తీరా బ్రాహ్మణుడు వెళితే కోశాధికారి నవ్వాడు. అలా మూడుసార్లు అయ్యింది. ఎంతో విచారంగా బ్రాహ్మణుడు మహారాజు వద్దకు వెళ్ళి మహారాజా! అతడు నాకు ధనాన్ని ఇవ్వకుండా నవ్వుతున్నాడు ఇందులో నీ తప్పేమీ లేదు.

राजन् कनकधाराभिस्त्वयि सर्वत्र वर्षति ।

अभाग्यच्छत्र संछन्ने मयि नायान्ति बिन्दवः ॥

మహారాజా! నీవు బంగారు ధారాలతో వర్షిస్తూ ఉన్నావు. కానీ దురదృష్టమనే గొడుగును పట్టుకున్న నా దగ్గరకు ఒక్క బిందువు కూడా రావటం లేదు అని అన్నాడు. అప్పుడు భోజమహారాజు మహాత్మా! నీవు కోపించవద్దు మూడు లక్షల రూపాయలు, 10 మదగజాల్ని నామాటగా కోశాధికారికి చెప్పి స్వీకరించు అని అన్నాడు. ఈ సారి కోశాధికారి రాజాజ్ఞననుసరించి మూడు లక్షలను, పది ఏనుగులను ఆ బ్రాహ్మణునికి ఇచ్చాడు.

**భోజుడు శుకదేవుణ్ణి సన్మానించడం:**

ఒకరోజు శుకమహాకవి భోజుని దగ్గరకు వచ్చాడు. అతడు భోజుణ్ణి దీవించి ''देव धारानाथ श्री विक्रमनरेन्द्रस्य या दानलक्ष्मीः त्वामेव सेवते'' ఓ మహారాజా! విక్రమార్కుని దానలక్ష్మి నిన్నే సేవిస్తోంది అని భోజుణ్ణి ప్రశంసించి

प्रतापभीत्या भोजस्य तपनो मित्रतामगात् ।

और्वो वाडवतां धत्ते तडित्क्षणिकता गता ॥

ఓ మహారాజా! నీ ప్రతాపాన్ని చూసి భయపడి సూర్యుడు మిత్రుడైనాడు. బడబాగ్ని బాడవంగా మారింది. మెఱుపు క్షణకాలమైంది అని భోజుణ్ణి ప్రస్తుతిస్తే ఆ ప్రస్తుతికి సంతోషించిన భోజ మహారాజు "మహాకవీ! ఇక వేరొక శ్లోకం మీరు చదవద్దు" అని ఆ శుకునకు అమూల్యమైన మణులతో నిండిన బంగారు పాత్రను దానం చేశాడు. ఈ విధంగా భోజమహారాజు ఎందరో కవులకు, పండితులకు దానం చేయటమే కాకుండా తన దానగుణం నచ్చని మంత్రుల్లో కూడా మార్పును తీసుకువచ్చాడు.

### 3.8.6 సందర్భ వాక్యములు:

1. भारत्याः कापि लीलाकृतिरियम् ।

**కవి పరిచయం:**

ఈ వాక్యము శ్రీ బల్లాల మహాకవి రచించిన భోజ ప్రబంధమనే గ్రంథం నుండి గ్రహించబడిన भोजस्य सारस्वती सुषमा అనే పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భము:**

భోజమహారాజు ఆస్థానానికి ఒకనాడు ఒక అంధకవి సకుటుంబంగా వచ్చాడు. వారిని చూసిన భోజమహారాజు ''कियासिद्धिः सत्वे भवति महतां नोपकरणे'' అనే సమస్యను ఇచ్చాడు. దాన్ని బ్రాహ్మణుడు అగస్త్య పర్యాయంగా పూరిస్తే బ్రాహ్మణుని భార్య సూర్య పర్యాయంగా పూరించింది. బ్రాహ్మణ కుమారుడు రామచంద్రుని పర్యాయంగా పూరించాడు. అప్పుడు అద్భుతమైన తేజస్సుతో ప్రకాశించే ఆ బ్రాహ్మణుని కోడలు సమస్యను పూరించటానికి సిద్ధపడింది. ఆ సందర్భంలో ఆమె తేజస్సుకు అబ్బురపడిన భోజ మహారాజు తనలో అనుకున్న మాటలివి.

**భావము:**

ఈమె తప్పనిసరిగా భారతీదేవి స్వరూపము.

2. न हि सर्वे भवादृशाः ।

**కవి పరిచయం:**

ఈ వాక్యము శ్రీ బల్లాల మహాకవి రచించిన భోజ ప్రబంధమనే గ్రంథం నుండి గ్రహించబడిన भोजस्य सारस्वती सुषमा అనే పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భము:**

ఒక రోజు భోజ మహారాజు వేటకు బయలుదేరాడు. మార్గ మధ్యంలో కట్టెల మోపును నెత్తిన పెట్టుకుని నదిని దాటుతున్న ఒక బ్రాహ్మణుడు అతనికి కనిపించాడు. అతణ్ణి చూసిన భోజుడు ఓ బ్రాహ్మణ! నీరు ఎంత లోతున్నది? అని బ్రాహ్మణుణ్ణి ప్రశ్నిస్తే, మోకాలిలోతు ఉన్నది అని అతడు సమాధానం చెప్పాడు. దానిని విన్న భోజుడు మహాత్మా నీ వంటి పండితుడికి ఈ అవస్థ ఏమిటి? అని తిరిగి పండితుణ్ణి ప్రశ్నించాడు. ఆ సందర్భంలో భోజ మహారాజుతో బ్రాహ్మణుడు పలికిన పలుకులివి.

**భావము:**

ఓ మహారాజా! అందరూ నీవంటి వారు కారు.

3. सपापिष्ठो मां हसति नार्पयति ।

**కవి పరిచయం:**

ఈ వాక్యము శ్రీ బల్లాలమహాకవి రచించిన భోజప్రబంధమనే గ్రంథం నుండి గ్రహించబడిన भोजस्य सारस्वती सुषमा అనే పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భము:**

బ్రాహ్మణుని పాండిత్య ప్రభావానికి ముగ్ధుడైన భోజమహారాజు మీరు కోశాధికారి వద్దకు వెళ్ళి లక్ష తీసుకోండి అని బ్రాహ్మణునితో అన్నాడు. అతడు కోశాధికారి వద్దకు వెళితే అతడు బ్రాహ్మణుని చూసి నవ్వాడు. ఆ విధంగా మూడుసార్లు అయింది. మూడవసారి విచారవదనుడైన బ్రాహ్మణుడు భోజరాజు వద్దకు వచ్చాడు. అతణ్ణిచూసిన భోజుడు మహాత్మా! మీకు కోశాధికారి మూడు లక్షలు ఇవ్వలేదా? అని బ్రాహ్మణుని ప్రశ్నించాడు. ఆ సందర్భంలో భోజమహారాజుతో బ్రాహ్మణుడు పలికిన పలుకులివి.

**భావము:**

మహారాజా! ఆ దుర్మార్గుడు నన్ను చూసి నవ్వుతున్నాడు. నాకు ఏమీ ఇవ్వలేదు.

4. भवभूतिः शुकश्चायं वाल्मीकिस्त्रितयोऽनयोः

**కవి పరిచయం:**

ఈ వాక్యము శ్రీ బల్లాల మహాకవి రచించిన భోజ ప్రబంధమనే గ్రంథం నుండి గ్రహించబడిన भोजस्य सारस्वती सुषमा అనే పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భము:**

ఒకనాడు భోజమహారాజు ఆస్థానానికి శుకదేవుడనే మహాకవి వచ్చాడు. అతని రాకను ద్వారపాలకుని ద్వారా తెలుసుకున్న భోజుడు తన ఆస్థానంలో ఉన్న బాణమహాకవిని చూసి మహాకవీ! మీకు శుకదేవుని గురించి తెలుసా? అని బ్రాహ్మణుని ప్రశ్నిస్తే అతడు మహారాజా! కాళిదాస మహాకవి తప్ప శుకదేవుణ్ణి గురించి వేరొకరికి తెలియదు అని సమాధానం చెప్పాడు అప్పుడు భోజుడు మహాకవీ! మీకు శుకదేవుని గురించి తెలుసా? అని కాళిదాసును ప్రశ్నించాడు. ఆ సందర్భంలో భోజ మహారాజుతో కాళిదాసు పలికిన పలుకులివి.

**భావము:**

ఓ మహారాజా! నాకు ఈ ప్రపంచంలో ఇద్దరే మహాకవులు తెలుసు మొదటివాడు భవభూతి, రెండవ వాడు శుకదేవుడు. వీరి తరువాత మూడవవాడు వాల్మీకి.

5. आपदर्थ धनं रक्षेत् ।

**కవి పరిచయం:**

ఈ వాక్యము శ్రీ బల్లాలమహాకవి రచించిన భోజప్రబంధమనే గ్రంథం నుండి గ్రహించబడిన भोजस्य सारस्वती सुषमा అనే పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భము:**

భోజమహారాజు మంచి కవి పండిత ప్రియుడు. అందువలన అతడు ఎందరో పండితులకు, కవులకు లక్షలకొద్దీ ధనం దానం చేశాడు. "ఇలా దానం చేస్తూపోతే ధనాగారం ఖాళీ అయ్యే ప్రమాదమేర్పడుతుంది అని భావించిన ముఖ్యమంత్రి భోజమహారాజు శయన మందిరంలో గోడమీద ఒక పద్యపాదం వ్రాశాడు. రాజు నిద్రనుండి లేచే సరికి ఎదురుగా గోడమీద ముఖ్యమంత్రి వ్రాసిన పద్యపాదం కనిపించింది. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి వ్రాసిన పద్యపాదాన్ని చూసి భోజమహారాజు ఇలా చదివాడు.

**భావము:**

ఆపదకొరకు ధనమును రక్షించవలెను.

6. सञ्चितार्थो विनश्यति ।

**కవి పరిచయం:**

ఈ వాక్యము శ్రీ బల్లాలమహాకవి రచించిన భోజప్రబంధమనే గ్రంథం నుండి గ్రహించబడిన भोजस्य सारस्वती सुषमा అనే పాఠ్యభాగం నుండి స్వీకరించబడింది.

**సందర్భము:**

భోజ మహారాజు చేత దానాలు ఆపించాలని భావించిన ముఖ్యమంత్రి రాజు శయన మందిరంలో ఆపదలకోసం ధనాన్ని రక్షించాలి అనే అర్థంలో ఒక పద్య పాదం వ్రాశాడు. దాన్ని చూసిన భోజమహారాజు శ్రీమంతులకు ఆపదలు ఎక్కడివి? అనే అర్థంతో రెండవ పాదం వ్రాశాడు. మరునాడు దాన్ని చదివిన ముఖ్యమంత్రి ఒక వేళ లక్ష్మీదేవి వెళ్ళిపోతే అనే అర్థం వచ్చేట్టుగా మూడవ పాదం వ్రాశాడు. ఆ సందర్భంలో దాన్ని చదివిన భోజమహారాజు నాల్గవ పాదాన్ని ఈ విధంగా వ్రాశాడు.

**భావము:**

లక్ష్మీదేవి వెళ్ళిపోతే అంతకుముందు కూడబెట్టిన ధనం కూడా నశిస్తుంది. ఆ ధనాన్ని కూడబెట్టి ఉపయోగం లేదు.

**పాఠ్యభాగ రచయిత**
**డా॥ కె.వి.ఎల్.ఎన్. అప్పలాచార్యులు**

**పాఠం - 9**

# ఖండం - 4

# महाकवि शास्त्रकार विभागः
# మహాకవి శాస్త్రకార విభాగము

## 1. पाणिनिः

సంస్కృత వ్యాకరణాన్ని రచించిన మహనీయుడు పాణిని మహర్షి. ఇతడే "అష్టాధ్యాయి" అనే గ్రంథాన్ని రచించాడు. పాణిని కాలనిర్ణయం విషయంలో అనేక రకములైన అభిప్రాయ భేదాలు ఉన్నాయి.

**పాణిని కాల నిర్ణయం:**

వీవర్, మాక్స్‌ముల్లర్ మొదలైన పాశ్చాత్య పండితుల అభిప్రాయం ప్రకారం పాణిని క్రీ॥పూ॥ 350కి చెందినవాడు. గోల్‌సక్కర్, భాండార్కర్ వంటి విమర్శకులు పాణిని క్రీ॥పూ॥ 500కు చెందినవాడని చెపితే చెల్వల్కర్ పాణిని క్రీ॥పూ॥ 600 నుండి 700 మధ్యకాలమని అభిప్రాయపడ్డారు. నామాశ్రయుడనే విమర్శకుడు పాణిని క్రీ॥పూ॥ 2,400లో ఉండి ఉండవచ్చునని అభిప్రాయపడ్డాడు. వాసుదేవశరణఅగర్వాల్ మతానుసారం పాణిని జీవన సమయం 410 నుండి 480. పాణిని 430 నుండి 440 మధ్యకాలంలో అష్టాధ్యాయిని రచించాడు. ఆ తరువాతనే ఇతడు మగధ రాజ్యంలోని పాటలీపుత్రానికి వెళ్ళాడు.

**పాణిని ప్రతిభ:**

ఈ పాణిని మహర్షికే ఆహికుడు, సీలోని, దాక్షీపుత్రుడు, శాలాతురీయుడు అనే వేరే పేర్లు ఉన్నాయి. హ్యూయాన్‌త్సాంగ్ ఇతడు మగధదేశం వాడని, శాలాతుర గ్రామంలో జన్మించాడని తన గ్రంథంలో వివరించాడు. ప్రాచీన శాస్త్ర పండితులు అనితర సాధారణ ప్రజ్ఞాశాలి పాణిని అని పాణినిని ఎంతో కీర్తించారు. పాణిని కంటే పూర్వం ఉన్న వ్యాకరణ శాస్త్ర పండితులు వైదిక శబ్దాల్ని, లౌకిక శబ్దాల్ని సునిశితంగా పరిశీలించి సూత్రాలు వ్రాశాడు.

**అష్టాధ్యాయి:**

పాణిని వ్రాసిన అష్టాధ్యాయి అనే గ్రంథానికి అష్టమమ్, పాణినీయమ్, వృత్తి సూత్రమ్ అని అనేక రకములైన పేర్లు ఉన్నాయి. ఈ గ్రంథంలో 3995 సూత్రాలు, 8 అధ్యాయాలు ఉన్నాయి. ప్రతి అధ్యాయములో నాలుగు పాదాలు ఉంటాయి.

**పాణిని వ్యాకరణ వైశిష్ట్యం:**

పాణిని వ్యాకరణ శాస్త్రం సంస్కృత వ్యాకరణ జ్ఞానానికి ఎంతో ఉపయోగిస్తుంది. చారిత్రకాంశ పరిశీలనలోగాని, భాషా స్వరూపాన్ని తెలుకోవటంలోగాని సాటిలేనిది పాణిని వ్యాకరణ శాస్త్రం. అందువల్లనే ఇప్పటికీ పఠన సమయంలోగాని, బోధన సమయంలోగాని ఈ పాణిని వ్యాకరణ శాస్త్రం ఎంతగానో ఉపయోగపడుతోంది.

## 2. कौटिल्यः

అర్థశాస్త్రాన్ని (రాజనీతి శాస్త్రాన్ని) లోకంలో ప్రవర్తింపజేసిన వారిలో కౌటిల్యుడు ప్రధానమైనవాడు. ఇతనికి చాణక్యుడు, విష్ణు గుప్తుడు, వాత్స్యాయనుడు అనే వేరే పేర్లు కూడా ఉన్నాయి. ఇతడు వ్రాసిన అర్థశాస్త్రం ప్రపంచ సాహిత్యంలో సుప్రసిద్ధ స్థానాన్ని అలంకరించింది.

**కౌటిల్యుని ప్రతిభ:**

అలెగ్జాండర్ అనే యవన రాజు భారతదేశంలోని చిన్న చిన్న రాజ్యాలను ఆక్రమించాడు. అప్పుడు కౌటిల్యుని ప్రయత్నంతో అర్థశాస్త్ర ప్రభావంతో భారతదేశంలోని చిన్న రాజ్యాలన్నీ అఖండ భారతం అనే పేరుతో ఏకమైనాయి. చిన్నతనంలో ఎన్నో కష్టాలను పొందిన కౌటిల్యుడు గురుశిక్షణలో చక్కగా శాస్త్రాధ్యయనం చేశాడు. అంతే కాకుండా ఇతడు చంద్రగుప్తునితో అలెగ్జాండర్ సేనాపతి సెల్యూకస్ కుమార్తె హెలెన్‌కు వివాహం జరిపించాడు.

**చాణక్య నీతి:**

ఈ గ్రంథంలో 17 అధ్యాయాలు, 340 శ్లోకాలు ఆదర్శ జీవనానికి అమూల్య సందేశాలు ఉన్నాయి.

**అర్థశాస్త్రం:**

భారతదేశ సుస్థిరతకు, చంద్రగుప్తునకు ఉపదేశం చేయటానికి కౌటిల్యుడు అర్థశాస్త్రాన్ని రచించాడు. ఈ గ్రంథం అన్ని ప్రపంచ భాషలలోకి అనువదించబడింది. శాస్త్ర పూర్వక రక్షణ కలిగిన రాజ్యంలోనే శాస్త్ర చింతన పెరుగుతుందనే సుభాషితాన్ని కౌటిల్యుడు లోకానికి అందించాడు.

विद्या विनीतो राजा हि प्रजानां विनये रतः ।

अनन्यां पृथिवीं भुङ्क्ते सर्वभूतहितेरतः ।।

అనే శ్లోకాన్ని ప్రారంభించి రాజులకు సంబంధించిన ఎన్నో సూక్తులను ఇందులో పొందుపరచాడు. ఇంతటి మహాపండితుడు, నీతిశాస్త్రకోవిదుడు, దేశభక్తి కలవాడు రచించిన ఈ అర్థశాస్త్ర గ్రంథం ఆనాడు, ఈనాడు, ఏనాడైనా లోకానికి ఉపకారమే అవుతుంది అనటంలో ఆవగింజత కూడా అతిశయోక్తి లేదు.

## 3. भरतमुनि:

అలంకార శాస్త్రంలో ప్రథమ స్థానాన్ని పొందిన నాట్యశాస్త్రాన్ని భరతముని రచించాడు. ఇతడు క్రీ॥పూ॥ 500 నుండి 1000 సం॥ల మధ్యకాలంలో జీవించి ఉండి ఉండవచ్చునని చరిత్రకారుల అభిప్రాయం. భరతముని వ్రాసిన నాట్యశాస్త్రం ముందు చిన్న గ్రంథం అని తరువాత అనేక మంది రచనలు ఇందులో చోటు చేసుకోవటం వల్ల ఇది చాలా పెద్ద గ్రంథంగా మారిందని విమర్శకుల అభిప్రాయం.

**భరతుని నాట్య శాస్త్రం:**

భరతుని నాట్య శాస్త్రంలో మొత్తం 36 అధ్యాయాలు ఉన్నాయి. భరతుడు మహా శివభక్తుడు. కనుకనే 36 శివతత్వాలకు ప్రతీకగా 36 అధ్యాయాలను రచించాడు. ఈ శాస్త్రంలో భరతుడు 11 అంశాలను వర్ణించాడు. అవి -

1. నవరసాలు, 2. పందొమ్మిది భావాలు, 3. చతుర్విధ అభినయాలు, 4. రెండు ధర్మాలు, 5. నాలుగు వృత్తులు, 6. నాలుగు ప్రవృత్తులు, 7. రెండు సిద్ధులు, 8. సప్తస్వరాలు, 9. నాలుగు రకాలైన ఆతోద్యమాలు, 10. పంచవిధగానాలు, 11. త్రివిధ రంగాలు.

**నాట్యశాస్త్ర ప్రయోజనం:**

ఈ నాట్యశాస్త్ర గ్రంథం యొక్క ముఖ్య ప్రయోజనం ప్రజలు మానసికంగా విశ్రాంతిని పొంది పరమానందాన్ని పొందటం ఆ విషయాన్నే భరతుడు

दुःखार्तानां श्रमार्तनां शोकार्तानां तपस्विनाम् ।
विश्रान्तिजननं काले नाट्यमेतत् भविष्यति ॥

దుఃఖంతో, శ్రమతో, శోకంతో బాధపడేవారికి తాపసులకు ఈ నాట్యం ఆనందాన్ని కలిగిస్తుంది అని చెప్పాడు. భరతుని ఆశయం ప్రకారం అన్ని విద్యలు, అన్ని కళలు, అన్ని జ్ఞానాలు, శిల్పాలు, యోగాలు, ఇవన్నీ నాట్యమునందే ప్రతిష్ఠించబడ్డాయి.

భరతముని క్రీస్తు పూర్వం 500 ముందే జన్మించాడు. ఆయన శిష్యులు కూడా భరత శబ్దంతోనే ప్రసిద్ధులయ్యారు. ఈ విధంగా ఎంతోమంది భరతులు కనిపిస్తున్నా మొదటి భరతుడే నాట్య శాస్త్రాన్ని రచించాడు. మిగిలినవారు ఆ భరతుని అనుసరించి భరతుడుగా పిలువబడుతున్నారు. ఏది ఏమైనా ప్రజల మానసిక ఉల్లాసం కోసం నాట్యశాస్త్రాన్ని లోకానికి అందించిన భరతముని నిజంగా ధన్యుడు.

## 4. भारविः

మహాకవి భారవి ప్రాచీన సంస్కృత మహాకవులలో అగ్రగణ్యుడు. ఇతడు ఏ దేశంలో జన్మించాడో, ఎవరికి జన్మించాడో ఎవరికి తెలియదు. ఐనప్పటికి లోకములో వచ్చిన కొన్ని ప్రచారాలను అనుసరించి ఇతని వంశ వృత్తాంతాన్ని, కాల విషయాన్ని తెలుసుకోవచ్చును. "అవంతి సుందరి కథ" అనే గ్రంథం వ్రాసిన కథానుసారం భారవి నారాయణస్వామి కుమారుడు. ఇతనిది కౌశికస గోత్రము. ఇతని పూర్వీకులు ఉత్తర భారతదేశము నందలి ఆనందపురంలో నివసించేవారు. తరువాత వారు నాసిక్ అనే దక్షిణ భారతదేశానికి వచ్చారు. ఒకనాడు తీర్థయాత్రకై బయలుదేరిన భారవి కాంచీ పురాధిపతి సింహ విష్ణువు తన రాజధానీ నగరానికి ఆహ్వానించాడు. ఇతని మునిమనుమడు దండి. స్వతస్సిద్ధముగా భారవి శైవుడు. క్రీ॥శ॥ 7వ శతాబ్దానికి చెందిన రెండవ పులకేశి నాటి ఎల్హోల్ శిలా శాసనంలో భారవి కాళిదాసుతో సమానంగా కీర్తించబడ్డాడు. దీన్ని బట్టి భారవి 6వ శతాబ్దానికి చెందినవాడు.

ఈ మహాకవి సంస్కృత భాషలో "కిరాతార్జునీయం" అనే మహాకావ్యాన్ని రచించాడు. ఈ కావ్యంలోఅనేక రాజనీతి విషయాలను భారవి పొందుపరచాడు. భారవి రచనా శైలి అర్థగాంభీర్య వశమున కొంత జటిలంగా ఉన్నప్పటికీ నవరసాలతో ఉండటం వలన మాధుర్యాన్ని కోల్పోలేదు. ఇతని కవితలో ''हितं मनोहारि च दुर्लभं वचः'' మొదలైన సూక్తులు లోకంలో బహుళ ప్రచారం పొందాయి. మహా కావ్య లక్షణాలతో ఉన్న కిరాతార్జునీయ మహాకావ్యంలో కల్పనలు, వర్ణనలు, భావనా సన్నివేశ విధానాలు చరిత్ర చిత్రణా చమత్కారాలు, అత్యద్భుతాలు కనుకనే కిరాతార్జునీయ మహాకావ్యం భారవికి అపారమైన కీర్తిప్రతిష్ఠలను కలిగించింది.

## 5. माघः

సంస్కృత సాహిత్య వినీలాకాశంలో అంబరమణిలా ప్రకాశించే మహనీయుడు మాఘ మహాకవి. ఇతడు సంస్కృత భాషలో "శిశుపాల వధ" అనే కావ్యాన్ని రచించాడు. దీనికి మాఘ కావ్యమనే పేరు కూడా ఉన్నది. ఇతని తాత సుప్రభదేవుడు. ఇతడు గుర్జర దేశాధిపతి. వర్మలాతదేవుని ఆస్థానంలో మంత్రిగా ఉండేవాడు. మాఘుని తండ్రి దత్తకుడు అతనిలోని దాన గుణమే మాఘునకు కూడా వచ్చింది. వర్మలాత దేవుని శిలాశాసనం వసంతఘడ్‌లో లభించింది. ఇది క్రీ॥శ॥ 625కు సంబంధించినది దీనిని బట్టి మాఘుడు క్రీ॥శ॥ 7వ శతాబ్దానికి చెందినవాడు.

**శిశుపాల వధ:**

మాఘ (శిశుపాల వధ) కావ్యంలో 20 సర్గలు, 1650 శ్లోకాలు ఉన్నాయి. ఈ కావ్యంలో మాఘుని శైలి అద్భుతము. ఇందలి కథ మహాభారత కథ. ఈ కావ్యంలో కవి అలంకారపటుత్వము, అద్భుత శాస్త్ర పాండిత్యము ప్రతి పదంలో కూడా స్పష్టంగా గోచరిస్తాయి. కనుకనే

उपमा कालिदासस्य भारवेरर्थगौरवम् ।

दण्डिनः पदलालित्यं माघे सन्ति त्रयो गुणाः ॥

కాళిదాసులో గల ఉపమాలంకార నిర్వహణ, భారవిలో గల అర్థగౌరవం, దండిలో గల పదలాలిత్యం శిశుపాల వధలో ఉన్నాయి అని విద్వాంసులు మాఘుణ్ణి ప్రశంసిస్తున్నారు. మాఘ కావ్యంలో 9 సర్గలు చదివితే పాఠకునకు నవశబ్దం కనిపించదు. అనే సూక్తి లోకంలో విస్తరించింది. సంస్కృత వాఙ్మయ మహాసముద్రంలో ఉద్భవించిన మహారత్నం శిశుపాల వధ (మాఘ కావ్యం) కనుకనే ఈ రత్నం మాఘకవి కీర్తి చంద్రికను దిగ్దిగంతములకు వ్యాపింప చేసింది.

## 6. श्रीहर्षः

సంస్కృత సాహిత్య ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని అలంకరించి విశ్వవిఖ్యాతిని పొందిన గ్రంథరత్నం నైషధమహా కావ్యం. దీనిని శ్రీహర్షుడనే మహాకవి రచించాడు. ఇతని తండ్రి శ్రీహీరుడు తల్లి మామల్లదేవి. ఈ విషయం శ్రీహర్షుడు రచించిన

श्रीहर्षः कविराजराजिमुकुटालङ्कारहीरः सुतः

श्रीहीरः सुषुवे जितेन्द्रियचयं मामल्लदेवी चयम् ॥

అనే శ్లోకం ద్వారా అవగతం అవుతోంది.

శ్రీహర్షుడు 5 సంవత్సరముల వయస్సులో ఉండగా తన తండ్రిని నైయ్యాయిక సార్వభౌముడైన ఉదయనాచార్యుడు వాదంలో ఓడించి అవమానించాడు అని తెలుసుకుని ఎంతో బాధపడ్డాడు. ఉదయనాచార్యుని ఓడించాలంటే అపారమైన పాండిత్యం కావాలి. అందుకు శ్రీ హర్షుడు సరస్వతీ దేవిని ఆరాధించి ఆమె అనుగ్రహంతో అపార పాండిత్యాన్ని సంపాదించాడు. ఆ పాండిత్య ప్రభావంతో శ్రీహర్షుడు ఉదయనాచార్యుని ఓడించాడు. శ్రీహర్షుని పాండిత్యానికి ముగ్ధుడైన విజయ చంద్రుడు తన ఆస్థానంలో ఆస్థాన కవిగా నియమించాడు. విజయచంద్రుడు 1156 నుండి 1193 వరకు రాజ్యపాలన చేశాడు. కనుక శ్రీహర్షుని స్థితి కాల కూడా అదే అయి ఉండవచ్చునని భావించవచ్చు.

**శ్రీహర్షుని కవితలు:**

శ్రీహర్షుడు సంస్కృత భాషలో నైషధీయచరితమ్, అర్ణవవర్ణనం, శివశక్తి సిద్ధిసాహస చంపు ఛింది ప్రశస్తి, విజయప్రశస్తి అనే కావ్యాల్ని ఈశ్వరాభిసంధి, ఖండనఖండ కావ్యం అనే శాస్త్ర గ్రంథాలను కూడా రచిఇచాడు. కాని కావ్యాలల్లో నైషధీయ చరితమ్, శాస్త్ర గ్రంథాలల్లో ఖండన కావ్యం బహుళ ప్రచారాన్ని పొందాయి. ఇంతటి స్థితిని సంస్కృత వాఙ్మయంలో ఇక ఏ గ్రంథం పొందలేదు.

**శ్రీహర్షుని కవితాశైలి:**

శ్రీహర్షుని కమనీయ లోకోత్తర ప్రతిభా విధానం, కోమల పద విన్యాసం, అలంకార చమత్కారం, ఉత్ప్రేక్షా నిర్వహణం, అనుప్రాసల విలాసం, ఉపమాలంకార సౌందర్యం ఈ నైషధంలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. కనుకనే ''नैषधं विद्वदौषधम्'' అనే సూక్తి లోకంలో వచ్చింది.

## 7. भवभूतिः

సంస్కృత సాహిత్య రంగంలో ప్రఖ్యాతి చెందిన ప్రాచీన కవులలో అగ్రగణ్యుడు భవభూతి. ఇతడు దక్షిణాపథంలో విదర్భ దేశంలో పద్మపురంలో జన్మించాడు. వీరిది ఉదుంబర వంశం. ఇతని తల్లి జాతుకర్ణి. తండ్రి నీలకంఠుడు. ఇతని తాత భట్ట గోపాలుడు. ఇతనికి భట్ట శ్రీకంఠుడు అనే లాంఛనం కూడా ఉన్నది. ఇతడు మాలతీ మాధవం మహావీర చరితమ్, ఉత్తర రామ చరితమ్ అనే మూడు నాటకాల్ని వ్రాశాడు.

**మాలతీ మాధవం:**

ఇది పది అంకముల నాటకం (ప్రకరణం). ఇందులో నాయిక మాలతి, నాయకుడు మాధవుడు. వారిద్దరి ప్రణ వృత్తాంతాన్ని కవి వర్ణించాడు. ఈ నాటక రచనా విధానాన్ని పరిశీలిస్తే ఇదే భవభూచి తొలికావ్యంగా సహృదయులకి అర్థమవుతుంది.

**మహా వీర చరితం:**

ఇది ఏడు అంకముల నాటకం. వాల్మీకి రామాయణంలో బాలకాండ నుండి యుద్ధ కాండ వరకు ఉన్న కథా వృత్తాంతాన్ని తీసుకుని భవభూతి మహావీర చరిత్రగా వ్రాశాడు. ఇది సీతా స్వయంవరంతో ప్రారంభమై రామపట్టాభిషేకంతో ముగుస్తుంది. శ్రీమద్రామణం పై భవభూతికి ఉన్న గౌరవం, రాముని పై గల భక్తి భావం అవి రెండు నాటక రచనకు కారణాలయ్యాయి.

**ఉత్తర రామ చరితం:**

ఇది ఏడు అంకముల నాటకం. ఇది కరుణ రస ప్రధానం. ఇతడు సీతాదేవి దుఃఖాన్ని శ్రీరాముడు సీతాదేవి వియోగంతో అనుభవించిన బాధను వర్ణించిన విధానం చూస్తే ఎవరికైనా హృదయం ద్రవించాల్సిందే. అందుకే उत्तरे रामचरिते भवभूति र्विशिष्यते । అని భవభూతి నాటక కౌశలాన్ని పండితులు అనేక విధాలుగా ప్రశంసించారు. వాల్మీకి రామాయణంలో సీతా వియోగంతో కథ దుఃఖాంతం అయితే భవభూతి ఈ ఉత్తర రామచరితంలో సీతారాముల్ని కలిపి కథను సుఖాంతం చేశాడు. కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలంతో ఎంత ప్రఖ్యాతిని పొందాడో భవభూతి ఉత్తర రామ చరిత్రతో అంత ప్రసిద్ధిని పొందాడు.

## 8. भट्टनारायण:

సంస్కృత సాహిత్యరంగంలో నాటకములను రచించిన కవులలో కవి రత్నము వంటివాడు భట్టనారాయణుడు ఈ విషయాన్ని ఆలంకారికులందరూ ఏకగ్రీవముగా అంగీకరించారు. కనుకనే ధనంజయుడు, ఆనంద వర్ధనుడు, వామనుడు, మమ్మటుడు మొదలైన ఆలంకారికాగ్రేసరులు భట్టనారాయణుడు రచించిన వేణీ సంహారము నాటకంలోని శ్లోకాలను ఉదాహరణలుగా ఇచ్చారు. ఇతడు క్రీ॥శ॥ 725కు చెందినవాడని పెద్దలు చెబుతున్నారు. యజ్ఞ నిమిత్తం ఆదిశూరుని అభ్యర్థన మేరకు బ్రాహ్మణులతో కలిసి కన్యాకుబ్జానికి వచ్చిన భట్టనారాయణుడు చివరిదాకా కన్యాకుబ్జంలోనే నివసించాడు.

**వేణీ సంహారం:**

ఇతడు రచించిన వేణీ సంహారమ్ సంస్కృత సాహిత్య రంగంలో ప్రఖ్యాతిని పొందింది. ఇందలి కథ మహాభారతానికి సంబంధించినది. "దుశ్శాసనుడు చేసిన పరాభవంతో సంతప్త హృదయురాలైన ద్రౌపది "దుశ్శాసనుడు మరణించే వరకు కేశములను ముడివేయను'' అని కఠోర ప్రతిజ్ఞ చేసింది. ఆ కథనే కవి రూపకంలో వర్ణించాడు. ఇది 6 అంకములతో కూడిన నాటకం. వీరరస ప్రధాన నాటకాలల్లో ఈ వేణీ సంహారమ్ ప్రముఖ స్థానాన్ని అలంకరించింది. ఇతని నాటక శైలి నాట్య శాస్త్రాన్ని అనుసరించి ఉంటుంది. అందుకనే దశరూపకంలో ధనంజయుడు ఈ నాటకంలోని శ్లోకాలనే ఉదాహరణలుగా ఇచ్చాడు. నాటకీయ దృష్టితో చూస్తే ఇతని సంభాషణలు మిక్కిలి ప్రతిభావంతములు. ఇతని శైలి గౌడీ. భాషావిధానం ప్రౌఢం వీరరస సమన్వితం. కాబట్టే ఆలంకారికులందరు ఈ వేణీ సంహార నాటకంపై అద్భుతమైన ఆదర భావంతో ఉన్నారు.

## 9. दण्डी:

సంస్కృత సాహిత్య వినీలాకాశంలో అంబరమణిలా ప్రకాశించే అద్భుత కవి 'దండి' మహాకవి. ఇతడు ప్రఖ్యాత కవి భారవికి మునిమనుమడు. ఇతడు సంస్కృత భాషలో దశకుమార చరితమ్, అవంతీ సుందరి కథ, కావ్యాదర్శం అనే మూడు గ్రంథాలు రచించాడు. చారిత్రకుల అభిప్రాయం ప్రకారం ఇతడు 7వ శతాబ్దానికి చెందినవాడు. దశకుమార చరితం, అవంతీ సుందరి కథ ఇవి రెండు గద్య కావ్యాలైతే కావ్యా దర్శం అలంకార శాస్త్ర గ్రంథం. ఈ మూడింటిలో కవి నేర్పు అద్వితీయం.

**దశకుమార చరితమ్:**

ఇందులో పది మంది రాజకుమారుల చరిత్ర వర్ణించబడింది. రాజహంసుని కుమారుడైన రాజవాహనుడు తన తొమ్మిది మంది మిత్రులతో కలిసి జైత్రయాత్రకు వెళతాడు. మార్గమధ్యంలో రాజవాహనుడు మిత్రులకు చెప్పకుండా బ్రాహ్మణ సహాయార్థం పాతాళానికి వెళతాడు. అతణ్ణి వెతుక్కుంటూ వెళ్ళిన తొమ్మిది మంది మిత్రులు ఒక్కొక్కరుగా రాజవాహనుని కలుస్తారు. వారంతా తమ తమ వృత్తాంతాలను రాజవాహనునకు వివరిస్తారు.

**అవంతీ సుందరి కథ:**

ఈ గ్రంథంలో దండి పదలాలిత్యం స్పష్టంగా కనిపిస్తుంది. కొంతమంది ఇదే దశకుమార చరిత్రలోని పూర్వపీఠిక అని కూడా అంటున్నారు.

**కావ్యాదర్శము:**

ఇది అలంకార శాస్త్ర గ్రంథం. దీన్ని आदिराजयशो बिम्बं आदर्श प्राप्य वाङ्मयम् అనే శ్లోకంతో ప్రారంభించిన దండి పూర్వ పండితుల చరిత్రలను ఆధారంగా తీసుకుని వాఙ్మయాన్ని అభివృద్ధిపరచాలని తెలియజేస్తాడు. ఈ గ్రంథాన్ని దండి మహాకవి భారతము, రామాయణము, సేతుబంధము, బృహత్కథ అనే గ్రంథాలలో ప్రయోగాలను ఆశ్రయించి రచించాడు. ఇందులో 3 పరిచ్ఛేదాలు. 662 కారికలు ఉన్నాయి. ఇందులో ఇచ్చిన ఉదాహరణలన్నీ దండి స్వయంగా ఇచ్చినవే. తన పద లాలిత్యంతో సాహితీ ప్రియుల్ని ఆకర్షించి ఆనంద తన్మయుల్ని చేసిన మహనీయుడు దండి మహాకవి.

## 10. जगन्नाथ पण्डितराजः

అలంకార శాస్త్రంలో సుప్రసిద్ధ గ్రంథం రసగంగాధరమని పండిత ప్రకాండులు ప్రశంసిస్తున్నారు. దీనిని రచించిన మహనీయుడు జగన్నాథుడు. ఇతని ఇంటిపేరు ఉపద్రష్ట. ఇతని తల్లి లక్ష్మి. తండ్రి పేరు భట్టు. ఇతని తండ్రి కాశీ పండితుల వద్ద వ్యాకరణ వేదాంత మీమాంసాది శాస్త్రాల్ని అధ్యయనం చేశాడు. చిన్నతనంలోనే తండ్రి వద్ద శాస్త్రాధ్యయనం చేసిన జగన్నాథుడు తన పాండిత్య ప్రభావంతో పండితరాజనే బిరుదాన్ని పొందాడు.

**జగన్నాథుని కృతులు:**

జగన్నాథుని ప్రతిభాపాటవాల్ని చూసి ఢిల్లీ షాజహాన్ తన ఆస్థానంలో సమున్నత పదవిని జగన్నాథునకు ఇచ్చాడు. ఇతడు సంస్కృతంలో రచించిన లఘు కృతుల్లో గంగాలహరి, అమృతలహరి, కరుణాలహరి, లక్ష్మీ లహరి, సుధాలహరి మొదలైనవి ప్రసిద్ధమైనవి.

**రసగంగాధరమ్:**

ఈ జగన్నాథపండితరాజు అలంకార శాస్త్రంలో రసగంగాధరమనే గ్రంథాన్ని రచించాడు. ఇతని రచనా విధానం మనోజ్ఞంగా ఉంటుంది. రస గంగాధరంలో ఉదాహరణలుగా ఇచ్చిన శ్లోకాలన్నీ జగన్నాథ పండితరాజు స్వయంగా వ్రాశాడు. ఇతడు అప్పయ్య దీక్షితులనే ఆలంకారికునితో సమకాలికుడు. అప్పయ్య దీక్షితులపై స్పర్థతో ఉన్న జగన్నాథుడు అతడు రచించిన చిత్రమీమాంస అనే కావ్యాన్ని ఖండిస్తూ "చిత్రమీమాంసా ఖండనం" అనే కావ్యాన్ని వ్రాశాడు. ఇంతటి పండిత ప్రకాండుడైన జగన్నాథ పండితరాజు ఆంధ్రదేశీయుడైనందుకు ఆంధ్రులందరు గర్వించాలి.

**పాఠ్యభాగ రచయిత**

**డా॥ కె.వి.ఎల్.ఎన్. అప్పలాచార్యులు**

ఖండం - 5

# अलङ्कारा:
## అలంకారములు

అలంకార శబ్దమునకు ''अलङ्क्रियते अनेन'' అనునది వ్యుత్పత్తి, లోకములో సహజ సౌందర్యవతియగు స్త్రీ హారాద్యలంకారములతో అపారమైన శోభను పొందును. అదే విధముగా శబ్దార్థ స్వరూపధారిణియగు కావ్యకాంతకు అలంకారములు మరింత శోభను సమకూర్చును. కనుకనే రాజశేఖరుడను మహాకవి ''शब्दार्थौते शरीरं अनुप्रासोपमादयश्च त्वामलङ्कुर्वन्ति'' అని కావ్య మీమాంస అను తన సాహిత్య గ్రంథములో కావ్య వనితను వర్ణించినాడు. సహజ సౌందర్యము గల వనిత ముఖము అలంకారములు లేనిదే శోభిల్లదు. అదే విధముగా గుణాలంకారములు లేని సరస్వతి కూడా ప్రకాశింపదు. ఇటువంటి భావమునే అలంకార లక్షణమును ప్రతిపాదించుచు జయదేవ మహాకవి కూడా

शब्दार्थयोः प्रसद्धिया वा कवेः प्रौढिवशेन वा ।

हारादिवदलङ्कारः सन्निवेशो मनोहरः ।।

అని ఆవిష్కరించాడు.

ఈ అలంకారములు శబ్దాలంకారములని, అర్థాలంకారములని రెండు విధములు. అనుప్రాస మొదలగు అలంకారములు శబ్దాలంకారములు. ఉపమా మొదలగు అలంకారములు అర్థాలంకారములు. ఇక మన పాఠ్య భాగములో నిర్ణయించిన అలంకారములను తెలుసుకుందాం.

### 1. उपमालङ्कारः

उपमायत्र सादृश्यलक्ष्मीरुल्लसति द्वयोः ।

हंसीव कृष्ण ते कीर्तिः स्वर्गङ्गामवगाहते ।।

**నిర్వచనము:**

ఎక్కడ ఉపమానోపమేయములకు సమాన సౌందర్యము ప్రకాశించునో అది ఉపమాలంకారము.

**అర్థము:**

| | | |
|---|---|---|
| यत्र | = | ఎక్కడ |
| द्वयोः | = | ఉపమానోపమేయములకు |
| सादृश्यलक्ष्मीः | = | సమాన సౌందర్యము |
| उल्लसति | = | ప్రకాశించునో |

| | | |
|---|---|---|
| तत्र | = | అక్కడ |
| उपमा | = | ఉపమాలంకారము |
| कृष्ण | = | ఓ కృష్ణా! |
| ते कीर्तिः | = | నీ కీర్తి |
| हंसीव | = | ఆడు హంసవలె |
| स्वर्गङ्गाम् | = | ఆకశాగంగ యందు |
| अवगाहते | = | మునుగుచున్నది |

**ఉదాహరణము:**

ఓ కృష్ణా! నీ కీర్తి ఆడు హంస వలె ఆకాశగంగలో మునుగుచున్నది.

**సమన్వయము:**

ఈ ఉదాహరణములో कीर्तिः అను పదము ఉపమేయము. हंसी అను పదము ఉపమానము. इव అనుపదము ఉపమావాచకము अवगाहते అనునది సమాన ధర్మము. ఈ నాలుగు లక్షణములతో కూడినది కనుకనే ఇది ఉపమాలంకారము.

## 2. अनन्वयालङ्कारः

उपमानोपमेयत्वं यदेकस्यैव वस्तुनः ।

इन्दुरिन्दुरिव श्रीमान् इत्यादौ तदनन्वयः ।।

**నిర్వచనము:**

ఒకే వస్తువును ఉపమానముగా, ఉపమేయముగా చెప్పినచో అది అనన్వయాలంకారము.

**అర్థము:**

| | | |
|---|---|---|
| एकस्यैव | = | ఒకే |
| वस्तुनः | = | వస్తువుకు |
| उपमानोपमेयत्वं | = | ఉపమానత్వమును, ఉపమేయత్వమును చెప్పినచో |
| तत् | = | అది |
| अनन्वयः | = | అనన్వయాలంకారము |
| इन्दुः | = | చంద్రుడు |

| | | |
|---|---|---|
| इन्दुरिव | = | చంద్రునివలె |
| श्रीमान् | = | కాంతిమంతుడు |
| इत्यादौ | = | ఇటువంటి ఉదాహరణములందు |
| अनन्वयः | = | అనన్వయాలంకారము |

**ఉదాహరణము:**

చంద్రుడు చంద్రునివలె కాంతిమంతుడు.

**సమన్వయము:**

ఈ ఉదాహరణములో చంద్రునే ఉపమానముగా, ఆ చంద్రునే ఉపమేయముగా చెప్పుటచే ఇది అనన్వయాలంకారము.

## 3. उत्प्रेक्षालङ्कारः

उत्प्रेक्षोन्नीयते यत्र हेत्वादिर्निहनुतिं विना ।

त्वन्मुखश्रीकृते नूनं पद्मैर्वैरायते शशी ।।

**నిర్వచనము:**

ఉపమేయమునందు ఉపమానము ఊహించబడుటయే ఉత్ప్రేక్షాలంకారము. ప్రకృతమును విడిచిపెట్టక స్వరూపమును కాని, హేతువును గాని, ఫలమును గాని ఊహించుటయే ఉత్ప్రేక్షాలంకారము.

**అర్థము:**

| | | |
|---|---|---|
| यत्र | = | ఎక్కడ |
| निहनुतिं विना | = | గోపనము లేకుండ |
| हेत्वादिः | = | స్వరూప హేతు ఫలములు |
| उन्नीयते | = | ఊహించబడునో |
| तत्र | = | అక్కడ |
| उत्प्रेक्षा | = | ఉత్ప్రేక్షాలంకారము |

ఈ ఉత్ప్రేక్ష స్వరూపోత్ప్రేక్ష, హేతూత్ప్రేక్ష, ఫలోత్ప్రేక్ష అని మూడు విధములు.

1. **स्वरुपोत्प्रेक्षा (స్వరూపోత్ప్రేక్ష):**

लिम्पतीव तमोऽङ्गानि वर्षतीवाञ्जनं नभः ।

**భావము:**

చీకటి శరీరావయములను కప్పుచున్నదా అనునట్లు ఆకాశము కాటుకను వర్షించుచున్నదా అనునట్లు ఉన్నది.

**సమన్వయము:**

ఆచ్ఛాదకత్వము, గాఢత్వము ఇవి రెండు చీకటి స్వరూపములు. వాటినే ఇక్కడ ఊహించుటచే ఇది స్వరూపోత్ప్రేక్ష.

2. **हतूत्प्रेक्षा (హేతూత్ప్రేక్ష):**

रकतौ तावाङ्घ्री मृदुलौ भुवि विक्षेपणात् ध्रुवम् ॥

**భావము:**

ఓ ప్రేయసీ! నీ పాదములు భువి పైన ఉంచుట వలన ఎఱ్ఱబడినవి.

**సమన్వయము:**

నాయిక పాదములు ఎఱ్ఱగా ఉండుట సహజము, కాని భువిపైన ఉంచబడుట అను కారణమును (హేతువును) ఊహించుటచే ఇది హేతూత్ప్రేక్షాలంకారము.

3. **फलोत्प्रेक्षा (ఫలోత్ప్రేక్ష):**

त्वन्मुखश्रीकृते नूनं पद्मैर्वैरायते शशी ।

**భావము:**

నీ ముఖ సౌందర్యమును పొందకోరి చంద్రుడు పద్మములతో శత్రుత్వమును తెచ్చుకొనుచున్నాడు.

**సమన్వయము:**

ఈ ఉదాహరణలో నాయిక ముఖ శోభయే ఫలము. ఆ శోభ పద్మముల యందు మాత్రమే ఉన్నది కాని చంద్రునిలో లేదు. కనుకనే నాయిక ముఖ శోభను పద్మముల నుండి పొందవలెనని చంద్రుడు పద్మములతో వైరమును తెచ్చుకొనుచున్నాడు. చంద్రోదయ సమయములో పద్మములు ముడుచుకొనుట సహజ సిద్ధము. కాని దానిని ఆశ్రయించి నాయికా ముఖ శోభ ఫలమును ఊహించుటచే ఇది ఫలోత్ప్రేక్ష.

## 4. दीपकालङ्कारः

प्रस्तुताप्रस्तुतानां च तुल्यत्वे दीपकम् मतम् ।

मेधां बुधः सुधामिन्दुर्बिभर्ति वसुधां भवान् ।।

**నిర్వచనము:**

ప్రస్తుతా ప్రస్తుతముల తుల్యత్వము ఎక్కడ వర్ణించబడునో అది దీపకాలంకారము.

**అర్థము:**

| | | |
|---|---|---|
| प्रस्तुत | = | వర్ణ్యముల యొక్క |
| च | = | మఱియు |
| अप्रस्तुतानां | = | అవర్ణ్యముల యొక్క |
| तुल्यत्वे | = | సామ్యమును |
| दीपकम् | = | దీపకాలంకారమని |
| मतम् | = | కాగలదు |
| बुधः | = | విద్వాంసుడు |
| मेधां | = | బుద్ధిని |
| इन्दुः | = | చంద్రుడు |
| सुधां | = | అమృతమును |
| च | = | మఱియు |
| भवान् | = | నీవు |
| वसुधां | = | భూమిని |
| बिभर्ति | = | భరించుచున్నావు |

**ఉదాహరణము:**

పండితులు బుద్ధిని, దేవతలు అమృతమును, నీవు భూమిని ధరించుచున్నారు.

**సమన్వయము:**

ఈ ఉదాహరణలో "నీవు భూమిని ధరించుచున్నావు" అనునది ప్రస్తుతము. దీనితోపాటు बिभर्ति అను క్రియారూప ధర్మైక్యమును పండితులు బుద్ధిని, దేవతలు అమృతమును ధరించుచున్నారు అని అప్రస్తుతములకు గూడ సమానముగా చెప్పుటచే ఇది దీపకాలంకారము.

## 5. अप्रस्तुत प्रशंसालङ्कारः

अप्रस्तुत प्रशंसास्यात् सा यत्र प्रस्तुतानुगा ।

एकः कृती शकुन्तेषु योऽन्यं शक्रान्नयाचते ।।

**నిర్వచనము:**

ప్రస్తుతమును వర్ణిస్తూ అప్రస్తుతమును ప్రశంసించినచో అది అప్రస్తుత ప్రశంసాలంకారము.

**అర్థము:**

| | | |
|---|---|---|
| अप्रस्तुतप्रशंसा | = | అవర్ణ్య విషయమునకు సంబంధించిన ప్రశంస |
| प्रस्तुतानुगा | = | వర్ణ్య విషయమును అనుసరించి ఉండునో |
| सा | = | ఆ అలంకారము |
| अप्रस्तुतप्रशंसा | = | అప్రస్తుత ప్రశంసాలంకారము |
| शकुन्तेषु | = | పక్షులందు |
| एकः | = | ఒక చాతకపక్షి |
| कृती | = | ధన్యమైనది |
| यः | = | ఏ చాతక పక్షి |
| शक्रात् | = | దేవేంద్రుని కంటే |
| अन्यं | = | ఇతరుని |
| न याचते | = | యాచించదు |

**ఉదాహరణము:**

పక్షులలో చాతక పక్షి ధన్యమైనది. అది దేవేంద్రుని తప్ప వేరొకరిని యాచించదు.

**సమన్వయము:**

ఈ ఉదాహరణలో ఒక యాచకుడు రాజును తప్ప వేరొకరిని యాచించడు అనునది ప్రస్తుతము. దీనిని అప్రస్తుతమైన చాతకపక్షిని ప్రశంసించుచు చెప్పుటచే ఇది అప్రస్తుత ప్రశంసాలంకారము.

## 6. दृष्टान्तालङ्कारः

चेद् बिम्मबप्रतिविम्बत्वं दृष्टान्तस्तदलङ्कृतिः ।

त्वमेव कीर्तिमान् राजन् विधुरेव हि कान्तिमान् ।।

**నిర్వచనము:**

ఎక్కడ ఉపమానోపమేయములకు బింబ ప్రతిబింబ భావము చెప్పబడునో అది దృష్టాంతాలంకారము.

**అర్థము:**

| | | |
|---|---|---|
| बिम्बप्रतिबिम्बत्वं | = | ఉపమానోపమేయముల మధ్య బింబ, ప్రతిబింబ భావము |
| चेत् | = | ఉన్నచో |
| तत् अलङ्कृतिः | = | ఆ అలంకారము |
| दृष्टान्तः | = | దృష్టాంతాలంకారము |
| राजन् | = | ఓ మహారాజా! |
| त्वमेव | = | నీవే |
| कीर्तिमान् | = | కీర్తిమంతుడవు |
| विधुरेव | = | చంద్రుడే |
| कान्तिमान् - हि | = | కాంతిమంతుడు కదా! |

**ఉదాహరణము:**

ఓ మహారాజా! నీవే కీర్తిమంతుడవు, చంద్రుడే కాంతిమంతుడు.

**సమన్వయము:**

ఈ ఉదాహరణములో त्वमेवकीर्तिमान् राजन् అను ఉపమేయ వాక్యమునకు विधुरेव हि कान्तिमान् అను ఉపమాన వాక్యమునకు బింబ ప్రతిబింబ భావమును చెప్పుటచే ఇది దృష్టాంతాలంకారము.

## 7. अर्थान्तरन्यासालङ्कारः

उक्तिरर्थान्तरन्यासः स्यात्सामान्यविशेषयोः ।

हनुमानब्धिमतरत् दुष्करं किं महात्मनाम् ।।

**నిర్వచనము:**

సామాన్యమును విశేషముతో గాని, విశేషమును సామాన్యముతోగాని సమర్థించినచో అది అర్థాంతరన్యాసాలంకారము.

**అర్థము:**

| | | |
|---|---|---|
| सामान्यविशेषयोः | = | సామాన్య విశేషముల యొక్క |
| उक्तिः | = | మాట |
| अर्थान्तरन्यासः | = | అర్థాంతరన్యాసాలంకారము |
| स्यात् | = | అగును |
| हनुमान् | = | ఆంజనేయుడు |
| अब्धिं | = | సముద్రమును |
| अतरत् | = | దాటెను |
| महात्मनाम् | = | మహాత్ములకు |
| दुष्करं | = | సాధ్యము కానిది |
| किं | = | ఏమున్నది? |

**ఉదాహరణము:**

హనుమంతుడు సముద్రమును దాటెను. మహాత్ములకు సాధ్యము కానిది ఏమున్నది?

**సమన్వయము:**

ఈ ఉదాహరణలో హనుమంతుడు సముద్రమును దాటుట అనునది విశేషము. మహాత్ములకు సాధ్యము కానిదేమున్నది? అనునది సామాన్యము. ఇక్కడ విశేషమును సామాన్యముతో సమర్థించుటచే ఇది అర్థాంతరన్యాసాలంకారము.

## 8. विरोधाभासालङ्कारः

आभासत्वे विरोधस्य विरोधाभास इष्यते ।

अप्यन्धकारिणानेन जगदेतत्प्रकाश्यते ।।

**నిర్వచనము:**

విరోధము లేకపోయినప్పటికీ మొదటిసారి చూడగానే ఆ విరోధమునకు సంబంధించిన ఆభాస ఎక్కడ కలుగునో అది విరోధాభాసాలంకారము.

**అర్థము:**

| | | |
|---|---|---|
| विरोधस्य | = | విరోధము యొక్క |
| आभासत्वे | = | ఆభాస ఉన్నచో |
| विरोधाभासः | = | విరోధాభాసాలంకారముగా |
| इष्यते | = | కోరబడుచున్నది |
| अनेन | = | ఈ |
| अन्धकारिणापि | = | అంధకారిచేతకూడ |
| एतत् | = | ఈ |
| जगत् | = | ప్రపంచము |
| प्रकाश्यते | = | ప్రకాశించబడుచున్నది |

**ఉదాహరణము:**

ఈ అంధకారి వలన ప్రపంచమంతయు ప్రకాశించుచున్నది.

**సమన్వయము:**

ఈ ఉదాహరణలో పైకి చూచిన ఈ అంధకారి వలన ప్రపంచము ప్రకాశించుట అసంభము. కానీ పరిశీలించి చూచిన అంధక + అరి = అంధకారి. అంధకుడనే రాక్షసునకు శత్రువు పరమేశ్వరుడు. ఆ పరమేశ్వరుని వలన ఈ ప్రపంచము ప్రకాశించుచున్నది అను అర్థము అవగతమగును. ఈ విధముగా మొదట విరోధము ఉన్నట్లు కన్పించి తరువాత ఆ విరోధము లేకపోవుటచే ఇది విరోధాభాసాలంకారము.

## 9. उल्लेखालङ्कारः

बहुभिर्बहुधोल्लेखादेकरस्योल्लेख इष्यते ।

स्त्रीभिः कामः प्रियैः चन्द्रः कालः शत्रुभिरैक्षि सः ॥

**నిర్వచనము:**

ఒకే వస్తువును కాని లేక ఒక వ్యక్తిని గాని అనేక మంది అనేక విధములుగా వర్ణించిన అది ఉల్లేఖాలంకారము.

**అర్థము:**

| | | |
|---|---|---|
| बहुभिः | = | అనేకమంది చేత |
| बहुधा | = | అనేక విధములుగా |

| | | |
|---|---|---|
| एकस्य | = | ఒక వస్తువు |
| उल्लेखात् | = | వర్ణించబడినందువలన |
| उल्लेखः | = | ఉల్లేఖాలంకారము |
| इष्यते | = | కోరదగినది |
| सः | = | ఆ రాజు |
| स्त्रीभिः | = | స్త్రీల చేత |
| कामः | = | మన్మథుడుగా |
| प्रियैः | = | స్నేహితులచేత |
| चन्द्रः | = | చంద్రుడుగా |
| शत्रुभिः | = | శత్రువులచేత |
| कालः | = | యమ ధర్మరాజుగా |
| ऐक्षि | = | చూడబడెను |

**ఉదాహరణము:**

ఆరాజును స్త్రీలు మన్మథుడుగా స్నేహితులు చంద్రుడుగా శత్రువులు యమధర్మరాజుగా చూసినారు.

**సమన్వయము:**

ఈ ఉదాహరణములో ఒకే రాజును అనేకమంది అనేక విధములుగా భావించుటచే ఇది ఉల్లేఖాలంకారము.

## 10. व्याजस्तुत्यलङ्कारः

उक्तिव्याजस्तुतिर्निन्दास्तुतिभ्यां स्तुतिनिन्दयोः ।
कः स्वर्धुनि विवेकस्ते पापिनो नयसे दिवम् ।।

**నిర్వచనము:**

నిందాస్తులతో స్తుతి నిందల్ని చేస్తే అది వ్యాజస్తుతి అనే అలంకారము.

**అర్థము:**

| | | |
|---|---|---|
| निन्दास्तुतिभ्यां | = | నిందాస్తుతులతో |
| स्तुति निन्दयोः | = | స్తుతి నిందల యొక్క |

| | | |
|---|---|---|
| उक्तिः | = | మాట |
| व्याजस्तुतिः | = | వ్యాజస్తుతి అనే అలంకారం |
| स्वर्धुनि | = | ఓ ఆకాశగంగా! |
| ते | = | నీకు |
| विवेकः | = | తెలివి |
| कः | = | ఎక్కడిది? |
| (यतः) | = | (ఎందువల్లనంటే) |
| पापिनः | = | పాపులను |
| दिवम् | = | స్వర్గమును గూర్చి |
| नयसे | = | తీసుకుని వెళ్ళుచున్నావు |

**నిందాత్మక స్తుతికి ఉదాహరణ:**

ఓ గంగా! నీకు తెలివి ఎక్కడుంది? పాపుల్ని కూడా స్వర్గానికి తీసుకు వెళుతున్నావు.

**సమన్వయము:**

ఈ ఉదాహరణలో పైకి నింద కనిపించినా గంగ తన స్పర్శ మాత్రం చేతనే మహాపాపుల్ని స్వర్గానికి తీసుకునే వెళ్ళే పవిత్ర మూర్తి అనే స్తుతి అంతర్గర్భితంగా ఉన్నందున ఇది నిందాస్తుత్యాత్మక వ్యాజస్తుతి.

धन्याः खलु वने वाताः कल्हाराः सुखशीतलाः ।

राम मिन्दी वरश्यामं ये स्पृशन्त्यनिवारिताः ।।

శ్రీమద్రామాయణంలో దశరథుని వచనం ఇది. "తామర పువ్వులాంటి సుందర వదనారవిందుడైన రామచంద్రుణ్ణి ఏ అడ్డూ లేకుండా తాకుతూ సేవించే చల్లని గాలులు, కలువలు, పర్వత శిలలు ఇవన్ని నిజంగా ధన్యమైనవి. ఈ ఉదాహరణలో పైకి స్తుతి కనిపించినా రామచంద్రుని వియోగాన్ని పొందిన నేను అధన్యుణ్ణి అనే నింద అంతర్గర్భితంగా ఉన్నందున ఇది స్తుత్యాత్మక నిందాస్తుతి.

**పాఠ్యభాగ రచయిత**

**డా॥ కె.వి.ఎల్.ఎన్. అప్పలాచార్యులు**

# शब्दाः

సంస్కృత భాషలో నామవాచకములు, సర్వనామములు, శబ్దములని వ్యవహరించబడుచున్నాయి. ఈ శబ్దములు వాటి చివర ఉచ్చరింపబడే అక్షరములను బట్టి రెండు విధములుగా విభజింపబడ్డాయి.

అచ్చు చివరన ఉన్న శబ్దములను అజంత శబ్దములని, హల్లు చివరన గల శబ్దములను హలంత శబ్దములని వ్యవహరిస్తున్నారు.

ఈ శబ్దములు పుంలంగ శబ్దములని, స్త్రీలింగ శబ్దములని, నపుంసకలింగ శబ్దములని మూడు విధములు. ఈ సంవత్సరం మన పాఠ్యభాగంలో అన్నీ హలంత శబ్దములనే ఇవ్వడం జరిగింది.

ప్రతి శబ్దములో ఏడు విభక్తులు, ప్రతి విభక్తికి ఏక వచనం, ద్వి వచనం, బహు వచనం అని మూడు వచనాలు ఉంటాయి. సంభోధన ప్రథమా విభక్తి, ప్రథమా విభక్తి అనుబంధము, అందువలన దానిని వేరుగా లెక్కించవలసిన పనిలేదు. మరొక విశేషమేమనగా సర్వనామ శబ్దములలో సంబోధన ప్రథమా విభక్తి ఉండదు.

ఉదా॥ अस्मद् , युष्मद् , यद् , तद् , किम् మొదలగునవి.

1) प्रथमा विभाक्तिः 2) द्वितीया विभक्तिः 3) तृतीया विभक्तिः

4) चतुर्थी विभक्तिः 5) पञ्चमी विभक्तिः 6) षष्ठी विभक्तिः

7) सप्तमी विभक्तिः 8) सम्बोधन प्रथमा विभक्तिः

1. **चकारान्तः पुंलिङ्गो जलमुक्छब्दः (जलमुच्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | जलमुक् | जलमुचौ | जलमुचः |
| द्वितीया | जलमुचम् | जलमुचौ | जलमुचः |
| तृतीया | जलमुचा | जलमुग्भ्याम् | जलमुग्भिः |
| चतुर्थी | जलमुचे | जलमुग्भ्याम् | जलमुग्भ्यः |
| पञ्चमी | जलमुचः | जलमुग्भ्याम् | जलमुग्भ्यः |
| षष्ठी | जलमुचः | जलमुचोः | जलमुचाम् |
| सप्तमी | जलमुचि | जलमुचोः | जलमुक्षु |
| सम्बोधन प्रथमा | हे जलमुक् | हे जलमुचौ | हे जलमुचः |

2. **चकारान्तः स्त्रीलिङ्गो वाक्छब्दः (वाच्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | वाक् | वाचौ | वाचः |
| द्वितीया | वाचम् | वाचौ | वाचः |
| तृतीया | वाचा | वाग्भ्याम् | वाग्भिः |
| चतुर्थी | वाचे | वाग्भ्याम् | वाग्भ्यः |
| पञ्चमी | वाचः | वाग्भ्याम् | वाग्भ्यः |
| षष्ठी | वाचः | वाचोः | वाचाम् |
| सप्तमी | वाचि | वाचोः | वाक्षु |
| सम्बोधन प्रथमा | हे वाक् | हे वाचौ | हे वाचः |

3. **तकारान्तः पुंलिङ्गो मरुच्छब्दः (मरुत्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | मरुत् | मरुतौ | मरुतः |
| द्वितीया | मरुतम् | मरुतौ | मरुतः |
| तृतीया | मरुता | मरुद्भ्याम् | मरुद्भिः |
| चतुर्थी | मरुते | मरुद्भ्याम् | मरुद्भ्यः |
| पञ्चमी | मरुतः | मरुद्भ्याम् | मरुद्भ्यः |
| षष्ठी | मरुतः | मरुतोः | मरुताम् |
| सप्तमी | मरुति | मरुतोः | मरुत्सु |
| सम्बोधन प्रथमा | हे मरुत् | हे मरुतौ | हे मरुतः |

4. **तकारान्तः पुंलिङ्गो भगवच्छब्दः (भगवत्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | भगवान् | भगवन्तौ | भगवन्तः |
| द्वितीया | भगवन्तम् | भगवन्तौ | भगवतः |
| तृतीया | भगवता | भगवद्भ्याम् | भगवद्भिः |
| चतुर्थी | भगवते | भगवद्भ्याम् | भगवद्भ्यः |
| पञ्चमी | भगवतः | भगवद्भ्याम् | भगवद्भ्यः |
| षष्ठी | भगवतः | भगवतोः | भगवताम् |
| सप्तमी | भगवति | भगवतोः | भगवत्सु |
| सम्बोधन प्रथमा | हे भगवन् | हे भगवन्तौ | हे भगवन्तः |

5. **तकारान्तः पुंलिङ्गो भवच्छब्दः (भबत्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | भवान् | भवन्तौ | भवन्तः |
| द्वितीया | भवन्तम् | भवन्तौ | भवतः |
| तृतीया | भवता | भवद्भ्याम् | भवद्क्षभिः |
| चतुर्थी | भवते | भवद्भ्याम् | भवद्भ्यः |
| पञ्चमी | भवतः | भवद्भ्याम् | भवद्भ्यः |
| षष्ठी | भवतः | भवतोः | भवताम् |
| सप्तमी | भवति | भवतोः | भवत्सु |
| सम्बोधन प्रथमा | हे भवन् | हे भवन्तौ | हे भवन्तः |

6. **तकारान्तः स्त्रीलिङ्गो भवच्छब्दः (भवत्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | भवती | भवत्यौ | भवत्यः |
| द्वितीया | भवतीम् | भवत्यौ | भवतीः |
| तृतीया | भवत्या | भवतीभ्याम् | भवतीभिः |
| चतुर्थी | भवत्यै | भवतीभ्याम् | भवतीभ्यः |
| पञ्चमी | भवत्याः | भवतीभ्याम् | भवतीभ्यः |
| षष्ठी | भवत्याः | भवत्योः | भवतीनाम् |
| सप्तमी | भवत्याम् | भवत्योः | आवतीषु |
| सम्बोधन प्रथमा | हे भवति | हे भवत्यौ | हे भवत्यः |

7. **तकारान्तः पुंलिङ्गो पचछब्दः (पचत्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | पचन् | पचन्तौ | पचन्तः |
| द्वितीया | पचन्तम् | पचन्तौ | पचतः |
| तृतीया | पचता | पचद्भ्याम् | पचद्भिः |
| चतुर्थी | पचते | पचद्भ्याम् | पचद्भ्यः |
| पञ्चमी | पचतः | पचद्भ्याम् | पचद्भ्यः |
| षष्ठी | पचतः | पचतोः | पचताम् |
| सप्तमी | पचति | पचतोः | पचत्सु |
| सम्बोधन प्रथमा | हे पचन् | हे पचन्तौ | हे पचन्तः |

8. **तकारान्तः स्त्रीलिङ्गो पचच्छब्दः (पचत्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | पचन्ती | पचन्त्यौ | पचन्त्यः |
| द्वितीया | पचन्तीम् | पचन्त्यौ | पचतीः |
| तृतीया | पचन्त्याः | पचन्तीभ्याम् | पचन्तीभिः |
| चतुर्थी | पचन्त्याः | पचन्तीभ्याम् | पचन्तीभ्यः |
| पञ्चमी | पचन्त्याः | पचन्तीभ्याम् | पचन्तीभ्यः |
| षष्ठी | पचन्त्याः | पचन्त्योः | पचन्तीनाम् |
| सप्तमी | पचन्त्याम् | पचन्त्योः | पचन्तीषु |
| सम्बोधन प्रथमा | हे पचन्ति | हे पचन्त्यौः | हे पचन्त्यः |

9. **तकारान्तः नपुंसकलिङ्गो पचच्छब्दः (पचत्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | पचत् | पचती | पचन्ति |
| द्वितीया | पचत् | पचती | पचन्ति |
| तृतीया | पचता | पचद्भ्याम् | पचद्भिः |
| चतुर्थी | पचते | पचद्भ्याम् | पचद्भ्यः |
| पञ्चमी | पचतः | पचद्भ्याम् | पचद्भ्यः |
| षष्ठी | पचतः | पचतोः | पचताम् |
| सप्तमी | पचति | पचतोः | पचत्सु |
| सम्बोधन प्रथमा | हे पचत् | हे पचती | हे पचन्ति |

10. **नकारान्तः पुंलिङ्गो राजन् शब्दः**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | राजा | राजानौ | राजानः |
| द्वितीया | राजानम् | राजानौ | राज्ञः |
| तृतीया | राज्ञा | राजभ्याम् | राजभिः |
| चतुर्थी | राज्ञे | राजभ्याम् | राजभ्यः |
| पञ्चमी | राज्ञः | राजभ्याम् | राजभ्यः |
| षष्ठी | राज्ञः | राज्ञोः | राज्ञाम् |
| सप्तमी | राज्ञि, राजनि | राज्ञोः | राजसु |
| सम्बोधन प्रथमा | हेराजन् | हे राजानौ | हे राजानः |

11. **नकारान्तः पुंलिङ्गो गुणिन् शब्दः**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | गुणी | गुणिनौ | गुणिनः |
| द्वितीया | गुणिनम् | गुणिनौ | गुणिनः |
| तृतीया | गुणिना | गुणिभ्याम् | गुणिभिः |
| चतुर्थी | गुणिने | गुणिभ्याम् | गुणिभ्यः |
| पञ्चमी | गणिनः | गुणिभ्याम् | गुणिभ्यः |
| षष्ठी | गुणिनः | गुणिनोः | गुणिनाम् |
| सप्तमी | गुणिनि | गुणिनोः | गुणिषु |
| सम्बोधन प्रथमा | हे गुणिन् | हे गुणिनौ | हे गुणिनः |

12. **नकारान्तः नपुंसकलिङ्गो नामन् शब्दः**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | नाम | नामनी, नाम्नी | नामानि |
| द्वितीया | नाम | नामनी, नाम्नी | नामानि |
| तृतीया | नाम्ना | नामभ्याम् | नामभिः |
| चतुर्थी | नाम्ने | नामभ्याम् | नामभ्यः |
| पञ्चमी | नाम्नः | नामभ्याम् | नामभ्यः |
| षष्ठी | नाम्नः | नाम्नोः | नाम्नाम् |
| सप्तमी | नाम्नि, नामनि | नाम्नोः | नामसु |
| सम्बोधन प्रथमा | हे नामन् | हे नामनी | हे नामानि |

13. **सकारान्तः पुंलिङ्गो विद्वच्छब्दः (विद्वस्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | विद्वान् | विद्वांसौ | विद्वांसः |
| द्वितीया | विद्वांसम् | विद्वांसौ | विदुषः |
| तृतीया | विदुषा | विद्वद्भ्याम् | विद्वद्भिः |
| चतुर्थी | विदुषे | विद्वद्भ्याम् | विद्वद्भ्यः |
| पञ्चमी | विदुषः | विद्वद्भ्याम् | विद्वद्भ्यः |
| षष्ठी | विदुषः | विदुषोः | विदुषाम् |
| सप्तमी | विदुषि | विदुषोः | विद्वत्सु |
| सम्बोधन प्रथमा | हे विद्वस् | हे विद्वांसौ | हे विद्वांसः |

**14. सकारान्तः स्त्रीलिङ्गो विद्वस् शब्दः**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | विदुषी | विदुष्यौ | विदुष्यः |
| द्वितीया | विदुषीम् | विदुष्यौ | विदुषीः |
| तृतीया | विदुष्या | विदुषीभ्याम् | विदुषीभिः |
| चतुर्थी | विदुष्यै | विदुषीभ्याम् | विदुषीभ्यः |
| पञ्चमी | विदुष्याः | विदुषीभ्याम् | विदुषीभ्यः |
| षष्ठी | विदुष्याः | विदुष्योः | विदुषीणाम् |
| सप्तमी | विदुष्याम् | विदुष्योः | विदुषीषु |
| सम्बोधन प्रथमा | हे विदुषि | हे विदुष्यौ | हे विदुष्यः |

**15. तकारान्तः नपुंसकलिङ्गो मनस् शब्दः**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | मनः | मनसी | मनांसि |
| द्वितीया | मनः | मनसी | मनांसि |
| तृतीया | मनसा | मनोभ्याम् | मनोभिः |
| चतुर्थी | मनसे | मनोभ्याम् | मनोभ्यः |
| पञ्चमी | मनसः | मनोभ्याम् | मनोभ्यः |
| षष्ठी | मनसः | मनसोः | मनसाम् |
| सप्तमी | मनसि | मनसोः | मनस्सु |
| सम्बोधन प्रथमा | हे मनः | हे मनसी | हे मनांसि |

## सर्वनाम वाचिनः शब्दाः (సర్వనామ శబ్దములు)

16. त्रिषु लिङ्गेषु समान अस्मच्छब्दः (अस्मद्)

| विभक्तिः | एकवचनम् | द्विवचनम् | बहुवचनम् |
|---|---|---|---|
| प्रथमा | अहम् | आवाम् | वयम् |
| द्वितीया | माम् / मा | आवाम् / नौ | अस्मान् / नः |
| तृतीया | मया | आवाभ्याम् | अस्माभिः |
| चतुर्थी | मह्यम् / मे | आवाभ्याम् / नौ | अस्माभ्यम् / नः |
| पञ्चमी | मत् | अवाभ्याम् | अस्मत् |
| षष्ठी | मम / मे | आवयोः / नौ | अस्माकम् / नः |
| सप्तमी | मयि | आवयोः | अस्मासु |

17. त्रिषु लिङ्गेषु समानः युष्मछब्दः (युब्मद्)

| विभक्तिः | एकवचनम् | द्विवचनम् | बहुवचनम् |
|---|---|---|---|
| प्रथमा | त्वम् | युवाम् | यूयम् |
| द्वितीया | त्वाम्/त्वा | युवाम्/वाम् | युष्मान्/वः |
| तृतीया | त्वया | युवाभ्याम् | युष्माभिः |
| चतुर्थी | तुभ्यम्/ते | युवाभ्याम्/वाम् | युष्मभ्यम्/वः |
| पञ्चमी | त्वत् | युवाभ्याम् | युष्मत् |
| षष्ठी | तव/ते | युवयोः/वाम् | युष्माकम्/वः |
| सप्तमी | त्वयि | युवयोः | युष्मासु |

**18. मकारान्तः पुंलिङ्गः इदम् शब्दः**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | अयम् | इमौ | इमे |
| द्वितीया | इमम्/एनम् | इमौ/एनौ | इमान्/एनान् |
| तृतीया | अनेन/एनेन | आभ्याम् | एभिः |
| चतुर्थी | अस्मै | आभ्याम् | एभ्यः |
| पञ्चमी | अस्मात् | आभ्याम् | एभ्यः |
| षष्ठी | अस्य | अनयोः/एनयोः | एषाम् |
| सप्तमी | अस्मिन् | अनयोः/एनयोः | एषु |

**19. मकारान्तः स्त्रीलिङ्गः इदम् शब्दः**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | इयम् | इमे | इमाः |
| द्वितीया | इमाम् / एनाम् | इमे/एने | इमाः / एनाः |
| तृतीया | अनया/एनया | आभ्याम् | आभिः |
| चतुर्थी | अस्यै | आभ्याम् | आभ्यः |
| पञ्चमी | अस्याः | आभ्याम् | आभ्यः |
| षष्ठी | अस्याः | अनयोः/एनयोः | आसाम् |
| सप्तमी | अस्याम् | अनयोः /एनयोः | आसु |

20. **मकारान्तः नपुंसकलिङ्गः इदम् शब्दः**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | इदम् | इमे | इमानि |
| द्वितीया | इदम्/एनत् | इमे/एने | इमानि / एनानि |
| तृतीया | अनेन / एनेन | आभ्याम् | एभिः |
| चतुर्थी | अस्मै | अभ्याम् | एभ्यः |
| पञ्चमी | अस्मात् | आभ्याम् | एभ्यः |
| षष्ठी | अस्य | अनयोः / एनयोः | एषाम् |
| सप्तमी | अस्मिन् | अनयोः / एनयोः | एषु |

21. **दकारान्तः पुंलिङ्गो एतच्छब्दः (एतद्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | एषः | एतौ | एते |
| द्वितीया | एतम् / एनम् | एतौ/एनौ | एतान् / एनान् |
| तृतीया | एतेन/एनेन | एताभ्याम् | एतैः/ एनैः |
| चतुर्थी | एतस्मै | एताभ्याम् | एतेभ्यः |
| पञ्चमी | एतस्मात् | एताभ्याम् | एतेभ्यः |
| षष्ठी | एतस्य | एतयोः/एनयोः | एतेषाम् |
| सप्तमी | एतस्मिन् | एतयोः/एनयोः | एतेषु |

22. **दकारान्तः स्त्रीलिङ्गो एतच्छब्दः (एतद्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | एषा | एते | एताः |
| द्वितीया | एताम्/एनाम् | एते/एने | एताः/एनाः |
| तृतीया | एतस्या | एताभ्याम् | एताभिः |
| चतुर्थी | एतस्यै | एताभ्याम् | एताभ्यः |
| पञ्चमी | एतस्याः | एताभ्याम् | एताभ्यः |
| षष्ठी | एतस्याः | एतयोः/एनयोः | एतासाम् |
| सप्तमी | एतस्याम् | एतयोः/एनयोः | एतासु |

23. **दकारान्तः नपुंसकलिङ्गो एतच्छब्दः (एतद्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | एतत् | एते | एतानि |
| द्वितीया | एतत्/एनत् | एते/एने | एतानि/एनानि |
| तृतीया | एतेन/एनेन | एताभ्याम् | एतैः |
| चतुर्थी | एतस्मै | एताभ्याम् | एतेभ्यः |
| पञ्चमी | एतस्मात् | एताभ्याम् | एतेभ्यः |
| षष्ठी | एतस्य | एतयोः/एनयोः | एतेषाम् |
| सप्तमी | एतस्मिन् | एतयोः/एनयोः | एतेषु |

24. **दकारान्तः पुंलिङ्गो यच्छब्दः (यद्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | यः | यौ | ये |
| द्वितीया | यम् | यौ | यान् |
| तृतीया | येन | याभ्याम् | यैः |
| चतुर्थी | यस्मै | याभ्याम् | येभ्यः |
| पञ्चमी | यस्मात् | याभ्याम् | येभ्यः |
| षष्ठी | यस्य | ययोः | येषाम् |
| सप्तमी | यस्मिन् | ययोः | येषु |

25. **दकारान्तः स्त्रीलिङ्गो यच्छब्दः (यद्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | या | ये | याः |
| द्वितीया | याम् | ये | याः |
| तृतीया | यया | याभ्याम् | याभिः |
| चतुर्थी | यस्यै | याभ्याम् | याभ्यः |
| पञ्चमी | यस्याः | याभ्याम् | याभ्यः |
| षष्ठी | यस्याः | ययोः | यासाम् |
| सप्तमी | यस्याम् | ययोः | यासु |

26. **दकारान्तः नपुंसकलिङ्गो यच्छब्दः (यद्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | यत् | ये | यानि |
| द्वितीया | यत् | ये | यानि |
| तृतीया | येन | याभ्याम् | यैः |
| चतुर्थी | यस्मै | याभ्याम् | येभ्यः |
| पञ्चमी | यस्मात् | याभ्याम् | येभ्यः |
| षष्ठी | यस्य | ययोः | येषाम् |
| सप्तमी | यस्मिन् | ययोः | येषु |

27. **दकारान्तः पुंलिङ्गो तच्छब्दः (तद्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | सः | तौ | ते |
| द्वितीया | तम् | तौ | तान् |
| तृतीया | तेन | ताभ्याम् | तैः |
| चतुर्थी | तस्मै | ताभ्याम् | तेभ्यः |
| पञ्चमी | तस्मात् | ताभ्याम् | तेभ्यः |
| षष्ठी | तस्य | तयोः | तेषाम् |
| सप्तमी | तस्मिन् | तयोः | तेषु |

28. **दकारान्तः स्त्रीलिङ्गो तच्छब्दः (तद्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | सा | ते | ताः |
| द्वितीया | ताम् | ते | ताः |
| तृतीया | तया | ताभ्याम् | ताभिः |
| चतुर्थी | तस्यै | ताभ्याम् | ताभ्यः |
| पञ्चमी | तस्याः | ताभ्याम् | ताभ्यः |
| षष्ठी | तस्याः | तयोः | तासाम् |
| सप्तमी | तस्याम् | तयोः | तासु |

29. **दकारान्तः नपुंसकलिङ्गो तच्छब्दः (तद्)**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | तत् | ते | तानि |
| द्वितीया | तत् | ते | तानि |
| तृतीया | तेन | ताभ्याम् | तैः |
| चतुर्थी | तस्मै | ताभ्याम् | तेभ्यः |
| पञ्चमी | तस्मात् | ताभ्याम् | तेभ्यः |
| षष्ठी | तस्य | तयोः | तेषाम् |
| सप्तमी | तस्मिन् | तयोः | तेषु |

30. **मकारान्तः पुंलिङ्गो किम् शब्दः**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | कः | कौ | के |
| द्वितीया | कम् | कौ | कान् |
| तृतीया | केन | काभ्याम् | कैः |
| चतुर्थी | कस्मै | काभ्याम् | केभ्यः |
| पञ्चमी | कस्मात् | काभ्याम् | केभ्यः |
| षष्ठी | कस्य | कयोः | केषाम् |
| सप्तमी | कस्मिन् | कयोः | केषु |

31. **मकारान्तः स्त्रीलिङ्गो किम् शब्दः**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | का | के | काः |
| द्वितीया | काम् | के | काः |
| तृतीया | कया | काभ्याम् | काभिः |
| चतुर्थी | कस्यै | काभ्याम् | काभ्यः |
| पञ्चमी | कस्याः | काभ्याम् | काभ्यः |
| षष्ठी | कस्याः | कयोः | कासाम् |
| सप्तमी | कस्याम् | कयोः | कासु |

32. **मकारान्तः नपुंसकलिङ्गो किम् शब्दः**

| **विभक्तिः** | **एकवचनम्** | **द्विवचनम्** | **बहुवचनम्** |
|---|---|---|---|
| प्रथमा | किम् | के | कानि |
| द्वितीया | किम् | के | कानि |
| तृतीया | केन | काभ्याम् | कैः |
| चतुर्थी | कस्मै | काभ्याम् | केभ्यः |
| पञ्चमी | कस्मात् | काभ्याम् | केभ्यः |
| षष्ठी | कस्य | कयोः | केषाम् |
| सप्तमी | कस्मिन् | कयोः | केषु |

పాఠ్యభాగ రచయిత

డా॥ కె.వి.ఎల్.ఎన్. అప్పలాచార్యులు

వాక్యంలో క్రియాపదానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. క్రియాపదముల రచనా పద్ధతిని ఆశ్రయించి క్రియలు రెండు రకములుగా విభజింపబడ్డాయి. అవి

1. तिङन्तक्रियाः (తిఙన్త క్రియలు)

2. कृदन्तक्रियाः (కృదంత క్రియలు)

పాణిని విరచిత ''तिप्तस्झि'' మొదలుగా గల సూత్రమునకు సంబంధించి 18 ప్రత్యయముల సంబంధముతో నిష్పన్నమైన వాటిని తిఙంతములు అని అంటారు.

పైన చెప్పబడిన 18 ప్రత్యయములతో కాక మిగిలిన ప్రత్యయములు ఏమికలవో అవి కృత్ అనే సంజ్ఞ కలిగినవి అవుతాయి. ఆ ప్రత్యయముల సంబంధముతో నిష్పన్నమైన వాటిని కృదంతములు అని అంటారు.

ఉదాహరణకు

तिङन्तपदानि - पठति , अपठत् , पठतु, पठेत् , पठिष्यति .

कृदन्तपदानि - पठित्वा, पठितुम् , पठितवान् .

**1. क्त्वा प्रत्ययः**

పూర్వకాలిక క్రియను చెప్పెడి సమయములో ధాతువుకూ क्त्वा ప్రత్యయము వస్తుంది.

ఉదాహరణ॥ బాలుడు తిని విద్యాలయమునకు వెళ్ళెను.

बालकः भुक्त्वा विद्यालयं गच्छति ।

ఈ ఉదాహరణలో రెండు క్రియలు ఉన్నాయి. వాటిలో మొదటిది తినుట, రెండవది వెళ్ళుట. ఈ రెండు క్రియలకు కర్త బాలుడే. కనుకనే ఈ రెండు క్రియలలో మొదటి క్రియకు क्त्वा ప్రత్యయము వచ్చింది. भुज् + क्त्वा = भुक्त्वा ఈ ప్రత్యయములో కకారము లోపించి కేవలము (त्वा) అనునది మాత్రమే మిగులుతుంది.

**విద్యార్థులకు సూచన:**

పరీక్షలో మొదట ధాతువును తరువాత + మార్క్ ఇచ్చి ప్రత్యయాన్ని ఇస్తారు.

ఉదా॥ भुज् + क्त्वा

దానికి సమాధానంగా भुक्त्वा అని మాత్రమే వ్రాయాలి. ఈ క్రింద ఇచ్చే వాటిలో ముందున్నవి ప్రశ్నలు. వాటి ప్రక్కనే ఉన్నవి సమాధానములు ఇదే విధముగా ప్రతి ప్రత్యయాన్ని అర్థం చేసుకోవాలి.

| | धा. प्र | - | रू |
|---|---|---|---|
| 1) | कृ + क्त्वा | - | कृत्वा |
| 2) | नी + क्त्वा | - | नीत्वा |
| 3) | जि + क्त्वा | - | जित्वा |
| 4) | दा + क्त्वा | - | दत्वा |
| 5) | स्था + क्त्वा | - | स्थित्वा |
| 6) | वच् + क्त्वा | - | उक्त्वा |
| 7) | इष् + क्त्वा | - | इष्ट्वा |
| 8) | दश् + क्त्वा | - | दृष्टवा |
| 9) | लिख् + क्त्वा | - | लिखित्वा |
| 10) | कथ् + क्त्वा | - | कथथित्वा |
| 11) | ग्रथ् + क्त्वा | - | ग्रथित्वा |
| 12) | भुज् + क्त्वा | - | भुक्त्वा |

పైన చెప్పిన వాటిలో धा అన్న అక్షరానికి ధాతువు అని, प्र అన్న అక్షరానికి ప్రత్యయమని रू అన్న అక్షరానికి రూపమని అర్థము. పరీక్షలో ప్రశ్నా పత్రంలో ధాతువునకు ప్రత్యయాన్ని ఇస్తారు. అప్పుడు విద్యార్థులు కేవలం రూపము మాత్రం వ్రాస్తే సరిపోతుంది.

**2. ल्यप् प्रत्ययः**

ఈ ల్యప్ ప్రత్యయం కూడా పూర్వకాలిక క్రియకే వస్తుంది. కాని కేవలం ధాతువు ప్రక్కన మాత్రము రాదు. ఆ ధాతువునకు ముందు ఉపసర్గ చేరినప్పుడు మాత్రం ఈ ల్యప్ ప్రత్యయం వస్తుంది.

ఉదాహరణ॥ శిష్యుడు గురువును సమీపించి నమస్కరించుచున్నాడు.

''शिष्यः आचार्यमुपगम्य प्रणमति''

ఈ ఉదాహరణలో కూడా రెండు క్రియలు ఉన్నాయి. మొదటి క్రియ సమీపించుట, రెండవ క్రియ నమస్కరించుట. కాని మొదటి క్రియకు ముందు ఉపసర్గ ఉన్న కారణముగా ఇక్కడ ल्यप् అనే ప్రత్యయం వచ్చింది. (ఒక వేళ ధాతువు ముందు కనుక ఉపసర్గ లేకపోతే क्त्वा ప్రత్యయమే వస్తుంది) అసలు ఉపసర్గలంటే, प्र, पर, अप, सं, अनु, अव, निस् , निर्, दुस् , दुर्, वि, आङ् మొదలగునవి ఉపసర్గలు. ఇవి ధాతువు కంటే ముందున్నప్పుడు మాత్రం వచ్చే ल्यप् ప్రత్యయములో य అనునది మాత్రమే మిగులుతుంది.

| | उप - धा - प्र | - | रु |
|---|---|---|---|
| 1) | उप + गम् + ल्यप् | - | उपगम्य |
| 2) | वि + नी + ल्यप् | - | विनीय |
| 3) | आ + दा + ल्यप् | - | आदाय |
| 4) | वि + रम् + ल्यप् | - | विरम्य |
| 5) | प्र + णम् + ल्यप् | - | प्रणम्य |
| 6) | उप + कृञ् + ल्यप् | - | उपकृत्य |
| 7) | प्र + विश् + ल्यप् | - | प्रविश्य |
| 8) | आ + रुह् + ल्यप् | - | आरुह्य |
| 9) | प्रति + नि + वृत् + ल्यप् | - | प्रतिनिवृत्य |
| 10) | परि + हृञ् + ल्यप् | - | परिहृत्य |
| 11) | सं + त्यज् + ल्यप् | - | संत्यज्य |
| 12) | वि + चिन्त् + ल्यप् | - | विचिन्त्य |
| 13) | सं + श्रुञ् + ल्यप् | - | संश्रुत्य |
| 14) | अनु + भू + ल्यप् | - | अनुभूय |
| 15) | सं + दृश् + ल्यप् | - | संदृश्य |

## 3. तुमुन् प्रत्ययः

హేతు క్రియను చెప్పటానికి ధాతువుకు तुमुन् అనే ప్రత్యయం వస్తుంది.

ఉదాహరణకు छात्रः पठितुम् विद्यालयं गच्छति

"విద్యార్థి చదువుకొనుటకు విద్యాలయమునకు వెళ్ళుచున్నాడు". ఈ వాక్యంలో వెళ్ళుట ముఖ్య క్రియ. కాని దానికంటే ముందున్నది చదువుకొనుట అనునది హేతుక్రియ. కనుకనే तुमुन् అనునది पठ ధాతువుకు వచ్చింది. ఈ तुमुन् ప్రత్యయంలో तुम् అనునది మాత్రమే మిగులుతుంది.

| | धा - प्र | - | रु |
|---|---|---|---|
| 1) | पठ + तुमुन् | - | पठितुम् |
| 2) | स्था + तुमुन् | - | स्थातुम् |
| 3) | गम् + तुमुन् | - | गन्तुम् |
| 4) | गण् + तुमुन् | - | गणयितुम् |
| 5) | कृ + तुमुन् | - | कर्तुम् |
| 6) | भू + तुमुन् | - | भवितुम् |
| 7) | वच् + तुमुन् | - | वक्तुम् |
| 8) | नी + तुमुन् | - | नेतुम् |
| 9) | जि + तुमुन् | - | जेतुम् |
| 10) | भुज् + तुमुन् | - | भोक्तुम् |
| 11) | रम् + तुमुन् | - | रन्तुम् |
| 12) | लभ् + तुमुन् | - | लब्धुम् |

## 4. क्त प्रत्ययः

భూతకాలమును చెప్పదలచుకున్నప్పుడు ధాతువునకు क्त ప్రత్యయం వస్తుంది. ఈ ప్రత్యయంలో त అనేది మాత్రమే మిగులుతుంది.

| | धा - प्र | - | रु |
|---|---|---|---|
| 1) | पठ् + क्त | - | पठित |
| 2) | भू + क्त | - | भूत |
| 3) | स्तु + क्त | - | स्तुत |
| 4) | नी + क्त | - | नीत |
| 5) | वच् + क्त | - | उक्त |
| 6) | कथ् + क्त | - | कथित |
| 7) | पृच्छ + क्त | - | पृष्ट |

| | | | |
|---|---|---|---|
| 8) | पी + क्त | - | पीत |
| 9) | दा + क्त | - | दत्त |
| 10) | लभ् + क्त | - | लब्ध |
| 11) | गम् + क्त | - | गत |
| 12) | नम् + क्त | - | नत |

## 5. क्तवतु प्रत्ययः

क्त ప్రత్యయంలాగానే భూతకాలమును చెప్పదలచుకున్నప్పుడు क्तवत् ప్రత్యయం వస్తుంది. కానీ ఇందులో విశేషం ఏమిటంటే తృతీయా విభక్తితో मया, तेन మొదలగు పదాలతో కూడి ఉన్నప్పుడు क्त ప్రత్యయంరాగా ప్రథమా విభక్తిలో सः, तौ, ते, सा, ते, ताः అను పదాలతో కూడి ఉన్నప్పుడు क्तवत् ప్రత్యయం వస్తుంది. ఈ ప్రత్యయంలో वत् అనేది మాత్రమే మిగులుతుంది.

| | घा - प्र | - | रु |
|---|---|---|---|
| 1) | स्तु + क्तवत् | - | स्तुतवत् |
| 2) | नी + क्तवत् | - | नीतवत् |
| 3) | वच् + क्तवत् | - | उक्तवत् |
| 4) | कथ् + क्तवत् | - | कथितवत् |
| 5) | पठ् + क्तवत् | - | पठितवत् |
| 6) | पृच्छ + क्तवत् | - | पृष्टवत् |
| 7) | पा + क्तवत् | - | पीतवत् |
| 8) | दा + क्तवत् | - | दत्तवत् |
| 9) | लभ् + क्तवत् | - | लब्धवत् |
| 10) | गम् + क्तवत् | - | गतवत् |
| 11) | नम् + क्तवत् | - | नतवत् |
| 12) | दृशिर् + क्तवत् | - | दृष्टवत् |

## 6. शतृ प्रत्ययः

వర్తమానకాలం బోధించే (లట్) లకారస్థానంలో పరస్మై పరధాతువునకు మాత్రమే शतृ అనే ప్రత్యయం వస్తుంది.

ఈ ప్రత్యయంలో अत् అనేది మాత్రమే మిగులుతుంది.

| | धा - प्र | - | रु |
|---|---|---|---|
| 1) | पठ् + शतृ | - | पठत् |
| 2) | लिख + शतृ | - | लिखत् |
| 3) | इष् + शतृ | - | इच्छत् |
| 4) | कृष् + शतृ | - | कर्षत् |
| 5) | गण् + शतृ | - | गणयत् |
| 6) | गै + शतृ | - | गायत् |
| 7) | घ्रा + शतृ | - | जिघ्रत् |
| 8) | जि + शतृ | - | जयत् |
| 9) | त्यज् + शतृ | - | ज्यजत् |
| 10) | स्था + शतृ | - | तिष्ठत् |
| 11) | स्मृ + शतृ | - | स्मरत् |

## 7. शानच् प्रत्ययः

వర్తమాన కాలంలో బోధించే (లట్) లకార స్థానంలో ఆత్మనే పద ధాతువునకు शानच् అనే ప్రత్యయం వస్తుంది. ఈ ప్రత్యయంలో आन అనేది మాత్రమే మిగులుతుంది.

| | धा - प्र | - | रु |
|---|---|---|---|
| 1) | वृत् + शानच् | - | वर्तमान |
| 2) | कृ + शानच् | - | कुर्वाण |
| 3) | वृध् + शानच् | - | वर्धमान |
| 4) | युध् + शानच् | - | युध्यमान |
| 5) | श्रु + शानच् | - | श्रुण्वान |
| 6) | चि + शानच् | - | चिन्वान |

| | | | |
|---|---|---|---|
| 7) | तनु + शानच् | - | तन्वान |
| 8) | दा + शानच् | - | ददान |
| 9) | लभ् + शानच् | - | लभमान |
| 10) | वन्द + शानच् | - | वन्दमान |
| 11) | रम् + शानच् | - | रममाण |

## 8. तव्य प्रत्ययः

విధిలిఙ్ స్థానంలో కర్మ వాచ్యంలో గాని, భావ వాచ్యంలో గాని ధాతువుకు तव्यत् ప్రత్యయం వస్తుంది. ఈ तव्यत् ప్రత్యయంలో तव्य అనేది మాత్రమే మిగులుతుంది.

| | धा - प्र | - | रु |
|---|---|---|---|
| 1) | पठ् + तव्यत् | - | पठितव्य |
| 2) | अद् + तव्यत् | - | अत्तव्य |
| 3) | इष् + तव्यत् | - | एषितव्य |
| 4) | कृ + तव्यत् | - | कर्तव्य |
| 5) | कथ् + तव्यत् | - | कथयितव्य |
| 6) | गम् + तव्यत् | - | गन्तव्य |
| 7) | चि + तव्यत् | - | चेतव्य |
| 8) | त्यज् + तव्यत् | - | त्यक्तव्य |
| 9) | दा + तव्यत् | - | दातव्य |
| 10) | दृश् + तव्यत् | - | द्रष्टव्य |
| 11) | दुह् + तव्यत् | - | दोग्धव्य |
| 12) | प्रच्छ् + तव्यत् | - | प्रष्टव्य |
| 13) | शी + तव्यत् | - | शयितव्य |
| 14) | हृ + तव्यत् | - | हर्तव्य |
| 15) | भू + तव्यत् | - | भवितव्य |

## व्याकरणम्

## 1. प्रतिमागृहम्

अधो निर्दिष्टवाक्येषु रेखाङ्क्तिपदानि प्रत्यभिजानीत ।

1. भवतु **प्रविश्य** ज्ञास्ये ।

समाः प्रविश्य - प्र + विश् + ल्यप्

2. कामं दैवतमित्येव **नमयितुं** शिरः ।

समाः नमयितुं - नम् + तुमुन्

3. अथ च उपोपविश्य **प्रवेष्टव्यानि** नगराणीति सत्समुदाचारः

समाः प्रवेष्टव्यानि - प्र + विश् + तव्य (नपुं . प्र . विभक्ति बहुवचनं)

4. तात, अभिवादनक्रमम् **उपदेष्टु** मिच्छामि मातृणाम् ।

समाः उपदेष्टुम् - उप + दिश् + तुमुन्

5. भोः कष्टं यदयम **विज्ञाय** महाराजविनाशमुदर्के निष्फलामाशां परिवह अयोध्यां प्रवेक्ष्याति कुमारः ।

समाः अविज्ञाय - अ + वि + ज्ञा + ल्यप्

परिवहन् - परि + वह् + शतृ

6. कथं कथमार्योऽपि वनं गतः ।

समाः गतः - गम् + क्त (पुं)

7. श्रूयताम् । तत्र भवता **राज्ञाऽभिषिच्यमाने** तत्र भवति रामे भवतो जनन्यां अभिह्नितं किल ।

समाः अभिषिच्यमाने - अभि + सिच् + शानच्

8. उपरतस्तत्र भवान् दशरधः

समाः उपरतः - उप + रम् + क्त (पुं)

9. जात शुल्कलुब्धा ननु प्रष्टव्या ।

समाः प्रष्टव्या - पृच्छ् + तव्य

10. अयशसि यदि लोभः **कीर्तयित्वा** किमस्मान् ।

समाः कीर्तयित्वा - कीर्तय + क्त्वा

11. न शीर्णं **दृष्टवा** जनक्तनयां वल्कलवतीम् ।

समाः दृष्टवा - दृशिरु + क्त्वा

12. अहो धात्रा **सृष्टं** भवति हृदयं वज्रकठिनम् ।

समाः सृष्टं - सृज् + क्त (नपुं)

## 2. भारतसंस्कृतेः मूलम्

1. कथं वा ते साहाय्यं कर्तुं शक्नुवन्ति ।

समाः कर्तुम् = कृ + तुमुन्

2. वाणिज्ययन्त्रादि कृतं समृद्धम् ।

समाः कृतम् = कृ + क्त (नपुंसक)

3. भवादृशानां साहाय्यं **कर्तव्यम्** ।

समाः कर्तव्यम् = कृ + तव्य (तपुंसक)

4. अर्धचन्द्र एव **लब्धाः** अस्माभिः ।

समाः लब्धाः - लभ् + क्त (पुं)

5. स्वार्थं **मन्यमाना** । अनु भवन्ति

समाः मन्यमाना - मन् + शानच् (पुंबहु)

6. साध्यं विस्मृत्य साधन विषये कलहायन्ते ।

समाः विस्मृत्य - वि + स्मृ + ल्यप्

7. नाटिकां द्रष्युम् अत्रायाति ।

समाः द्रष्टुम् - दृश् + तुमुन्

8. यत्किञ्चि **चिन्तयन्** उपविशति ।

समाः चिन्तयन् - चिन्त + शतृ (पुं)

9. बहुतिथं **नीत्वा** पुरानेहसम् ।

समाः नीत्वा - नी + क्त्वा

10. अकाले उपस्धितं भवता ।

समाः उपस्थितं - उप + स्था + क्त (नपुं)

11. किमत्र मयात्र **क्क्तव्यम्** ।

समाः वक्तव्यम् - वच् + तव्य (नपुं)

12. भवन्तम् **अभियोद्धुम्** उत्साहयति ।

समाः अभियोद्धुम् - अभि + युध् + तुमुन्

## 3. उपनिषदादेशः

1. वेदमनूच्या ऽऽ चार्येऽन्ते वासिनमनुशास्ति ।

समाः अनूच्य + अनु + वच् + ल्यप् ।

2. सत्यान्न **प्रमदितव्यम्** ।

समाः प्रमदितव्यम् - प्र + मद् + तव्य

3. तानि **सेवितव्यानि** ।

समाः सेवितव्यानि - सेवृ + तव्य (नपुंसक - बहुवचनम्)

## 4. शुकनासोपदेशः

1. विनीततरमिच्छञ्छुकनासः

समाः इच्छन् - इच्छ + शतृ (पुं)

2. नाल्पमुपदेष्टव्यमस्ति

समाः उपदेष्टव्यं - उप + दिश् + तव्य

3. उपदिश्यमानमपि न शृण्वन्ति ।

समाः उपदिश्यमानम् - उप + दिश + शानचू (नपुं)

4. **गृहीत्वै**वोद्‌गता ।

समा: गृहीत्वा - गृह + क्त्वा

5. पारुष्यमिवो**पशिाक्षितु** मसिघारासु

समा: उपशिक्षितुम् - उप + शिक्ष् + तुमुन्

6. **समुदभूत** रजो भ्रान्तिः

समा: समुदभूत - सम् + उत् + भू + क्त

7. **प्रकटित** विविधसंक्रान्तिः

समा: प्रकटित - प्रकट + क्त

8. **पथ्यमाना** इव विचेष्टन्ते ।

समा: पथ्यमाना - पथ्य् + शानच् (स्त्री)

9. **श्रूयमाणा** अपि प्रतपटहा इवोद्वेजयन्ति ।

समा: श्रूयमाणा - श्रु + शानच् - (स्त्री)

10. भवदगुणसन्तोषो मामेवं मुखरी **कृतवान्** ।

समा: कृ + क्तवत् - कृतवान् (पुं)

## 5. भोजस्य सारस्वतीसुषमा

1. विलोचनः विद्वान् स्वस्ति इति **उक्त्वा** प्राह ।

समाः उक्त्वा - वच् + क्त्वा

2. पुरतः **स्थितम्** वीक्ष्य

समाः स्थितम् - स्था + क्त (नपुंसक)

3. इति चेतसि **नमस्कृत्य**

समाः नमस्कृत्य - नमस् + ल्यप्

4. पलायमानं वराहं **दृष्टवा** ।

समाः द्दष्टवा - दृश + क्त्वा

5. भोजं द्रष्टुं द्रविणेच्छया ।

समाः द्रष्टुं - दृश + क्त्वा

6. राजा क्रीडितोद्यानं **प्रस्थियतः** ।

समाः प्रस्थितः - प्र + स्था + क्त ९पुंलिङ्गः)

7. भोजराजेन **प्रेषितः** अहम् ।

समाः प्रेषितः - प्र + इष् + क्त (पुंलिंङगः)

8. सः हसन् आह

समाः हसन् - हस् + शतृ (पुंलिंङगः)

9. भोजं **प्राप्य** आह ।

समाः प्राप्य - प्र + आप् + ल्यप्

10. द्वारपालः **आगत्य** प्राह ।

समाः आगत्य - आ + गम् + ल्यप्

11. भवान् द्वारं **आगतः ।**

समाः आगतः - आ + गम् + क्त (पुंलिङ्गः)

12. शुकदेवसामर्थ्यं **श्रुत्वा** ।

समाः श्रृत्वा - श्रु + क्त्वा

13. व्यक्तान्य क्षराणि **लिखितवान्** ।

समाः लिखितवान् - लिख + क्तवत् (पुंलिङगः)

14. देव **क्षन्तव्यः** अयमपराधः ।

समाः क्षन्तव्यः क्षम + तव्य (पुंलिङगः)

**పాఠ్యభాగ రచయిత**

**డా॥ కె.వి.ఎల్.ఎన్. అప్పలాచార్యులు**